UNIVERSAL
LIBRARY
OU_204046
UNIVERSAL
LIBRARY

OUP- -730—8-4-81—10,000

OSMANIA UNIVERSITY LIBRARY

Call No 1928.14421 V41- Accession No P.G. T4617

Author

Title

This book should be returned on or before the date last marked below

శ్రీ వేదాంతకవికాంతులు

సన్మానసంచిక

విజయదశమి, 26-10-55

రచయిత:

జగజ్జనని, ఆంధ్రబెర్నార్డ్‌షా, మహాకవి, మహావక్తమనోహర్, వేదాంతకవి

Jagajjanani, Andhra Bernardsha, Mahakavi, Mahavakta Manohar, VEDANTAKAVI.

ప్రతులు : 1000

శ్రీ వేదాంత కవి కాంతుడు

మూల్యము రూపాయలు పది

టెక్నో కామర్స్, విజయవాడ-2

విజయదశమినాడు వేదాంతకవికీర్తి భువనమెక్కఁజేసె మూర్తిరాజు
సభికులెల్లఁ బూని జయభేరిగొట్టిరి విజయవాడ దుర్గపేర్మికతన.



మహాకవి శ్రీవేదాంతకవి సన్మానసంఘ ఆహ్వాన సంఘాధ్యక్షులు.

ఆంధ్రభోజ

శ్రీ చింతలపాటి సీతారామచంద్ర వరప్రసాద మూర్తిరాజుగారు,

ఎం. ఎల్. ఏ.

పత్తేపురం. (పశ్చిమగోదావరిజిల్లా)

నేడీలు విజయవాడలో, సన్మానసభా కార్యక్రమము.

ది 26-10-55 తేదీన, విజయవాడ, రామనగర్, ఈశ్వరమహల్‌లో మహాకవి శ్రీ వేదాంతకవిగారి సన్మానసభ ఉదయం. గం. 8 లకు ప్రారంభింపబడినది. ఈనాటి సభాధ్యక్షత వహించవలసిన ఆంధ్రరివిద్యాశాఖామాత్యులు గౌ॥ శ్రీ॥ కల్లూరి చంద్రమౌళిగారు కారణాంతరములచే రాజాలనందున స్థానికజాతీయనాయకులు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుపంతులు, ఎం. ఎల్. ఎ,గారు అధ్యక్షతవహించిరి. సభాప్రారంభకులు, ఆంధ్రప్రభ సంపాదకులు శ్రీ నార్ల వేంకటేశ్వరరావుగారి స్థానే తెనాలి పురపాలకాధ్యక్షులు శ్రీ ఆవుల గోపాలకృష్ణమూర్తిగారు సభను ప్రారంభించిరి. మున్ముందు జనాబ్ షేక్ చినపీర్ సాహెబు, షేక్ ఆదంసాహెబుగారల మంగళవాద్యములు, వేదాశీర్వచనములతో సభ ప్రారంభమాయెను.

ఆంధ్రభోజ బిరుదాంకితులైన శ్రీ సి. హెచ్. మూర్తిరాజు, ఎం. ఎల్. ఎ. గారు, అధ్యక్షులు సభాప్రారంభకులు ప్రసంగించిన తరువాత మహాకవి శ్రీవేదాంతకవిగారికి ఆనందజలపాతముతో తమ ఆహ్వానసంఘాధ్యక్షోపన్యాసమిచ్చి, పదియూరు నవరసులతో కనకాభిషేకముచేసి వెయ్యినూటపదారులు రొఖపూర్వకముగా కట్నమిచ్చి, అయిదుకావ్యములతో, సన్మానసంచికగా రచింపబడిన శ్రీ కవిగారి "శ్రీవేదాంతకవికాంతులు" అను ఉద్గ్రంథమును ముద్రించియిచ్చిన సంపుటము, పట్టుపీతాంబర, తాంబూలాదులతో పుష్పమాలాలంకృతుల చేసి గౌరవించిరి.

శ్రీయుతులు సాహిత్యాచార్య, జమ్ములమడక మాధవరాయశర్మ, కవిసార్వభౌమ, వేదాంతం లక్ష్మికాంతకవి, సరస్వతీకంఠాభరణ, వేదుల సూర్యనారాయణశర్మ, ఉభయభాషాప్రవీణ, జాస్తి.

వేంకటనరసయ్యగారలు, సినిమాదర్శకులు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు గారికి "తెనుఁగుతల్లి" నాటకమును కృతియిచ్చిన శ్రీ వేదాంతకవి గారు, కృతి స్వీకరించిన శ్రీ నాగేశ్వరరావుగారలు ప్రసంగించిరి. సన్మానసభ జయప్రదమగుగాక యని వచ్చిన అభినందనాలు, ఆశీర్వచనాలు శ్రీ రాయని రాములుగారు చదివిరి. శ్రీ బి. ఏ. రాజుగారు చక్కని శైలిలో తామురచించిన "మనోహారాలు" అనే పద్యాలు శ్రావ్యముగా గానంచేసిరి.

మధ్యాహ్నం మూడుగంటలకు ఆంధ్రా బిస్మిల్లాఖాన్, జనాబ్ షేక్ ఆదంసాహెబుగారి నాదస్వరవాద్యములతో, బ్యాండువాయిద్యములతో, పురపౌరుల పుష్పవర్షములతో, మహాకవి శ్రీ వేదాంతకవి గారికి జై యను నినాదహర్షములతో, బ్రహ్మానందముగా గజారోహణ మహోత్సవముతో మహాకవి శ్రీ వేదాంతకవిగారిని విజయవాడ రాజవీధులలో ఊరేగించిరి.

మరునాడు, సహకారశాఖామాత్యులు గౌ॥ శ్రీ॥ డి. సంజీవయ్య గారు కారణాంతములచే సభకు రాజాలనందున ఆంధ్రప్రభుత్వ ఆస్థాన కవి, కవిసార్వభౌమ, శ్రీ శ్రీ పాదకృష్ణమూర్తిశాస్త్రిలవారి అధ్యక్షతను, మహాదాత శ్రీ చుండూరు వేంకటరెడ్డి, బి. ఏ. గారు సభా ప్రారంభోపన్యాసముగావించిరి. పిదప అభినవతిక్కన, శ్రీ తుమ్మల సీతారామమూర్తిచౌదరిగారు, సరస్వతీకంఠాభరణ, శ్రీ వేదుల సూర్య నారాయణశర్మగారు, నవయుగకవి చక్రవర్తి, శ్రీ జి. జాషువాగారు, వీరికుమారులు శ్రీ జి. వలరాజు మున్నగు కవిపండితులనేకులు ప్రసంగించిరి. తదుపరి కవిపండితులందరికి ఉచితరీతి శాలువలతో సన్మానములు జరిగెను.



భువనవిజయం

గుంటూరు 5-11-55

కృష్ణదేవరాయలెక్కిన శకటమ్ము తేలిపోని యిరుసు తిమ్మరుసుర
పుచ్చిపోని యిరుసు తెచ్చిరికాబోలు మాధవుండు మార్గమహిమగనగ.
నాయన! మీరలెన్ని రతనమ్ములుపూచి సహస్రభాగ్య దీ
ర్ఘాయువు వోసుకొన్నను మహాసుకుమార సుఖైక మాధురీ
ప్రాయముతోడ మా కవనరాణికి కున్కనుబట్టనీని యీ
రాయలు వెల్గువచ్చునె? చిరాయువుతేలుము! కృష్ణరాయలా!

నేను రామకృష్ణుని పాత్రవేసి, పాండవపక్షమున నిల్చి చర్చలో ఇచ్చిన సమాధానము.

గృహకల్లోలము లేచినప్పుడు జగతీకర్త్రి క్షమారామ భూ
ర్వహులై సోదరులెల్ల దోర్విభవముల్ రాణించు నశ్లేకమై
గహనంబెక్కి బకాసుర ప్రతతి డొక్కల్ చీల్చి శ్రీకృష్ణ వా
గ్లహరిం దేల్చిరి పాండవేయులు రఘుత్క్ష్మాపాలురన్ మించుచున్.

కొండ గుండెలుకర్గుచుండెడి కడగండ్లు
పూలదండలైన మేలియశము
ఎగసి గుండిగలు గుండిగలు లేపెడి తిండి
పడకున్న చలముగొల్వాడని బలము
మన్నుమిన్నేకమై కన్నుగప్పెడి విల్లు
వేయగలిగినట్టి వీరగుణము
చినుకు చినుకుమధ్య మిణుకు మిణుకుమంచు
గుజ్జుమెక్కి వెలుంగు గొప్పతనము

అలకాపరిచ్చిన సలహాల ముద్దు అలకాపరి చుట్టరికాలు పూచి
దిక్కులెక్కిదాశరథేయు లెక్కకుండ నేడు కౌంతేయులున్నారు వాడవాడ!

వేదాంతకవి;
కవితాసంస్థాన్, విజయవాడ.
ది5 – 11 – 55

VEDANTAKAVI AS PLAY WRITER.

RAJAKAVI.

The great ness of a writer is really felt in his producing work of art. The measuring rod, of one's artistic greatness always the play which he produces Bernard Show once clared that a drama is a distorted mirror to nature, and our idhra Bernard Shaw "Vedanta Kavi" bears testimony to it.

Vedanta Kavi produced a number of original Telugu amas, and chief among them are (1) Telugu Talli (2) Viswa-varajyam (3) Challo Hyderabad (4) Kasta Kalam (5) Akali anta and so many others.

All his dramas are characterised by a deep love for our elugu Desa and an exalted view of a poet, demanding self spect from ever corner. All his themes are mystic and bstract in nature Of all h s dramas Viswa Swarajyam, Kasta alam and Akali Manta stand on the heights and rival any ther best drama in World Literature.

Taken together the works of art from all the provincial inguages in India, to-day, we do not come across a play-riter like Vedanta Kavi, a short story writer like Padma Raju nd a song writer like Krishna Sastry or Srirangam Srinivasa Rao. If some of the works of art, Produced by any one of the bove are translated into English and released to the world, I m sure some of them are capable to earn a Noble Prize.

I hope and ardently wish, that our Vedanta Kavi will be given a proper place and due encouragement by his country-nen and the Government, so that he may be able to produce nore in future.

"RAJA KAVI"

HON'- SRI KALA VENKATA RAO,
Minister for Planning and Industries.

KURNOOL
24th Oct, '55.

Dear friend,

Thank you for the invitation for the reception to Vedanta Kavi. I regret that I will be unable to come. I wish the function all success:

Yours sincerely,
K. VENKATA RAO.

Wishing the function every success.

ANNAVARAPU KAMESWARA RAO,
Municipal Counciller.

Regret inability to attend function stop am joining others in paying tributes to the poet. NARLA.



శ్రీ పి. తిమ్మారెడ్డిగారు, ఎం. ఎల్. ఎ. కర్నూలు.

మిత్రులు శ్రీ మూర్తిరాజుగారికి,

మీ ప్రయత్నములన్నియు పవిత్రములయినవి.

పూర్వపు "రాజుల" వలె పోషణయోగ్యమైన ప్రతిపద్యమాన్ని, వ్యక్తిని గౌరవించి, పోషించి పెంచుటలో మా మూర్తిరాజుగారిది ముందంజ అని చెప్పుటకు నాకెప్పుడూ సంతోషము. రాష్ట్రములో సాంఘికోద్ధరణ కార్యక్రమములో మీ ప్రయత్నాలన్నీ సఫలము కాగలవని నావిశ్వాసము.

శ్రీ వేదాంతకవిగారి సన్మాన సందర్భమున పంపిన ఆహ్వానము చేరినది. సాహిత్యాభిమానులందరి ఆశీస్సులు, అభిమానము వారికున్నది.

భవదీయుడు,

పి. తిమ్మారెడ్డి.

కవిహంసా!

వ్యాకరణవారాన్నిధి శ్రీ వడ్లమూడి గోపాలకృష్ణయ్యగారు

భవదీయాతుర చతురింద్రియమహా
　　ప్రాగల్భ్య దీవ్యచ్ఛటన్
గవిహంసా! గణనీయ నవ్యకవితా
　　కావ్యప్రపంచంబునన్
నవనీతాంచిత శబ్దతత్త్వవిదులన్
　　సత్కావ్యులన్ మెచ్చి దుష్
కవిసామ్రాట్టులఁ గాలఁదన్నితివి నీ
　　సాహిత్య సౌహిత్యముల్
వివిధమ్ముల్ శతథా శుభంకరములౌ
　　వేదాంత కవ్యగ్రణీ!

వడ్లమూడి గోపాలకృష్ణయ్య

విజయవాడ

8-11-1955

NEW DELHI D/ 2—11—55

ఏనుగంటాలి నధిష్ఠించి
కన్నగన్న నోములు
పండించిన మహాకవి
శ్రీ వేదాంతకవి సమ్రాట్కు
మహారాజశ్రీ ఆహ్లాదాభి
వందనాలు. మహారాజశ్రీ.

ఆర్యా,

వేదాంతకవి సన్మానసభలను గూర్చి మీరు నాకు పంపిన ఆహ్వానాదికము చేరినది. సంతోషము. సభకు నేనువచ్చుటకు అవకాశము లేదు.

శ్రీ వేదాంతకవికి ఈ సన్మానోత్సవము ఉదాత్తసూచన చేయుటకు ఉత్సాహమిచ్చుగాక! శ్రీ శివానుగ్రహములవలనను, శ్రీ జనని కృపాకటాక్షవీక్షణములవలనను వేదాంతకవికి సమస్త సన్మంగళాని భవన్తు.

ఇతి శమ్ శ్రీ శివశంకరస్వామి.

అయ్యా,

శ్రీ వేదాంతకవిగారిని గౌరవించడానికి మీరు కావించే మహోత్సవం జేగీయమానంగా జరగాలని కోరుతున్నాను. మంత్రులూ పండితులూ, కవులూ, మీవంటి రసజ్ఞులు, – ఇందరు పూనుకొని శ్రీ వేదాంతకవిని పూజకావిస్తున్నారు; దానికి వారు ఎంతయినా అర్హులు. వారికి నా అభివందనాలు అందజేయించండి.

కష్టవార్త ఏదో హఠాత్తుగా వినినందువల్ల, నేను ఉత్సవానికి రాలేకపోతున్నానని ఎంతయినా ఖేదపడుతున్నాను.

Simla House,
Habidullah Road,
Thyagarayanagar,
MADRAS.

చిత్తగించవలెను.
దే. వేం. కృష్ణశాస్త్రి,
25-10-55



26_10_55 సభాధ్యక్షులు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు



27_10-55సభాధ్యక్షులు: శ్రీ శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రిగారు



సభాప్రారంభకులు: శ్రీ ఆవులగోపాలకృష్ణమూర్తిగారు



సభాప్రారంభకులు: శ్రీచుండూరి వేంకటరెడ్డిగారు

శ్రీ ర స్తు (శ్రీరస్తాత్)

నవీనవాఙ్మయ నన్నయభట్టు,

శ్రీ రాయప్రోలు సుబ్బారావుగారు, సికింద్రాబాద్.

అక్షయకామనీయక మయంబయి ఇష్టపదార్థమై అశో
కక్షత కోమలంబయిన కల్పిదుపశ్రుతిసంది తత్కలా
వేక్షణ జాగరూకులయి విశ్వసుమంగళసూక్తిసంహితా
దక్షిణులైన సత్కవుల ధారణకున్ జయమాను గావుతన్.

వేదాంతకవివరేణ్య కలాదీపావళికి మంగళంబగు కృష్ణా
గోదావరీ పయస్స్వాస్వాదనరతి కవులు స్నేహపాత్రలు నింపన్.

బంతులవంక తీర్తువు సువర్ణలతన్ చిగురాకు పచ్చినం
టింతువు పావురాల పలిటీలను నర్తకి విభ్రమంబు ల
ర్పింతువు మాటలోన మురిపెంబు స్వరంబున కోఅడంబు వే
దాంతికవీ! భవత్కవిత కంజలినిత్తు మహాంధ్రభారవీ!
అతికరినమైనపగడ మమితికాంతంబాయె కాంగమృదులాధరమై
నుతియింతురె కవులు? వంచితులయినంగాక కవివశీకరణోక్తిన్.

అతికుశలావతార్థికమహర్షి సరస్వతి- కాళిదాసభా
రతి బహునర్మనాట్యరతరాగిణి - పావని ధీరవైదిక
శ్రుతిభవభూతివాణి-మృదుచుంబన సుందరి దండిసూక్తి ఏ
కృతిమదనంత గీఃఖనిలికన్ తలవంచి నమస్కరింతుమో.

సికింద్రాబాదు
44 స్నేహానగరం
మన్మథ మహానవమి

రాయప్రోలు సుబ్బారావు

ఆ శీ స్సు

కవయిత్రి. శ్రీమతి కాంచనపల్లి కనకాంబగారు, విజయవాడ.

పురహరుని శిష్యసేయడు ధర వేదాంతకవి యెంతొ ధన్యుడు తనవే
సరసకవిత్వపు ధోరణి నిరంకుశాఃకవయయనుట నిజమొనరించెన్.

కానుక

నవయుగ కవిచక్రవర్తి జి. జాషువాగారు, గుంటూరు - 2.

గంగ్రాజుచేత భిక్షాపాత్రబట్టించు కవిరాక్షసుని నోటి కఱకుదనము
హాస్యవాక్చతుర విద్యామండితుండైన తెన్నాలిరామలింగన్న బిరుసు
అవసానదశయందు నాత్మగౌరవము గోల్పడనట్టి కవిసార్వభౌముకిది
తిట్టిజోహారకోట్లుబెట్టించుకొనిచన్న అడిదమునూరన్నగడుసుదనము
అంతరించిపోయెనని బిట్టుదురపిల్లు తెలుగువాణిగుండెదిగులువాయ
విజయవాడనగరి వేదాంతకవినోట నూడిపడియె నతిశయోక్తిగాదు.

పంతముబట్టి నేటికవిపండితకోటి చరించుచున్న ప్రాం
ఛంతలసంచరించక, యపూర్వసుధామయమార్గగామివై
దంతిరథాధిరోహసముదగ్రయశస్సు గడించినావు, వే
దాంతకవీ! భవత్కవనధాటికి నూటపదారుకానుకల్.

జాషువ.

కవిరత్న కానుక

శ్రీ పామర్తి వేంకటరమణారావుగారు, నన్నయపీఠము. తణుకు.

శ్రీవాణీ గిరిజామనోహరుల సంసేవించు వాణీశ్వరా !
శ్రీవాణీ గిరిజాశ్చిరాయ" యనుచున్ శ్రీకారమున్ దిద్దు సం
శ్రీవాల్లభ్యయశస్వి భారతకథా సీమంతినీవల్లభా
శ్రీవేదాంతకవీంద్రు వాఙ్మయజగత్క్షేమంకరున్ బ్రోవుమీ !

అహో విచక్షణా చక్షుపీ యలఘు పండితకవి - కవికులాలంకార ! త్యాగమూర్తి
వెలయు స్వాతంత్ర్యభారత వీరుడితడు జట్టి యాంధ్రభాషారస చక్రవర్తి.
అక్షరతపస్వి నిశితవిచక్షణాత్మకుండు పర్జన్యగర్జన కోవిదుండు
తెలుగుతల్లికి నటరాజు తెగడువాడు వట్టిభట్రాజుకుకవులై భజనసేయు
వందిమాగధకవుల నిర్భయముతోడ విశ్వవిజ్ఞాని సూక్తికి చేరమాళి
కాళిదాసు - స్థితప్రజ్ఞగరిమవాడు శ్రీమహాకాళిమూర్తిమ శ్రీవిహారి
తాను సన్మానములుగాంచి తానెకవుల రత్నములసేరి తనదు దర్బారునందు
దీవెనలతోడ భూరిసంభావనలిడు రాజు గోపాలమిత్ర సమ్రాట్టు రసిక
కోరి! పట్టాభిషేకమ్ము సుందరాంగి శారదాదేవివర్ణింపసరిపసిలచె
వర్తిలపంచాస్యమయిసభాప్రాంగణమున విజయవాడను సన్మాన విరులజల్లి



తెనుగుతల్లి నాటకం కృతి స్వీకారం.

సన్మానం.



శ్రీ అక్కినేని నాగేశ్వరరావు, (సినిమాయాక్టర్

తరుణకవిరత్నకానుకల్ ప్రాంజలులను ప్రేమ గైకొని దుర్గదీవించునట్లు
అమ్మ ! సెలవొసంగుముతల్లి - యిమ్మ శుభము - శ్రీజగజ్జననీ కవిశేఖరమణి
భక్తనీరాజనమ్ముల ప్రస్తుతులను వాఙ్మయారామకోకిలవాణివగుచు
మాన్యతలగాంచుచు కవిసామ్రాట్టువగుచు.

శ్రీవాల్మీకి పదారవిందములకున్ చిత్తమ్ము హత్తించుచున్
నీవాగ్మాధురివాణి హస్తమున మాణిక్యాలవీణాస్వనాల్
గావింపన్ రఘువీరగాథలను పల్కన్నేర్తు కవ్యగ్రణీ
శ్రీ వేదాంతకవీశ! నీకు జయమా శ్రీరామునాశీస్సులన్.

తిరుపతి వేంకటేశ్వరులతీరున శిష్యుడు పట్టభద్రుడై
వరలుచు నేగ్నునెక్క మనవాడను శ్రీవిజయాభిరాముడై
వరకవిసార్వభౌమబుధవర్గము పాలితపాలకోత్తముల్
కరములబట్టి రాశివనికాయపు సౌరభపుష్పమాలికల్
గళమునవైచి రాశివనిగారపు సౌరభపుష్పవల్లరుల్
శిరమునజల్లి రాశిప్రసిద్ధపరిమళగంధరాజముల్.
నేటి జయాభిషేకములు నీకగుపెద్దగి గండపెండెరం
బేటికి పెక్కుమాటలు మహీసురభాసురవ్యాసభారతీ
ధాటికి నీవు రాయలవు దాల్చగ పెద్దనవంటివాడవున్
సాటికనంగరామ కవి శారదనోచిన నోములిన్నియున్,

కవిరత్నాయని సత్కరించితివి భాగ్యాతిశ్యభారావముల్
తవణింపన్ భవదీయ నిండుమనమున్ దప్పంబుదర్పంబుకున్
కవులన్మెచ్చెడువారి నొల్లవుగదా క్ష్మాపాల నీరాజ్యమున్
భువిలోబొల్పత రామరాజ్యమగుచున్ పుంభావవాణీ (కవి) దృశా ! (గురూ)

శ్రీమద్వేంకటనాయకుండ భవసంసేవ్యుండు శ్రీరాముడున్
శ్రీమాతంగకుమారి మంజులకళా సీమమ్ము శ్రీకాళికా
భామారత్నము - శేషభూషణుడు శశ్వత్కీర్తి సత్కీర్తుడా
శ్రీమా వేదవిశుద్ధభారతికి నాశీర్వాదముల్ గూర్చుతన్.

చీకటిపువ్వులో సిరులనుగురియించు ప్రౌఢకవీంద్రుడీ రసవిహారి
కోకిలస్వరములో కలికించివెన్నెల పిల్లకు తొలకరితల్లి - అమ్మ
సంగీతరాణికి సాహితీవరువకు ముమ్మూర్తి దాంపత్యము నిడు తండ్రి
పదునారుపద్యాల పదహారుకళలను శిల్పానబూయించు శిల్పిభవుడు
తనదు పట్టాభిషేకాన దనరజేసె వరుని గోపాలకృష్ణు భావాలబరిణ
నేమిచూచుకు వాకొనె నేమొకాని విజయవాడను జయపీఠివెలసెనెల్ల.

తెనుగుపురాణ నన్నయసుధామధురోక్తి సమీక్షచేయుచో
మణులను చేర్చికూర్చితివి మంజులవాఙ్మయరత్నహారముల్
గుణమణి నన్నపార్యునకు గూర్చెదు పండితభక్తకవీంద్రమండలుల్
మణిగణ హారతుల్ బిరుదమాలలు గూర్చి నేడు సత్కవీ! (శ్రీమహాకవీ!)

ఇట్లు,

పామర్తి వేంకటరమణారావు

ప్రశంసా పద్యరత్నములు

శ్రీ మందరపు సత్యాచార్యకవిగారు, విజయవాడ.

శ్రీకాళీ కరుణా కటాక్ష విభవ శ్రీమూర్తివంతంబుగా
జేకొంగల్గిన భక్తవర్య, భువన శ్రేయంబె కావ్యంబుగా
వాకొంగల్గిన సత్కవీంద్ర, రససంభావైక భాషాకళా
రాకాచంద్ర, రవీంద్ర సత్కవియటుల్ రాణించు విశ్వంబునన్.

సరసోదార గభీర భావకవితా సామ్రాజ్య సామ్రాట్టువై
వరణీయంబుల పెక్కు సత్కృతుల నిర్వక్రప్రౌఢి సృష్టించి, సుం
దరమందారముగా ప్రజావళికి మోదంబున్ బ్రసాదించి, స
ద్బిరుదుల్ గాంచితి వాంధ్రవీరకవివై: వేదాంతకవ్యగ్రణీ!

రమణీయభావ సద్రస పరిపూర్ణ విఖ్యాతంబులౌ పద్యకావ్య వితతి
అనుభూత సంఘటనాత్మకంబులు, కరుణా సన్నివేశముల్ నాటకములు
వ్యవహార భాషాప్రవర్ధిత సంఘసంస్కరణాయుతములు వచనరచనలు
సారస్వత తత్త్వసార నిర్వచన సంభరితంబులగు సద్విమర్శనములు
శ్రోత్రమాటలు, పాటలు, కూర్పుచేర్పు నిత్య నూతనమై యొప్పు నీదుకృతులు
తెల్గుభాషామతల్లి సంతృప్తినొంద; కరమొనర్చితి వేదాంతకవి వసంత.

నవరసభరితంబగు నీ కవితాఝరి, నింగిదిగిన గంగానదియై
ప్రవహించె నాంధ్రభువి, సంస్తవనీయంబై తనర్చి సత్కవిచంద్రా!

సంస్కృతాంధ్రాంగ్ల భాషా విచక్షణుడును సచివవర్యుండగు చంద్రమౌళి
సరససాహిత్య రసాలోపవనకళా మదనుడు సంజీవ మంత్రివరుడు
సముదారచరితుండు సత్కార్యధుర్యుండు కీర్తివిస్తారుండు మూర్తిరాజు
కవికులాలంకార ఘన బిరుదాంకుడు లక్ష్మయ్యనాయుడు రమ్యయశుడు
భవదనంత కళావిభవంబు చెన్ని స్థానిక ప్రముఖులెల్లరు జరుపు సభను
నిర్వహింపగబూని రపూర్వశోభ సద్యశః సాంద్ర వేదాంత సత్కవీంద్ర.



ప్రార్థన.

కోశాధికారి:

జారోహణము :సోష క గు

పంచరత్నములు

పల్నాటిసోదరకవులలో నొకరగు

బ్రహ్మశ్రీ కన్నెకంటి చినలింగాచార్యులుగారు,

శ్రీ వాగ్దేవి నిరతమున్ మా వేదాంతాఖ్యకవిని మనసార "చిరం
జీవ, సుఖీభవ" యనుచున్ దీవించుత పసపు పసిడితీవెల చేతన్.

దయయును, సత్యమున్, శుచియు తాల్మిగలాడవు సర్వసజ్జనా
శ్రయుడవు, నీవు చక్కగను సంస్కృతకావ్యచయంబులన్ సమ
న్వయ మొనరింపజాలు ప్రతిభన్ గడియించితి, వెల్లచోట్ల ని
ర్భయత నుపన్యసింపగల పండితమూర్తివి మిత్రరత్నమా.

సంతతమున్, దేవిన్ బూజింతువు, కడుకమ్మగా రచింతువు "కవనం
బంతయు, నాకటే" యను వేదాంతివి, వేదాంతకవి! చినసుభవి! సుకవీ!

తత్త్వజ్ఞానసంయుత మానసుండవై భూసురాన్వయమున బుట్టినావు
విద్వాంసుడగు చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రి చెంత విద్యల నభ్యసించినావు
కవనామృతమునకు, కల్లోలినుల నంగమించు కావ్యముల రచించినావు
భారతదేశ సేవాధర్మమునుబూని, చెరసాలయందు కష్టపడినావు
దేశదేశంబులెల్లను దిరిగినావు స్వీయపాండిత్యమును ప్రదర్శించినావు
తెలుగుతల్లికి తండ్రివై యలరినావు ఘటితసామ్రాజ్య! వేదాంతకవివరేణ్య!
నీకున్ నీ సంతతికిన్ నీ కాంతారత్నమునకు, నీ బంధుజనా
నీకమునకు దీర్ఘాయువు చేకూరిచి ప్రోచుగాత, శ్రీకంఠుడిలన్.

కన్నెకంటి చినలింగాచార్యులు

జయాభివందనపద్యహారము

శ్రీ తోటరామారావుగారు, విశాఖ.

శ్రీజయవల్లి పాదసరసీరుహ సేవ సమాచరించి స
త్పూజిత భాగ్యసంచయము పొల్పెసలార గడించి శారదాం
భోజయ ఘంటికానినద భాంకృతి మ్రోయగజేసియుంట న
వ్యాజమహత్తరంబగు జయమ్ములభించెను నేడు మిత్రమా!

జిలిబిలి పల్కులన్ రసము జిప్పిలజేయు కవిత్వచాతురిన్
పలుకుచెలందిసొంపు ప్రతిభన్ భువి నాటెడు కావ్యముల్ భళీ
వెలయగ జేయుటన్ ప్రజలు వేడుకతో జయపత్రమీయగా
వలచిరి సత్కవీశ్వర! ముదంబిదియెంతయు నాకు జూడగన్.

జ్ఞానధురీణ ! భారతిని సంతసపెట్టిన యోగ్యభాగ్య స
న్మానమిదంచు నమ్మెదను నర్తిలి నీ కవితావధూటి స
న్మానయశమ్ము తెల్గురచనావళినిచ్చి నిరంతరమ్ము లో
కానఁ గవీశ్వరుల్ మురియ గౌతుకహేతువుగా వసించెడిన్.

ఆంధ్రగౌతమీ వారి యానందసుధలు కవులంబ్రోచెను మన గొప్పగడ్డయందు;
ఆంధ్రగౌతమీ వారి యానందసుధల పోల్కి గవులఁబ్రోచెదు నీదు పుణ్యకవిత.

దీనార టంకాల తీర్థమాడినయట్టి శ్రీనాథువాణి వరించెనిన్ను
సంస్కృతాంధ్రములందు జవులూరవలపించు పెద్దన్నవాణి నీ యొద్దజేర
పిర్యమార విహరించు పినవీరభద్రుని శృంగారవాణి నీ చెంతజేర
జెలఁగు వొయ్యారముస్ జిగురొత్తనటియించు సూరన్నవాణి నిన్జేరియుండె

ననగ గావ్యముల్ రచియించినావునీవు, "ఆంధ్రబెర్నార్డుషా" యంచు నాంధ్రులెల్ల
నిన్ను గొనియాడ ఘనతగణించినావు, శుభము "వేం ంతకవిచంద్ర" శుభమునీకు.

విజయవాడ } తోట రామారావు
తే॥ 26-10-1955 } వి శా ఖ.

అభినందన పద్యరత్నములు

అభినవత్యాగరాజు, నిట్టాల సూర్యనారాయణగారు, పెనుగొండ.

నాడు శ్రీకృష్ణరాయ భూనాయకుండు పెద్దనార్యుని గజముపై వెలయజేసి
విజయనగర పురంబున విశ్రుతముగ జేసినంతటి గౌరవ శ్రీలు నేడు
అవని శ్రీమూర్తిరాజు వేదాంతకవికి విజయవాడ పురంబున వెలయునట్లు
అట్టి సన్మానమొనరించి జయముగాంచె శ్రీనివాసుండు మిమ్ము రక్షించుగాత.

విజ్ఞాన గుణనిధి విష్ణు సంభూతుండు వ్యాసుండు వ్రాసిన భారతంబు,
పరమధర్మ నిధాన పంచమ వేదమై పరమ ప్రమాణమే భారతంబు
మానవకర్తవ్య మార్గబోధకమను ప్రఖ్యాతి గన్నట్టి భారతంబు
భారతజాతీయ భవ్యతపః ఫలమైరహినొప్పు శ్రీ భారతంబు

ఆంధ్రలోకంబు వీనుల్ల నభినుతింప శ్రవణ శుభగంబు మధురిమా సరసరీతి
రచన పచరించి ధాత్రిని ప్రతభగొనిన ఘనత రాష్ట్రీయ సంస్థాన కవివరేణ్య
కృష్ణ కవిరాజ నీకిదె కేలుమోడ్తు.

పలికితివి భారతమ్మును పలికితివి రామకథ సెబాసని మెచ్చన్
పలికితి భాగవతమును పలుపలుకు లకేలనీవు భారతివి కవీ.

సంస్కృతాంధ్రములందు సజ్జనుల్ కొనియాడు పాండితీ గరిమచే వరలినావు
వేదవేదాంగాది వేత్తవై విజ్ఞాన మూర్తివై విఖ్యాతి బొందినావు
చాలగా తెలుగులో సద్గ్రంథముల వ్రాసి భాషాభిమానివై వరలినావు
పల్కు పల్కున మంచి భావముల్ జనియింప చాతుర్యమును జూప జాలినావు
అట్టి సుగుణాలవాల విద్యావిశాల కేశవార్చనశీల సత్కీర్తిలోల
ఆంధ్రబెర్నార్డుషా యను ఖ్యాతివడసి అలరు శ్రీ జగజ్జనని వేదాంత సుకవి

ఇట్లు
తంగేడిపూలు బంగారుబాబు

పంచరత్నములు

భక్తకవయిత్రి, శ్రీమతి అనుపోజు చంద్రకాంతమ్మగారు

శ్రీలుచెంగిన నీదివ్య చిత్రకవిత ప్రభలు గొల్పగ నే వింటి భవ్యచరిత
ప్రవిమలంబైన వేదాంతపరనములరు నీ యశఃకాంతికిదే నేడు నియతితోడ
వినతిజేసెదనయ్య నా వేడుకలర వేదవేదాంతకవి చంద్రవిమలసాంద్ర.
దయయు సత్యంబునెప్పుడు తాండవింప ప్రియముతోడను నెల్లర ప్రీతిగనుచు
కవులగాయకు లనుజాలగతిదలచిన భవ్యమూర్తివి వేదాంతభాస్కరుడవు
కాశీమహాదేవి కళ్యాణసుతుడవై వెలసినావయ్య సద్విబుధులందు
ఆంగ్రతనయునీదు అమలమౌ రచనల కవితామతల్లిని ఘనులుపొగడ
నల్పజ్ఞురాలను యనఘనీచరితంబు ఆనందభరితనై యలరినేడు
పండితాగ్రిణ్యులు భారతీ నిష్ఠులు నిండినసభలోన నిలచినేను
శక్తికొలదిగ నీయశశ్చంద్రికలను విన్నవించితి నాచిన్న విరచితమున
విశ్వకళ్యాణ కవిత సర్వేశ్వరునిగ నెనరు నిన్నెన్న నోసెంత నిర్మలాత్మ
పండితానంత వేదాంత భాగ్యవంత.
ఆంధ్రనాయక ఆనందమలర మీదు కావ్యకన్యకు కళ్యాణఘనతనిచ్చె
మూర్తిరాజు శ్రీమూర్తియైముతియనట్లు ఆంధ్రధీరులు కాశీశ్వరాహ్వయులును
కనకవర్షంబు మిముముంచగణ్యవరులు మూర్తిరాజు శ్రీ విష్ణువై ముదముగాంచె.
ఇంకనెందరో ఘనవరులెలమి మిమ్ము గజము నారోహితునిజేసి ఘనతగాంచి
నిరుపమానంద నిలయులై నెగడినారు విజయవాడను విజయులై వెలయుమీకు
వీరికందరి కానంద విజయములను గలుగజేసిన కనకదుర్గాంబజనని
నెల్లవేళల సేవింతు నుల్లమలర.

శ్రీమతి అనుపోజు చంద్రకాంతమ్మ,
భక్తకవయిత్రి.

ప్రశంసాపద్యములు

ఉభయభాషాప్రవీణ, శ్రీ ప్రభల వేంకటసుబ్బయ్యశాస్త్రిగారు.
విజయవాడ.

పండితబృందముల్ బహుళభావనచేసి నుతించునట్టి మీ
దండికవిత్వసంపద కుదారులు మెచ్చి బహూకరింపఁగా
పండుగరోజులందు బహుభంగుల నీబెజవాడయందునన్
మెండుగ మోదమందితిమి, మేదిని గాంచితికీర్తినెంతయున్.
లోకమునం గవీశ్వరులు, లోకహితార్థము గ్రంథముల్ సదా
ప్రాకటమౌ విధంబుగను వ్రాసి సుశాసకులౌదు రెంతయున్
లోకప్రశస్తకావ్యములు లోనుగ వ్రాసినవారి ధీయుతుల్
వీఁకవహించి మీరచన వీఁగక మేము నుతింతు మెప్పుడున్.
మీకనకాభిషేకమును మీరలు దంతిని నెక్కియుండుటన్
మాకును జూడఁగా ముదము మానసమందునఁ గల్గె తెన్నగాఁ
మాకును మోదమయ్యెఁ గవిమండలభూషణ మౌకవీశ్వరా
కైకొను మాప్రశంసలను గౌరవమించుక యుంచి మాయెడన్.
ఎఱిగియున్నవాఁడ నింతకుఁబూర్వంబు కవితనీవు చెప్పఁగలుగుదంచు
గాని యింతలోనఁగను నెక్కుడవటంచు లేశమైనఁ దలఁపలేదు మేము.
పురవరంబగు బెజవాడపురమునందు పౌరులెల్లరు నినుఁ గాంచి భళిరయనఁగ
నేనుఁగనెక్కియూరేగితివీవు చిన్న ధన్యుఁడవయితిగాదె వేదాంతసుకవి.

సాటియెవ్వరు?

శ్రీ నూకరాజుగారు, విజయవాడ.

అఖండ కవితాసాగరుండై - అద్వితీయవిమర్శకుండై
'ఆంధ్రబెర్నార్డుషా' యని - అసమాన బిరుదమునొందినాడు
సాటియెవ్వరు? పోటియెవ్వరు? - మేటియగు వేదాంతకవికి?
తెలుగుతల్లి నోముపంటగ - వెలసినాడు విజయవాడలో
తెలుగుసారస్వతమునకు - తీర్చిదిద్దగ నిలిచినాడు
సాటియెవ్వరు? పోటియెవ్వరు? - మేటియగు వేదాంతకవికి?
నవరసమ్ములు నొలుకుచుండెడు - నాటకాలను వ్రాసినాడు
ఆనందరత్నాకరములోన - ఆంధ్రజనులముంచెత్తినాడు.

పాటియెవ్వరు? పోటియెవ్వరు?-మేటియగు వేదాంతకవికి?
కమ్మకమ్మని కావ్యఫలములు విర-జిమ్మినాడు తెనుఁగుభువిపై
తెలుగువారికి కల్పతరువై-తీర్చినాడు కవితకరువు .
పాటియెవ్వరు? పోటియెవ్వరు?-మేటియగు వేదాంతకవికి?
విజయవాడరాజధానిగ-విశాలాంధ్ర కవితరాజ్యము
నిశితవిమర్శఖడ్గధారియై-ఏలునిరంకుశకవిచక్రవర్తి
పాటియెవ్వరు? పోటియెవ్వరు? -మేటియగు వేదాంతకవికి?
తెలుగుసాహితిప్రపంచానికి- వెలుగునొసగే కవిద్యుమణీ!
పెద్దకవులకవితదోషముల్-దిద్దబూనిన ధీవిశాలి ...
పాటియెవ్వరు? పోటియెవ్వరు?-మేటియగు వేదాంతకవికి ?

నూ క రా జు

మ ధు ర మా లి క

శ్రీ జి. వలరాజుగారు. గుంటూరు.

స్వాగతమ్మిదె! సుకవిశేఖరా! నీ కిదే-గేయమాలిక-ఓ! కవీ-
తెనుఁగువీధుల దీర్చి వెలిగె-తెనుఁగువారలు తరలివచ్చె
తెనుఁగువనితలు హారతిచ్చె-చమవుగల మా తెనుఁగుకవికి-
వసుధనిండిన నీదు కవనపు-రుచిని మరగిన మాదుహృదయం
మరచిపోవదు నీదు పాండితి-హాసాదులటగో! ఓ! కవీ-
బిరుదులు నీ వడగినచో-పొరలివచ్చు పాదయుగళి
కోరి నీవు కలముబూన-తరలివచ్చు మధుకావ్యం-
రాటుదేలిన నేటి నటకల-మీటుచుండిన మేటికావ్యం
కులికి పలికే "తెనుఁగుతల్లి"మా-జీవితాంతపు కల్పవల్లి-
మధుర మంజుల పద్యబాటలో-సుధలుచిందెడి గద్య వాటిలో
వజ్రదీడిక నీదు ప్రౌఢికి-ఉజ్జెదెడిల యాంధ్రభూమిలో
కమ్మని నీ మధుకవనం-ఇమ్మహిలో వ్రాయలేరు
ఇంపగు యీనాటిసభలో-గుమ్మయ్యెను తెల్గుదనము-
అంతులేని రసికులలో-వేదాంతకవికిసన్మానం
పండిత, కవి, గాయకులలో-నిండిపోయె యీ రంగం
పండిపోయె మాహృదయం-

రచన: "వలరాజు"
(జి. జాషువాగారి కుమారులు)
గుంటూరు

మహాకవి శ్రీ వేదాంతకవిగారి సన్మాన సంఘం

అధ్యక్షులు :

శ్రీ చింతలపాటి సీతారామచంద్ర వరప్రసాద మూర్తిరాజు
ఎం. ఎల్. ఏ., పత్తేపురం (ప॥ గో॥)

ఉపాధ్యక్షులు :

శ్రీ యం. ఆర్. అప్పారావు, ఎం. ఎల్. ఏ.
(కుమార రాజా, వుయ్యూరు)

కవికులాలంకార శ్రీ జవ్వాది లక్ష్మయ్యనాయుడు, ఎం. ఎల్. ఏ.
(జమీందారు, పెనుగొండ)

కోశాధికారి :

శ్రీ రాయని రాములు పాత్రుడు
విజయవాడ - 1.

సహాయకులు :

శ్రీ బి. ఏ. రాజు

శ్రీ దేశిరాజు పుండరీకాక్షుడు
ప్రొప్రయిటరు : టెక్నో కామర్స్, విజయవాడ - 2.

లంబోదరుడు

రాజప్రముఖుడా
గజరాజ ప్రముఖుడా
రోజురోజు నీ కరుణకావలసినదే
కొండల చక్రవర్తికూతురు నీమాతరా
అండపిండ బ్రహ్మాండము లణగిమణగి నీకుమ్రొక్కురా
॥రాజ॥

మేధావంతులు మేల్కొనెడి శ్రీ
వేదాంతకవి సన్నుతికి పెన్నిధికి ॥రాజ॥

నేషనల్ మార్చింగ్ సాంగ్

వీరభారతావని-విశ్వశాంతిదాయని
అహింసావిహారిణి-అహంకారదూరిణి
నిఖిలభువనదినమణి-నిగమజనని శుభఘృణి ||వీర||
ధర్మచక్రధారిణి-కర్మశూరకారిణి
విచక్షణాస్వరూపిణి-విజ్ఞానభాగ్యధారుణి ||వీర||
ఐక్యసౌఖ్యగేహిని-ఆధిక్యలోక్యమోహిని
కవిత్వగానవాహిని-గంధర్వ నగరిశోభిని ||వీర||
సస్యరత్నభూషిణి-సత్యవాక్యభాషిణి
వసంత వనవికాసిని-అనంతధనసుహాసిని ||వీర||
భోగరాజరాగిణి-త్యాగరాజభాగిని
మహాత్మబోధపావని-మహాప్రతాప గోత్రిని
వీరభారతావని-విశ్వశాంతిదాయిని
అహింసావిహారిణి-అహంకారదూరిణి
నిఖిలభువనదినమణి-నిగమజనని శుభఘృణి

ప్రసిడెంట్ ప్రసాద్

రాజరాజనరేంద్రుడుకాదూ - మా రాజేంద్రప్రసాదూ
శాంతిదాతకు - చామంతిమనస్సు
కన్నులవెన్నెల - కాయించుతపస్సు
రాజరాజనరేంద్రుడుకాదూ - మా రాజేంద్రప్రసాదూ
పారిజాతము - వానిజీవితము
వీరభారతము - వీనిజాతకము
రాజరాజనరేంద్రుఁడుకాదూ - మా రాజేంద్రప్రసాదూ
రసికిశోరికి రసవిహారికి - అనంత వసంత జయంతుఁడై
పసందుజేసెను - భరతఖండము
రాజరాజనరేంద్రుడుకాదూ - మా రాజేంద్రప్రసాదూ
వేదాంతకవి లేఖిని - విశ్వోత్కరదరహాసిని
విశ్వాసముతో విన్నవించెను - ఆశ్వాసముతో సన్నుతించెను
రాజరాజనరేంద్రుఁడుకాదూ-మా రాజేంద్రప్రసాదూ.

మహాత్ములు

శక్రాదుల్ తెలతెల్లబోయెడి అహింసాజ్యోతి వెల్గించి భూ
చక్రంబీవాక రాట్నచక్రమున నిష్టంద్రిప్పి యీసృష్టి ని
ర్వక్రప్రేమ హిమాలయాగ్రమున లేపం దర్లినావయ్యా ? రా
జక్రీడా ధరణీత్రివిక్రమ భుజస్కంధమ్ములో బాపుజీ !

2

నలుబదికోట్లఁబుత్రులను నాల్గుయుగాల వరాలనోము పం
టలుగ ఫలించుకొన్న రతనాల గృహంబున పెద్దగుండముం
నిలువునవేయబడ్డ దిక నిల్వదుభారత వృద్ధమాత ఈ
కులమతజాతి రక్కసుల కొంప మహాత్ముని దక్కనిచ్చునా.

3

పదిలముగా దురాగ్రహ ప్రవాహమునాపెడి కట్టగండి ప
డ్డది యెగబడ్డ వాహిని యెడారిగ జేసెడిదాక యింక తే
లను మనవీరభారత కళానవరత్న హిమాలయంబు యీ
గుదురున శాంతిదాత మనకుం శతజన్మలకైన మొల్చునా ?

4

ఈ రవిఅస్తమించని మహీతలచక్రము నేలినట్టి దు
ర్వార నిరంకుశ ప్రభుపరాక్రమ సింహుల నూలుపోగుతో
ధారుణి గట్టివేసి యుగధర్మముమార్చు మహాత్మునిన్ మహా
క్రూరమృగాలు మ్రింగె కనుగొమ్ము మఱెంత దరిద్రముండునా ?

5

ఇల బోసినోటి నవ్వుల తొల్కరికి
పండుచున్న చేలిక మండుచుండునేమొ
సర్వసర్వం సహాస్థలినూపు రాట్నచక్రము
నేఁడు మదురుపై బ్రతుకునేమొ
విశ్వభారతి శాంతివీణామీటిన
భగవద్గీత చదపుర్గుపట్టునేమొ
భువనమ్ము లవలీల మోయువానిని
మోయు పాదఁతు లెవరిపైనబడునొ

కూడుగుడ్డవెలితిచేసి యూడిపోసి
దూసిపోసి బహిష్కారదోషవహ్ని
యందు మాడ్చు పెద్దతలలముందు హరిజ
ను లెచట తలదాచుకొనియుందురో జగాన.

6

శపథమువట్టి గెల్చిన విశాల ధరావలయమ్ము నీ భుజ
మ్ముపయి మహాత్మ డుంచి చనిపోయె జగజ్జనకుండుగా కటా!
ఇపుడు స్వతంత్రభారతమహీ మహిళామణి తండ్రిలేని బి
డ్డవగిది నిన్ను నమ్ముకొనె డస్సినదై యిల నెహ్రూధీనిధీ.

7

విశ్రుతకీర్తి కెక్కెడి నవీన మహాయుగభార మెంతయో
నీ శ్రమమీదఁ బడ్డది, వినిర్మల భావివిశాలవిశ్వ వా
ణీశ్రవణాలు నీదు కమనీయవచోరమణీయసౌఖ్య ల
క్ష్మీశ్రుతికోస మింక తిలకించుచునున్నవి నెహ్రూధీమణీ.

8

పుత్రుల్ పుట్టిరిగాని లేడొకడు నీ బోల్ జెట్టి ఏవజ్ర న
క్షత్రంబెంతటిధన్యయై పసిడిపూజల్ సల్పి నిన్ గాంచెనో
క్షాత్రక్షోణి కఖండ శౌర్యకుల సంగ్రామోగ్రపాదోధివై
గోత్రంబెల్లకుదించి లేపితివి దిక్కుల్ బోసువీరాగ్రణీ.

9

పిన్నలు పెద్దలొండొరులు వెన్కఁ బ్రచండప్రతిజ్ఞఁబట్టి యా
శ్ఛిన్నయుఁ బాదువెట్టి చెరలందు శిరమ్ములిరుక్కొనంగ బ్ర
చ్ఛన్నవిధంబుగా నరిగి సర్వచమూచతురంగవార్ధి గై
కొన్న సుబాస్ శెబాస్ ! పగులగొట్టితి గుండెలు శత్రుకోటికిన్ !

10

ఏ యప్సరసచిట్టి కోయిలగొంతులో
ఘనయశస్సు వడఁగట్టినదో నీకు?
ఏపులిపిల్లలు కోపుకాచెడిచోట
సింహసాహసము వచ్చినదో నీకు?
ఏమహాకవి పరమేశ్వరాఖండ జాహ్నవి
చదివినదో? కట్నాలు నీకు?
ఏకోహినూర్వజ్ర మింత కాలానికి
చిరునవ్వు కబురుచేసినదో నీకు?

ఈ కఠినకర్కశ శిలా శలాకములకు
దిమ్మదిరిగెడు దెబ్బనొత్తిపయిఁదగిలి
మొలిచె జయశాసనాక్షరములు జగాన
స్వాగతము నీకు రమ్ము సుబాసుతంద్రి !

11

మురళీప్రసూన సమ్మోహనగానముఁ
గానమనెడిహాయి పేనినావు
ద్రాక్షామధుఫలరసాతురవత్తుస్థ
లము పిండి కావ్యపాకమిడినావు
లలితకళానంద జలపాత ముద్గాత
లూగించి హృదయమ్ములూపినావు
బహుమహోపన్యాస వారాశిధిమధించి
రత్నమ్ములేరి పేర్వడసినావు
మనములో కవనములో సహనములోన
విశ్వసౌందర్యవనము పుష్పించినావు
చేసుకొనినావు పట్టాభిషేకమింక.
చాల రెవ్వరు నీకు గోపాలకృష్ణ.

శ్రీ రామరాష్ట్ర విధాతృఁడు

ఈ మన రాజకీయ జగదీశ్వరులందున పొట్టివాయె మహా
ప్రేమవిపంచిమీటి బలవీరపరాక్రమసింహ శౌర్య సం
గ్రామ యశో విలాసులు వినమ్రతమ్రొక్కెడిరీతి పొట్టి శ్రీ
రాములు తెన్గుతల్లి కిల ప్రాణములిచ్చిబుణంబుతీర్చెరా.

మంత్రులు

తిరిగిమొన్నిబడులు తిరుగవై చినగూడ
ఐదుబడులె అంటవయ్యొనాకు
చలువపూచు షోడశకళాప్రపూర్ణుని
సంద్రమెట్లుకనెనో ? చంద్రమౌళి !

2

నీయధ్యక్షత కుల్కుచున్న సభ తండ్రీ ! కావ్యవిద్యల్లతా
శ్రేయోరాజ్యముగా చిగిర్చినది రాజీవాక్షులై జ్ఞానధా
రేయుల్ గానకళాప్రసూనకవితా కృష్ణాతరంగాలతో
నాయైశ్వర్యము రాసిపోసిరిగదన్నా ! చంద్రమౌళీశ్వరా !

3

ఎన్నో బర్వులువడ్డబండ్లు పయనం బిత్రోవపై జేసి నే
డన్నా చూడుము తత్తడుల్ మెడలుకాయల్ కాచి యెట్లుండెనో ?
కన్నుల్ పండువొనర్చు నీకవనసౌఖ్యశ్రీ రథంబెంతయో
విన్నాణంబుగసాగె రామచరితోర్విన్ చంద్రమౌళీశ్వరా !

4

దయ్యములైనశబ్దములు తాండవమాడెడి పద్యమల్లుటే
యియ్యెడ చాలతేలికసుమీ, యదిచక్కని శబ్దరేఖతో
వియ్యముసేయుచుండెడి కవిత్వముజేయుట కష్టమయ్యా ! యీ
నెయ్యముదక్కనట్టిడుము నీ సహకారము మంత్రిశేఖరా !

5

పుంజల్ లేచెడి రోజులందు కవనంబుల్పూచి క్రొందళ్కులి
చ్చెం, జీర్ణించెడి నందనంబులకు సుస్నిగ్ధప్రసూనాత్మవై
సంజీవయ్యా సునామధేయ ! కవితాసంస్థానధౌరేయ నీ
కెంజాయల్ సహకారశాఖలయి యెక్కెన్ దిక్కులన్నింటిపై !

6

గోపాలరెడ్డి !నీ భూపాలకత్వంబు తెనుఁగు చామంతిపూచినదిగాదె
సంజీవిరెడ్డి ! నీ జగదేకవిజయంబు తెనుఁగువెన్నెలపంట తెచ్చెఁగాదె
లచ్చన్న ! నీ శౌర్యలక్షణవిభవంబు తెనుఁగురాచరికంబు తేల్చెఁగాదె
వేంకటరావు ! నీ విశ్వవిజ్ఞానంబు తెనుఁగు కీర్తికళ విప్పినదిగాదె

నీ ప్రశస్తి నాగేశ్వరా ! నిక్కువముగ
తెనుఁగుతల్లి నోములకోట దిద్దితీర్చి
మోసి పట్టాభిషేకమ్ము చేసెగాదె
ఈ ప్రకాశమ్ములో దిశ కెక్కె నెపుడో !

ప్రేమ స్వరూపులు

దీర్ఘాయు రారోగ్య దివ్యభాగ్యములిచ్చు
        అన్నపూర్ణమ్మ నా కన్నతల్లి
అనివార్య శౌర్యసత్యాగ్రహోద్యమ శక్తి
        కనిన శంభుండు నా కన్నతండ్రి
చక్కని మోహనాక్షర సహస్ర
        ఫణిఫణాగ్రమణి మరీచి నాఘృతాచి
అఖిల విశ్వస్వరాజ్య పతాకమెత్తెడి
        భగవన్మతమ్ము నా మగతనమ్ము

కవన భువనాధిపత్యమ్ముఁ గట్టినట్టి
పడ్డికాసులవాఁడు నా దొడ్డ గురువు
ఏమితక్కువ యింక నా కెవఁడు లెక్క
బండ్ల కెత్తి నా వజ్రాల పంటనిత్తు.

2

సుంతయు దైవచింత మనసుల్ చిగిరించని డిబ్బపైన ని
శ్చింతగఁ బెర్గు జీవములు శ్రీరఘురామ చరిత్ర వీనులం
దింతయు వేయ వీ దిన మదేమి మహాత్మ్యమొ మూర్తిరాజ ! అ
ర్పింతును నీకు మంజులపరీమళకావ్యము కల్పతర్వుగో.

3

రాయని రాములా ! తెనుఁగురాజ్యము వెల్గెడిదాఁక నిన్ను నా
తీయని కావ్యవీణ వినుతించి మహాత్ముని దివ్యపాద ధౌ
రేయునిజేసి నీకిడు చరిత్ర పవిత్ర సహస్రభాగ్య దీ
ర్ఘాయువులెల్ల తల్లిచరణాబ్జములిచ్చు జయాభిషేకముల్.

4

శాశ్వతకీర్తిపూచెడిరసస్వర కావ్యగళంబులెన్నియో
విశ్వ మునింప నీజయము వీనులవిందుగ, మంచిరాజు నా
గేశ్వర ! తెన్గుతోట ఫలియించెడి సంపదలెల్ల రాజరా
జేశ్వరి నీ కొసంగుత రవీంద్ర కవీంద్ర గజేంద్రకోటితో.

5

విశ్వము నాట్యమాడెడి కవిత్వముగైకొని తెన్గుతల్లి నా
గేశ్వర ! నీ కళాభిరుచికే నవరత్న విభూషితాంగియై
శాశ్వతసౌఖ్యకేళి కనుసన్నలతో మునుదేల్చి ఎన్నియో
అశ్వము లిచ్చి కొల్చెను జిరాయువులున్నతులంది యేలుమీ !

6

విజయదశమినాడు వేదాంతకవికీర్తి
భువనమెక్క-జేసె మూర్తిరాజు
సభికులెల్లసురలు జయభేరిగొట్టిరి
విజయవాడదుర్గపేర్మికతన.

వేదాంతకవి

ఆనంద జలపాతం

శ్రీ సి. హెచ్. మూర్తిరాజుగారు, ఎం ఎల్. ఏ. ఆహ్వాన సంఘాధ్యక్షులు.

ఈ అతిరమణీయమైన ప్రకృతిమహదైశ్వర్య మనోహరాల్ని, యుగయుగ పరిణామాల్ని, సమస్త మనస్తత్వాల్ని కనిపెడుతున్న తన మేధస్సుని యింద్రధనస్సు చేసుకొని విహంగయానం చేస్తుండే ఆలోచన తనజ్ఞానత్రిలోచనం చేసుకొని కాలాన్ని గుర్తించి కలాన్నిపట్టి అక్షరనక్షత్రాల్ని ఆచరణలో పెట్టే కవే అని శ్రీ వేదాంతకవి గార్ని నాహృదయం ఆనందదృష్టితో తెలుసుకొన్నది.

చిగిరించి చిఱునవ్వుపువ్వులతో రాసులురాసులు యుగయుగ పరిణామాలుపోసి చూపిస్తున్న ప్రకృతి పరిస్థితులే తన స్థితిగతులుగా తీసుకొని నిరంతర నిర్నిద్రావస్థతో సాటిమానవలోకానికి వెర్రివాఁడుగా కనిపించి అనంతవిశ్వవిజ్ఞాన సౌందర్యరాశి యొగబోస్తున్న కవే అని యీ "ఆంధ్రబెర్నార్డుషా" బిరుదాంకితుల్ని నా నయనవీథిలో ఎప్పటికప్పుడు ఎందుకో చూడటం కలుగుతున్నది.

అంతర్ముఖుడై ఆత్మఆనందమురళితో చక్కగా భవితవ్యాన్ని గుర్తించి విశ్వ మహాజన భావిభాగ్యోదయాన్ని అక్షరాలతో చిత్రించి అందరికీ అందుబాటులో చూపిస్తున్న కవే యీ మహాకవియని చరిత్రమార్గనుండి అధునాతన మార్గంమీదచూచి ఆనందించకలిగాను.

ప్రళయగోళమైన యీ బ్రహ్మాండంలో ప్రతిమూలరహస్యాన్ని విశేషాల్ని తనకంటి కెమేరాతో చెక్కుచెదరనట్లుగా గిద్దితీర్చి అక్షరదరహాసంతో హాయిగా! ఆనందంగా! తెలియజేస్తున్న కవే యీ విశ్వకవి అని గుర్తించాను.

కలంపాళి కన్నీటిమరకలతో కబుర్లుచెపుతూ సంఘాన్ని దోచుకుంటున్న పాప తుంగో పదక మహాకాళి ప్రసన్నదయారసదృష్టితో ప్రసాదించిన అక్షరప్రసాదాన్ని పరిగ్రహించి రసవర్షం వర్షించి సంఘాన్ని నందనవనంగా కలికిస్తున్న కవే యీ కాళిదాసని నేను విశ్వసించాను.

జీవిత రణరంగాలలో దెబ్బతిని దిబ్బదిబ్బలైపోతున్న దేశదేశాల్ని నిరంకుశకవియై విశ్వవిజ్ఞానవీరగళంతో లేపి దేబిగొట్టుతనంతో దేవిడీలకక్కకుండా తన జీవితాన్ని నానాకడగండ్లతో చిల్లులుపడి బక్కచిక్కికన్పిస్తున్న యీ శ్రీ వేదాంతకవిగార్ని నాదేశీయులంతా గుర్తించి యీనాఁడు సన్మానం జరిపించుచున్నందులకు నేను యిది నా అదృష్టమని తలుస్తున్నాను.

దేశానికి యిటువంటి మహాకవే దేవదత్తమని యీ అక్షరపూజాద్రవ్యంతో పూజించుకొంటున్నాను. త్రైలోక్యకుటుంబినియైన శ్రీ కనకదుర్గామహాదేవి మీకు, మీ మధురసంసారమునకు, మీ విద్వజ్జన బృందావన రాజ్యపట్టాభిషిక్తులకు ఆనంద మహోదయం పుష్పింపచేయటానికి మహాకవి శ్రీ వేదాంతకవిగార్కి ఆయురారోగ్య భాగ్యములుయిచ్చి చల్లగా కాపాడుగాత అని దేవీచరణక్షేత్రంలో నాభక్తికిరణాలు వర్షిస్తున్నా.

డాక్టరు. భోగరాజు పట్టాభిశీతారామయ్యగారు,
గవర్నర్, మధ్యప్రదేశ్.

ఆర్యా, నమస్కారములు!

శ్రీ వేదాంతం వేంకట సుబ్రహ్మణ్యం అను వేదాంత మహాకవిగారికి తాము ఏర్పాటుచేసిన సన్మానము జరుపుట ఎంతయు శ్రేయోదాయకము- వాంఛనీయము - సంస్తవనీయము. చిన్నప్పటినుంచి నేను వీరి తండ్రిగారిని సోదరులలో మధ్యముని కనిష్ఠులనుబాగా ఎరుగుదును. ఆంధ్రదేశము వీరిని సత్కరించుటలో ఆంధ్రభాషను సత్కరించుచున్నారే అని నేను భావించుచున్నాను.

నాగపురం,
14—10—55

చిత్తగింపుడు,
భో॥ పట్టాభి శీతారామయ్య.

శ్రీ పి యస్. కుమారస్వామిరాజాగారు,
గవర్నర్, ఒరిస్సా.

Dear Mr. Murthy Raju.

I am in receipt of your kind letter sent as President of the Sri Vedanta Kavi Sanmana Sangham

It is indeed proper that we, in a liberated India, do our duty to literateurs and others whose sacrifices in the national cause have so luckily attained fruition I am, therefore, glad that steps are being taken to honour Sri Vedanta Kavi who has done so much to inspire our people with his powerfull gifts of verse and oratory and has also suffered incarceration. In honouring him Vijayavada will be indeed honouring itself, and I wish the function every success,

Yours si cerely,
P. S. KUMARASWAMY RAJA

గౌ॥ శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు,
రివిన్యూ శాఖామాత్యులు
కర్నూలు, 23-10-55

ఆర్యా, నమస్తే!

శ్రీ వేదాన్తకవిగారి సన్మానసభకు నాకున్న యితర కార్యక్రమములవలన ఆ నాటికి రాజాలనందులకు విచారము.

సన్మానసభ జయప్రదముగ జరుగునుగాక!

కల్లూరి చంద్రమౌళి.

శ్రీ రాజా పై బి. వీరబసవచిక్క రాయల్ గారు, యం. ఎల్ ఎ.

జమీందార్, పుంగనూరు.

Dear Sir,

Your letter dated 19th instant to hand noted the contents. I am very glad to note for the arragements made for Sammanam to Sri MAHAKAVI Sri VEDAMTHA KAVI Garu.

Thanking you

Yours faithfully,

R AJA VEERA BASAVA CHICKRAYAL,

Zamindar.

శ్రీ ముళ్ళపూడి హరిశ్చంద్రప్రసాద్ గారు, యం. ఎల్. ఎ.

త ణు కు.

Dear Sir,

I have great pleasure in acknowledging receipt of your invitation in connection with Sanmana Mahostavam to Sri VEDANTA KAVI Garu to be celebrated on 26th 27th instants. I am sorry, I could not attend the function due to preoccupations I wish the function every success.

Thanking you,

Yours Sincerely,

K. Gangadhara Rao

For (M. H. PSASAD)

SRI RAYALA KALA PARISHAT,

Hindupur, 19th Oct '55.

Wishing the conference a glorious and colourful success.

D. KRISHNAYYA.

Secretary.

బ్రహ్మశ్రీ గుమ్మడిదల వేంకటసుబ్బారావుగారు,

గోష్ఠి, అమలాపురం.

అయ్యా!

మిత్రులు శ్రీ వేదాంతం వేంకటసుబ్రహ్మణ్యం అను వేదాంతకవిగారికి సన్మానము జరుపుచున్నందులకు సంతసము. స్వాతంత్ర్య సాధనలో యితడొనర్చిన కృషి, సల్పిన త్యాగము, గావించిన ప్రబోధము జగద్విదితములు. నిజముగ యిచ్చట ఏర్పడినది "స్వరాజ్య"మే యగుచో, శ్రీ వేదాంతకవి మన రాష్ట్రమునకు ప్రథమ ఆస్థానకవి కావలసియుండెను. కాని మన మిత్రులు బ్రిటిష్‌పాలకుల హైచ్ఛిక ఔరసత్వము వహించుటలో "రాజకీయబాధితు" లింకను "బాధితులు" పీడితులు కావలసివచ్చినది. ఈ రీతిగ వెనుకబడిపోయినవాడు మన మిత్రుడుకాని "కవులను" ఎవ్వ రణచియుంచ గలరు? అందు మన వేదాంతకవిని? కావున యాతడు ముందుకు పోవుచునే యున్నాడు. ఇట్టితరి యాతని విజయవాడ, ఏలూరు (పశ్చిమగోదావరి) మిత్రులీ సన్మానము నేర్పాటుచేయుట యెంతయు ప్రశంసనీయము సభలు దిగ్విజయముగ జరుగుగాక! శ్రీ కవిగారికి ఈ సందర్భమున నా శుభాశీస్సులు.

గ్రహించవలెను,

గుమ్మడిదల వెంకటసుబ్బారావు.

శ్రీ దాడి గోవిందరాజులుగారు,

సబార్డినేట్ జడ్జి, అనంతపురం.

మహాశయా,

మీరు దయతో పంపిన శ్రీ శ్రీ వేదాంతకవిగారి సన్మాన ఆహ్వాన మందినది.

శ్రీవారు మహాకవులు. నేనో కవిత్వమును అర్థముచేసుకొను అర్హతకూడ లేని వాడను. కనుక నేను శ్రీవారినిగూర్చి వ్రాయుట 'నక్క యెక్కడ నాగలోక మెక్కడ" అన్న తీరున వుండును. కాని, 'కొండంత దేవునికి కొండంత కొబ్బరికాయ' కొట్టలేముకదా - అదిగాక అధమాధముడైన మానవునికికూడ సర్వాంతర్యామి అయిన ఆ ఆదిమూర్తిని స్తుతించు అర్హత వున్నదికదా - అట్లే శ్రీవారినిగురించి రెండు ముక్కలు వ్రాయుటకు నాకుకూడ హక్కు కలదనుకొనుచున్నాను.

శ్రీవారు 'తెనుగుతల్లి' నాటకము రచించిన, నటించిన నాటినుంచి,-నేనుకూడా రంగస్థలమున ఆ రోజులలో తైతక్కలాడేవాడ్ని - వారిపరిచయ భాగ్యము నాకున్నది. వారు మహానటులు. చక్కటి నాటకసమాజమును స్థాపించి నిర్వహించేవారు వారి

నాటకములు, కావ్యములు, సర్వతోముఖ రచనలు, వారి ప్రతిభను వేనోళ్ళ చాటు చున్నవి. కవిత్వముతోపాటు, ఆధ్యాత్మిక చింతను శ్రీవారు మేళవించి, అందలి పరమరహస్యములను లోకమునకు వెల్లడిచేసి, ప్రజానీకానికి యెంతయు మేలు సమకూర్చుచున్నారు.

శ్రీవారికి ఆయురారోగ్యములను, అశేష శక్తిని యిచ్చి, విశాలాంధ్రకు ఏకైక మణిదీపసవలె ప్రకాశించునట్లు ఆశీర్వదించ వలసినదిగా ఆ దేవదేవుని ప్రార్థిస్తున్నాను.

ఇట్లు,
శ్రీవారి అనుచరుడు
దాడి గోవిందరాజులు.

జనాబ్ మహమ్మద్ రహింతుల్లా, యం. ఎల్. ఎ.
చైర్మన్, మున్సిపల్ కౌన్సిల్, అనంతపురం.

ఆర్యా !

మీరు పంపిన ఆహ్వానమునకు కృతజ్ఞుడను.

శ్రీ వేదాంతకవిగారిని సన్మానించుట సంతోషకరమైన విషయము.

నా మిత్రులు మూర్తిరాజు యీ పనికి పూనుకున్నారని మరీన్ని సంతోషించి నాను.

మహాకవులు శ్రీ శ్రీ పాద, శ్రీ విశ్వనాధగారలు కవిగారిని ఆశీర్వదించుట బాగున్నది.

కవిగారికి నా అభివందనాలు అందించండి.

సన్మానసభలు జయవంతంగా జరగాలని అభిలషిస్తూవుంటాను.

ఇట్లు,
మహమ్మద్ రహింతుల్లా.

స్వామి సీతారాం
వినయాశ్రమం.

ఆత్మస్వరూపా!

మీరు దయతో పంపిన ఆహ్వానములు నిన్న చేరినవి. మీకు కృతజ్ఞుడను.

మీరు తలపెట్టు శుభకార్యము జయప్రదముగా జరుగుగాక. అంతకంతకు వచనములకు, సామాన్య పాటలకు యెక్కువ వ్యాప్తి కలుగవలయును.

జై ఆంధ్ర,
సీతారాం.

శ్రీ చిత్తూరు. వి. నాగయ్యగారు,
ఫిలిం ఆర్టిస్టు, ప్రొడ్యూసర్, డైరక్టర్,
మ ద్రా సు.

మహాకవి శ్రీ వేదాంతకవిగారి సన్మానసంఘమువారికి హృదయపూర్వక నమస్సులు.

మహాశయులారా!

"ఆంధ్ర బెర్నార్డ్‌షా" అని ఏనాడో బిరుదందుకున్న శ్రీవేదాంత కవిగారికి, యీనాడు అఖండసన్మానం జరుగుతోందని తెలిసి మిక్కిలిగర్విస్తున్నాను. ఆంధ్ర కవితామతల్లికి, శ్రీ వేదాంతకవిగారి యీ సన్మానం, మరో వజ్రాలహారం. ఇందుకు పూనుకున్న మీ అందరికీ, నా హృదయపూర్వక ధన్యవాదాలు.

శ్రీ వేదాంతకవిగారి, కవితావాహిని, దేశాన్ని ఏనాడో, ముంచెత్తింది. వారి నెరుగని ఆంధ్రుడుగానీ, వారి కవితాలహరిని ప్రశంసించని రసజ్ఞుడుగానీ, దేశంలో లేగనడం అతిశయోక్తికానేరదు. అలాంటి మహాకవికి, మహావ్యక్తికి, యీ సన్మానం జరుగుతోందంటే, నిజంగా, నా హృదయం- సంతోషంతో పొంగి పోతోంది.

అన్నివిధాలా, చిక్కుల్లో అరిక ఒత్తిడిలోవున్న నేను, యీ ఘనసన్మానాన్ని నేరుగాచూచి ఆనందించేభాగ్యం లేనందుకు విచారిస్తూ నా హృదయపూర్వకమైన శుభాకాంక్షలు పంపుతున్నందుకు నన్ను క్షమిస్తారని తలుస్తా.

రిక్తహస్తాలే, కాని, నిండు హృదయంతో శ్రీవేదాంతకవిగారికి యీ మహోత్సవ సందర్భంలో నా నమస్కారపూరిత అభినందనలు అందజేస్తున్నాను.

సర్వశక్తిప్రదాతయైన పరమేశ్వరుడు శ్రీ కవిగారికి దీర్ఘాయురారోగ్య ఐశ్వర్యముల ప్రసాదించుగాక.

భవదీయుడు,
చిత్తూరు వి. నాగయ్య.

వేదాంతకవిగారి సన్మాన వేళాభినందనము

కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణగారు ఎం. ఎ.,

వి జ య వా డ

మీరు "ఆంధ్ర బెర్నార్డుషా" అనిపించుకొంటిరి. అనేక కావ్యములు వ్రాసితిరి. వేలకొలది శిష్యులను భక్తులను గడించుకొంటిరి. మీ సన్మానములకు మంత్రులు పత్రికాధిపతులును వత్తురు కవులందఱు మిమ్ము ప్రశంసింతురు. మీకు పరమేశ్వరుడు దీర్ఘాయుస్సును ధనధాన్య సమృద్ధియు నిత్యాధిక కావ్యరచనాశక్తియు నిచ్చుగాక.

(సం.) విశ్వనాథ సత్యనారాయణ

సరస్వతీ కంఠాభరణం

విద్వాన్, సరస్వతీ కంఠాభరణ

శ్రీ వేదుల సూర్యనారాయణశర్మగారు, తణుకు.

శ్రీ వేదాంతకవీ! కవిని ఘనునిగా చెప్పవలసినవచ్చినప్పుడు ఈశుడు, ఇంద్రుడు, చంద్రుడు, చక్రవర్తి, సార్వభౌముడు మొదలైన పదాలు తగిలించివాడడం పరిపాటియైపోయింది. అసలు ఆకవిలో, ఈశత్వం, ఇంద్రత్వం, చంద్రత్వం, చక్రవర్తిత్వం, సార్వభౌమత్వం కించిత్తుగానైనా ఉందోలేదో చూచి ప్రయోగించడంలేదు. శ్లేష్మతాపాచకాలుగా వాటికి చలామణీ జరుగుతోంది అంతే.

శ్రీ వేదాంతకవిగారికి ఆ పదాలుతగిలించడంమాత్రం అల్లాంటిదికాదు. ఆ పదాలు వ్యుత్పత్త్యర్థం ఆయనకు అతికినట్లుండదు. సరిగ్గాతూచి అన్నట్లుంటుంది.

శ్రీ కవిగారిలో ఈశత్వంఉంది, ఇంద్రత్వంఉంది, చంద్రత్వంఉంది, చక్రవర్తిత్వంఉంది. ఆయనస్వభావం మొదటినుండి ఐశ్వర్యాలను నిలబెట్టుకొంటూనే ఉంది. నానాటికి ఆఐశ్వర్యాలు పూర్ణత్వస్థితి నందుకోబోతున్నాయి కాని ఏమాత్రం దిగజారలేదు. ఆయనభావం ఎప్పుడూ ఉన్నతోన్నతస్థాయిలో రాజరికంతో నిండిఉంటుంది.

ఆయన కవితాసంస్థానాధిపతి తాడేపల్లిగూడెములోనుండి ఆ సంస్థాన ప్రతిభ దిగంతములనందుకొన్నది. ఆయన పూరింటిలో నున్నా సంస్థానాధిపతిస్థాయినుండి అణుమాత్రం దిగలేదు. ఆ సంస్థానగౌరవాలను అందినవారికి అదొక ఐంద్రజాలికం అనిపిస్తుంది.

పూర్వం వసిష్ఠులవారి ఆశ్రమంలో మహాసేనాపరివృతుడైన విశ్వామిత్ర మహారాజునకు పంచభక్ష్య పరమాన్నములతో విందుజరిగింది. భరద్వాజులవారి ఆశ్రమంలో అనేక మహావానరసమూహంతో శ్రీరామచంద్రునకు విందు జరిగింది. ఆవిందులకు

ముందు పొయ్యిలోపొగరాజలేదు. భాండశుద్ధిలేదు శాకపాకాలు కనుపించలేదు. విందులుమాత్రం బంగారు పళ్లెరాలలో నవకాయ పిండివంటలతో కంఠదఘ్నంగా వేలమీదజనానికి మహాహ్లాదకరంగా జరిగిపోయింది. అది వసిష్ఠులవారి ప్రతిభకు నిదర్శనం. భరద్వాజులవారి మహిమకు దృష్టాంతం. సరిగ్గా అదేపద్ధతిని కవితాసంస్థానంలో అప్పటికప్పుడు మొలుచుకొనివచ్చి మహారాజయోగంగా అతిథులకు అభ్యాగతులకు సమస్త గౌరవాలునడిచేవి. ఒకమూల వేదాంతకవిగారు పడకకుర్చీలో మందహాసంతోనో, మహావేశంతోనో కవితాగానంచేస్తూంటారు ఆయన కాలు కదుపడు. అంతే ఎక్కడకూర్చున్నవారికక్కడనే సమస్త ఫలాహారాలుసిద్ధం.

అది కవితాసంస్థానం. ప్రతినెల 1వ తేదీని ఒక మహాకవికి, మహాపండితునకు మహామేధావికి, మహాప్రతిభాశాలికి అక్కడ మహోన్నతోన్నత గౌరవాదరాలతో మహాసత్కారం జరుగుతుంది. సంస్థానాధిపతి ఎప్పుడూ అకించనుడే సన్మానములు మాత్రం ఏసంస్థానములోనూ అంతగౌరవం పొందలేదని సంతోషించివెడుతారు. ఇదంతా వేదాంతకవిగారి ప్రతిభాప్రభావములకు తార్కాణం. ఆయనలో, ఈశత్వం, ఇంద్రత్వం, చంద్రత్వం, చక్రవర్తిత్వం, సార్వభౌమత్వం నిరూపించడానికి ఇది ఒకచిన్న ఉదాహరణం. ఎన్నోకథలవలె ఉదహరణాలున్నాయి.

ఇట వారికవితావిషయము తడవుట అనవసరము ఆయనకవితలో ఎక్కడ చూచినా దైన్యం కనుపించదు. నైరాశ్యం గోచరించదు అరణ్యరోదనం అగుపించదు. అసలు ఆయనలో ఈ లక్షణాలు మచ్చుకైనా ఉండేనా? ఈశత్వాది లక్షణాలన్నీ ప్రస్ఫుటమవుతాయి.

ఆయన కవితాప్రతిభ మహత్తరమైనది. వ్యుత్పత్తినిమించిన ప్రతిభావంతుడు వ్యుత్పత్తిని సాధించవచ్చు. ప్రతిభ సహజసిద్ధంగా ఉండవలసిందే. ఆయన "నిరంకుశాః కవయః" అను తాహతును అందుకొన్నవారు. ఆయన కవితలోని కొన్ని ప్రయోగములు నిరంకుశప్రయోగములు కానవచ్చును అది ఆయన ప్రతిభనిరంకుశమైనదని ద్యోతకము చేయునవే కాని వ్యుత్పత్తిని శంకింపజేయునవిగా నుండవు

అప్పటికప్పుడు వలసినప్పుడు కవితాయోగంలో సమాధిస్థితిని పొందగల మహానీయుడు వేదాంతకవి అసలు రాత్రింబవళ్లు నిరంతరము ఆయన కవితాసమాధిలోనే ఉంటారన్నా అబద్ధంగాదు. మరేమీ ఆయన పట్టించుకోరు. స్వవిషయాలాయనకు అంటవు అది ఆయనచేతకానిపనియన్నా అనవచ్చు.

"కల్పతరువు"లో వేదాంతకవి కవిత్వము పండినది. ఆ ఫలము అమృతమునే ప్రసవించుచున్నది. ప్రతిపద్యము స్పృశించి తలస్పర్శముగా కల్పతరువు నామూలాగ్రంగా విమర్శించే అవకాశం నాకు మరొకప్పుడు లభ్యంకాగలదని ఆశిస్తున్నాను.

ఇట్లు

విద్వాన్, సరస్వతీకంఠాభరణ, వేమల సూర్యనారాయణశర్మ.

జా తీ య క వి

ఉభయభాషాప్రవీణ శ్రీ జాస్తి వెంకటనరసయ్య చౌదరిగారు,
చి ల క లూ రు పే ట.

దేశములో ఉప్పుసత్యాగ్రహము జరుగుచున్న రోజులవి. 1930 జూనులో తంజావూరున బాలుర కారాగారమునకు సత్యాగ్రహమునందు పాల్గొన్న యువకులము పంపబడితిమి. అచట నాకు బక్కపలచని శరీరము, కళ్లజోడు, చేతిలో పుస్తకాలు పెనసలు కలిగిన యొకయువకునితో మైత్రికలిగినది. నేను ఉభయభాషాప్రవీణ విద్యార్థినికాన అదేధోరణిలో నుంటిని. మిత్రుడను నిరంతరము చదువుట, కవితాభ్యాస మొనరించుట, చర్చించుట, చేయుచుండెడివారము దినములు క్షణములుగా గడచినవి. ఆమిత్రుడే వేదాంతకవిగారు. వారి సాహిత్యశక్తిని ఆనాడే గుర్తించినవాడను నేను. దేశసేవతోబాటు వారి సారస్వతసేవ ప్రారంభమైనది.

చెమటల్ కార్చి చతుస్సముద్రముల రాశిబోసి యీమాటికి (పావురాలు)

నీచముగ నిందించకన్నా అన్నదమ్ముల మాదుమన్నా॥

దేవునికి దేశమ్ము జూపి, బోసినోటితో పూజచేసి॥ (పట్టాభిషేకం)

రధసారథి రధసారథి రధసారథి విద్యార్థి॥ (పట్టాభిషేకం)

అనిజాతీయకవిత, వారిరచనల్లో తొణికిసలాడును. చూడుడు.

కవిగారి కల్పతరువను రామాయణకావ్యంలో, "మాఇలువేల్పు" పావురాలలో భక్తి, తెలుగుతల్లినాటకంలో జాతీయాభిమానం, పంజాదెబ్బ, కవితాసంస్థానములలో విమర్శనాశక్తి, మహాకావ్యాలు, పట్టాభిషేకాల్లో సునిశిత ప్రతిభ ప్రస్ఫుటమగును. కష్టకాలం, ఆకలిమంట, సోషలిజం, నాటకాలు వారి విశాలహృదయాన్ని వెల్లడి చేయును.

కవిగారి కావ్యభావాలను (శ్రీ పట్టాభిగారివలన విని జవహరులాలునెహరూ) పండితులు వారికి "ఆంధ్రబెర్నార్డుషా" బిరుదమిచ్చిరి "నాటకాలలోనూ వ్రాతలలోనూ, మాటలలోనూ వేదాంతకవి గార్డు బెర్నార్డుషానుజ్ఞప్తికి తెస్తారు" అని యొకరు, "నేటి రోజుల తెనాలిరామలింగకవి లక్షణాలున్నై" అని ఇంకొకరు అన్నారు. నిజమే. "నిరంకుశాః కవయః" అనునది మాకవిగారియందు అక్షరశః సత్యమగును.

అక్షరము లప్సరసలై (పావురాలు)
వేదాంతకవీంద్రుని కల (పావురాలు)

"పెద్దలయినవాళ్లకి నిజమైన దాసుణ్ని నేనే. నిజంకోసం లేచిన నిరంకుశుణ్ని నేనే." అనునది కవిగారి ఆత్మధైర్యమును వెల్లడించును. 'సుకవితాయద్యస్తి రాజ్యే

నకిం' అనినట్లు వారు కవితారాజ్య పట్టాభిషిక్తులు. "ఘుమఘుమలాడు పదములేరి కూర్తును; కవనంబు దవనంబు కరణి సేతు" అని వారే చెప్పినారు 'కొత్తపోకడ వీరి కూర్పులో కనుపట్టు. తెనుగుతల్లికి వీరు తెనుగుతండ్రి' యని గురుదేవులు శ్రీ చెళ్లపిళ్ల వారు కవిగారిని గురించి చెప్పచున్నారు "విశ్వశ్రేయః కావ్యం" "నానృషిః కురుతే కావ్యం" అన్నట్లు ప్రపంచకళ్యాణమే వారి రచనల లక్ష్యము "వాక్యం రసాత్మకం కావ్యం" అన్నట్లు వారు మాట్లాడు ప్రతివాక్య మొక్కొక కావ్య మగును. 'లలిత కళాస్వరూపులు నవరసమూర్తులు. శ్రీ మహాకాళిగూర్చి మా తనువు నిరంతరము అక్షర తపస్సు నొనర్చు "జగజ్జనని" వారు. 'మహాభక్తమనోహర' బిరుదము వారియందు సార్థకమగుచున్నది. కావ్యగానములో వారికి సాటియగువారెవరున్నారు? కథా, గేయ, నాటక, కావ్య, విమర్శనా రూపములగు వారి రచనలు ఏబదికి మించును.

సంగీతాగమదైవమైన హనుమస్వామి ప్రమోదమ్ముతో (కల్పతరువు)

పై పద్యమెంత మధురముగా నున్నదో చూడుడు.

మధురమధురమైన మామిడిపండులో, రామనామముతీపి రాదురాదు. (కల్పతరువు)

యని విన్నవింప శ్రీరామమూర్తి హనుమంతుని భక్తికి సంతసించి యిట్లనియె.

'హనుమా! నీవు నిజమ్ముగా శివుడవయ్యా!' (కల్పతరువు)

తెనుగుతల్లినాటకములో ఆంధ్రదైన్యమును యెట్లువర్ణించిరో చూడుడు,

దిక్కెవ్వండును లేక గోడుమని వీథిన్ బడ్డ నా ఆంధ్రి (తెనుగుతల్లి)

ధరణిన్ వాఙ్మయపీఠమెక్కి బహునా ధర్మంబు శాసించి (తెనుగుతల్లి)

మన కవిగారు నటకులు వారి నాటకాల్లో ప్రధానపాత్రగ వారే నటింతురు.

'కం పరమాత్మానం లాతిగృహ్ణాతి ఇతి కళా' పరమాత్మను జేర్చునదియే కళయని నిర్వచనము. రాజకీయవాదులకన్నా కళారాధకులే ఎక్కువ జాతి వికాసము కల్గించు వారని శ్రీ జవహరులాలు నెహ్రూగారు చెప్పినారుకదా. "రసో వై సః" "ఆనందో బ్రహ్మ" యన్నట్లు కవిగారు నిత్యానంద రసస్వరూపులు. "యద్భావంతద్భవతి" యన్నట్లు వారి యాదర్శములు వారి రచనలలో ప్రతిఫలించుచుండును. వారి కవిత్వము సత్యశివసుందరము వారి భావము శాంతశివమద్వైతము. సత్కవితను ప్రశంసించుట, సముద్రమునకు ఏతాము ఎత్తుటవంటిది.

సభాఅధ్యక్షులగు శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు 'భారతీయప్రతిభ' 'రామాయణసుధాలహరి' మున్నగు ఉత్తమ విమర్శనాత్మక గ్రంథములను రచించిన కళావేత్తలు. రాష్ట్రమంత్రులు దేశభాషాసేవా ధురంధరులునగు వారు కవిసన్మాన సభకు అధ్యక్షులుగానుండుట బంగారమునకు పరిమళమిచ్చినట్లున్నది. మంత్రులు కవులు అయిన డి. సంజీవయ్యగారు రెండవరోజుసభ కధ్యక్షులుగానుండుట మిక్కిలి ఆనంద

దాయకము. అభినవతిక్కన శ్రీ తుమ్మల సీతారామమూర్తిగారికి 29-4-1949 న గజారోహణ కనకాభిషేకాది ఘనసన్మానము, ఆంధ్రులు చేసినారు. 26-10-1955 న, విజయదశమీపర్వదినమున శ్రీ వేదాంతకవిగారికి అట్టిసన్మానము జరుపుచున్నారు. ఆంధ్రులరసికతకు శ్రీ సి. హెచ్. మూర్తిరాజుగారి కళాహృదయమునకు జోహారులు.

జయ్ ఆంధ్ర

"జయంతితే సుకృతినోరస సిద్ధాకవీశ్వరాః"

—జాస్తి వేంకటనరసయ్య
ఉభయభాషాప్రవీణ

మా మ హా క వి

శ్రీ సర్వా చిదంబరశాస్త్రిగారు, విజయవాడ.

విశాలాంధ్రావనియందు, పురాణయుగమునుండి ప్రస్తుతపు ఆధునిక యుగము వరకు మహామహులైన కవిపండితు లుదయించి, దేశభాషా సంస్కృతిని విస్తరింపచేసి, విశ్వవిజ్ఞాన చైతన్యమును గగనవీధుల నంటించి దేశమునకు జ్ఞానచక్షువులైనారు. పండిత కవుల కలము, కంఠారవములు లేనిదేశము కీకారణ్యము. కవితానుధారస వృష్టివల్లగాని జ్ఞానసంపదలు వర్ధిల్లనేరవు. జ్ఞానసందలు లేనియెడల, దేశ మజ్ఞాన తిమిరాంధ బంధములచిక్కి కృశించి నశించుట నిక్కువము. కనుకనే ప్రాచీన కాలమునుండియు ధరాపాలురు పండితకవుల నాదరించి, గౌరవించి పోషించుచూ వచ్చిన విషయము చరిత్రాత్మకమైనది. ప్రస్తుతము శ్రీకృష్ణదేవరాయలు వంటి ప్రభువులు, కొండవీటివంటి సంస్థానములులేవు. తంజావూరు, గద్వాల, బొబ్బిలి, విజయనగరము మొదలగు సంస్థానముల అధీశులు భాషను పోషించుచు వచ్చినారు. స్వతంత్ర భారతావనియందు అట్టి సంస్థానాధిపతుల సన్మానభారములు ప్రభుత్వములు స్థాపించుకొన్న ప్రజలవైనవి.

సాహిత్య రంగమునందే, కొంచెము సమైక్యతా భావభాగ్యము సంప్రాప్తించగలదన్న విశ్వాసముకల విశ్వ వాఙ్మయోద్ధారకులకు నిలయశూన్యమగు చింతయు శోచనీయము. విద్యయొక్క ప్రథమ ధర్మము విచక్షణ. విచక్షణాచక్షువులుగల పండితకవులు అరుదు. అట్టి జ్ఞానధనులలో దేశారాధకులు, శ్రీ వేదాంతం శంభుశాస్త్రిగారి తృతీయ కుమారులు, మహాకవి శ్రీ వేదాంత కవిగారొకరు.

వీరు ప్రథమ ఆస్థానకవి శ్రీ చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రిగారి ప్రియశిష్యులు. శ్రీ వేదాంతకవిగారిని యెరుగనివారు దేశమున లేరు. వీరినిగురించి వ్రాయుట దివిటీని గొని సూర్యుని చూపించినట్లుండును. స్వతంత్ర సమరమున, దేశ సౌభాగ్యమున సర్వము త్యజించిన త్యాగధనులు. చిన్న వయస్సుననే పండిట్ జవహర్‌లాల్ నెహ్రూజీ

సమక్షమున "ఆంధ్ర బెర్నార్డ్ షా" బిరుదుపొందిన భాషారస చక్రవర్తి. కవి కంఠారవములే దేవదత్త శంఖారావములై అజ్ఞాన సుషుప్త్యావస్థ యందున్న ప్రజను మేలుకొలిపి, విశ్వ విజ్ఞాన చైతన్యము కలిగించుట నిస్సంశయమని ఆదేశించు వీరి రచనలు విశ్వకల్యాణ లావణ్యమునకు మంగళసూత్రములు. దేశమందు రాజకీయపరిణామములను, ముమ్మరముగనే, ఖండించి, వధించి, గర్జించి, ఆగ్రహించినట్లు వీరి పాత్రములం గనుదుము. శ్రీ కవిగారు రచించిన, తెలుగుతల్లి, కష్టకాలం, యుద్ధభూమి, ఆకలిమంట, ఛలో హైదరాబాద్, విశ్వస్వరాజ్యం, మహాధికర్మ, సోషలిజం మొదలగు నాటకములు, కవితాసంస్థానం, భగవన్మతిభాష్యం, దండయాత్ర, నాయకులు, గడుగ్గాయి, కరటాలు, కొత్తపాటలు, కిరణాలు, ప్రపంచవిషయాలు, పంజాదెబ్బ, క్విట్ మహాతెలంగాణ్, పావురాలు, మూషలువేల్పు, జగజ్జనని, మహావాక్యాలు. రసమురళి, కిలార్నట్టు, ప్రభుత్వం, పట్టాభిషేకం, మొదలుగాగల కావ్యములు, దేశవిజ్ఞాన సౌభాగ్య సౌందర్యమునకు గీటురాళ్ళు. శ్రీ విగారు నాటకములు రచించి, సమాజములు నెలకొల్పి, నటీనటులకు నాటకములు నేర్పి, మహా విశాలాంధ్రములోనే గాక, యావద్భారతదేశమ్మున మన్ననలందిన మహామహులు, మహానటులు వీరివద్ద నాటకములందు తయారైనవారిలో కొందరు సినిమాజగత్తులో మేటినటులై రాణించుచున్నారు. భాషఎంత మనోహరముగా, సరళముగా, హృదయంగమముగా, మాధుర్యముగా, రూపొందిచవచ్చునో అమోఘముగ నిరూపించి ఆంధ్ర సాహిత్యాన్ని మాధుర్యోజ్జ్వలం చేశారు. నిష్కపట నిరంకుశ శక్తిసామర్థ్యములు శ్రీ కవిగారిభుజబలములు, సింహగర్జనవంటివాక్కు, దయార్ద్ర హృదయులు, దృష్టి నిశిత విచక్షణాత్మకము. అంగుష్ఠమాత్రులను ఆజానుబాహులుగను, ఆజానుబాహులను అంగుష్ఠమాత్రులుగను ఎమయోచితముగా పొగడుట వీరికి గిట్టనే గిట్టదు కలిమిలేముల యందును, సుఖదుఃఖముల యందును ప్రవాస పేరోలగములందును తారతమ్యములు లక్ష్యపెట్టక నిశ్చల హృదయులై, విశ్వవిజ్ఞాన మహాధనమున అక్షరకుబేరులై, కలమతంత్రికత్వ వర్గవిచక్షణల పారద్రోలి, పాలాసంగుసర్మ రోజు, కవితా సంస్థానమునుస్థాపించి, పండిత, కవిప్రముఖుల సన్మానించుసంస్థానాధీశులైనభాషా సేవకులు శ్రీ వేదాంతకవిగారు. వీరి వచన రచనాపటిమలు వర్ణనాతీతములు. శ్రీ మహాకాళిమూర్తిమంతమున నిరంతరము అక్షగతపన్నునుండి నిష్కల్మషహృదయులై రామాయణ మహాగ్రంథమును అతి మృదు మధుర భావగర్భిత కవితాసుధారసవృష్టి కడవపోతగా కురిపించుచూ రచించిన కల్పతరువనెడి కావ్యమెంతయు ప్రశంసనీయమైనది. వీరి వక్తృత్వము కావ్యగానము అతి శ్లాఘనీయములు. విశాలాంధ్రావనికి శ్రీ వేదాంతకవి యునికిపట్టు వెన్నెముక వంటిది.

అమ్మ ననిపించుకొన్నట్టి అధికు డెవఁడు?
కాళి నేనని గర్జించు కవి యెవండు?
వాణిచేబట్టి చెండాడు వక్త యెవడు?
ఒక్క వేదాంతకవి తక్క యెవ్వడైన.

మా వేదాంతకవి

శ్రీ ప్రభల రాధాకృష్ణమూర్తిగారు, గోష్ఠీవిద్యాలయం.
విజయవాడ—2.

అదియొక కుగ్రామం. నాస్వగ్రామం. దానిపేరు, తెనాలి తాలూకా కోరుతాడిపర్రు అగ్రహారం. ఆగ్రామంచుట్టూ కనుచూపుమేర ఎటుచూచినా పచ్చతివాసీ పరచినట్లుండు పంటచేలు. ఉత్తర దక్షిణముల చెరువులు. ఉత్తరదిశ చెరువునానుకొని కోవెల. దాని వెనుక ఆంధ్రరత్న స్మృతి చిహ్నములై పెనవేసుకొనియున్న వేప, రావి చెట్టు. ఆచెట్లముందు విశాల బహిఃప్రదేశం. ఆగ్రామగాంభీర్యత. ఇవన్నీ కనుగొన్న అదొక సద్రసిక విద్యాసీమయని దోచుచుండును.

ఆగ్రామ మధ్యస్థమైయున్నదొక మండువాలోగిలి. అయ్యదియే మన మహాకవి మేనమామలగృహము. వారనన్యసామాన్య పాండిత్య శేముషీధురంధరులు గీర్వాణభాషానియంతలు. ఏకసంతగ్రాహులు. వారింట్లోనే మన వేదాంతకవిగారి బాల్యం చాలాకాలం గడచిపోయిందంటారు. ఆరోజుల్లో నేనింకా గోచిపెట్టలా. అంచేత అప్పటి మా వేదాంతకవిగారిని నేను బాగా ఎరుగను. కాని వారికుటుంబమంతానాకు పరిచితులే.

వారి మాతృపక్షమట్టిది. పితృపక్షముకూడా వైదగ్ధ్యవారాణ్ణిధియే. పైగా అశేషదేశభక్తి ప్రపూరితులాకుటుంబం మొత్తం. సకుటుంబముగా స్వాతంత్ర్యసమరములో నడుములుబిగించి దూకారు. లాటీదెబ్బలు తిన్నారు. జైళ్లకు పోయినారు.

వీరు చదువుకొన్నది మున్ముందు ప్రకృతిపాఠశాలలో, తదుపరి "కింకవీంద్రులు" వీరి గురుదేవులు.

సహచర్యముచేసి తిరిగినది భోగరాజు, ఆంధ్రరత్నము, ఆంధ్రకేసరి మున్నగు నాయకోత్తములతో.

ఇట్టి సాంప్రదాయములలో పుట్టి పెరిగారు మా వేదాంతకవి వరేణ్యులు. నీనికితోడు వీరికి కుశాగ్రమైనబుద్ధి గురువు. పూజ్యపాదులు చెళ్లపిళ్ల వారన్నట్లు, "జన్మతః కవి వీఁడు సాహసికుఁడు తెనుఁగు తల్లికివీఁడు తెనుఁగుఁ తండ్రి." ఈ వేదాంతకవ్యాయణము, బాలకాండలో యింకా ఎన్నో ఉపాఖ్యానాలుండవచ్చు. కాని సంక్షిప్తగా యిట ప్రస్థాపించా.

ఇక పెరిగి పెద్దవారమైనాక ప్రప్రథమంగా వీరిని నేను విజయవాడ గాంధీపార్కులో చూచా, షుమారు రెండు దశాబ్దములకు పూర్వం. అప్పటికింకా మనకు స్వాతంత్ర్యం రాలా. పరప్రభుత్వం పరాకాష్ట వహించి యున్నరోజులవి మన మహానాయకులంతా స్వాతంత్ర్య సముపార్జనోద్యమంలో సతమతమౌతున్నారు. అప్పటికప్పుడే మన మహాకవిగారు ఏతత్ యజ్ఞగుండంలో యింధనమై, లాటీదెబ్బలు, జైలుయాత్రులుపూర్తిమై, దేశ స్వాతంత్ర్యంకొఱకు పరితపిస్తున్నారు. నాటిరాజకీయాగ్ని (Political fire) యెంతగా మనకవిగారిలో ప్రజ్వరిల్లిందో ఆనాఁడు గాంధీపార్కులో, బహుప్రజాసమూహముమధ్య వారుగావించిన యీక్రింది ప్రబోధములుచూచిన తేటతెల్లమగును. ఇదివారి నిత్యదినచర్య.

ఒకనాఁడు సంక్రాంతినిగూర్చి పద్యం చెప్పమనగా:—

దానకళాప్రవీణతకు ధారుణిపైన సువర్ణహస్తఘం
టానిపుణైకశోభితదృఢవ్రతులైనసహోదరాళి సా
తానుల జేసి నెత్తిపయి దామ్రపుటక్షయపాత్రబెట్టి బి
చ్చానికిదించు సాములను చలనికాలమా! సాగనంపుమా॥

అని గంభీరంగా గంటల తరబడి ఉద్బోధించారు.

"బ్రిటీష్‌గయోపాఖ్యానం" అనే పేరుతో కొన్ని పద్యాలు వ్రాసి ప్రజను జ్వాతలూగించారు. స్థలవిస్తరభీతిచే అందలి ఒక పద్యం మాత్రంయిట ఉటంకిస్తా.

చతురంబోధిపరీత భూతలమునం జంభారిసామ్రాజ్య పూ
జ్యతఁగ్రైకొన్నమదీయప్రాణులకు భత్యంబిఁకలేదేమొ యు
ద్ధతుపానిత్తటి గొప్పగా విసరి విధ్వంసంబుగావించు ప
ద్ధతివీక్షించుమ లేదె ఫ్రాన్సువిజయా! ధైర్యప్రతాపోదయా!

ఇలాగే సందర్భానుసారంగా యనేకపద్యాలు, గద్యాలు, నాటకాలు వ్రాసివినిపించేవారు ప్రజాకోటికి. వీటన్నిటిలో రాజకీయాగ్ని ప్రజ్వరిల్లుతున్నదనటానికి ప్రబలనిదర్శనం వీరు కాగితముమీదవుంచిన ప్రతి అక్షరం పరప్రభుత్వపాశంలో చిక్కుకొనుటయే ఆంధ్రం కాదు భారతదేశం మొత్తం గర్వించవలసిన విషయమిది.

అక్కడికా ఆశ్వాసం అయిపోయింది. స్వతంత్రభారతి అవతరించింది. అప్పటికప్పుడే మాకవిగారిలోని రాజకీయాగ్ని ఆర్థికాగ్నిగా ప్రకాశించింది కమ్యూనిస్టురా బాబూ! వీరని వ్యామోహం ప్రబలింది ప్రజల్లో కొందఱు బుద్ధిమంతులకు. దీనికిఉదాహరణముగా యిట నెక్కువ వ్రాయఁబనిలేదు. వీరి తెనుఁగుతల్లి, కష్టకాలం, మొదలగు నాటకాలూ కావ్యాలూ నిర్బంధంలో లేక విచ్చలవిడిగా బహుళ ప్రచారంలోనున్నవే.

క్రమేపీ మాకవిగారిలో మతాగ్నిజ్వాలబయలుదేరింది. కాళీమూర్తిమంతంలోతానే "అమ్మ" అయినారు ఈసందర్భంలోకూడా నిదర్శనానికివారి జగజ్జనని, మాయిలువేల్పు, పావురాలు, వీటన్నిటికన్నమిన్న "కల్పతరు" వనెడి రామాయణగ్రంథం.

పైవాటినన్నిటినిబట్టి వారు పూర్వసంస్కృతినిదేశ, కాల, పాత్రలకనువైన సమన్వయముతో, త్రికరణశుద్ధిగా, విశ్వమానవగళంతో, అక్షరతపస్సుచేసుకొంటూ, విశ్వకళ్యాణప్రాప్తికి అవతరించి, అమ్మయై విశ్వమును తనలేఖినిచే ఉపలాలించుచూ ఉన్నమహామహులనుటలో ఆవంతయు అతిశయోక్తి కానము. అందుచేతనే మాగురుదేవులు విశ్వ

కళ్యాణమునకు ఆర్థికములు లయహేతువులుగావున అవి పనికిరావని ఉద్ఘోషించిరి.

తర్వాత మతసమన్వయమై విశ్వజనులందరు ఒక త్రాటిపైనడచినగాని మోక్షములేదని "భగవన్మత" మనునొకదానినిచూపిరి. పట్టి మాటలతోనేకాక చేతలలోకూడా యీ మతసమన్వయముకొఱకు ఒక మహమ్మదీయ బాలుని తనయింట్లో పెంచుకొంటూ కుమారునిగా చాటిరి ఇలాగేకొందఱు క్రైస్తవ బాలురకు చదువులుచెప్పించి, పెళ్ళిళ్ళుచేసి, వారినికూడా తనయింట్లో తనతోపాటుంచుకొని పంపించిరి.

కావున తాను నమ్మినదానికై ఎంతటి సంస్కారమునకైనను వెనుదీయని శక్తి వీరికి కలదని తేలుచున్నది ఆ శక్తితోనే కవితా సంస్థానమును స్థాపించుకొని విశ్వపాలన కుద్యుక్తులైనారు.

ఏరిలోనైనా ఒకవిశేషం ఆధిక్యతగా నుండనోపు. కాని వీరి విషయ మట్లుకాదు. పిన్నలో పిన్న, పెద్దలలో పెద్ద, కవులలో కవి, పండితులలో పండితుడు, నాటక కర్తలలో నాటకకర్త, నటులలో నటుడు, వక్తలలో వక్త, ప్రవక్తలలో ప్రవక్త, ఉపాసకులలో ఉపాసకులు, మాంత్రికులలో మాంత్రికులు, తాంత్రికులలో తాంత్రికులు, ఒకటేమిటి ఎటుమాచినా అటుపై చేయిమాదే అన్నమాదిరివ్యక్తి.

ఇట్టివారిని సన్మానించుటయన్న మనభావి భాగ్యోదయమును, అభ్యున్నతిని మనము గౌరవించుకొనుటయే కాగలదు. ఇయ్యది సంకల్పించి దిగ్విజయముగా సాధించిన సిద్ధాగ్రేసరులకు నా అభివాదములు.

ప్రభల రాధాకృష్ణమూర్తి.

కవయిత్రి శ్రీమతి ఊటుకూరి లక్ష్మీకాంతమ్మగారు, బాపట్ల.

శ్రీయుతులు కార్యదర్శిగారికి,

కవిగారి సమ్మానాహ్వానపత్రిక చేరినది. శ్రీ కవిగారికి సన్మానము చేయు మీ పూనిక చాలా ప్రశంసార్హమైనది సన్మానోత్సవము శుభాంతముగా నెరవేరునట్లు భగవంతు డాశీర్వదించునుగావుత.

ఊ. లక్ష్మీకాన్తమ్మ.

పురిపండా అప్పలస్వామి, కవితాసమితి అధ్యక్షులు విశాఖపట్నం.
శ్రీ వేదాంతకవి సన్మానసంఘంవారికి, విజయవాడ.

అర్యా,

శ్రీ వేదాంతకవిగారు సుప్రసిద్ధులు వారి సన్మానం తలపెట్టడం సంతోషంగావుంది. వారివంటికవులు ఎంతటి సన్మానానికయినా అర్హులు. ఈ శుభసమయంలో వారికి నా ఆశీస్సులు కాదు అభివందనాలు అందించండి

ఇట్లు
పురిపండా అప్పలస్వామి

ప్ర శం స

"అభినవ తిక్కన" శ్రీ తుమ్మల సీతారామమూర్తి చౌదరిగారు
అ ప్పి క ట్ల

వేదాంతకవికి మహతీ - నాదాంచితవాణి కాంధ్రనాటక కావ్య
ప్రాదుర్భూతినిదానవి - భాదీపితమతికి జయముపల్కెదనర్థిన్
దేవీప్రసాదకృతినీ - తానల్లభకృతికి నాంధ్రతామూర్తికి బ్రా
హ్మీవరివస్యావిస్మృత - జీవనునకునాయు వభిలషించెదనెడదన్.
కవిభాస్కరసమ్మాన - ప్రవణోద్యోగులకు సిరులువంచుత మెపుడున్
కవితామధుమత్తంబై - నవాంధ్రలోకమ్ము కమ్మవలకిమ్మగుతన్.

తుమ్మల సీతారామమూర్తి.

శ్రీ వేదాంతకవి ప్రశంస

కవిచక్రవర్తి శ్రీ దోమా వెంకటస్వామి గుప్తగారు, విజయవాడ.

వేదాంతకవి కవిత్వము
వాదాతీతమ్ముగాఁ బ్రపంచకమం దా
మోదంబిడి-సజ్జనులకు
నాదాతీతమ్ముగాఁ దనర్చు నిజముగన్.

ఇట్లు—హితుడు
దోమా వేంకటస్వామిగుప్త.

మ న వి

శ్రీ వేదాంతకవిగారిని చాలాకాలమునుండి యెరుగుదును. వీరి రచనలు అందినంతవరకు చదివినాను అర్థంచేసుకుని ఆనందించాను నాకున్న సామాన్యమైన భాషాజ్ఞానంతో నాకు తెలిసినంత వరకు, శ్రీ కవిగార్ని గురించి, కవిగారు రచించినవాటిలో విశేషాల్ని గురించి పద్యరూపంలో వ్రాసి, ఈ సన్మానమహోత్సవ సందర్భంలో హృదయపూర్వకంగా "మనోహారాలు" సమర్పించుకుంటున్నాను—

విజయవాడ. 1
26–10–55

బి. ఎ. రాజు

మ నో హ రా లు

కవివై! నాటకకర్తవై! అతి చమత్కారుండవై! వక్తవై!
యవధానంబులతో విమర్శకుడవై! యానందభోజుండవై!
చవులూరించితి వాంధ్రలోకమున సాక్షాత్ శ్రామ లింగండవై!
వివిదార్థప్రథలన్ నిరంకుశుడవై! వేదాంతకవ్యగ్రణీ!

వ్రాసినాడవు మహావాక్యాలు ప్రజలలో
విజ్ఞానపుష్పాలు-విరియగ బూయ
వ్రాసినాడవు కావ్యరాజంబు లెన్నియో
రసములూరించి, నీరసము బాయ
వ్రాసినాడవు వ్యంగ్యభావగర్భితమైన
కథలు గేయములన్ని-వ్యథలు బాయ
వ్రాసినాడవు జనరంజకంబైన నా
టకములు, దేశ కాటకము బాయ

వ్రాసితివి కిలార్నెట్టుల-రసికులూర
వ్రాసితివి కల్పతరువు శ్రీరాముడలర
వ్రాయుచుంటివి, యింకెన్నొ వ్రాయగలవు!
వివిధ రసకాంత వేదాంతకవివసంత

ప్రతిపదమందు భావములపార రసమ్ములు కుల్కు-పల్కు-గా
శ్రుతులనుమేళవించి ధ్వనులింపుగమీటి స్వరమ్ముబాడిన
ట్లతిమృదు మాధురీ కవనమల్లి మనోలత పల్లవింపజే
సితివి కవీంద్ర! యింతటివిచిత్ర కవిత్వమదెట్టులబ్బెనో!?

మనమందెంతయొమెచ్చి నీదుకవితా మాధుర్యమ్ముల్ గ్రోలి, యీ
ఘనసన్మానము జేసినారు కవిలోకమ్మెల్ల కీర్తింప! ని
న్ననయంబున్ గొనియాడుచున్నట్టుగ విశుద్ధానంద విశ్వాత్మవై,
వినిపింపంగదె నవ్యభవ్య కవితల్ వేదాంతకవ్యగ్రణీ!

అల్లదె! చెళ్ళపిళ్ళకవి యాత్రముతో దివినుండి ముందుగన్
చల్లని దీవెనల్ సలిపి "నాప్రియ శిష్యుడవీవెరా" యటం
చుల్లముపల్లవించు విజయోక్తులు బల్కు, సుపర్వకోటితో
జల్లెసుమాక్షతల్ కవనశౌర్య విలాస రసాభిషేకముల్.

ఆంధ్రావనీకేంద్ర మింద్రకీలాద్రి నీ
ఘనకవిత్వముమెచ్చి-ధ్వనులనిచ్చె
కనకదుర్గాదేవి-కరుణాధురీణయై
కనకవర్షమునిచ్చి-కళలుదీర్చె
మల్లికార్జునసామి-యుల్లంబురంజిల్ల
శివతాండవముజేసి- చిర్కు-దీర్చె
కృష్ణవేణమతల్లి-కిల్బిషంబులబాపి
చిరునవ్వుజల్లుపై- చిలుకరించె

ఈవిజయవాడ సన్మానమిచ్చి కొలచె
భువి "మహాకవి" వీవని-దివినిబలికె
ధన్యుడవునీవు కవిలోకమాన్యచరిత
ఎవరు నీసాటి వేదాంతకవి యనంత!

చాదస్తుఁడని, చంచలాత్ముఁడని, వాచాలుండడటంచింక నీ
ర్ష్యాదాష్ట్యుండని, దుర్మధాంధుడని భాషాజ్ఞాన శూన్యుండ వం
చేదేదో బిరుదంబులిచ్చిరిగదా హెచ్చైన మర్యాదతో
యేదేనొక్కటి నిల్పుకోవయితివే మీ ఆంధ్రబెర్నార్డుషా! ?

పంతముబట్టినిన్ను పదభ్రష్టుని జేయదలంచి, యెన్నియో
వంతలపాలుజేసి, బలవంతముగా పడగొట్టి యీడ్చినన్
వింతగ లేచితిప్పుడు కవిత్వపటుత్వ మహత్తుతోడ! వే
దాంతకవీంద్రచంద్ర! జదదంబకు నీగళమెంత తీపియో! ?

పిచ్చికవిత్వమల్లుకొని వీధులవెంబడి వాగుచుండు వా
డచ్చగ విద్దేహీనుడని" యాడిన మాటలువింటిమున్ను, నే
డచ్చట తానునిల్చిన స్తుతించుచు స్వాగతమీయగంటి, నా
కచ్చెరువయ్యె, నింతటి మహాకవి నెందుకు వెక్కిరించిరో! ?

ఎంతమహాత్ముడైన నవహేళన జేతురుజాతివారె! ఆ
వంత విదేశమాన్యులు "మహాత్ముడటంచును బల్కినంతనే
గంతులువైచుచున్ ప్రభలు గట్టుదురప్పుడు గొప్పగాను! వే
దాంతకవీంద్ర! నీకిపుడయా యుగమే సరితూగలేదయా!

కష్టములెన్నియోబడుచు కాల ప్రవాహము నీదుకొంచు, యే
ముష్టికిచేయిజాచక ప్రమోద మనస్కుడవై కవీంద్ర! యీ
సృష్టివిచిత్ర భావములనెంచి నిరంకుశదృష్టితో మహా
స్రష్టగ దేలినాడవు విశాలరసాల ధరాతలమ్ముపై!

పుట్టున్ ధీరుడు జాతికో విదుడు సంపూర్ణాంతరంగంబుతో
చెట్టాపట్టము పట్టు కైవడి జగాశెల్లందరిన్ గల్పుచుఁ
పుట్టల్ త్రవ్వి మహోదయంబునకు తల్పుల్ దీయు నెల్లడ్డు! నీ
ఘట్టంబట్టులెదోచె నామదికి నిక్కంబాంధ్ర బెర్నార్డుషా!

లోకాలేలెడి కాళికాజనని నీలోనుండి యెల్లప్పుడున్
నీకాయుష్యము భోగభాగ్యములతో నిర్నిద్రమై యిచ్చుచుఁ
లోకశ్రేయముగూర్చి పెంచి మరియేలోపంబులేకుండ వా
ల్మీకి శ్రీ విభవంబు నీకిడెను స్వామీ! ఆంధ్రబెర్నార్డుషా!

నతులు - నుతులు - కృతులు

విద్వాన్ షేక్. దావూద్ సాహెబ్, హిందీపండితుఁడు.

ఉస్మానియా కళాశాల, కర్నూలు.

స్తన్యంబిచ్చిన మాతృగౌరవము విస్తారమ్ముగావించుచున్
ధన్యంబైనది మామకాంధ్రము కవీంద్రా! ఆంధ్రచూడామణీ
యనాలోకనరామణీయక విలాసోత్సుక్యవిద్వత్సభా
విన్యాసంబునఁ బూజలందితివి శ్రీ వేదాంత విద్వత్కవీ.

2

ఆశీర్వాదించు వేదాంతకవి చంద్రమౌళిమంత్రియశోవృత్తి మనఁగదయ్యా
దీవించు దీక్ష సంజీవాఖ్యయువమంత్రియశోలతల్ భరియించియలరుమయ్యా
వినుతింత్రుసత్కవుల్ విమలవాణులతోడ నానందమునదేలియాడుమయ్యా
తనియింత్రు వివిధవిద్వత్కోటులిప్పట్ల గురుగౌరవంబునన్ వరలుమయ్యా
ఆంధ్రదేశము నినుబోలునట్టి కవుల
గన్నకతమున ధన్యతం గాంచెనయ్యా
నిత్యతృప్తి ప్రసిద్ధియు, సత్యరక్తి
గాంచి వర్ధిలు వేదాంత కవివతంస.

3

అనఘా! యెంతటి జ్ఞానదృష్టి "కవితాయద్యస్తి రాజ్యేన కి"
మ్మనువాక్కుల్ ఋషిసత్తముల్ నుడివిరో యామాట లప్పట్టునం
దనుభూతంబగు సత్యమై కవివరేణ్యా! రాజులున్ మంత్రులున్
నినుఁ బూజించుచు గౌరవింతురిదిగో నెత్తావి తేకెత్తగన్.

4

తెలుఁగుందల్లిని గష్టకాలమును దృష్టింగూర్చ సృష్టించి యా
కలిమంటన్ వివరించు రూపకములంగల్పించి దిగ్దేశ ని
ర్మలకీర్తుల్ దెలుఁగుబ్రదేశమునమేరల్ మీరు సన్మానపూ
జల వేదాంతకవీ గ్రహించితి విశిష్టప్రజ్ఞలం జాటుచున్.

5

అంతములేని గౌరవము, నార్యు లమాత్యులుగూర్చ నేడు వే
దాంతకవిప్రభూ! ప్రతిభదాల్చి గ్రహించితి జన్మసార్థకం
బింతకుఁ జాలు నీకవితకీయెడఁ జక్కని పీఠమబ్బె సే
వింతువుగాతఁ బూర్వకవి వీరులసద్యశముం బ్రభావమున్

6

అనుపమశక్తితో సమయమారసి సంఘము మేలుకొల్ప ని
ష్ఠను నెలకొల్ప సజ్జనుల స్వాంతములం గిలిగింతగొల్ప హృ
త్ప్రణయము సౌకుమార్యము విరాట్ప్రతిభల్ చిగురింపఁ గైతల
ల్లిన మొనగాఁడ! నిన్ గవుఁగలిగించుయశమ్ము ననుగ్రహింపుమీ.

7

చిరుకబ్బంబులగూర్చు మంత్రికవి సంజీవాఖ్యుఁడుం బాలనా
భరముందాల్చిన చంద్రమౌళియును గూర్పంబేర మాశాంత వి
స్తరకీర్తుల్ కవిపండితుల్ సతతదీక్షన్నిన్ను దీవింప భా
స్కరతేజంబునఁ బూజలందుము కవీశా! యాంధ్రచూడామణీ

8

కమ్మగసాగు నీసభ యుగమ్ములనాఁటి చరిత్రయందు జీ
వమ్మిడుగాత! మీవిధిసభల్ దెసలం బ్రసరించుతం గవి
త్వమ్మున కాదరార్ద్రవిధవైకవిశిష్టత లబ్బుతన్ స్వదే
శమ్ము గవిత్వవాసనల, శాశ్వతరక్తి గహించుగావుతన్.

9

జయమీసభకు లభించుత
జయమీవేదాంతకవికి సతతంబగుతన్
జయమాంధ్ర భారతికి ని
శ్చయముగ లభియించి భావిచరిత వెలయుతన్,

ఇట్లు
"విద్వాన్" షేక్ దావూద్ సాహెబ్.
హిందీపండితుడు, ఉస్మానియాఉన్నతపాఠశాల, కర్నూలు.

న మ స్కృ తి

ప్రౌఢకవి, శ్రీ అమ్మిశెట్టి లక్ష్మయ్యగారు, తణుకు.

వినుఁ దీపించుటయెట్లో
యనుపమ వాగ్దేవతామహాకృతిఁట స
జ్జన జని కారక త్రిజగ
జ్జనని పట నమస్కరింతు సాహిత్యధునీ!

నీ కన్నుంగవ సోఁకుదాఁక నెగదా సిద్ధాంతగా కావ్యపు
న్వాకిళ్లంగల రంగవల్లులు గుణ వ్యాజమ్ముతో నిల్చుటల్
లోకమ్మందుఁ దమస్సులున్ రవికరాలోకమ్ము పై సోఁకునం
దాఁకన్ గాదె సుఖమ్ముఁ జెందుటలు వేదాంతప్రబంధప్రసూ!

తగునయ్యా! సుకవీ! సమిద్ధము జగత్కల్యాణ రేఖాప్రద
మ్మగు నీకోపము నొక్క దివ్యరమణీయస్వాదువేయూట యి
జ్జగతిన్ రమ్యతమమ్ముగా దెవిలసత్సౌగంధ్య లోకం పృణ
మ్మగు కాలాగురుమూర్తిలోఁగల యసహ్యమ్మైన కాఠిన్యమున్.

గిరిపైతట్టునో యబ్ధిచుట్టునగునో కృష్ణాభ్రమందో మహో
ర్వరకున్ గ్రిందో సురోర్వియందో ఫణివిశ్వమ్మందో నీదౌ జగ
ద్గురు దర్భాసన మెచ్చటన్ నిలిపియుందో విశ్వవిశ్రాంత రా
శి రహస్యమ్ము లెఱింగి భవ్యకృతు లల్లన్ గావ్యకృద్ధీమణీ!

కొలుతువు గీముగీము పలుకుం జెలిమేల్జిలుగంచుఁ గుచ్చెళుల్
విలుతువు వాడవాడను ద్రవించెడి క్రొంజరువైన చెమ్మటల్
నిలుతు వయశ్శిలల్ గురియు నిప్పులవాన కకంపితాద్రివై
గెలుతువు నేఁడు కావ్యవిజిగీషులగద్దె జగద్గురుండవై.

వేదాంత సుకవి! నీదగు
వేదాంతము నచ్చదొక్క విశ్వశ్రేయో
వాదులకున్ సాదులకున్
బీదలకుంగాక పొట్టవేదాంతులకున్.

బొడ్డూడని పసికందులె
దొడ్డ గజమ్మెక్కి తిరుగ ద్రుహిణాండము పై
పడ్డం దొణఁకని పందెపు
బిడ్డకు నీకొప్పవే కవీంద్రసమర్చల్.

ఇట్లు
అమ్మిశెట్టి లక్ష్మయ్య
సీనియర్ తెలుగుపండిట్
బోర్డు హైస్కూలు, తెనుకు.

సరుకున్న కవి!

కవిపాదుషా. శ్రీ కొప్పురావూరి సత్యనారాయణగారు, విజయవాడ

ఓ వేదాంతకవీ! కవి
తా వేదాంతసమతాసుధార్ణవ జనతా
భావాల ప్రచారకగొను
మా వందనములు జయజయ మంగళనాదాల్.

పోతనధార నైషధముబోలుకవిత్వము తిక్కనార్య సం
జాత విశిష్టలక్షణము స్థాయితెనాలిది భీమధైర్యమున్
నూతకవీంద్రఘక్కిగల సూక్తులు వేంకటశాస్త్రి లాక్య వి
ఖ్యాత సుశబ్దసంచయప్రకాండుడు పెద్దన శంభుపుత్రుడా.

సరుకున్నకవియెరా సన్యాశికాదురా
ఆవేశమన్నదే అణచియుంచె
తెలుగుతల్లికి పీడు తిని తిర్గకొడుకురా
మోసాలులేనట్టి మీసగాడు
గొప్పగొప్పోళ్ళని చెప్పుకొనేవారి
త్రిప్పికొట్టుటకు వీరితప్పులయ్యె
భాషలో, ధారలో, భావమ్ములో ధ్వని
లో సాటిమెవ్వారు యీ సమాజ

మందు పంచదారనుబోలు మధుర మధుర
కవితలల్లంగ వేదాంతకవికిపోటి
ఆంధ్రదేశ గడుగ్గాయియై ప్రశస్త
వాగ్ఝరీనేత ప్రజచేతవరలుభ్రాత.

కవులలో నీకున్న కడుపెద్దయీర్ష్యకు
ఫలితంబు ప్రజలలో పరమప్రేమ
కవితలో నీకున్న గడుసుతనము గౌర
వానికి విజరాజబాటచూడ
సవిమర్శసందర్భ సంపాదనమ్మె నీ
సన్మాన సద్భాగ్య సంచయమ్ము
రిపుసమూహాల హరించు నీధైర్యమే
సాటిలేనిది మేటికోటగోడ.
సరకుజేయకు మొగతాళిజనులసోది
ప్రజలుచదువంగ విసగపరమకుమాహా
లమ్ముజెందగా తగసాగనిమ్ము రచన
విజయ వేదాంత కవికాంత విశ్వశాంత.

కొప్పరాపురి సత్యనారాయణ.

వే దాం త క వీ !

శ్రీ కోగంటి దుర్గామల్లికార్జునరావుగారు, పామఱ్ఱు.

నాటకసమాజమొక టేర్పాటొనరించి పిదపఁ జనిపలుతావులనున్
నాటకమాడించి నుతులు గాటముగాఁ బ్రజలచేతఁ గాంచితిసుకవీ !
చెఱకేగితి చిన్నప్పుడె నరనుతుఁడగు గాంధిమాటనమ్మి మనసునన్
ధరణీజనుల సుఖంబును విరివిగ భావించి నీవు వేదాంతకవీ !
అబ్బురముగలుగుపగిదిం గబ్బంబుల నెన్నొవ్రాసి కవిజనములకీ
వుబ్బును జేకూర్చితనుట దబ్బరగాదయ్యెసుకవితాపారీణా !
పండితలోకాఖండల మండితమై సుజననికరమహితంబై యు
ద్దండకవీంద్రకలితమగు నిండుసభన్ గౌరవంబునేఁడొందితో.
కరిపై నెక్కెడిభాగ్యము దొరకునె? యందఱికి సుకవిధూర్జటులయినన్
దొరకెను నీకీభాగ్య మమితముగు శుభంబుగాదే వేదాంతకవీ !

శ్రీ కోగంటి దుర్గామల్లికార్జునరావు.

శ్రీ ఆంధ్రబెర్నార్డ్‌షా వేదాంతకవిగారి
సన్మానోత్సవ శుభసమయమున అర్పించబడిన

పంచరత్నములు

కవయిత్రి. శ్రీమతి గుడిపూడి రాజేశ్వరీదేవిగారు, చిలకలూరిపేట.

ఓమహానీయ! మీకవితమోసులనెత్తి నటించి యాంధ్రలో
కామితమెల్ల దీర్చనవ కావ్యవిలాసవినూత్న జోతులన్
మా మనమందునిల్పె మధు మాధురిజొప్పించు తేనెవాకయై
సామరసంబుతోడనిదె సాగిలె పండితలోకమో కవీ

పాడెను రోళ్ల రోకలుల పాడెను నీకవితాప్రభావముల్
పాడెనుయాంధ్రలోకమిదె బాడెనునూయెలలూగు పాపలుం
పాడెనుబాలవృద్ధులదె పాడెను మేలని బాహ్యలోకమే
పాడగవ్రాయుమింకవరి పాలనజేయుచు కావ్యకాంతనున్.

కావ్యంబువ్రాయుట ఘనుడంతెయందునా
గానంబునెఱిగిన గాయకుండు
గాయకుండంతియే ఘనతేమియందునా
నవరసభావనా నటకుడౌను
నటకావతంసుడే నాకెంబికేమన్న
మధురవాగ్ఝరిగల్గు మందహాసి
మందహాసియగాని మహిమేమిగలదన్న
కాళీప్రసన్నంబు గలదటంద్రు

బొగడనేర్తునెనినొప్పేలు పురుషమూర్తి
సాగిరమ్మింక వేళాయె స్వాగతంబు
వేగదెచ్చిరి యువిదలు వేడుకలర ంకితులునగు
ఆగనేటికి కవిరాజ హారతిద్దిగో

ఎందఱు లేరు కావ్యముల నేర్పడ వ్రాసినవారలాంధ్రలో
అందిరెకొందఱేనిమును పందగరాని విశేషస్వాగతం
బందితపీవ మేటిసయి అందుమ కావ్యకళాప్రసూనసం
బంధితపుష్పహారమిదె యందుము యాంధ్రబెర్నార్డుషాహావై

తేటతెల్గున గీతికల్ తేనెలూర
నాటజేసితిహృదయాల నీటుగాను
సాటినీకేది నవ్యాంధ్రసాహితందు
కోటిదీపాలహారతి కోరియిత్తు.

కవిగజముల కనుసన్నల
మన్ననొందు మహనీయుడ
అర్థమగునో కాదోదెలియ
అర్పింపగ వ్రాసితంతె
కవనమనే కలిమిలేదు
కానిమనసుఆపలేను
పొంగిపొరలిభంగముగతి
చెంగలించిచేయికదిపి
నాచేతలకలముచునిచి
నన్నెవ్వరో వ్రాయించిరి
ఆదరించి ఆహ్లాదిలై
అందుకొనుమచిన్నికానుక
[illegible]న్నచెల్లిముద్దుకానుక
[illegible]గుజిమ్ము దివ్వెసుమా

- జి. రాజేశ్వరీదేవి

సత్కవీ!

మును శ్రీనాథునకూడిగమ్ముసలిపెన్ మోదమ్ముతాశిపాణియం
చును వాదించిరి పెద్దలెల్ల రదియే చోద్యంబుగాదోచు భ
ర్గునియిల్లాలెనలేనిప్రీతి సమకూర్చున్ మీకు సర్వమ్ము; లే
దనుమానం బిసుమంత, సద్గుణవిభూషా! ఆంధ్రబెర్నార్డుషా!

2

కమ్మని భావగర్భితముగా రచియించు కవిత్వశైలి నా
ట్యమ్మొనరించు పాఠకహృదంతరసీమల; నవ్యదివ్యమా
ర్గమ్మునసాగి హాస్యరజనకంబగు; నిట్టి మహాత్మ్య, మెల్లలో
కమ్ములనేలు అంబకృపగా కొకటున్నదె దెల్పు సత్కవీ?

3

ఓ సుకవీంద్ర! తావకమహోజ్వలభావతరంగపంక్తుల
గ్రాసనమందుకొన్నవి నవాభ్యుదయాంధ్ర ధరాతలంబునం
దీసుదినాన; పండిత కవిప్రముఖామలహృద్యపద్య సం
దేశములందుకొమ్ము భవదీయ యశోలత మింటికంటగన్.

“షేక్ అలీ”

కావూరు, నరసరావుపేటతాలూకా.

కిరన్‌సోదరులు, పెంటపాడు.

శ్రీ జగజ్జననీ వరప్రసాదకవితా ప్రపంచ సామ్రాట్టులును, కవి దిగ్గజాహంకార ఘీంకార మర్దనాసామర్ధ్యగర్జన ప్రవర్ధమానోర్వీ నృసింహమూర్తులును, “ఆంధ్ర బెర్నార్డుషా” బిరుదాంకితులునగు వేదాంత కవీంద్రుని చరణకమలాలకు సమర్పించు

భక్తి కిరణాలు

శ్రీ కిరన్ సోదరులు : పెంటపాడు

నీకావ్య మందాకినీ తరంగాలు మా
తూగుటుయ్యాల శయ్యాగృహాలు
నీకావ్య శ్రావ్యధ్వని మృదంగ సంఘాలు
అమృతాంశు మాళీశు ఢమరుహాలు
నీకావ్య పదజాల నిగమాంతగశ్రీలు
అభ్రశుభ్ర జ్యోత్స్నతాప్నగసలు
నీకావ్య గీర్వాణి నిర్మాణహార్మ్యాలు
విశ్వకళ్యాణ రామేశ్వరాలు
దివ్యకవితా ప్రపంచము దిగులువడెడి
యింత వేదాంతకవి వైజయంతిశిల్ప
కళలు దిగ్భ్రాంతిఁగొలుప సంక్రాంతి సలుప
వచ్చితిమి భక్తి కిరణాలనిచ్చి గొలువ.

శిల్పసౌందర్య కిరణాలు చిదిమిపోసి
కల్పతరువును యిలువేల్పు కావ్యమను
సృష్టిఁజేసిన నీ కళాపుష్టిఁజూడ
వేడ్కతో వచ్చె రసికులు విజయవాడ

ఇట్లు
కిరన్ సోదరులు

కవీ! కానుక

చలనంబందవు కొండపైఁబడిన దీక్షాఖడ్గహస్తుండవై
నిలువంగల్గిన వీరమూర్తివి ? భవానీదేవి ప్రత్యక్షమై
కులికించున్ దొలికించు నీ పసిఁడిపల్కుల్ గాన నిం కెవ్వ రీ
విలువం గాంచఁగలారు, ధార్మికమణీ ! వేదాంతకన్యాగ్రణీ !

2

పులకించున్ దిలకించినంతనె జగంబుల్ - నీ గడుగ్గాయి చూ
పుల నీ చిన్నరసాలచూపుల - జయంబుంగొన్న నీ దండయా
త్రల నీ తెల్గుపవిత్రి పావనచరిత్రన్ వెల్గుచున్నట్టి పా
త్రల - వేదాంతకవీంద్ర! ఆంధ్రజనచంద్రా! యెంత ధన్యుండవో ?

3

కలముంబట్టినదాది నేటికి సమీక్షాక్షాత్రమున్ దాల్చి తె
ల్గుల కాహ్లాదముఁగూర్చినాఁడ వాక వెల్దుంగల్గఁగా జేసి - ఈ
యిలనైనన్ గలనైన నీ కపజయంబే లేదు లేదో మహో
జ్జ్వల మేధానిధి! నీ పవిత్ర కవితాసంస్థాన ముప్పొంగెడున్.

కన్నెకంటి వీరభద్రాచార్యులు.
(పల్నాటి సోదరకవులు-పిడుగురాల)

కవీంద్రా!

"కవిరత్న-ఆంధ్రభాషావాచస్పతి" శ్రీరామ్ వీరబ్రహ్మకవిగారు,
విశ్వజ్ఞ గ్రంథనిలయమ్, మచిలీపట్నం.

సంస్థానాధిపులు కవుల నాదరించుదినములలో మహాకవులు తమకవితాప్రతిభను జూపి, ఘన భూదానాదులందియుండిరి. అట్టి యెడ-గర్భకవిత్వము, బంధకవిత్వము చెప్పి తమ ప్రతిభలను జూపు చుండిరి. ఆనందగజపతి మహారాజులుంగారు ఇట్టికవితకు గొప్ప భూదానమొనరించియున్నట్లు చరిత్రలు దెలుపుచున్నవి. అట్టి భూరి దానము నే తమరు గావింపనున్నంగున శ్రీ వేదాంతకవిగారి పక్షమున నేనీ గర్భకవిత్వమును బంధమును నొకటిగా జేర్చి, యొక పద్యమునే గర్భ-బంధరూపమున రచించితిని. చిత్తగింపుడు.

శ్రీవిహార రసికజ నామోదమయిన నా
యకులు, గడుగ్గాయి యనెడికృతులు
ముద్దులొల్క మనోజ్ఞమున్ వేడ్కగొల్పు కా
వ్యములను గరము ముదాంబురాశి
మగ్నులై సంతతా మందహర్షముగూర్చు
మహనీయకవితా విమర్శనిధివి
ఆంధ్రబెర్నాడుషా యనుబిరుదంది నీ
వనుపమసత్కీర్తి కునికిపట్టు
వయితివి కవీంద్ర! విజయములలరి వెలయ
అతులితాధిక విభవముల్ సతముగమర
మనుచుత జగన్నియత మిమ్ము ననుదినము, ద
యయును, ప్రేమయు ఘనముగ నానహిలంగ

ఇట్లు
శ్రీరామ్ వీరబ్రహ్మకవి.

సువర్ణాంజలి

విద్వాన్ శ్రీ రాళ్లభండి సుబ్బయ్యగారు : గుడివాడ.

తేట తెనుంగుఁదేనియల, తియ్యఁదనమ్మును గ్రోలఁజేసి యీ
నాటి తెనుంగుసోదరులఁ నవ్యసముజ్జ్వలభావ వీచికా
కోటులనూయలించు నవకోమల కావ్యకళాప్రకల్పనన్
మేటియటంచు నీకలము మెచ్చెదనిచ్చెదమన్నమస్సులన్

వేదాంతవీధిలో, విహరించి యాత్మాను
సంధానమొనరించు జ్ఞానశక్తి
అసమానధీశక్తి యెసలార్చుకావ్య ని
ర్మాణనైపుణ్యసమ్మాన్యగరిమ
ధారాళవాగ్గుంఫి తారమ్య రచనా ప్ర
వచనాతి చాతుర్య పాటవంబు
శ్రోతలబట్టి యుఱ్ఱూతలూగించెడు
భావప్రకల్పనా ప్రబలపటిమ

వెన్నతోడుతఁ బెట్టిన విద్దెలేమొ
నీకు వేదాంతకవివరా! నెమ్మిఁగొనుము
నాయొసగు సువర్ణాంజలి నయముమీఱ
గవిత కమనీయ సత్కృపా కరుఁడవగుచు.

కింకవిలోక మత్తగజ కేసరియన్ బిరుదమ్ముఁగొన్నయ
వేంకటశాస్త్రి వర్యుకడ విద్దెలునేర్చిన భాగ్యశాలివి
వింకరచించు కైతలను నిట్టిదియట్టి దటంచు మాదృశుల్
వంకలువెట్టి చూపఁగల వారలె? నిక్కముగా మహాకవీ!

ఇట్లు, భవదీయుడు
రాళ్లభండి సుబ్బయ్య

కానుక

శ్రీ పెదపాటి నాగేశ్వరరావుగారు, చిలకలూరిపేట

1

ఓంకారపంజరశుకీ,
శాంకరి, సుగుణాకరసుర సన్నుత చరితా
లంకార, భవన్మూర్త్యా
లంకారిణివై కవిత్వ లతల బెనుచుతన్.

2

కవితలో నేర్పు, సువిమర్శకత్వ ప్రగతి
లోన నీతీర్పుకుకవి కల్లోలితాంధ్ర
ఘోషకోర్పును నిచ్చును; ఉన్నతాంధ్ర
కవికుటుంబాన నీకీర్తి గ్రాలు చిరము.

3

అల తెలంగాణ మాగాణమందు, గౌత
మీ తరంగపయశ్ఛటల్ మెలగు నేల
మీద, సర్కారుజిల్లాల మెట్టభూమి,
పూత రాయలసీమలో, నాతతముగ
నీదు కవితాలతాపుష్పనిచయమునకు
వ్రాలుచున్నది రసికులన్ భ్రమర గణము.

ఇట్లు
పెదపాటి నాగేశ్వరరావు
చిలకలూరిపేట

కృతజ్ఞత

విజయశ్రీ కరుణశ్రీ
ధ్వజవజ్రాలయ జగద్ధిత కనకదుర్గా!
అజరామర కవనశ్రీ
సుజనామోద ప్రసూనశుకపికవర్గా!

2

భారతమును గుర్తించి గీతము రచించి క్షీరసాగరమునూగించి నతని
వ్యాసవాల్మీకమ్ము మాసమ్ములోపల మూసకైవడి తీర్గబోసి నతని
వేయిపడగలు విప్లవవినోదములు సూపి నడులకొయ్యారమ్ము లిడినవాని
జడకుచ్చులకు చిట్టిజడకుప్పెలనుగట్టి తెనుగుచామంతి ముద్దిడినవాని
కృష్ణపక్షగానమ్ము చేయించి నతని చిన్ని సౌందరనందమ్ము లిన్ని నతని
అందఱికి శంకరస్వాములైనవారి యీపదాంధ్రభువనము సౌఖ్యముగమోసె,

3

అభినవతిక్కన్న కవులతిక్కన్నకు కనకదుర్గాకటాక్షమ్ము గొలిచి
దోమసామికి తెన్గుదొర రామసామికి కృష్ణవేణీజయరేఖలిచ్చి
యువకవిరాజు కవిదిగ్గజానికి నింద్రకీలాద్రి మహిమములొసగి
బుచ్చిసుందరునకు సచ్చిదానందుని కైశ్వర్యహర్మ్యమ్ములన్ని జూపి
ఊటుకూరేటుకూరు ముమ్మాటుదలచి ఉమ్మరాలిపాకవిమాని సమ్మతించి
కరుణశ్రీ కిరణమ్ములు గ్రాలజేసి ఇప్పుడాంధ్రజయ స్తంభమెత్తిరయ్య.

4

కల్హాటికృతికన్య కల్హాటిచీరలో ముద్దుమాటలుగట్టి మురియుచుండ
రాయలాంధ్రకళాపురంధ్రి వజ్రాలతో మేలితొడవులు సుమించుచుండ
ఘనతెలంగాణ కవనరాణికల్కితో పట్టుతివాసీలు పరచుచుండ
సర్కారు గీర్వాణి నీర్కావితలుకతో సింహాసనంబెక్కి చెలగుచుండ.
ఈ విశాలాంధ్ర రాజ్యలక్ష్మీవిలాస వనవిశేషప్రభావమ్ము పరిఢవిల్లి
నాల్గుదిక్కుల కెగదన్ని వెల్గునాడు కవిచరణము పట్టని మొనగాడు లేడు.

5

దోసెడురత్నముల్ కనకదుర్గకుదెచ్చితి కేరనీయుడం
చాగలువెట్టి చొచ్చితి నిరాశలుగొల్పెడి పద్యరత్నముల్
వోసితి తెల్లవోయి ప్రజముట్టడిపైపెడి మోసకారినై
ఈసభలోన బట్టువడితేను మరేమి బహూకరింతురో.

6

కేవాకకోత్తైన కొలఁది నిప్పులలోఁగల జీడిపప్పు లే
దేనికరమ్ము పట్టుకొని తీయఁదొడంగితి దీనికింత వ
వ్వా! ననునిల్వవెసెత్తె బెజవాడపురంధ్రి విశాల విశ్వ సం
స్థానకపీఠజమ్మునకు సంచులఁగోసి మఱెంత మెచ్చునో.

7

పురిటిమంచమునుండి యరటిపిల్కలందీసి వంశవృక్షము పాటపాడినాడు
పల్వరాఁడిమాట చిల్వపల్వలుజేసి వాఙ్మయ బ్రహ్మ పేర్వడసినాడు
అరిసెమొగ్గముచూచి మురిసివెన్నెలకాచి వెఱ్ఱిపడుచు గేసె జూఱినాడు
కపటరాక్షసులకు త్రిపుటతాళము వేసి వారిచెప్పులుమోసి బ్రతికినాడు
వీఁడు పేనిఘనకార్య విజయమేమొ విశ్వమోహన సౌందర్య విభవమేమొ
కంచుకాగడాకేనియు కానరాదు ననువహించి యనుకొన్న నాన్నలార.

8

గ్రంథముపూర్తిగా జదివి ప్రజ్ఞులకొట్టిరవాఁడ గాను దు
ర్గంధముకొట్టుచున్న చెడుకాయను పొంచెడిపిచ్చిచెట్టునై
గంధపుచెట్లమధ్యను సుగంధము కొట్టితినేమొ యీ జగ
ద్బాంధవులెల్ల దానికి గదా నను నేనుగు నెక్కనిచ్చుటల్.

9

అంబరవీథినుండి విలయమ్ముగ దూకెడి బాకిదారుపై
నంబకటాక్షలేశమున నల్లెడి పద్యముగూడ రెండు పా
దంబులె పూర్తియై పిదప కట్టక యప్పులవాని రెండు పా
దంబులు పట్టినట్టి కవితల్లజుఁడీతఁడు సత్కరించుఁడీ.

10

ఇచ్చుట అచ్చుకేమి వినుడీ! బహుమానములెన్ని సంచులో
తెచ్చి కవిందిపానిరిగఁజేయని చెప్పెడి నాద వాక్కులో
మచ్చునకేని యొక్క యవమానము కల్పనజాదకూడ వా
క్రుచ్చెడి వాడనేని కవికుంజరుడం చిక నన్ను మెచ్చుడీ.

11

పిల్లకు నీడునచ్చి మురిపించెడి యౌవనరాజధానియై
యుల్లరికన్నుపైఁబడగ నింక ముహూర్తము పెట్టి పెళ్ళి యే
పిల్లడకేని యిచ్చి జరిపించనిదే చననీయనట్లు నా
పెళ్ళినిచేయకే వదలిపెట్టరు నాబహుమానమెట్టిదో.

12

సిరులాల్కించెడి లేఁతపచ్చతళుకుల్ సింగారమై మోహనా
క్షరరాజీవదళాయతాక్షి కవితాకాంతార విద్యుల్లతా
హరిణంబై మఱి వేటకాండ్రగురిపాలై చర్మమై యొండి యు
త్తరి కృష్ణాజినమయ్యె పెద్దతలలద్దానిం ధరం వేయఁగా.

13

ఈఁగల ఱెక్కలే మఱిపు డీగలు ఱెక్కలుగాఁ దయారులై
వేగి ధరాతలమ్ము వినువీధి ఫిరంగులు మారుమ్రోగి వి
ద్యాగళ మెంతయోపగిలి తాండవమాడె చతుస్సముద్రముల్
చాగము నేఁడు లేనపుడు సాములు సాముల ? గడ్డివాములా?

14

మాటసహాయమైన బహుమానముగా దయచేయుఁడయ్య ము
క్కోటి సువర్ణరాజబుధకుంజరులార! రసజ్ఞులార! యె
చ్చోట పదమ్ము పెట్టినను చుట్టఱికంబులు సఖ్యమయ్యె నా
నాటికి దివ్యకావ్య భువనంబులుకూడ కృశించునేమొకో.

15

నాకంటె బహుమానముల్ ప్రదమి నీనాఁడిట్లు గైకొన్నవాఁ
డే కాలమ్మున లేఁడటంచనిన నోయీ! విశ్వవిజ్ఞానమూ
ర్తీ! కాదీతని ముష్టిచెంబు బహుభారీదైనదేమో యటం
చాకాశప్రభువాణిపల్కును గదయ్యా యేలసన్మానముల్.

16

విశ్వముపల్లవించెడి కవిత్వముతో బృహదాంధ్ర రాజ్య ల
క్ష్మీశ్వరుడెవ్వడో తెనుఁగులిప్పుడు తేల్చెడిరోజువచ్చె కా
శీశ్వర! దేవదత్తము కవీశ్వరుతత్తి గజాశ్వధాటిపై
శాశ్వతకీర్తిపాటెడి రసస్వర వజ్రముహూర్తమెన్నఁడో.

17

కవితాగానము సేయవచ్చితిని సౌఖ్యశ్రీ కళాస్వర్గ మా
నవలోకంబునకేను మీహృదయ కాంతారమ్ములో పూచు గౌ
రవమందార సుమమ్ములో సచివులారా! విశ్వసౌందర్య భా
గ్య వచోద్యానవసంతులై యిడుడి దీర్ఘాయుర్ధనుర్ధారులై.

18

శ్రీతారుణ్యము నీ ప్రసన్నముఖరాజీవమ్ముతోఁ గుల్కు మా
సీతారామవరప్రసాద! మురళీస్నిగ్ధప్రసూనాత్మవై
వ్రాతల్ కండెడిమూర్తివై రఘుమహారాజాం విశాలాంధ్ర వి
ఖ్యాతప్రాప్తికిఁ గన్నవాఁడవయినావయ్యా చిరంజీవివై.

19

గుర్తుగమాడుకోట్ల తెనుఁగుల్ మెఱుఁగుల్ విఱజాజులై జగ
త్కీర్తికి నిన్ను పూచి వెలిగించెను దిక్కులు మూర్తిరాజ! త్వ
న్మూర్తి జయాభిషేకము లమోఘముగాఁ బొనరించి వాగ్ఝరీ
నర్తకికిచ్చె, గాన కిరణమ్ములు మీనకిశోర నాట్యముల్.

20

చూచుటకెందరో కలరు సుందరమూర్తులు మూర్తిరాజ! ని
గాచటికమ్ము నీ బలపరాక్రమ వాక్పటిమమ్ము నీ మహా
ధీ చరితమ్ము నీ చలువతీయఁదనమ్ములు పూచిదేశముల్
నోచెడి మూర్తిరాజయి ఘనుండయి యెవ్వఁడు తేలినాఁడయా?

21

ఏనుగులెక్కి వెల్లిన కవీంద్రులు చక్కని తెన్గుతోట కృ
ష్ణానదిగట్టుపై త్రిభువనాలు, జయించెడి, వీరశౌర్య సం
స్థాన యశోవిరాజిత ప్రజావిజయుల్ విలసిల్లు వజ్ర సో
పానము నూజివీటి పరిపాలితుడప్పయరావు వేసెరా.

22

అయ్యలఖ్యాతితో కవికులాభరణమ్ముగ ప్రజ్వరిల్లి ల
క్ష్మయ్య సునామధేయుడయి, శాంతికళాస్పదనీయుడైన త్యా
గయ్యగ తీయతీయని సుధాంజలితో పెనుగొండనెక్కి నా
సెయ్యమునాఁడు నేఁడు గమనించెను మించెను దొడ్డమేరువై!

23

ధీనిధులెందరో పాడమి దృష్టికి సృష్టికి వచ్చెదచ్చి కృ
ష్ణానదియొడ్డుపై శ్రవణసౌఖ్యముగా మృదుమాధురీ కళా
గాన సుధాతరంగము లఖండ మృదంగము లశ్వధాటితో
సేనగదూకజేసి విలసిల్లిరి చల్లని తెన్గుతోటలో.

24

ఏవాడలోనైన దేవాలయములందు మీచేతిచలువ సుమించెగాదె
ఏసంస్థలోనైన మాసంస్తుతులకెల్ల మీకీర్తిలత లెగబ్రాకెగాదె
ఏఘాటిలోనైన పాథోధులై లేచి మీసాహసాలు దమికెనుగాదె
ఏవిద్యలోనైన చేపట్టి చెలంగి మీమహాఁమేధస్సు మెఱసెగాదె
బహుజగద్బాంధవులయి సంపదగడించి దానధారాధరములయి ధారవోసి
అవనిమీరు లక్ష్మిపుత్రులై సతమ్ము ప్రభవెలుఁగఁ జేసిరయ! ఆర్యవైశ్యులార!

25

దేశము చేతిలోనిడిన దేశికుఁడెవ్వఁడు? రాష్ట్రభాగ్య మే
దేశికుఁడిచ్చె? నీ ఋణము దేశము కాదా జగమ్ము తీర్చునే?
అసలుం చెప్పనీయని మహోదయ మపాశముదైనగూడ నా
కోశము చెప్పకుండునె రగుల్చు తగుల్చు వైశ్యరత్నముల్.

26

బమ్మకు కన్నకట్టు బెజవాడకు వెంకటరెడ్డితక్క గ
త్న మెవరమ్మ! నా తెనుగుతల్లి! సమస్త మహాకవీద్ధజా
డ్యమ్ములం జోరుచేసి మొగసాలను కట్టిన చక్రవర్తియై
యిమ్మహి కొమ్ములెన్ను బలమేమిటొ చూచె కదించి దంతముల్.

27

విరిపూనకు నోరూరెడి సిరిజాత్తితిపక్షగాల చిరునవ్వులతో
దొరవైతివి నాకైతకు నరలోకను హాసినీజనక! మణిఫలకా!

28

భారతభారతీ మృదువిపంచికి చక్కని శాంతిసౌఖ్య మం
దారకళా ప్రసూన కిరణమ్ములం పూచెడి వాగవీవు నీ
పేరును మించి కప్పురపు వీడెము విశ్వము వేసె కొప్పుగా
పూరి సునామధేయ! సుముఖోజ్వల కావ్యకళామహోదయా

29

ఈ విజయవాడకీర్తికి తావి ఘుమాయించి దేవతలందిగిరెపుడో
నా వీరరాఘవసఖా! నీ విరజాజి చిరునవ్వు నేత్రోత్సవమై.

30

ఏ యొకిమీఁదుగూడ మును పెన్నఁడు ని బెజవాడ పత్తన
చ్ఛాయలు లెచ్చుకొన్న బలశౌర్య కళా ప్రభుమందనుండు కాఁ
డోయి త్వదీయ వైశ్యసుముఖోజ్వల భాగ్యకృపాభిషిక్తమై
పాయని వేడ్కతో విజయవాడకు వెల్గితి వీరరాఘవా!

31

చిట్టికిమించినట్టి బుధశేఖరుడే సరదార్లలో జగా
జెట్టిగ కంటికందడు ప్రసిద్ధిగ సర్వజగద్ధితంబుగా
పట్టిన పరిపట్టణ శివార్లకు చేసిన సేవలెన్నియో
కట్టము లేలనేడు జమకట్టెడి నీకొలబద్ద లెక్కతో.

32

గుబురులువట్టి పచ్చని చిగుళ్లు పసందుగనచ్చి హాయిగా
ప్రబలెడి కూరుముల్ విజయవాడ పురంధ్రికి దచ్చి నేఁడు బల్
సొబగులు కూర్చుచుంటివి యశోధనముల్ కొలబోసి విశ్వకీ
ర్తివిరుదు మేల్మితో గణపతీ! గడియించితి వాంధ్రకోటపై

33

గొప్పలకేమిగాని రసికుల్ సుకవుల్ కొనియాడునట్లు నె
దప్పులసామి , ముస్లిములు హైందవులెప్పటికైన నేకమై
చొప్పున పేరుపెట్టుకొని సోదరులలో పెనురుస్తుమాచు వేల్
గుత్వచు నాఁడు నేఁడు నెలకొల్పినుగుళ్లను గ్రంథసౌధముల్

34

విజయశ్రీ బెజవాడపట్టణము నీవిఖ్యాతజీమూత శౌ
ర్య జంగంబై కవిదిగ్గజంబులకు వీణాలాప కోలాహల
ధ్వజ విద్యుల్లతలెన్నియో తొడిగిమోదంబిచ్చె ధైర్యమ్ముఁగొ
ల్పె జయోత్సాహమునిమ్ము నా నరసబాబూ ! వజ్రపింఛమ్ముతో.

35

కవిగంటములకీవు చవిజూపినాఁడవు వీరభారతము గర్వించుకొఅను
చిన్నచిన్నలకీవు వాగ్విలాసుఁడవు ప్రేమమాయతము పుష్పించుకొఅను
లలితకళలకీవు కలితకౌశలుఁడవు విశ్వమోహనము మెప్పించుకొఅను
బృహదాంధ్రమునకీవు మహదాశయుండవు కృష్ణాతరంగ మూగించుకొఅను
నిజముగా నగరాలలో విజయవాడ పెద్ద పురపాలకాధ్యక్ష పీఠమెన్న
దైన దక్కె నీకు సత్యాలనరసిబాబు! మాకు సుత్యాలమతాబువెలుగు!

36

గట్టివాఁడేకాని పొట్టివాఁడంతేని అనివార్య కార్యశౌర్యధనులందు
ధనికుఁడేకాని సద్రసికుడంతేనియు ప్రసవమార్గణ పాశబద్ధులందు
మహనీయుఁడేకాని మాటకారింతేని శాస్త్రవపరిహాస పాత్రులందు
నగరవీరుడె కాని తెగవీరుడంతేని దశశీర్షమూషకాద్యక్షులందు
వంకలేని పెద్ద పంగనామమువాడు కానరాని గాయమైనవాడు
బంకబంకకాదు వదలనిబంకరా రాములన్న బంక రాములేర!

37

రాములు! నీయనుగ్రహముగా' గ్రహబాధలంతప్ప యెందఱో
స్వాములు కాగితాలపయి-చక్కఁగ ముందు స్మరించినిన్ను శ్రీ
రాములుంగా రచించి ఘనరాసులు ప్రోఁచుకొనంగఁజొచ్చి ర
య్యా! మఱి నాపరిస్థితి చిదంబరుఁడే కనిపెట్టఁజాలువా?

38

నన్నిరిగించినావు భువనమ్ములకెంతయు దీనికేమి నీ
కన్నటికేని తీర్చగలదెమిటో తోచుటలేదు పేరులోఁ
మిన్నవు కొత్తబద్దలకు మిగచెడి సున్నవు సప్తసాగరా
లన్ని తెగించినం వదలనట్టి గృహస్థుడవీవు రాములా!

39

హరిదాసుల్ కవికాళిదాసులు కళాధ్యక్షుల్ విశాలాంధ్ర మం
దిర వాదస్వర సార్వభౌములు మహానిర్వక్ర శౌర్యక్రియా
నరనాథుల్ మొగసాలముందెపుడు ప్రాణాచారముల్ సల్పి కిం
కరులై రాములు! నీకృపారసము లెక్కించ దిగ్గరే గిడ్డరా!

40

అక్షరసరోవరములోఁ యక్షులు రాజీవనేత్రలయ్యేడి కవితల్
నక్షత్రధాత్రిపిండుచు లక్షలు వేదాంతకవి కలమ్మే యిడురా !

41

రాములు రాములా కవనరాణిరసమ్ములు జుఱ్ఱుకొన్న మా
రాములుగాని నేఁడెఁతడు రాయలు కాయలుకాచి యెందరో
స్వాములు దేవదాసులు వసందుగ స్వట్టిన పంగనామముల్
మోమున కొట్టవచ్చినను మోసెడిరాములురా చిదంబరా !

42

దేనికి సంశయమ్ము తియతియ్యని నానుడులెల్ల విశ్వ వా
ణీ నవరత్నసౌధరమణీయ కళాకమనీయ వజ్రసో
పానములన్న నీమధురభావము దొక్కెనె నాకు దొడ్డ స
న్మానము కాదటయ్య భువనమ్ములు మెచ్చెడి నా చిదంబరా !

43

అక్షరవిహంగయానము లక్షలతో సలవి కాదు లక్ష్యాంబులతో
రాక్షసపీడలు సైపుము వృక్షము పుష్పించుఁగాద.వి. యే. రాజా

44

తారామండలమంటిపోయెడి కళాధారాధరుండెన్నడోఁ
క్ష్మారాజీవ దళాయతాక్షిపయి ప్రేమశ్రీలు వర్షించి వి
ద్యారామంబున నిన్ను స్నిగ్ధమురళీ వ్యాపార్త్మగాఁ బూచె వీ
ఏరాజా ! కవితాప్రవాహములు నూరేండ్లిట్లు దూకించుమీ.

45

మూడుకోట్ల ప్రకాశమ్ము పోతపోసి ఆంధ్రకేసరి శౌర్యచిహ్నంబు తెచ్చి
విజయవాడలో నీవు నిల్పెట్టినావు నేటి తెన్నేటిరాయ ! పన్నేటి గేయ !

46

చలపతిరాయ నీచలువ చాల చిగిర్చెను నీ హయాములో
లలితకళానికేతనములం వెలగొల్పి విలాసమెంతయో
తెలుగులకిచ్చినావు కవిదిగ్గజముల్ గరువించు రాజ వీ
థులు కులికించినావు సిరి తొల్కరి నీకుదయించె నేమయా.

47

మితభాషికాని మృదుతమ పూచెడివాణి రసరాజ్యమేలెడి రాజధాని
నిర్లిప్తుఁడేకాని సిర్లు పార్లిపిమాని వెల్గెడి సాహిత్య విశ్వజాని
బాలిశుఁడేకాని బాలసుఁగెంతేని తన్నెడి దివ్యశతావధాని
చులుకు చూపటుకాని గురుదేవుడీక్షోణి కడిఁదిదొడ్డగు మెచ్చుబడెడిజ్ఞాని
పుట్టినది పెదపూడికాపురముకాదు పేరమన్న చిలుకలూరుపేట సుమ్మి
పౌరుషంబునకిల జాస్తివంగడంబు సరసుఁడైన నరసకవి పురుషధనుడు.

48

ఆజన్మబ్రహ్మచర్యము సౌజన్య విశాలవిశ్వసౌభ్రాత్రము నీ
మోజైన జాస్తికవి, నా రాజకవనబాల యెట్లు రాణించునయా.

49

అసలు తిక్కన్న కావ్యకన్య మిగులబల షల నభినవతిక్కన కృతిలలన 'శబల'
ముచ్చటగ దేనితో బ్రొద్దుఁబుత్తువయ్య జాస్తికులపు, శ్రీనరసకవిభూప.

50

పుస్తెనుగట్టుమన్న పువుబోడిని గైకొనకున్నబోవి యీ
పుస్తకకన్యనైన కడుముచ్చటగా గయికొమ్మటంచు భా
త్రీసవనీయుడై కవనతిక్కన వేడిన వెన్క కావ్యల
క్ష్మీస్తనసౌఖ్యకేళి తిలకించితి గాదటె జాస్తిసత్కవీ.

51

కమ్మని కమ్మ కమ్మని సుఖస్వరకోమలవాగ్విలాస భా
గ్యమ్మొగిఁబోయుచుండెడి యఖండమహాకవితాతపస్వి తే
జమ్ములు చెల్వుతో "శబల" చల్వలు తెట్టెలుకట్టి పంచ వ
ర్ణమ్ముల రామచిల్కయయినం గదిమండన పుల్కరించెనా!

52

అదిగో ఆదము పీరుసాహెబులు శ్రావ్యంబైనసన్నాయి కో
విదులై కోయిల రాగడోలికలతో విద్వజ్జనాఖండల
ప్రదసమ్మోదమహోఘవ ద్విరదశౌర్య శ్రీ విలాసైక నీ
రద కాంతారము కుల్కజాస్తికవిధీరత్వమ్ము శ్లాఘించెగా.

53

అప్పురుషోత్తముండు విజయధ్వను లిచ్చెడి మేఘగర్జనల్
గొప్పగచేసిచేసి మెఱుగుల్ పడుగుల్ కొలబోసిపోసి గు
ర్వప్పను అంకవేయు బసవయ్యను తాండవమాడనిచ్చి పే
రప్పడు నించె రాఘవుడు హాయిగ తీయగ నాదబ్రహ్మతో.

54

గోదుమవన్నె త్రాచు నవకోమల రేఖలు విప్పుచుండు నీ
పాదకళాగళమ్ము భువనమ్ములు పండెడి హాయితో మహా
వాదినునామధేయ! గరువంబుగ క్షైత ఫలింపజేసె వ
స్త్రాదుగలేచి గానకవితాఝరి నీదమూ విశ్వతుంబురా!

55

ఏ తీర్థంబులు పట్టినప్పటికి మే మెన్నాళ్ళు క్షైమోద్భుతో
క్షైత్ర వాసినతమ్ము రామునికి వేడ్కల్ గొల్పినం మాకు నీ
సీతారామపదాబ్జ వజ్రకిరణ శ్రీరేఖ లెచ్చోట ఏ
ప్రాతఃకాలము పూచదేమిటిరి! చిట్టావూరి కామేశ్వరా.

56

శ్రీ రంగిరాల వంశజ! ఖ్యాతికి నీ ఆలక్ష్మి కామేశ్వరి సం
ప్రీతిగ సౌభాగ్యవతిం! మాతృశ్రీగతు నీకు మణిక్షై కొనుమా!

57

చెలువల్ పూచెడి విశ్వవీణొక భవచ్ఛీవత్స గోత్రోద్భవుల్
విలసన్మంగళ మాధురీశ్రుతులు దేవీ దివ్యవాత్సల్య వా
క్కులు గీలింతురు వీరరాఘవన్నపా! గోపాలకృష్ణుండు త్వ
త్కుల మందార మహీరుహ ప్రసవముల్ కల్పించు వేయేండ్లటుల్

58

నే సెవరోకనుంగొనెడి నేర్పు త్వదీయ సువర్ణవిశ్వ సం
స్థానము పట్టనేని పలుసార్లు పరాత్పరదివ్యపాద ల
క్ష్మీనిలయమ్ము సొచ్చి విలసిల్లెడి ముద్దు కుమారుసెంచి నీ
వైనను వచ్చిచూడుము చిరాయువులేలెడి వీరరాఘవా!

59

చదివినవాడగాను విభుసన్నుతిజేసినవాడగాను సం
పదలంగడించినట్టి ధనవంతుడగాను సమస్తవిశ్వముల్
బ్రదికడితల్లిచల్వ తమపై వెదజల్లెడి వాడనేను దు
ర్మదులన ఒట్టి దుస్స్మృతి చిరాయువు నీకిక వీరరాఘవా!

60

ఫూరాగా మృదుమాధురీ రసము క్రేపుల్ వచ్చు నట్లిచ్చి సం
సారాంబోధి తరంగడోలికలపై జక్కంగ నూగించి కీ
శారణ్యంబులఁ ద్రోసి మాతమము, నవ్యాజప్రియంబుల్ ఉసేన్
పీరాస్వామి యనుగ్రహించి శివుఁడై వెల్గించుతన్ నానుడుల్.

61

కనకాభిషేకమెంతో ఘనతగ చేయించె నాకు కవిమండలిలో
మానుమూర్తిరాజు ధరపై ప్రణతులకు పఠింతు భోజరాజని కృతిలో.

వేదాంతకవి

ర స ము ర ళి

ఆ విషముష్టి నవ్వుకేనా ?

ఆనంద సరోవర మనోహర మరాళం నాట్యం చేసేది? వియ్యచ్చర పిండుతో పూజించేది ? విమల గాంధర్వగానం ధారబోసేది ? రస ప్రసూన కవితా సుధాంసప్రవాహం దేశదేశాలకిదూకి పరవళ్లు త్రొక్కేది ? కోటికంఠాలతో జయజయధ్వానాలు మిన్నుముట్టించేది?

అక్షరదరహాసం అహర్పతి వికాసం కంటే మనోహరమైంది. మహీమహిళామతల్లి నోములతోట కులికించేది. ధర్మదేవతా సువర్ణ చరణ రాజీవ మంజీర మధుర మంగళరావాలు పలికించేది. మురళీ మోహన గాన సుధారస వర్షాలు వర్షించేది.

నవపల్లవ కోమల శబ్దలావణ్యం నవరత్న సౌధ సౌదామినీ కారుణ్యంలో ప్రాప్తించదు. అధికార దుర్హంకార వీర విన్యాస విలయ వికటాట్టహాస మాలిన్యంలో మచ్చుకైనా తెచ్చుకోలేరు.

మంజుల వాగ్విలాస వసంతకోకిల స్వరం, గార్దభ గంభీర కంఠ నాళం నుండిగాని మత్తేభరాజ వీరగళంనుండిగాని కురిపించలేరు. ఒడ్డుపొడుగులుచూచి కోమలస్వభావం అందుకోలేరు.

అక్షరప్రవాహం అనంతకోటి భాగ్యరస సుందరియై చరాచర జీవకోటి హృదయ శయ్యపై పవళించిన పరాత్పరుడికి పరవశత్వం పుట్టిస్తున్నది. ప్రసన్నరాగ మురళీస్వరాలాపన చేయిస్తున్నది.

రసమురళీపూచిన కులుకు ముత్యాలలో సోయగం రాజస తామస రాక్షస ఝంఝామారుతాలు విఱ్ఱవీగుతున్న పేరోలగానికి రాదు. తాత ముత్తాతలు పడేసిన మనవర్తితిండి నెమరేసి దవడాడిస్తున్న మొగానికి మొత్తుకొన్నా లేదు.

హిమాలయం నుండి పెళ్లుమనేట్లు ప్రళయం ప్రగల్భించినా, భూతలం పాతాళానికి అంటుకుపోయేటట్లు ఆకాశం మాడుసొట్టపడినా, అక్షరరాజీవాక్షి అందం ఆరిపోదు. అక్షరకంఠంలో ఊపిరున్నంత వరకూ అక్షరజనకుడే జగదేకారాధ్యుడైన ప్రపంచ సర్వాధికారి.

అక్షరకంఠ స్వరానికి కుసినిస్తున్న మధుర మనోహర మకరంద ధ్వనులు తపోధనులైన మునులు అమృతవాగనుశాసనులు నిర్మల హృదయాలతో గ్రహించి విశ్వవిజ్ఞాన భక్తిరసమాల రచించి ఆనంద శక్తికి అలంకరిస్తున్నారు.

అక్షర సైన్యాలు అనంతకోటి అక్షౌహిణులై దేశదేశాలు ముట్టడించి వివిధ విజ్ఞాన వీరసందేశాలతో పహారాకాస్తున్నై. అందు వల్ల అక్షర సైన్యాధిపతి అక్షరదళాధిపతి, విశ్వకవి.

అక్షర మహారాజు రసలోలుడుకాని రసదూరుడు కాడు. అంచేత అక్షరశంపాలత చిరునవ్వు పువ్వులుపూచి రసావేశ పరవశుడైన అక్షర కిరీటికి ఆనంద గంధర్వనగరిలో విశ్వప్రేమ కవితాగాన మధురానగరిలో సువర్ణకుంభ కుసుమాభిషేకంచేసి పూజించుకొంటున్నది. అటువంటి పవిత్ర సంప్రదాయం లీడర్ల యేలుబడిలో నడుస్తున్న మానవసంఘానికి వచ్చిననాడే భూతలస్వర్గం చూస్తారు.

అక్షరసమ్మోహనాస్త్రం ముందు హైడ్రోజన్ బాంబ్ అంకెళ్లు వత్తుకుపోతై. బానిస సంకెళ్ళు పటాపంచలైపోతై. అక్షరసైన్య విన్యాసాలతో ఆనంద జలపాతాలు దుమికి దూకులుపెడతై.

నిరంకుశుడై నిరంతర నిర్నిద్రుడై నిర్విరామ కేళీకళారామ రస కృషీవలుడైన అక్షరఫాలాక్షుడు ప్రసన్న రాగోపాసనతో చుక్కల తోటలో పూలయీలవిని సంధ్యారాగం పుష్పించి ప్రవహించెడి మనో

రమాకుచమర్దన సౌరభసంక్రాంతి కులికిస్తున్న స్రవంతి తీరాన స్వైరవిహారంచేసి తనలో పొంగుతున్న అక్షరసముద్రాన్ని అనంత భావాంబర నీలమేఘ మాలాతరంగ తురంగ మాతంగాలతో లేపి అమృత రసవర్షాలు క్రుమ్మరించి సమస్త మనస్తత్వాలు మనోహరజీవిత పారిజాతాలుచేసి విరాజిల్లచేస్తున్నాడు. సమస్త సృష్టి హృదయాలలో ఆనందశక్తి సాక్షాత్కరింప చేస్తున్నాడు. ఇటువంటి కవితాపరమేశ్వరుడే ప్రత్యక్షభగవంతుడు.

అక్షర పరాత్పరుడైన కవితా పరమేశ్వరుడు కని నిలబెట్టిన చిల్లరచిల్లర దేవుళ్లకు కోటానుకోట్లు ఖర్చుపెట్టటం చేతైన సంఘం కవితావతారమూర్తిని తెలుసుకోటం చేతకాకపోగా చులకనగా పారేసిన డక్కన్ సిగరెట్టుపెట్టెలాగా నిరాదరించి నిరాకరించి తీసి పారేస్తున్నది.

ఈ సంఘంలో కళ్ళు పేడకళ్ళుపడి ఒళ్ళు కుళ్ళుపుళ్ళు పడి తెగ బాధపడుతున్న లేకిరకానికేనా? విశ్వసౌందర్య మోహనచక్రవర్తి సొగసు తెలిసేది ?

అక్షరకర్త జగత్కర్తఅని తెలిసిననాడే అరాజకాలణగారిపోతై. ఱాతిఅప్పలు చెట్టుచేమలు దేవుళ్ళన్న విశ్వాసం పట్టించిన కవిబ్రహ్మ, యుగయుగాలయొక్క జీవితాలు మాసిపోకుండ మనోహరంచేసి చూపిస్తున్న కవిత్రివిక్రముడు, మహాత్ముల్ని, మహా భక్తుల్ని చిరంజీవుల్ని చేసి చూపిస్తున్న కవితామహేశ్వరుడు శివరాత్రిమహోత్సవముల కంటె శ్రీరామనవమి మహోత్సవములకంటె ఏటేటా అనంతభాగ్య వైభవోపేతంగా మహోత్సవాలు జరిపించుకొంటానికి ముమ్మాటికి పూజార్హుడు. దగాబడ్డ జీవితాలు జగాజెట్టెవడో చూపించకపోవు.

రసమురళి

ఆనందశక్తి పలికెడి
ధ్యానమురళి పూచుమోహనాక్షరములతోఁ
గానని సౌఖ్యముకలదా
గీనతఁ బడనీని భక్తితీర్థమువలదా ?

2

తీరనిబాధ జీవులకు దేవునిబోధ నిజమ్ము నమ్ము; వి
ద్యారమణీయ రేఖలు సుతారముగా నవరత్న శబ్ద కాం
తారములో సుమించి భువనస్తవనీయుఁడు మెచ్చుచున్న క
ర్జూరములై ఫలించెను వచోమకరందము చిందజేయుడీ.

3

తెలిమబ్బు పరుపుపై నెలకూన బబ్బుండి
ఆలకించెను జిన్ని పూలయూల
కోయిల యుయ్యాల కొమ్మకొమ్మకు వేసి
గండశిలకు లేపె గుండెగోల
చెఱ్ఱాట లాడెడి కుఱ్ఱగాడ్పులఁజూచి
చేలుపండించె వజ్రాలకడుపు
ఏటిగట్టెక్కి నాగేటిసామికిమ్రొక్కి
దుక్కి ఒద్దులుసూపె పిక్కబలము

విశ్వసౌందర్యరాశి త్రవ్వించియెపుడు
కోటికెరటాల తోడ నీకుఁ గోలబోసి
ఈశ్వరుఁడు నీయెడఁద నుండె విశ్వసించి
ఏమి యిత్తువో నరజన్మ! యెంచుకొనుము.

4

వసఁదేల్చు వీరపాయసములుడుకువట్టి
అట్టుడి కించెడి దిట్టలున్న
దరిఁజేర్చు భక్తి నిర్ఝరులఁ దూకులువెట్టి
గజ్జెఁగట్టించెడి ఘుటికలున్న
సిరిపూఁచుకీర్తి కిన్నెర కంఠముచిగిర్చి
తేనె జుఱ్ఱించెడి జ్ఞానులున్న
దివి దించు నిఖిలాగమ వివేకధనమెత్తి
దారినడిపెడి పెద్దతలలున్న

కడకు నిను చెప్ప కొనుటేమొ యుడుతరాజ!
యెవ్వఱెరుగనిదేమిటో యింతవఱకు
సృష్టి పరుగులు దేనికో రేయిబవలు
విప్పిచెప్పుము తలనొప్పి వేవసట్లు

5

ఆకలిమంట కేదయిన హారము, దుఃఖము తాఁకనీని మా
ధ్వీకరసమ్ము, దివ్యసుదతీమణి, నవ్యరహస్యగేహ కే
లీ కుశలమ్ములుండిన; నిలింపుల రాజ్యము కాలఁదన్ని దు
ర్వ్యాకుల శోకలోక విషవైతరణిం దరియించకుందునా?

6

ఆనంద కిరీటివిరా
మే నున్నంత వఱకే సుమీ గైకొను మీ
యే నరకమంటనీయని
మేనక మధుపాత్ర, నీలమేఘ చరిత్రా.

7

నెఱసిన వెన్నెరయో తల లనేక విమర్శల కంబరంబై అ
చ్చెరువుగ తూట్లుతూట్లువడి చిల్లుల జల్లెడ యయ్యెగాని, యె
వ్వరి కణుమాత్రమేని భగవంతుడు మచ్చుకుఁదేలకుండె, ని
ష్కర్షగఁ జెప్పరైరసలు సర్వరహస్యము లెక్కడున్నవో.

8

ఈమెఱుపు లుఱుము లేకొండ కొసనుండి
జాలుకట్టి పడెనో నేలపైన
ఈ పరుగులు తర్గులేఱెల్లు పొదనుండి
చీలి పాయలయి లేచెనో జగాన
ఈ సుడిగుండమ్ములే గండముల నుండి
నో ర్విప్పుకొనివచ్చెనో ధరిత్రి
ఈ వెండి కెరటమ్ము లేయొడ్డు విఱిగించి
లంకలువెట్టెనో లావుభువిసి

ఈ యనంతగంభీరవాగ్గేయ మాధు
రీ మహాజీవితఝరీ పరీతనడుమ
ఎన్ని పడి బుడుంగుమనెనో యింతవఱకు
నొక్కపడవైన దించలే దొడ్డుపైన.

9

ఈ బృందావన పారిజాతముల కీ వెంతోవసంతుండవై
బాబూ! యేలుము దానికంటె కలదా స్వర్గంబు? చెల్వైనము
స్త్రాబుల్తీర్చి వరాలపూలిడెడి మద్యం బీవు సేవించుచో
గూబల్కూసెడి గ్రుడ్డినమ్మకము లేకోశమ్ములో జేరవే.

10

ఎక్కడనుండి రాకతొ రవీంద్రుడ! లేఖలులేవుమధ్య! నీ
వెక్క డవెట్లు వచ్చితి? మహోజ్వలశాంతినికేతనంబు నీ
కెక్కడనైన దాకెన? కవీంద్ర! సురేంద్రపురంబులోన నీ
చక్కనికైతసేమములు సౌఖ్యముగా వినవచ్చుచుండెనా?

11

ఆ మధురమ్ము లుమ్మరుఖయాము హయాము తయారుచేసెనం
చే మధురాధరమ్ములు కవీంద్ర! వచింపకపోవుగాని యో
షామణి చేతితో మధురసమ్ము గ్రహించి తదీయ దేహవ
ల్లీ మృదుపల్లవాశలు ఫలించి రచించిన కావ్యమున్నదా?

12

ధరఁ బల్కంచు రవీంద్రుఁడు
దరహాస విలాస వాక్సుధారస ఘనుఁడై
స్వరవర్షము వర్షించెను
హరుఁడై ఉమ్మరుఖయాము హర్షించునటుల్.

13

ఓయి రసస్వరూప! జయమోయి కళామధురప్రలాప! స
న్యాయికి లేని హాయి కవనస్వరమాలకుఁ దెచ్చితోయి; పా
పాయి, తుపాకిపట్టినసిపాయి నినుంగని మ్రొక్కునోయి; కం
దోయికి నీవుదక్క టు మనోహరుఁ డొక్కడు లేడు నమ్మిమా.

14

శారదరాత్రిసౌఖ్యము రసజ్ఞులు మెచ్చెడి స్వర్గధాత్రి నీ
పేరటు విన్నదో కవనవీర! సురేంద్రునిమాటద్రోసి ద
ర్బారులు కట్టిపెట్టిన నెపంబున నే నిటువచ్చి యెన్నియో
స్వైరవిహార భాగ్యములు వట్టితి తావక పుష్పగీతితో॥

15

ఆ యమునానదీ తట వనాంతర దివ్యమయూరనాట్య రా
ధేయుడు కానివాడెవడు? తేలకపోయినగూడ పైకి నా
నా యుగకర్త తద్విధము నందన పుష్పకిశోరి కెంతయో
సాయము తన్మయుండయి యజస్రము సేయు రసాభిలాషతో.

16

గడబిడలేపి తుమ్మురుఖయాము! సమస్త రసాతలంబు లె
వ్వడదరగొట్టి యీ యమరభూమి సమీపముఁ జేరినాడవో
గొడవనికొంద ఱందమనికొందరు వేలుపులొండొకళ్లు నీ
నుడులకు కీచులాడుచు వినుం పెనురచ్చకు లాగినారయా.

17

ప్రేమోపాసన లేనిదే భువనకర్తృత్వంబు రాణించు టె
ట్లో మార్తాండకవీ? విలాస మధుపానోత్సాహ భాగ్యంబుతో
చీమల్ జెట్టుల ప్రాకులాట కన కీ చెల్వైన పూఁదోటలో
ఖామందెంత వసంతుడై గడపెనో కాలమ్ము వీక్షించుమీ.

18

ఆసవమెంతయో మఱిగి హాయిగ పల్లవపాణి కొంగులో
వేసవిగాడ్పుదెబ్బలకు వేగక గ్రీష్మమనోహరుండు స
న్యాసికిగూడ పెండ్లి స్మరణమ్ము ఫలించెడి మేళతాళవి
న్యాసములెల్ల లేపి భువనస్తవనీయుడు కాఁడె ప్రేమతో.

19

ఎన్ని యుగాలనుండియొ విహీనములైపడి పెంకుపెంకులై
మన్నయిపోయి దిబ్బలయి మారినలోకము లేవనెత్తగా
దున్నుచు చక్కగా నడుసుఁద్రొక్కుచుఁ గుమ్మరి పాత్రలెన్నియో
వన్నెగఁ జేసి నింపె రసవర్గము మేఘ మహోదయమ్ముతో.

20

నందనమునుండి యూర్వశి నవ్వులొలికి
ఆ శరద్రాత్రి పుష్పించె దేశములకు
పాత్ర లమృతమ్ముతో నిండి పరవశమున
తొణకితొణకింక గంతు చిందులను ద్రాక్ష.

12

సుఖదుఃఖాశ్రుకణస్వనప్రణవతేజోవంత మీ ధాత్రి; స
మ్ముఖమం దెమ్మెయి గాడ్పుదెబ్బ నిఖలమ్ముంలేపి యే చిత్ర ఘో
ష ఖనిం బ్రద్దలు కొట్టికొట్టి వణకించం జొచ్చెనో తద్విధం
బఖిలాత్మేచ్ఛకదా ప్రపంచ మెపుడల్లాడించె హేమంతమై.

22

విలసత్ప్రేమకథాసుధారసజగద్వృక్షంబు శాఖోపశా
ఖలుగాఁ బెంచి కళాప్రసూనఫలసౌఖ్యశ్రీశకుంతస్వర
మ్ములతోఁ గుల్కెడి పెండ్లిగూర్చి శిశిరమ్ముం గంతువేయించి కే
వల మాత్మేచ్ఛకదా యథేచ్ఛగ సదాపాలించె సౌందర్యముల్.

23

ఇంత మనోహరంబయిన యింతి కృపారసపానశాల దూ
షింతురు బుద్ధిజాడ్యవృషభేంద్రులు; యౌవనరాజ్యదివ్యశు
ద్ధాంతనితాంతజీవితలతాంత మనోజ్ఞవసంతభాగ్య ము
న్నంతటి ద్రాక్షతోటదొరనై తులతూగెద నేను దానిలో.

24

అతురకంఠస్వరాలాపనకు చుక్క
దిగనిచ్చితేని బుద్ధి వికసించు
ఘోరనరకముతో హోరెత్తిపోయెడి
గొంతు కింతిడితేని శాంతిచెందు

ఈశ్వరేశ్వరునికై యెండి మండెడతండు
గుటక వేసిన కొంతగోలతగ్గు
అసహనప్రళయరాక్షసుడై దురాశతో
పడినవానికి బొట్టుపడిన లొంగు

ద్రాక్ష రసధారకమ్మ రుద్రాక్షయిడదు
దాని కే పుణ్యరాశి యెంతేని చేసి
పెద్దతలలు చేరినవి దివిపయినేడు
స్వర్గమిచ్చుటే కలదు దుర్భ్రమలువిడిన.

25

హాయిగ ప్రాణికింత మధు వామృదుపల్లవపాణియిచ్చుచో
రేయిఁబవళ్లు నా నయనరేఖలు దేవునిదివ్యపాదమం
దేయిడి, భిన్నదృష్టిపడనీయని లక్ష్యమునిట్టి; జీవితా
ధ్యాయముధారఁబోతు నులివై నలివై యిక కర్మభూమికై.

26

ప్రాణములేచివచ్చు మధుపాత్ర సమస్తపిశాచ సంకట
శ్రేణిలవిత్ర చక్కని శిరీషకిశోరి వినోదసౌఖ్యని
ర్మాణముచేసియిచ్చిన పరాత్పరుడెప్పుడుకానవచ్చు, ని
ద్రాణజగమ్ముమేల్కొలుపు దానిని యేల నిరాకరించిరో?

27

సుర సేవించి దివమ్ముపై సురలు పూజ్యుల్ మాత్రమెట్లైరి? యీ
నరులద్దానిగ్రహించుచో ధరప్రియంబై పోవునంచెంచి ట
క్కరులై పాపమటంచు శాసనముభూఖండబుపైమున్ను చే
సిరికాఁబోలు ధరాపురందరులు కచ్చెల్ మాని చర్చింపుడీ.

28

ఇనుఁడే ముక్కునవ్రేలువైచుకొన నే నేకేశ్వరోపాసకుం
డను, నేనింకఁ జెలింపనెవ్వనికి, దణ్ణంబేను కైమోడ్చి వె
ట్టను; నాదేహముదేవళమ్ము కడువేడ్కల్ తీర్చువాడికక్కడుం
డెనుగాదే, మఱిదిన్నబుచ్చఁదగునా? నే నాప్రభుం ధీనిధీ.

29

ఈదేవాలయమందు దేవుడమృతంబెల్లప్పుడాశించి నా
కాదేశంబిడుచున్న హేతువున కే నత్యంతభక్తుండనై
యేదోవేళ రసాభిషేకము మనోభీష్టంబుగాజేసి స
మ్మోదంబందుచునుంటి ఘోరధరణీభూపాలకశ్రేణిలో.

30

చెవిఁబడ వీ నుడుల్ చపలచిత్తునికెన్నడు, లుబ్ధబుద్ధి కం
ట నసలు, బ్రహ్మదేవుని కటాక్షగవాక్షము వీరికోసమే
అవసరమున్నచో తెఱచునంచు జపించి తపించి యెంతయో
తెవులుగ క్రుళ్లి క్రుళ్లి గనుతింతురకో మధుపాత్రసౌఖ్యముల్.

31

మైమఱపేల మున్నెవరిమట్టిని బెట్టి తయారుచేసిరో
యీ మధుపాత్ర; దీని మధువెంత సువాసనగొట్టుచున్నదో
మామక వర్ణనంబులకుమాత్ర మసాధ్యము, దానిమాదిరే
స్వామి! ఘటంబులన్నియు నిజమ్ముగ బ్రద్దలుకాకపోవునా?

32

ఉమ్మరఖయాము నుడులకు
కమ్మని పరిమళము లేచి కవిరాజెంతో
చెమ్మగిలిన వాడయి, వి
శ్వమ్ములు మార్మ్రోగునట్లు పల్కెను ధ్వనితో.

33

ఆహా! యెంతమనోవికాసము జగద్వ్యాఖ్యాతవై చూపి వ్యా
మోహోద్రేకము క్షీరసాగరముపై పొంగించి చిద్రూప! స
న్నాహంబంతయు స్వర్గనందనముఁలోనం జేర్చి సౌఖ్యమ్ముతో
సోహంబంచుఁ జరింపమంటివి; తపస్సుల్ స్వప్నసంతోషముల్.

34

వర్షించెనే ప్రేమపల్లవామృతములు
సమ్మోహనాస్త్ర విస్పష్టగళము
పుష్పించెనే విశ్వమురళీస్వరమ్ములు
రాగసుహాసిని ప్రణయ పూజ
చిత్రించెనే స్నిగ్ధధాత్రీతలమ్ములు
బ్రాహ్మ ప్రసన్నాత్మ బాహుబలము
ఆర్జించెనే పౌరుషార్ణవపదములు
నిర్వక్రవీరడిండిమ రవమ్ము

యుగయుగమ్ములుచీల్చి యాయుర్ధనమ్ము
తెచ్చిపోసినచో స్వర్గతీర్థమేల?
నాకు దేవేంద్రసింహాసనమ్ములేల?
పద్మగంధి యిచ్చెడి మధుపాత్రచాలు.

35

అస్మదభీష్టముమ్మరుఖయామ! ముదమ్ముగదీరెగాని, ము
న్నే స్మరణమ్ముతో ఘనులనేకులు నాకముచేరినారలో
విస్మయులై మఱిప్పుడు వివేకముఁబోబడి లేచి జీవిత
శ్రీస్మితగాత్రులై నిచువరించి తరించుట కెంచి రేలుమీ.

36

నా వెంటం జనుఁడెంచి చూడుమదిగో! నాకమ్మునలో ప్రేమకే
ళీవిద్యానవమోహనాంగులయి యేలీలం నిరీక్షించిరో
దేవత్వమ్ము త్యజించి నీకొఱకు సాధ్వీరత్నమాణిక్యముల్
లావణ్యమ్ములు శుద్ధిచేసుకొని కళ్యాణమ్ము లాశించిరా?

37

తరువుల్ పచ్చని లేఁతపట్టునలువల్ దర్పంబుతోఁ దాల్చి య
ప్సరసల్ వోలె కళావిలాసములు దివ్యంబైన భాగ్యంబు ల
చ్చెరువుల్ గొల్పుచుఁ ద్రవ్వి మున్నెచట తెచ్చెం స్వామి? తద్దీప్తితో
నరులేలా సిరులొల్కఁబోయరు? ప్రపంచంబెల్ల స్వాధీనమై.

38

ఎవరో యిచ్చిన మొక్క కుల్కె దమటం జెల్లప్పుడల్లాడుటా?
భువిపై నిల్కఁడగాఁ జెలంగి దృఢకాముల్ తర్వాతైనప్పు డె
ల్ల విలాసమ్ములు తెచ్చుకొందురు; మనోల్లాసమ్ముకై కామినీ
స్తవమేలా? మధుపాత్రయేల? భగవధ్యానమ్ము లాభించదా?

39

కాముకులై సదా సుఖముగాదిని హాయిగ ప్రొద్దుఁబుచ్చి యే
జామున లేకపోయిన విచారదవాగ్నిని మాడిచచ్చుటా
యేమి మహాసుఖై కదివిజేంద్రపదంబు? మనుష్యధర్మ దీ
ర్ఘామహిమంబు? చాలు మధుశాస్త్రపురందర విశ్వసుందరా.

40

ఎపుడో యింక ఘటమ్ము పెంకులయిపో కేమౌనుగానీ, విలా
సపిపాసల్ పడకుండ చూడగలవా? చావన్నదానిం మతే
చపలత్వంబున గెల్వలేక వనితాసౌందర్యమాధుర్య ది
వ్యపదాబ్జంబులు వట్టి నిల్పితివయా? ప్రాణమ్ము మద్యమ్ముతో.

41

పంజరమందు చిల్క రసపల్లవకోమలవాగ్విలాస భా
వాంజన మాశ్రయించి, విజయస్వర కంకణ కింకిణీ మనో
రంజనియై నటించి, నవరత్నలతాకవితాప్రసూనగీ
తాంజలితో వరించి, పరమాత్మునిజేరి తరించవచ్చునే.

42

బంతి పదాలుముట్టి పలుపాట్లకుఁ దిన్నది తన్ను తెన్నిరో
చింతిలకుండ; పట్టైచట చిక్కక తేలెడితావునుండి వి
భ్రాంతిగ దూకి గంతులనువైచి మఱెప్పటికో కదయ్య! వి
శ్రాంతికి వచ్చి యూపిరి పిశాచజగమ్మున పోసుకోతగన్.

43

కిసలయోష్ఠికి మేలికెంపులు కుసుమించి
యెల్లటికేల ముద్దీయవలయు?
కోకిల జిహ్వకు కులుకులు చిగిరించి
సృష్టికేల సొగసు లియ్యవలయు?
శంపాలతకుఁ జిన్ని చక్కిలిగిలి పుట్టి
మొయిలు ముట్టడికేల మురియవలయు?
జ్యోత్స్నమణికి చక్కనొయ్యార మొలికొల్క
వెండికొండలకేల వెఱ్ఱివలయు?

హిమవిభూషితాంగికి వలపింత రేగి
పురుషసింహులకేల కాపులిడవలయు?
దీనుగాలికి మనసేల దిక్కవలయు?
తద్విధమ్ము దేవుని నీవు తలఁచుకొమ్ము.

44

ఏవిధ మగచాట్లున్నను
త్రోవలు తప్పవు మహాపురోగమనములో
కేవల మవతారమ్ములు
దేవునియడుగులు సమస్త దేశమ్ములలో.

45

చేరినబండినుండి విలసిల్లెడివారు మతే యెడారిలో
యీ రమణీయ విశ్వవృషభేంద్రులఁ ద్రోలి; సువర్ణదివ్య శృం
గారములిచ్చి బండికి సుఖమ్ముగ మేతలు మేపినట్లు వి
స్తారధనమ్ములో మతము చక్కగ మేపెడి లోకమాయెగా.

46

అటు స్వర్గంబునగుల్కువార లిటువిద్యాప్రౌఢులై నిక్కు వా
గ్భటు లేమింక జగత్సతీమణి విలాపంబింత విన్నట్లు తో
చుటలేదేమిటో! విన్నచో నిగమతేజుల్ కర్మశూరుల్ మఱిం
తటి కష్టమ్ములలోఁ గృశింతురఁట సౌందర్యప్రసంగోదయా.

47

ఆలోచించుడు వచ్చెద
వీలైనప్పుడు కవీంద్ర! వినిపించుడు నీ
నీలాల కటంచు జనియె
కేళీక్రియ రవీంద్రుడస్త గిరికిం త్వరగా.

48

చుక్కల నీలిచీర కడుసొంపుగదాలిచి పానపాత్రతో
ఒక్క మలాయతాక్షి సుముఖోజ్వలయై యరుదెంచి యెంతయో
మక్కువతోడ నివ్విధము మంజుల పంచమ కోకిల స్వరం
బ క్కవిసార్వభౌమునికి హాయిగ వీనుల కెక్క బల్కెరా.

49

ప్రళయగళము పగిలి రాగవహ్నిరగిలి
మండుచున్న మంటెన్నాళ్ళనుండి మ్రింగి
శోకభీకర నీలమేఘాకృతి వయి
యీ చతుస్సముద్రము లూపితీవుసుకవి.

50

అంత మైమఱపుతో నెంతెత్తుపోతివో
హాయి యేకొమ్మలో కోయిలోయి
వింత మెలుకువతో చింతించుటెక్కడో
చెల్వులేపూదిగ చెల్వాలోయి
కవటాకునుదులతో నవసిపోతేలకో
విందు లేకెమ్మోవి చిందులోయి
చిరునవ్వుపువ్వుతో మఱగ్రాగితివేల
నుడుకు లేబడబాగ్ని దుడుకులోయి

తీయతీయని సంకెళ్లు వేయవోయి
పూలవెన్నెల కెరటమ్ములేలవోయి
మధుసముద్రరక్తము పిండి మాన్పవోయి
విధినిషేధాలులేని కవివికదోయి.

51

శ్రవణసౌఖ్య మధురసప్రసంగవిహంగ
రాజ! కవనభువన రథ బిడౌజ!
ముద్దులొలుకు కులుకు ముత్యములుకురిసి
మొన్న తెనుగుతోట మొగ్గతొడిగె.

52

తలఁపుగుంపులు మేలికలపు కెంపులు చేసి
బృందావనాలు లేపించినావు
కూనరాగమ్ములు కొమ్ముటెన్నులజేసి
గజయీతగాళ్లని గదిపినావు
అక్షరమ్ములు చిట్టియుప్పరసలుజేసి
కావ్యరాసక్రీడ గఱపినావు
యుగయుగమ్ములు సేత బిగబట్టిపాడిజేసి
వింతచరిత్ర పుష్పించినావు
అవని నెంత తలనయిన నణచినావు
చిన్నితలనైన పెన్నిధి జేసినావు
విశ్వకర్త నెదుట నిలబెట్టినావు
నీకెవడు సాటి కవిరాజ! లోకమందు.

53

గర్జింతివిగాఢ కంఠీరవమ్ముతో
శార్దూలమత్తేభ సంఘమందు
వెల్గించితివి కీర్తి వీర శౌర్యములతో
దిగ్దంతిదంతభిత్తికలమీఁద
మురిపించితివిమూర్తి మోహనాక్షరములతో
కావ్య గంగాతరంగములపైన
శాసించితివి ధాత్రి సౌందర్యరచనతో
ప్రకృతి లక్ష్మిమణివలపులోన
చక్కిలిగిలి మఱుఁగెక్కడెక్కడ బెట్టి
పండువెన్నెలింత పిండినావు
కవికులజనకా! జగత్పాలకుఁడవీవు
నీకసాధ్యమే ధ్వనించదెపుడు.

54

ఉమ్మరుఖయామూ; కోమలి
కమ్మని వాగ్వైఖరి కెల్ల కౌతూహలివై
ఇమ్మయి పల్కెనుహృదయము
చిమ్మిన భావమ్ములెల్ల చిరునవ్వులతో.

55

ఏ సరసప్రసంగము సహించను శీధువు ముందు తెమ్ము నా
కోసి విభావరీ! మృదుమహోజ్జ్వల దివ్యకిశోరి! యీకళా
భ్యాసము కోస మీ తనువువన్నెలుచిన్నెలు తెచ్చుకొన్నదో
హాసిని ! పానశాలకెవ్వరైన సరే! మఱిరాక తప్పదే.

56

ఇదిగో! యీ మధుపాత్రలో పరిమళంబెచ్చోటలేదింక, ని
య్యది యెన్నెన్ని తపంబులోసలిపి దివ్యక్షేత్రమందెన్నడో
కద సంప్రీతిగఁదెచ్చుకొన్నది; కళాకాత్యాయనీ! దీనిలో
మృదుమాధుర్యరసమ్ముఁ గైకొనుటకే యీ పుట్టువుల్ ధాత్రిపై.

57

నిర్మలరాగభాగ్యరమణీమణి! నీకు రవీంద్రుడెక్కడో
ధర్మరహస్యభాష్యము సుతారముగా వినిపించెనేమొ త
న్మర్మము నీవుడాచినను నాకది తేలకపోదు కంటిలో
ఘర్మజలమ్ము పూచెడి నిగారపు సంజవెలుంగు మేలిమై.

58

నాకే శారము కొట్టి పోవుటకు చానా! యెంత చాతుర్య లీ
లా కేళీప్రతిభాప్రభావములు సల్లాపమ్ములోఁదేల్చినా
వే కర్కోటకరాక్షసీ! ప్రళయపృథ్వీమండలాభీల కాం
తాకాంతారములో విలాసవతివై నాట్యమ్ముగావించవే.

59

అవిమైకమ్మున మధు పా
త్రను గైకొని విసరికొట్టి దద్దఱిలెడి ని
స్వన గాఢనిశీథిని విఱి
గిన వృక్షమువోలె తూలి క్రిందకొఱిగెరా.

60

దెబ్బతిన్న తమస్విని బొబ్బరిల్లె
విసరికొట్టిన మధుపాత్ర పెంకులయ్యె
వెఱ్ఱిమధుపాన మత్తుకు గుఱ్ఱువెట్టె
స్వప్నమై జగజ్జనని యిప్పగిది చెప్పె.

61

నాయెద రుద్రభూమి; భువనస్తవనీయుడు భర్గుడచ్చటె
న్నో యుగరాజదేహములు నోర్వని రక్కసిమొండెముల్ జగ
చ్ఛ్రేయముగూర్చి కాల్చిమసిజేయదొడంగె మహాభయాన కా
ధ్యాయము లెల్లజూతురుసుమా! బహుజాగ్రత నన్నుగాంచుచో.

62

నాయెద రుద్రభూమి! దహనంబయి పోయెడి జన్మలెన్నియో
రేయిబవళ్లు మండి చెలరేగి పెరిల్లిన చిట్లి పెట్లి ప్రో
గై మెసరించి బొగ్గు బ్రతుకై నిదురించెను బూదికుప్పలై
యే యవతారమూర్తి తలయెత్త తరంబెటుగాదు నమ్ముడీ.

63

నాయెద రుద్రభూమి; ఖననంబయినట్టి సహస్ర భాగ్య ధా
రేయులు విఱ్ఱవీగి తెగ ప్రేలిన ప్రేలుడు నీరగంధ మే
మై యణగారెనో కని జయధ్వజమెత్తుడు ధూళిధూమమై
పోయెడి సర్వగర్వబలముల్ కలుముల్ నిలబెట్టగల్గునే.

64

నాయెద రుద్రభూమి నయనంబులు పూడి మదించి ధాత్ర రా
ష్ట్రీయులు క్రుళ్ళిక్రుళ్ళి గవులిప్పుడు కాకలుతీరినట్టి దే
శీయుల కిచ్చిరేమొ దరిజేరిన నక్కలు పైకిలాగి పై
వాయసకోటికిం విసరివైచుటచూడుడి డాగబోకుడీ

65

నాయెద రుద్రభూమి జననంబు విచిత్రచరిత్రనాటకంబై
యెవరెవ్వరిందు తగినట్లుగ పాత్రలు దాల్చుచుందురో
తీయనిరాగ మూర్తులయి తేల్చిరి కాని మఱింత నాటకా
ధ్యాయమునుండి యెచ్చటికి తర్లుట? నాటకమాడబోకుడీ

66

నాయెదరుద్రభూమి రతనమ్ములు కుల్కెడి పూర్వ పుణ్య గం
గాయమునా తటీకట వనద్రుమ పుష్పసుగంధ మాధుకీ
గేయ లతాద్విరేఫ మృదుకిన్నరకింపురుష ప్రలాపముల్
మాయము కాక మానవు సుమా! గతిలేవిట వాటికాగుడీ.

67

నాయెద రుద్రభూమి మఱునాటికి డాచెడి లుబ్ధమేళముల్
దోయిలియొగ్గి డాచుటకు దోచిన విచ్చటకేమి నేను తే
నీయను తెచ్చినం మొదలనీయను తొల్లిటి పుష్ప వాసనల్
పోయినవెన్నడో మురిసిపోకుడి కూలెడిగాలి మేడతో.

68

నాయెద రుద్రభూమి శ్రవణస్మరణీయ కథాకళాపగా
తోయ మనోరమాంచమధుప్వాగమార్ద్ద పదర్ద నవ్రతా
ధ్యాయనిమగ్నులైన వివిధాగమవేత్తలు భస్మధారులై
పోయిరి మాధవీప్రణయపుష్పపరాగము మంటలార్చునే?

69

నా యెదరుద్రభూమి నవనాగరికుల్ చుఱుకైనచూపుతో
కోయిలగొంతుకోసి తళుకుల్ బెళుకుల్ కొలబోసి పర్రలో
ప్రేయసికై మనోహరపరిమళహర్మ్యముకట్టవచ్చు, గా
నీ యెప్పుడైన, నొక్కమణినేని మఱిక్కడ లేవదీతురా?

70

అందములో మెఱుగులకై
నందనమై మొల్కనవ్వునవ్వేడి నా ఆ
నందనవటపత్రశాయివి
కుందితెపుడు నన్ను గూర్చి నోలెత్తి కవీ!

71

కవితారాజ్యముకట్టబెట్టితిని నాకవ్యగ్రణీ! యెంతయో
స్తవనీయప్రభురాజమండనుఁడవై త్వచ్ఛోగ్యచాతుర్యవి
శ్వవివేకోదయ దివ్యకావ్యమురళీవాత్సల్యముల్ పల్లవిం
తువటంచాశలు పెట్టుకొంటిని మణుల్ దోసిళ్లతో దోతువా?

72

అదిగో! యెన్ని మహానదీనదములాహ్లాదప్రవాహమ్ములై
యుదయశ్రీనవరత్నమీన శివనాట్యోత్సాహభాగ్యమ్ముతో
హృదయాలెమ్మెయిధారఁబోసెనో కవీ! యీక్షించుమీ! నీవు నీ
చదువుల్ శోకపయోధులై బ్రతుకు భిక్షాపాత్రఁగావించుటా?

73

దొరలై సిగ్గెడివారిపజ్జఁబడి వీథుల్ వెంటవ్రేలాడి య
క్షర రాజీవదళాయతాక్షికి మహాసహ్యాంబుపుట్టించి దు
ర్భర దారిద్ర్య దవాగ్ని కాష్టములుగా క్రౌర్యంబుతో మండి ని
ష్ఠురముల్ గ్రక్కెడి యీ బకాసురులకై శోకింతువా సత్కవీ?

74

అందఱికంటె నిన్ను మహితాత్మునిగాఁగని విశ్వమాత సం
క్రందనవజ్రకార్ముకపరాక్రమవాక్కు నొసంగి సంతతా
నందరసాభిషేకనయనమ్ములతో భువనైకమోహన
శ్యందన మెక్క జేసెనుగదయ్య! కవీశ్వర! విస్మరింతువా?

75

అని జగన్మాతయు నదృశ్యమైనవెనుక
మెల్ల మెల్లగా తొలికోడి మేలుకొలిపె
కాకిగోలలు దిశకెక్కె కలవరించె
తూర్పుకొండపై నినుడు ముద్దులు చిగిర్చె.

76

అంత విచిత్రమైనకల హాయిగఁజూచి కవిత్వరాజు వి
భ్రాంతిగ లేచునట్లటు ప్రభాతముపూచిన పూలతోటలో
నింత కళారవీంద్రుడు కవీంద్రమునీంద్రసురేంద్రకోటి రా
ద్ధాంతముతోడ నుమ్మరుఖయామ సమీపము జేరెవింతగా.

77

పగిలినపానపాత్రఁగని పక్కననవ్వె ఖయామ దానిపై
నిగనిగలాడుచున్న కమనీయలతా రమణీయ శిల్పముల్
మిగులుట దేనికో యని నిమీలితుఁడై కవితాసుధారసా
పగ దుమికించుచుండె నవపల్లవ విశ్వవిపంచి కులుకుతో.

78

పగిలిపోయిన యీ మధుపాత్ర నౌర!
ము న్నెవరిమన్నుతో చేసుకొన్నదో కద!
యిన్ని నగిషీలకే ముద్దులెల్ల రిచ్చి
పెంకులైనవెనుక విడిచిపెట్టెరకట.

*

అసలు శిల్పమ్ము కుల్కుచున్నందువల్ల
మట్టిపాత్రయే మధుపాత్ర పుట్టువేళ
శిల్పమే లేనిచో నన్ని యల్పమగును
చెప్పు మే మహాశిల్పిదో చిత్రశాల.

80

శిలలు కోమలములై చిరునవ్వు చిగిరించి
నీ యులిముందు వంచినవి తలలు
మణులు రాజిలి రాజమస్తకంబుల కెక్కి
నీచల్వ నేలించె రాచకొల్వు
చట్టుదేవుడు దొడ్డకట్టడమం దుండి
నీదయచే పూజనీయుడయ్యె
మరలు ప్రాణమువచ్చి కళవుకాటకమూడ్చి
నీపున్నెమున నేడు నెగడినవయ
నిన్ను కన్నులకద్దుకొనినప్పు డింక
కుంచెతో స్వర్గ మవనిపై దించగలవు
సృష్టికర్తపుష్టి మఱి నీదృష్టిఁ గలదు
జీవధనహంస! శిల్పకళావతంస.

81

ఉమ్మరుఖయాము! అదిగో!
క్రమ్మర యేతెంచుచుండెగ రవీంద్రుడు చి
త్రమ్ముగ వేల్పుల గైకొని
రమ్మని లెమ్మని యుమరుతదార నుడివె వడిగా.

82

ఉదుతదారా! మఱచ్చటికి నొక్కడ వేగితి? గంతుచిందులె
వ్వడరిగనేనికూడవు; సభాసదులందరితో రవీంద్రుని
క్కడకరుదెంచుటిందులకొ కాంతువునీవని లేచి మద్యముల్
గడగడ త్రాగి త్రేపుచు పకాపకనవ్వుచు విప్పెకంఠముల్.

83

అచ్చటికింక చేరు సురలాగి మొగాదిగ చూచి యేమిటో
ముచ్చట? యేమిచూచుకొని పొంగుట? పొర్లుట? వీని చెల్వొలే
యచ్చరగుంపువచ్చి కొనియాడి వరించిరటంచుఁ గాలుక్రిం
దెచ్చట నిల్వకుండినదొ? యేగి కనంవలెనంచుసాగిరే.

84

ఈవిధమెన్నడో నుదుట యీశ్వరుడే లిఖయించినాకు రా
జీవదళాయతాక్షిని రుచించుసుధారసపాత్రనిచ్చి నాఁ
డీ వసుధాతలాన, పరమేశ్వరుడిచ్చిన యాజ్ఞమీరుటా?
దేవుని వజ్రశాసనముఁ ద్రిప్పెడివాఁడిల పుట్టలేదురా?

85

ఇచ్చిన తన్వదేనికిమహీస్థలి పెంచుట? క్రుళ్లుబుద్ధితో
పుచ్చుటకా? చలించెడి గుబుళ్లకు తోళ్లయి హీనమౌటకా?
వచ్చిన యింతియిచ్చు మధుపాత్రను గైకొని ప్రొద్దుబుచ్చరా?
చచ్చినవెన్క నిన్ను నిముసమ్మిక నీగృహముండనిచ్చునా.

86

సుఖమేదో కలుషమ్మలంచనెడి శిష్టుల్ దీవెనల్ దివ్యస
మ్ముఖులై యిచ్చుటదేనికే? యఘచయమ్ముల్ మోముపైరుద్దనా?
నఖపర్యంతము సౌఖ్యభాగ్యఘనసౌందర్యమ్ములకై యా చతు
ర్ముఖుడే నాకు ఘటించి యిచ్చెనని బాబూ! నీవు భావించుకో?

87

అంతమధుపాత్ర కే తీర్థయాత్రతూగు?
ఇంతకుసుమకోమల గాత్రి కెంతమురియు?
విశ్వవీణాస్వరాలాప వివరమేమొ?
ఉమ్మరుఖయాము లేనట్టియూరు కలదె?

88

ఈ సుమములెల్ల వచ్చిన రవీంద్రమునీంద్రులు విన్నవారలై
పానవిలాసమూర్తిని సెబాసనిమెచ్చిన బుద్ధిమంతులై
వేనకువేలు చుట్టుపరివేష్టితులైన ముహూర్తమందు ప్ర
జ్ఞానిధియై రవీంద్రుడు రసజ్ఞునికిట్లనిచెప్పె వేడ్కతో.

89

వక్తలువచ్చినారలు సభాసదులందరిముందు మాధురీ
సూక్తులుకొన్ని తెల్పుకొనుచొప్పున చెప్పెదరంట, మీరలా
సక్తిగవిన్నచో నిక ప్రసంగముసేతురటందు మాల్మితో
వ్యక్తముసేయ సుమ్ముఖమామిటులాడెను మందహాసుడై.

90

వక్తలులేకపోరు; నవపల్లవవాక్కులు కులుకఁబెట్టుచో
వ్యక్తముఁగాక కంఠములు బ్రద్దలుకొట్టుకొనంగ జొత్తు రే
ప్రోక్తములో వచించి పదభోక్తలు; ధోరణిపండి ధారుణీ
రక్తముపిండి రాగమధురమ్ములు పాకముపట్టమాటలా?

91

ఆగుము కొంచె ముమ్ముఖయామయ! వ్యాసమునీంద్రుడెంతయో
వాగనుశాసనుండు కవిపండితలోకవిభూషితుండు స
ర్వాగమవార్ధిఁదచ్చి పరమార్థరహస్య జగత్కథాకళా
రాగరసప్రవాహములు రాసులువోయును జెప్పనీయుమీ.

92

చెప్పుటకేమి! పూర్వమువచించెనుగాదటె! రాగభోగముల్
తప్పనివ్యాసమౌని, మునితల్లజులందఱు, స్వర్గభూమిపై
నిప్పుడుసేయుచున్న పనియేమిటి రంభసుఖమ్ములేక; నో
ర్విప్పుటదేనికింక? పృథివీతలమేలుడి పానపాత్రతో.

93

వ్యాసుఁడు కోమలుండయి కృపారసపల్లవ వాగ్విలాస బ్రా
హ్మసుముఖోజ్జ్వలుండయి రవీంద్రుని కిట్లనె, దేవతామహో
ల్లాసకళాకలాపజయలాలసమానసరాజహంస లె
న్నో సుకుమార మంజులమనోహర నాట్యము సేయునట్లుగా.

94

పూచినచెట్లు ఱొమ్ము విఱుపుల్ కొఱకే పడికొట్టుకోళ పై
శాచిక కామరోగ మఘుశాల వసంత శకుంతకోటికే
వీచక గాలి జాలిపడి విశ్వకుటుంబముకోసమెంత వీ
రోచితమైనసేవ ప్రతిరోజొనరించెనో పారజూడుడీ.

95

భోగపరాయణుండయిన భూపతివల్ల దరిద్రులై ప్రజల్
వేగినగూడ, రాజ్యపదవీవ్యసనోజ్జ్వలనాయకాళితో
ప్రేగులు త్రుళ్లిపోయినను విద్యలునేడు, రవీంద్ర! కానరా
దే! గణుతించుచోటల తిలకించకుడీ మధుపాత్ర సౌఖ్యముల్.

96

మందాకినీ కళానందోదయకిశోరి
విశ్వవిజ్ఞానవివేకభిక్ష
నందనోద్యాన వనలతాసుహాసిని
నిర్మలానిలదివ్యధర్మరక్ష
శుభగీతికాలాపశుకపికార్యకలాప
ప్రేమాభిషేక పవిత్రదీక్ష
కర్మయోగవిశాలఘనకౌశలవిశేష
శౌర్యసౌందర్యవృషభతితిక్ష

పగిలి పెంకులయ్యెడి మధుపాత్ర యిడునె?
పాత్రధారులందఱు భక్తిపరవశు లయి
సృష్టికర్తదయారసదృష్టి కెక్కి
వెలుగుడీ! త్వ మే వాహ మన్వాలుగు నింక.

97

వ్యాసుని కడ్డము వచ్చి మ
హాసాహసమున ఖయాము వ్యాఖ్యానముతో
శాసించువానిమాదిరి
వ్యాసంగ మ్మిట్లు చేసె బ్రహ్మాండముగా.

98

కుండకు సొట్టపడ్డ దనుకో యది కుమ్మరివాని లోపమా?
కుండది లోపమా? యనిన కుమ్మరిదే యని చెప్పకుందువా?
గుండెలు జారనేల? మఱి కుమ్మరి తప్పును తీర్చి దిద్దుకో
కుందునె? వ్యాసమాని! కను లుండినవానికి లోటు తీరదా?

99

చెప్పులు వాకిటంపడలి చేరుదు రేమిటి దేవళమ్ములో?
గొప్పలు తేకపోగ మఱి కుక్కలులాగెడి చెప్పులే గదా
యిప్పురుషోత్తముల్ తొడిగి రెప్పుడు బైటికి వచ్చి గైకొనుం
డప్పరమాత్ము డిచ్చిన ననాంతలతాంతరసాభిషేకముల్.

100

ఈ సెలయేటిప్రక్క మొలకెత్తిన చక్కనిగడ్డికూన లె
ష్డో సొగసైన మేలితలపుల్ వలపుల్ పువుబోడు లేము; వి
శ్వాసము నూపుచున్నవి గభాలున ద్రాక్కి తుపానులేప కు
ల్లాసిని యిచ్చు మంజులకళామధుపాత్రను స్వీకరించుమా.

101

మకుటవపుట్టునట్లు ప్రతి మద్యఘటంబు పడంతి కాంచి యే
చికుటలు చూడనీని సరసీరుహాలోచన మాధురీకళా
దృకుటలు చిలుకనవ్వుచు విధేయుఁడు విశ్వమనోహరుండు; కై
పెక్కెడిదాఁక ద్రాక్షరసమిచ్చెడి కామిని యున్న చాలదా?

102

మధుపానంబు దురంతపాప మగుచో; మాత్సర్యదుర్బుద్ధితో
రుధిరాన్నంబు గ్రహించు టెంత యఘమో, క్రూరస్వభావమ్ముతో
వధ కేమాత్రము నేను కాలిడక శుభ్రజ్యోత్స్న కెమ్మోవితో
మధువుం గ్రోలి చరించుచుండెదను రమ్యాలోకసౌఖ్యమ్ముతో.

103

మధురస్మేరకపోలపుష్పవనసామ్రాజ్యంబు పాలించుచో
అధికారాతిశయమ్ముపోయి పదవీ వ్యామోహముల్ ప్రగ్గి స
ర్వధరామండలమైన తుట్టతుదకుం వర్జించఁడే త్యాగియై
మధుసే వెంత మహోపకారకిళయో మర్యాదగా జూడుమా.

104

సభ రాణించెను గాని లెండి; కవితాసంస్థానమం దెందఱో
సభికుల్ సద్రసికుల్ మహామహులు స్వేచ్ఛల్ వచ్చి దర్బారుతీ
ర్చి భరోసాలు వెలార్చి విశ్వమురళి ప్రేమాభిషేకమ్ముతో
విభవంబుల్ మిచుముట్టునట్లు జయముల్ ప్రేలించుచున్నారయా.

105

ఆకాశవాణి యెచటో
ఆకై వడి విన్నవించినంతనె సభికుల్
చీకాకై పయనించిరి
యీకవితాచైత్రయాత్ర యీక్షించుటకై.

106

ఆ గొడవెందుకే మనకు హైమవతీ! మధుపాత్ర యిమ్ము నేఁ
డీ గుబులెత్తిపోయిరిగదే వధుశాలకుఁ దిగ్గి దివ్యలే
ఖాగమవేత్తలెల్ల రుచిరామృతపాత్ర ధరించకుండ ఏ
యోగముఁ బట్టలేరు కనలార్చెడి కుల్కెడి వెంత తీపియో.

107

నా రతనాలమొలక! వఱనా డెచటో బ్రతు కింక ఈజహాం
గీరుఫలమ్ము నేఁడు తిని నీవు మనోహరమైనచో సమా
చారము నీ పరిమళము చప్పున జెప్పు సమస్త మీవు నా
కై రుణపడ్డ మాడ్కి నిను హాయిగ కమ్మగ కోసి తిందుగా.

108

అసలు లతాంగి! నీ చిగురుటా దుకూలము తాకి నంతనే
ముసరిన దేహతాపములు మొత్తముమొత్తము జారిపోవు దు
ర్వ్యసనము దుష్టదుర్మదము రాగపిశాచము నీవె యైనచో
దెసలకుఁ దెల్లవారగలదే యిఁక? ద్రాక్షరసమ్ము నీగదే.

109

ఇచ్చట చింతచెట్టయితి నేను సుహాసిని! ఏదుచెల్వులో
ముచ్చట నాదుదేహమున బుల్బుగఁ బట్టెనుచింత చచ్చినక
మెచ్చెడి పుల్పు చావదుసుమీ! శతకోటి సహస్రజన్మలై
వచ్చెడి యీప్రసూనమధుపాత్ర పరిమళశక్తి యేమిటో?

110

రసహీనం బయి మొండిజన్మ యయి నిర్వ్యాపారనిద్రాణమా
నసమై కన్పడు ఱాతిబండలను విన్నాణంబుగా వేదు కం
టె సదా ప్రేమరసాభిషేకమురళీ నిర్వ్యాజ సౌందర్య సౌ
ఖ్యసరోజాక్షివి నిన్ను వేడిన మహాకైవల్య మబ్జాననా!

111

తపసుల్ కైవడి తిష్టవేసి భగవద్ధ్యానమ్ములోఁ జొచ్చిన
ప్డు పగధ్యానము మీఁదుమిక్కిలయి వేపున్ గాని నాదివ్య సౌ
ఖ్య పరిష్కారిణి నిర్మలంబయిన నీ ధ్యానమ్ములో మున్గుదో
నపు డేమాత్రము నన్ను ముట్టదు పరధ్యానమ్ము నిక్కమ్ముగా.

112

అవిగో! పుష్పము లెన్నియో హృదయసౌఖ్య శ్రీసుగంధమ్ముతో
భువనంబుల్ కుదియించి మేలికవనంబుల్ చిల్కనే కొంచె మా
యువా యీ కాయము నంటియుండగనె నేఁ గుత్సాహ బృందావనో
త్సవ మం దిర్వుర మట్లు తన్పుదము కాంతా! విప్పు సౌందర్యముల్.

113

ఏ క్షణమైన నిన్ను గననేని మహాప్రళయస్వరమ్ముతో
వీక్షణ కింక నా హృదయవీణియతంత్రులు మారుమ్రోగునో
యిక్షులతాంగి! యే అలికి డేని జనించిన నీ వటం చెటో
పక్షిగ లేచుచుండు భగవంతునికై యిటు లేడ్చుచుందునా?

114

కలికీ! నీ అపురూపసౌఖ్య రస మాకంఠమ్ముగాఁ ద్రాగినం
డుల కేమో యెటువైపుఁ జూచినను విద్యుద్దీపికా రత్న పు
ష్ప లతాతన్విగఁ గాంచవచ్చితివి యీ సౌందర్యపట్టాభి షి
క్తుల కే దిక్కున గిట్టునట్టి దీఁక లేదో స్వర్ణ సౌదామినీ.

115

అన్నిట రాగభోగవరుఁడై ప్రతిరో జపరంజి కేసులే
తిన్న నవాబు మన్నయి గదే కనిపించెసతమ్ము మంటినే
తిన్న గులాబు లెంత కళ తేలి మనోహరమొల్కఁబోసి నా
అన్నువమిన్న! పేదటిక మన్నది ప్రేమకు వంక బెట్టునా?

116

సుక మిచటే గడించుటకుఁ జూడు మజ్రసముపీటవైచుకొం
టకు సహితమ్ము భూమియు కనంబడ దక్కడ బొందియున్నదే
యిఁక కనిపించ దేమియు మఱేటికి స్వర్గము? దానిగూర్చి వే
గక తలలేనియప్డు తలకట్టిటువైపు బిగించు టంగనా?

117

ఈవు రసప్రవాహమయి యింపులు కెంపులు రాశిపోయు చు
న్నావు కిశోరి! నీ మనముసం బ్రతిబింబితమైన నేను సం
జీవసుధామయూఖుఁడను నిర్మల ప్రేమ తరంగడోలికా
భావ మనోహరం బయిన స్వర్గముఁ జూతము కౌఁగిలింతలో.

118

మేరువువంటి ధీరుఁడును మెల్లగఁ జారును పంచబాణ తు
ష్ఠారములైన కీరబలగంబులు ముట్టడివేయువేళ ధి
క్కారము సేయలేఁ డెవఁడు కామిని! నీవు త్వదీయవీర శృం
గారబలమ్ము నా వెనుకఁ గావలి యున్న జయింతు లోకముల్.

119

పైకముతో వసంతవనవల్లభుఁడై రసికుండు దివ్య సు
శ్లోకము లెన్నియో మృదువచో మధుభాష్య మరందబిందు వా
ల్మీకముగా రచించు మురళీ! మొగబోతును నీదుమాధురీ
పాకముతోడ నేను రసవంతముచేసి చతుస్సముద్రముల్.

120

శ్రీగళశోభినీ! మొగలిరేకులు అంపములైనఁగూడ ని
న్నాగటు లున్నదో యచట నక్క మదీయ విలాసజన్మ య
శ్లో గడుపంగలేనె? కలహించెడి నొచ్చెడి వెన్నియున్న నీ
రాగ నికేతనామృత పరాగపరిమళ సౌఖ్యకేళిలో.

121

అతిరథులు మహారథులు జయమ్ముకొఱకు
ఎత్తు లెత్తి కోపులుకాది యల్లగడులు
గజ తురగభటశకట వర్గములు నడుపు
పెద్ద "చదరంగబల్ల" యీ పృథ్వియెల్ల.

122

కణకణ మెల్ల తోల్చి త్రిజగమ్ము లమాంతము దద్దఱిల్లగా
గణగణ మ్రోగి జీవులకు కళ్ళెము లాంగి యెడారి కేగి ధా
రుణి నణగారిపోయెడి స్వరూప మనోహరభాగ్య మీవు నీ
మణినిలయంబు చేసితివి మాధవి! ప్రేమకు మించి చూతునా.

ప ట్టా భి షే కం

తోరణాలు

1

ఈ యుగభాగ్యరేఖ లుదయించెడి కన్నుల వెన్నెలందు గం
గా యమునా సరస్వతులు గంతులు చిందులుఁద్రొక్క కావ్య శై
లీ యువతీలలామలయి లేచి ముదమ్ముగ కృష్ణమేఘ ధా
రేయములై స్మరించుచు వరించుచుఁ జేసె జయాభిషేకముల్.

2

ఇంత రసజ్ఞుడింక నుదయించుట దుర్ఘటమేమొ తెన్గు చా
మంతికి నేఁడు తన్మధురమాడను డాంధ్ర పురంధ్రి సౌఖ్య శు
ద్ధాంతము కులుకుతో రసవిహారిగ మారిన కృష్ణరాయులై
చింతలుతీర్చు కమ్మని కృషీవలరత్నములిచ్చెఁ గానుకగా.

3

ప్రతిభల్ పండెడి విశ్వమోహనుఁడవై పట్టాభిషేకమ్మునం
గృతికన్యా పరిణేతవై సుఘుకళా కృష్ణుండవై శ్రావ్య కా
వ్య తురాషాడ్విరదమ్ముఁ దెచ్చి భవనీయ ప్రేమసౌందర్య వా
ర్ధి తరంగమ్ములు రాశిపోసితివయా కృష్ణాయపాలెమ్మునన్.

4

ఈ పాపిష్టియుగమ్మునన్ తెనుగుకొండ్రీ! విశ్వబృందావన
శ్రీ పుష్పాకర రమ్యసౌఖ్య కవితా సింహాసనాసీనుడై
యే పుణ్యాత్ముఁడు నిర్మలాశిషవచః కృష్ణాప్రవాహమ్మునన్
నీ పన్నీటిమనస్సునన్ గలిసెనో నేనెంతు నీ శాంతముల్.

5

గోపాలకృష్ణదేవా !
యే పట్టాలు సరిపోపు హితమందీ చె
ట్టా పట్టాలకు; నిఖిల
శ్రీపుర పట్టాభిషేకకృతిఁ గైకొనుమా.

రసపల్లవపాణీ ! అదిగో ! ఇన్నాళ్ళెక్కడెక్కడో దాక్కొని దాక్కొని ఈగండుకోయిలెట్లా గొంతు చించుకొని వూరూగా వూరేగుతున్నదో చూడు.

నీచక్కదనానికితోడు కోకిలా! అసహన వికార స్వరూపిణివై కుల మత జాతి రసాల తరువెక్కి మెఱమెచ్చు చిగురుటాకులు మెక్కి నీ కంఠస్వరంతో వైకుంఠం కడదామని కులుకుతున్నావటే కోకిలా? కాకమ్మ కథలతో తన్నులతో ఎంతదానవైనావే !

వినేచెవికిగూడా అసహనం బహులతీపిదని ఋజువుచేయటానికా కోకిలా! గొంతుచించుకొంటున్నావు? నీ అసహన స్వరాలాపన ఎంత మకరందం కురిపిస్తున్నప్పటిగ్గూడా నీరూపాన్ని మార్చటం లేదు. తాపాన్ని తగ్గించటంలేదు.

మధ్య నీ గొడవెందుకు? అద్దానికి వెనకవైపు సల్లని కళాయి పట్టివుంటేనే అందచందాలన్నీ అద్దంలో కనపడుతున్నట్లు నీవంటి అసహన జాడ్యోన్మాదులు వెనకవుంటుంటేనే, మాలో అందచందాలు కనిపించేది. అనుమానాల్ని విచ్ఛేదం చేస్తుంటేనే అనంతవిజ్ఞాన భాగ్యం రాశిపడేది. అసహనం పుట్టిస్తుంటేనే అసమానప్రజ్ఞావిశేషం అసలున్నట్లు విస్పష్టం అయ్యేది.

గోలేందుకే కోయిలా — గొంతెండదే కోయిలా
ఆమోడుమోకపై — నాముద్దులొలికించి
తీగ పసికూనలై — త్యాగములు పూయించె ||గోలెం||
ఇగురు మామిళ్ళపై — ఎగిరెగిరి వాగావు
వడగాడ్పుదెబ్బతో — పానకము త్రాగావు ||గోలెం||
నామహాశక్తితో — నీ మహీతలముపై
గంగవెఱ్ఱెత్తావు — కడకట్టు వంచావు ||గోలెం||
నా చండశాసనము — నాలుగుదిక్కుల కెక్కె
ముక్కోటిదేవతలు — మొక్కిపోవాలింక ||గోలెం||
సన్నాయి పూచిన — చిన్నారి నవ్వులో
బ్రహ్మాండకర్తయే — పరవశత్వమునొందె
గోలెందుకే కోయిలా — గొంతెండదే కోయిలా

ఏం చూచుకొని?

ఇది రసమనోహరగోళం. సుఖసౌందర్య మాధుర్య జీవిత శాకపాకం.

అంతర్ముఖరాజీవకిరణాలు కుసుమించి గుబాళించి, అతిరమణీయభాగ్య విశ్వవిజ్ఞాన ప్రాలేయశైల పీయూషప్రాసాదం ప్రసాదిస్తున్నై.

సుశ్లోక సువిశాల ధర్మక్షేత్ర శతసహస్రకోటి వజ్రవైడూర్య మరకతమాణిక్య కేళీకళావిలాస విరాజమాన సువర్ణశోభిత విప్లవ విశ్వభారత వీరక్షాత్రం మెఱపించి అరిలోకభయంకర శరవీరకృపాణాలు ఝుళిపించి రసాలు కురిపిస్తున్నై

దీన్నే ప్రజలు బహిర్ముఖపాకశాసనపారీణులై ఆనందనాట్య మయూరిణులై స్త్రీ పురుష రేఖావిలాస విశ్వాసవిశేష విద్యుల్లతా కళాకాంతులతో నానాకథాకలాప విలాస పరిభ్రాంతులతో పట్టుకొని ప్రాణప్రదంగా నిలపెట్టుకొని విఱగబడి పగలబడి తన్నుకొని దున్నుకొని మూటకట్టుకొని పోవటానికి మురిసిపడుతున్నారు. ఎగసిపడుతున్నారు.

ఇంత గలభా చెలరేగుతున్న భువనంలో శలభాలై ఎగిరిపడుతున్న గోలతో కలభాలై బలిసిపోతున్న గర్వంతో మహాకీకారణ్యమై వృథాశోకానంతవలాహకమై సర్వసర్వంసహాస్థలి పర్వత పంక్తుల్ని క్రూరమృగనివహాన్ని నిఖిలక్రిమికీటక నిశితనిశీథ ఘోర కాటక రాక్షసుల్ని లేవదీసి దిక్కు మొక్కు లేని పక్షిసంఘాల్ని భయంకర సంక్షోభ చేసి దుర్భర విషాదవైతరణి పొంగించి వరదలు పట్టించి లోక భీకర వీరభయానక భీభత్స మహార్ణవం ఘూర్ణిల్లునట్లు

పగిలించి ప్రళయకాలరాత్రి ధాత్రిపై దించి బ్రహ్మాండం గుండె జారి పోయేటట్లు చేస్తున్న మహాదారుణస్థితి చూస్తున్నారు.

అతిలావణ్యమై హొయలు వొలికించి లయలు తొణకించి విలసిల్లుతున్న యింత అంతరిక్ష వజ్రనక్షత్ర బృందావనోద్యాన మధుర కవితాగాన మందాకినీతరంగ డోలికానంద రసకిశోరి!

ఈ శోకభీకర ఘోరారణ్య భేతాళ పాతాళరాజ్యంలో తెగించి నీవేల కాలిడితివో!

ఇంత అనివార్య శౌర్య విలయ వికటాట్టహాస విషపురుషులు నిన్ను గుర్తించగలరా? నీ సుకుమార శృంగార నయనవీథిలో జాగ్రత్తగా సుతిమెత్తగా వర్తించగలరా?

ప్రభాతపార్వతీ! తోవలేని ఆకాశంలో దృష్టిలేని సందేశంలో కపోత విఖ్యాత వ్యాఖ్యాత విద్యా వనవిహారుడైన ఆ మహావిద్వజ్జన సార్వభౌముడు చతురబ్ధిసంక్షోభ శబ్దజాల కల్లోలుడై అమాయక ప్రజానీక సంహార బల ప్రౌఢ బ్రహ్మరాక్షసుడై జడిపించి కాళ్ళు ముడిపించి గడగడలాడించగలడుగానీ సువిశాల విశ్వశబ్దవాహిని జగన్మోహినిజేసి మంజుల మనోహర భావ కవితా మధురానగరిలో లలిత కళా విలాస బృందావనంవేసి నీచకోరదనాలు కమ్మదనాలు చల్ల చల్లని మలయపవనాలమీద ఆనందనాట్యాలు చేయించగలడా?

శబ్దగౌరవం తెలియని మూఢుడు భావసౌందర్యం గుర్తించని కిరాతకుడు ప్రయోగమనోహరం ఏం కనిపెట్టగలడు? మహాజనాన్ని ఏం కట్టుకోగలడు?

శబ్దజీవిత పారిజాత శాఖోపశాఖ విశ్వవిజ్ఞాన కళాప్రసూనాలు శతశతాబ్దాలుండు నిఖిల మహదైశ్వర్య నిర్మల చైతన్యాలు పోసి

పేర్వాసి వెన్నెలరాశి చేస్తున్న మహావిషయం మఱచి మందులై పిఱికి పందలైమహీమండలాన్ని మోసి పోషిస్తున్న మాటసొగసు కుక్షింభరత్వంకొఱకు ఉదరకళ్యాణప్రీతితో నేలపాలై పోయేటట్లు నీచాతి నీచులకు కీచకులకు కట్టబెట్టి చూర్లు పట్టుకొని వ్రేలాడుచున్న సూరి జనప్రముఖులు భావిభాగ్యోదయానికి విముఖులై కాళ్ళు సాచి కూర్చున్నారు చూడు.

వీళ్ళకా? నీ అనుపమానమైన అతిలావణ్యం నీ అనన్య విశ్వ విజ్ఞాన కళాప్రావీణ్యం?

రసమహాసరస్వతీ! నుడులలో మహత్తు కిమ్మత్తు తెలుసుకొన్న చుఱుకైన చూపుకే సమస్త విశాల ధరాచక్రం స్వాధీనం అయ్యేది. సర్వ ధరణీసామ్రాజ్య చక్రాన్ని అవలీలగా తన కోమల వాగ్విలాసంతో నడిపించువాడే జగతీభర్తృ కిరీట కవితాసామ్రాట్టు.

మాటకుల్లేకంటే మాటవల్లే సమస్తాధిపత్యాలు సౌందర్య కళానందసత్వాలు సంప్రాప్తిస్తైయన్న వివేకధనులు ఈనాడు విద్వాంసులు కాకపోబట్టే వజ్రాలకోట కట్టేమాటల్ని బజారు పాలుచేసి మాటమహత్తు కిమ్మత్తు మఱచిపోయినారు.

మదగజేంద్రాల్ని నిలవేశిన మాటలో నిషా పసా తాసీరు మూటలో లేదు. మాటలో షోర్సు మసీవస్సులో లేదన్నాడే మహా మహులయ్యేది.

రసధునీలలామా! నీ అనంత మధురవసంత ప్రకృతి సౌందర్య సౌధాంగణం చూచి బిచ్చగాళ్ళై ప్రొద్దు బుచ్చుకొంటున్న ప్రజ్ఞావంతులే కనిపిస్తూన్నారుగాని నీ అతివైశాల్యమైన ప్రకృతికళా మనోహర వైభవానికి మెఱుగు తెచ్చిపెట్టే జగాజెట్టివంటి కళో

పాసకులు సౌందర్యోపాసకులు నేడు శబ్దగహ్వరం కుదించి భావ కుహరం పగిలించి బహువాఙ్మయం గాలించి చూచినా ఎక్కడా తేలటంలేదు

ఇటువంటి గోళంలో రసగౌరీ! నిన్ను నీ ప్రఫుల్ల సౌందర్య రాగమహోజ్వలం తెలుసుకొనేదెవరు? కలుసుకొనేదెవరు?

మాటలో అనంత ప్రళయశక్తి వుండబట్టే మాట పడ్డవాడు మానుషంతో రోషావేశ ఫాలనేత్రుడై నిప్పులు చెరుగుతున్నాడు. మాటలో అఖండ సౌందర్య మకరంద భాగ్య దివ్యౌదార్య సౌఖ్య రసానంద స్వర్ణలతార్యామహాదేవి వుండబట్టే మాట పాటించి జవ దాటనివాడు త్రిజగన్మనోహరుడై కళకళలాడుతున్నాడు

కోట్లు ఖర్చుపెట్టి తయారుచేసిన మహాజన మారణాయుధ రాక్షసియైన హైడ్రోజన్ బాంబును చూపిస్తే కోపంరాదు. బాంబు వేస్తాన్నమాటకే ఉగ్రుడౌతాడు.

అంటే మాటలోవున్న సహజ చైతన్యశక్తి మరేపదార్థశక్తిలో లేదని తేలుతున్నది. అంచేత మాటలే మంత్రాలవుతై. మాయ లవుతై మారణయంత్రాలు కాలేవు.

కనుక మాటలో ఇంత శక్తివుందని గాఢవిశ్వాసం ఘనీభవించిన విద్వాంసుడు కడుపుకక్కుర్తికోసం గడపగడపా త్రొక్కి చిఱుతలు పట్టుకొని కణతలు పగులగొట్టడు.

అంత నిరంకుశ కళాసౌందర్య జగదేకాభ్యుదయుడైన ప్రాజ్ఞుడు రసతరంగిణీ! మచ్చుకు నీ కంటికొక్కడైనా కనిపించెనా?

వెంటపడితే వెంటపడుతుందని తెలుసుకొని విద్వాంసులు మాత్రం వెంటబడి వెంపర్లాడి గుమ్మాలు పడుతున్నారు. ప్రాణాచారాలు పడుతున్నారు.

ఈ తేకీమూక రసమనోహరీ! నీ తారుణ్యం లావణ్యం కాపాడ కలదా ? కలరా పుట్టించగలదా ?

మధురమధురవసంత కవితావన కోకిలస్వామియైన వాల్మీకి అశేషశేముషీప్రపంచవాగనుశాసనుడైన వజ్రవాఙ్మయ వేదవ్యాసుడు భారత భాగవత రామాయణాల్లో సమస్త మనస్తత్త్వాలు పోతపోసి సౌందర్యరాశిచేసి చిత్రించిన పనితనం నేడు కనిపిస్తున్న అధునాతున వాఙ్మయపు మూసివాయనముతాలో చూపించగలవా ?

ఆ విశ్వవాఙ్మయ కథావిధాత్రులైన వాల్మీకవ్యాసులెట్లా తుదకు కుక్కమనస్తత్వంలోగూడా భారత భాగవత రామాయణ భాగ్యాలు పల్లవింపజేశారో చూశావా ?

అతిప్రేమతో పెంచిన యజమాని కనిపించకపోతే అన్నహారాలుమాని రాత్రింబగళ్లు నానాప్రదేశాలు తన యజమానికోసం కుక్క వెతకి వెతకి సీతాన్వేషణలో తిప్పలుపడ్డ రామాయణగాథ తనలో చూపిస్తున్నది.

శృంగారకేళీకళామనోహరులైన రాధామాధవులు గోపికా గోపాలకచక్రివర్తులు ఒకరినొకరు కామోత్కంఠతతో ముద్దులు పెట్టుకొంటున్నట్లు కుక్కగూడా "త్వమేవాహం త్వమేవాహం" అని తన యజమానిని ముద్దుపెట్టుకొంటున్నది అట్లే యజమానిగూడా ముద్దు పెట్టుకొని ద్వైతవిశిష్టాద్వైత అద్వైత భాగవతతత్వం ఒకశకన్ తన కుక్కలో చూస్తున్నాడు.

ముదిరిపోయిన స్వార్థబుద్ధితో పులిస్త్రీకులమీద కలియబడ్డ కుక్కల్లో కురుపాండవేయులయొక్క మహాభారత సంగ్రామఘట్టతత్వం చూస్తున్నాడు.

మేఘాలు క్రుమ్మరిస్తున్న అమృతధారలు పరిగ్రహించి మహానదులు ఆనందభక్తిపారవశ్యంతో నేత్రోత్సవములు జగత్కళ్యాణమహోత్సవములు చూపిస్తున్నట్లు పత్రికలుకూడా మహామేధావులు అనంత భావాంబర మేఘవిహారంచేసి క్రుమ్మరిస్తున్న వ్యాసాలు మహోపన్యాసాలు ప్రపంచకళ్యాణంకోసం భక్తిశ్రద్ధలతో పరిగ్రహించి రమణీయంగా ప్రచురించాలి. అంతేకాని, ఎలెక్షన్ల పండగ పబ్బాల కోసం, సంక్రాంతికోడిపుంజులమాదిరి పెరిగి యెగిరెగిరి, తునాతునకలై తుంపులు తుంపులు కాగూడదు.

కలవాళ్ళు కాస్త తెలివిగలవాళ్ళని కుమ్మాళ్ళముందు కట్టేసుకొని అపార వ్యాపారలాభాలకోసం ప్రభుత్వాదరాభిమానాల కోసం పత్రికలుపెట్టుకొని బాజాభజంత్రీమేళాలుగా తయారు చేశారు. ప్రభుత్వాధికార్లుగాని, తమ అభిమానపాత్రులుగాని వస్తున్నారంటే యీ రాంగోలుపత్రికలు ఈ బాకాఖోర్లపత్రికలు ముందుపోయి చాలా హడావుడిచేస్తై. ఈ బాపతు సరుకందరికీ అవసరమైందేగా !

ఇజముల్ భుజముల్ కలిసిన
ప్రజలో సన్ లైటుకంటె పబ్లిసిటీలైట్
నిజముగ చాలా ముఖ్యం
అజరుద్రాదులకుగూడ

అంటే పత్రికలన్నీ పబ్లిసిటీ డివిటీలైనై అన్నమాట. ప్రస్తుతం వీటి సత్తాయింతే. అనాదినుంచి పైకి అయిపూ అజా లేని భగవంతుణ్ణి అందరి మెదళ్ళకి నానారకాలుగా పట్టించ యెన్నెన్నో ఖర్చులు పెట్టేస్తున్న మాటల్లో చైతన్యశక్తి సమ్మోహనశక్తి పత్రికారచనల్లో

పత్రికాసంపాదకులు ప్రపంచ భావిభాగ్యోదయ బాలసూర్య రాజులై కడలిరాయుణ్ణి గడగడలాడిస్తున్నారు. రసభాగ్య సౌదామిని! అయితే పత్రికాసంపాదకవృషభులు కూడా మధురమనోహర హాసభావజీవరచనావైదుష్యం మఱచిపోయి కేవలం ఉదరప్రక్షాళన రచనాభాగ్య సంపాదకత్వం చూపిస్తున్నారు ఊకదంపుడు సాగిస్తున్నారు. రామరామ ఏపత్రికచూచినా రుచీలేదు పచీలేదు. పత్రికా లేఖిని రసపటుత్వంతో రాళ్ళేడ్వాలి. మోళ్ళు చిగుళ్ళుపెట్టాలి. నక్షత్రమండలాలు నల్లపూసలై రాలాలి. సూర్యచంద్రగోళాలు గందరగోళాలు కావాలి. చతుస్సముద్రాలు గుండె పగిలి గుండాలు పడాలి. ప్రపంచదోషవైతరణి క్షీరసాగరమై పొంగాలి. ఇంత అసాధ్యమైన కార్య కౌశలం మేధస్సులో ఇంద్రధనస్సులాగా మెఱవాలి.

అప్పుడు పత్రికావ్యాసమహోపన్యాసం మిన్నుముట్టి సుపర్వకోటి కన్నుకుట్టి పత్రికావిశ్వవిజ్ఞాన సావిత్రీచరణ రాజీవమంజీరాలు చూచి సిగ్గుపడి నిగ్గుచెడి వందిమాగధబృందంమాదిరి గుమ్మాల ముందు చతికిలపడాలి.

రసజగన్మోహినీ! పత్రిక చిత్రికపడితే ధాత్రి ధళుక్కునమెఱసి విధాతృడులిక్కిపడు అంత ప్రజ్ఞావిశేషవిలాస ఫాలాక్షుడై ప్రకాశించాల్సిన పత్రికా సంపాదకులు పాలడబ్బాలతో తామరడబ్బాలతో యజ్ఞబిష న్మార్కెట్టు కేట్లాగుగా బాలింతవి భుజాలమీద వేసుకొని సంతలో పంచలచాపులు కొల్లాయిగుడ్డలమ్మేవాళ్ళమాదిరి ప్రతి ప్లాట్ఫారంమీద పాట్లుపడుతున్నారు కునికిపాట్లు పడుతున్నారు. వాల్పోష్టర్లు యాక్టర్లపేర్లు ఊరూరా పూరేగిస్తున్నట్లు ప్రస్తుతం పరస్పరద్వేషరోష పాశుపతాస్త్రధౌరేయులైన పత్రికాసంపాదకులు వారివారి కులమత జాత్యభిమానుల్ని వారివారి కీర్తిప్రతిష్టలు వెంటబడి

వసూలుచేసిపెట్టే నక్షత్రకుల్ని జగజ్జేగీయమానంగా ప్రకటించి యీ నాటి ప్రజారాజ్యంలో కలహభోజన ప్రియులై పొట్టనింపు కొంటున్నారు.

ఇటువంటి అభినవ నారదపాత్రధారులైన పత్రికా సంపాదకులకు స్వయంప్రకాశమాన ప్రజ్ఞాపరమేశ్వరులైన జీనియస్సులను కనిపెట్ట గల మనోహర చమత్కారదృష్టిలేదు బిళ్లగెద్దాలు తగిలించుకొన్న పెద్ద చత్వారం పెట్టుకొన్నది. వీళ్ళచూపుకి తారతమ్యాలు తెలియవు. వీళ్ళే దేశాన్ని అధోగతిమార్గంలో పెడుతున్నారు. కబోది పక్షులు వ్రేలాడుతున్న వృక్షాలకు భూతప్రేత భయంకర భేతాళ రాక్షసుల గోలే కాపు దిగేది.

ఈ తగవు కాపు దింపుతున్న పత్రికాసంపాదకులకు మృదు మధుర విశ్వకవితాగాన చిత్రనాట్యకళామనోహర వచన రచనా సంపాదకత్వం, ప్రపంచప్రజాజీవిత రాజకీయ ప్రజ్ఞాప్రభుత్వం యెట్లా ప్రాప్తించి మకరందాభిషేకం చేస్తారు ?

అంత విజ్ఞాన ప్రజ్ఞాన చతుర్ముఖబ్రహ్మలైన సర్వ జనాకర్షణీయ మధురకవితాగాన లలితకళానంద నాట్యబర్హబర్హిణీపింఛరింఛోళిస్నిగ్ధ గంభీర సహస్రాక్షులై పత్రికాసంపాదకులు పరిఢవిల్లాలి. పుటకలన్నీ ప్రకృతిమనోహరాలు, భగవచ్చిద్విలాసాలు కులికించు ప్రకటనల కోసం వచ్చినవైయని అమృతలేఖినీ హస్తలాఘవంతో అమోఘంగా పత్రికాకుసుమ కోమలగాత్రీ మధురమనోహర వసంతనాట్యంతో ప్రకటించాలి. ఆ ఘుటికులేరి ? ఎక్కడ ? పవిత్రనదీ ప్రవాహాలు సమస్తభువన జీవనోపాధులకు సౌందర్యకళా చాకచక్యాలకు ప్రాణ ప్రదంగావున్నట్లు పత్రికలు ప్రకాశించాలి. అనంతవిహంగయాన

మేఘాలు క్రుమ్మరిస్తున్న అమృతధారలు పరిగ్రహించి మహానదులు ఆనందభక్తిపారవశ్యంతో నేత్రోత్సవములు జగత్కల్యాణమహోత్స వములు చూపిస్తున్నట్లు పత్రికలుకూడా మహామేధావులు అనంత భావాంబర మేఘవిహారంచేసి క్రుమ్మరిస్తున్న వ్యాసాలు మహోప న్యాసాలు ప్రపంచకళ్యాణంకోసం భక్తిశ్రద్ధలతో పరిగ్రహించి రమ ణీయంగా ప్రచురించాలి. అంతేకాని, ఎలెక్షన్ల పండగ పబ్బాల కోసం, సంక్రాంతికోడిపుంజులుమాదిరి పెరిగి యెగిరెగిరి, తునాతున కలై తుంపులు తుంపులు కాగూడదు.

కలవాళ్ళు కాస్త తెలివిగలవాళ్ళని కుమ్మక్కయిందు కట్టేసు కొని అపార వ్యాపారలాభాలకోసం ప్రభుత్వాదరాభిమానాల కోసం పత్రికలుపెట్టుకొని బాజాభజంత్రీమేళాలుగా తయారు చేశారు. ప్రభుత్వాధికార్లుగాని, తమ అభిమానపాత్రులుగాని వస్తున్నారంటె యీ రాంఢోలుపత్రికలు ఈ బాకాజోళ్ళుపత్రికలు ముందుపోయి చాలా హడావుడిచేస్తై. ఈ బాపతు సరుకందరికీ కవసరమైందేగా !

ఇజముల్ భుజముల్ కలిసిన
ప్రజలో సన్‌లైటుకంటె పబ్లిసిటీలైట్
నిజముగ చాలా ముఖ్యం
అజరుద్రాదులకుగూడ

అంటే పత్రికలన్నీ పబ్లిసిటీ దివిటీలైనై అన్నమాట. ప్రస్తుతం వీటి సత్తాయింతే. అనాదినుంచి పైకి అయిపూ అజా లేని భగవం తుణ్ణి అందరి మెదళ్ళకి నానారకాలుగా పట్టించమెన్నెన్నో ఖర్చులు పెట్టేస్తున్న మాటల్లో చైతన్యశక్తి సమ్మోహనశక్తి పత్రికారచనల్లో

కెక్కించి సంఘసంసారాలు జగన్మనోహరాలు చేయువచ్చు. అది మాత్రం ఇల్లే.

రసకల్లోలినీ ! ఇంత వాఙ్మయ జగచ్చక్రం ధరించి సమస్త మనస్తత్వాలు గుర్తించి వివిధ వేషధారణ లతిచాకచక్యంగా వహించి రంగభూమిపై నాట్యనటనా నైపుణ్య లావణ్యం నటించి చూపించే నటకాగ్రేసరచక్రవర్తితో విశ్వమహాజనజీవితకల్పవృక్షం కుట్మలించి కుసుమించి పుష్పఫలభరిత శోభాయమానంగా విరాజిల్లుతుంది.

అయితే నాటకాలకు నాటకాలు భట్టీపట్టి అవర్గళ గంగాప్రవాహాలవంటి జటిలపదభూయిష్టమైన సమాసాలు పుక్కిటబట్టి మాసాల తరబడి గండూషించి నఖశిఖ పరీత సమస్తశల్యావశీకృత కరచరణాది నయనాభినయభంగిమాలు విజృంభించి గొంతుచించుకొని జుట్టు విరబోసుకొని కడవపోతగా కన్నీరు కురిపించి గ్రుడ్లురిమి పిడుగులు రాల్పించి రంగమంతయూ నిశ్చేష్టనిశ్శబ్దనిర్జీవమయంచేసి అయోమయావస్థ చూపిస్తున్నప్పటిగ్గూడా అది నటనా కౌశలం కానేకాదు.

అసలు నాల్గుపద్యాలుగాని నాల్గుగేయాలుగాని నల్గురు నటీనటులు తీసుకొని ఖండాన్వయం చేసుకొని యేపాత్రకు ఆపాత్ర తమకు కావల్సిన డైలాగ్సు పాత్రౌచితీభాగ్యంతో అప్పటి కప్పుడే యెవరికివారు కల్పించుకొని నటించి చూపించాల్సిన నాటకాలు చూపించటంలేదు.

భాషాపుష్టి భావనాదృష్టి మృగ్యమై లలితకళా ప్రపంచ నిర్వీర్యులై కేవలం యీ నాటి నటులు తండ్రి కలిపి ముద్దచేసి పెడుతున్న విస్తరిదగ్గఱ పిల్లవాళ్ళమాదిరి అన్నిరకముల మాటలూ వ్రాయించుకొని పల్లించుకొని జల్లించుకొని సందర్భశుద్ధిలేని సంగీ

తాన్ని రాతుసిబొగ్గు పొగమల్లే భూమ్యాకాశాలునింపి కళాప్రళయం చూపిస్తున్నారు.

ఈనాఁడు నాల్గుపద్యాల్లో భావభాగ్యం గ్రహించి వాటికితగ్గ రంగాలు వేషాలు విభజించుకొని నటించటానికి గుండెలున్న నటు డొకఁడు లేఁడు. వారసత్వంగావస్తున్న బానిసత్వం చూపిస్తున్న భటుఁడున్నాఁడు. తండ్రి పెట్టిన ముద్దల్ని నోట్లోపెట్టుకొని పలురకాల అభినయాలతో దవడాడిస్తున్న పిల్లలమల్లే, కవి తయారుచేసిపెట్టిన వాటిని నమిలి నటిస్తున్న మహానటీనటులున్నారు. అట్లాకాదని ఛాలెంజిచేసి కవ్వించే నటకాగ్రేసరుడున్నట్లైతే, ఈ “పట్టాభిషేకం” తీసుకొని, ఋతువర్ణనందగ్గఱనుంచి పాత్రలు విభజించుకొని డైలాగ్సు కలిపించుకొని నాటకంగా ప్రదర్శించి నటనాకౌశలం చూపొచ్చు. ఈ కావ్యంలో ఆసత్తాగూడా చూపించా. ఇంతసత్తాచూపించలేని, పరాధీనమైన నటుల్ని బట్టే కవులుకూడా వాళ్ళకుతగ్గ నాటకాలు వ్రాసి పెడుతున్నారు. మోసి పెడుతున్నారు.

నాల్గుపద్యాల్లోగాని నాల్గుగేయాల్లోగాని నటీనటులకు కావల్సిన నాటకసామగ్రి పట్టించియివ్వటానికి కవులకేమో వ్యంగ్యభావ సంధానచాకచక్య శబ్దసౌందర్యమహాధ్వనిపుష్టి రసదృష్టి కావాలి. కవులపసగూడా దీంతోనే తేలేది. “నాటకాంతానికవిత్వం”

అట్లా కవిసామ్రాట్టు తయారుచేసి నాల్గుపద్యాల్లో బిగించి యిచ్చిన నాటకకథాసృష్టిపై చిత్రి తెల్సుకొనే పదునైన మెదడు నటీనటులకుండాలి. అటువంటి కవులతో నటీనటులతో సంఘానికి వీర విజ్ఞానచైతన్యభాగ్యం బాగావస్తుంది. స్వతంత్ర జ్ఞానపుష్టిపడుతుంది.

లేకపోతే పరాధీనమైన హీనాతిహీనమైన బ్రతుకులు మెతుకుల కోసం ఎగబడతై. అధోగతిలో దిగబడతై.

నటరాజు తనముందు కళకళలాడే అమూల్యమైన లలితకళా రామసీమ సౌందర్యరసమనోహరప్రకృతిస్వభావచైతన్య పరిణామా లెప్పటికప్పుడు గుర్తిస్తుండాలి. దాంతో తమలోవున్న ఆనందరసాను భూతి కళాప్రసూనవిన్యాసములు పూయిస్తుంది. నటుడు, కవితా ఘటికుడు పిసినిగొట్టుగా వుండరాదు. దయాదాక్షిణ్యాలు దర్జాలు చూపాలి.

సంధ్యాలతాంగి నారింజరంగుచీరెతో తేలిపోతున్న నీలిమబ్బు ల్లోంచి మెల్లగాచల్లగాదిగి నవరత్నమీనకిశోరాన్ని కడలి కెరటాల తూగుటుయ్యాలల్లో బుజ్జగించి గండుకోయిలస్వరంతో జోలపాడు తున్నసోయగం నటసామ్రాట్టు మహాసముద్రుడై కనిపెడుతుండాలి.

సముద్రగర్భితమైన సమస్తమహదైశ్వర్యాలు శతసహస్రకోటి తరంగాలతో విలసిల్లుతున్నట్లు, విశ్వమానవమనస్తత్వాలు, అపూర్వ ప్రకృతిరమణీయకళాసౌందర్య శౌర్యగాంభీర్యాలు నాట్యాచార్యులు నటీమతల్లులు తమతమహృదయ సరోవరాల్లో మనోహరజలక్రీడలాడే ట్లు రసపరవశులుకావాలి. కళాగీర్వాణీసువర్ణచరణకమలాలు మధురభావకిరణాలుపూచేట్టు రసపిపాసకులు కావాలి. ఉపాసకులు కావాలి.

పాత్రౌచిత్యం గుర్తించకుండా రంగసందర్భం పాటించకుండా శ్రీకృష్ణపాత్రధారి శయ్యాతలంమీద శంఖచక్రగదా పద్మధారుడై భుజకీర్తులతో నవరత్నకోటీరంతో తయారుకాగూడదు. రారాజైన దుర్యోధనపాత్రధారి, కట్టెలు నరికేవాడు గొడ్డలి భుజంమీద పెట్టు కొన్నట్టు గదాయుధాన్ని భుజంమీద పెట్టుకొని రారాదు. కూడా

సేవకుడిచేత పట్టించుకొనిరావాలి. పోలీసినెస్పెక్టరు తుపాకి భుజం మీద పెట్టుకొని కేసు పట్టుకొంటానికి రాడు.

మహావీరుఁ డేసమయంలో ఎట్లావుంటాడో, మహాభీరు డేసమయంలో ఎట్లావుంటాడో నటుడు తెల్సుకొంటుండాలి.

సహజస్వభావం అచ్చుగ్రుద్దినట్లు చూపటానికి స్త్రీ వేషానికి స్త్రీనే తెచ్చి వేషంవేయించి చూపటం కళారంగానికి నగుబాటు. సహజసౌందర్యం చాతుర్యంతో చిత్రించడానికి చిత్రకారుఁడు శ్రమపడకుండా, తుమ్మచెట్టు డ్రాయింగు వేసి చూపించటానికిబదులు చిత్రకారుడు తుమ్మచెట్టుకి తుమ్మచెట్టే పెళ్ళగించి తెచ్చి ఇదే నా చిత్రలేఖనాశిల్పవిశేషమని బోకరిస్తే వొప్పుకుంటారా ?

దీనికొప్పుకోనివారు ఆడపాత్రకు ఆడదాన్నే తెచ్చి బులిపించి చూపిస్తున్నారు "కవితల్ సెప్పిన పాడనేర్చిన వృధాకష్టంబె; యీ బోగపుంజవరాంగ్రడేగద భాగ్యశాలినులు" ఈమహా దారుణ కామినీ దుర్వ్యసనకాలమహాత్మ్యానికి చూడు శ్రీనాథుడెట్లా చింతించాడో పూర్వం.

మగవాఁడే తన నటనాశేముషీపటిమతో ఆడపాత్రవేసి అత్యద్భుతంగా వొప్పించాలి. దానికి బుర్రకావాలి. పొడుంబుర్రకాదు.

కాగితాలమీద సుతారంగా తయారైన జపాను నీటిబొమ్మల్ని కాస్తడబ్బు ఖర్చుపెట్టి సునాయాసంగా పిల్లలమాంతం కాగితముల మీద చూపిస్తున్నట్లు నాట్యాచార్యులు నటీరత్నాలు కవులు వ్రాసిపెట్టిన నాటకకథాభినయ పద్యగద్యగేయవిషయాలున్న పుస్తకాలు కొనుక్కొని వల్లించి పుక్కిటబట్టించి నానా రంగులహంగులతో నగి

షీలుతీర్చిన చమికీదుస్తులతో ప్రేక్షకమహాజన ప్రోత్సాహ కరతాళ ధ్వనులతో చుట్టూతా మద్దతిస్తున్న సనంతమైన వాద్యాలతో తెర చాటునుంచి రంగంమీద దిగి తైతక్కలాడి చెమ్మచెక్కలాడి గొంతులుకోసుకొని సంగీతాలు క్రుమ్మరించి భూజనధనమానప్రాణాలు కుదించి కొల్లకొట్టుకొని పోతున్నారు. అవలీలగా అనాయాసంగా అరగంటలో అయిదువందలరూపాయలు నటీనటులొక్కొక్కరు వరకట్నాలమాదిరి పట్టుకొనిపోతున్నారు.

రాత్రిం బవళ్ళూ గొడ్డూ బిడ్డా పాటుబడీ పెట్టుబడి పారబోసి రైతురాజు సంవత్సరానికి వందరూపాయలు మిగలక వునూరుమని అసువులు విడుస్తున్నాడు. ప్రతి ఉద్యోగధర్మ నిర్వహణ కర్మశూరుడి గ్గూడా సంవత్సరం మొత్తంమీద యిట్లా రాబడి ప్రోగువడటం లేదు. చూడు

తమాషాగా నాటకాలాడితే యెంతగొప్పగా ధనం ఘనం వూడిపడుతున్నదో ఇదే తెల్సుకోవాలి. పైగా ఈ నాటకకళాసార్వభౌములు తమ శల్యగతమైన నాటకాలే ఆడటానికి జబ్బలుకొట్టుకొని బొమ్మలుపొడుచుకొని పట్టపగ్గాలేకుండా మహాజగద్విఖ్యాత బిరుదులతో సంచరిస్తున్న మొనగాళ్ళు భటుడువేషందగ్గఱనుంచి పాదుషావేషందాకా ఔచితీసౌందర్యంతో వొప్పించటానికి గుండెలు జారిపోయి బాగా నెమకుకొచ్చిన పాత్రేదైతేవుందో అదే నానా తికమకలతో చూపిస్తున్నారు.

రససుందరీ ! ఈ నటీ నటులు వాళ్ళపై ముద్రపడ్డ పాత్రతోనే నాటకకళకు పులిస్టాప్పుపెట్టి, అతి మనోహరమైన నాట్యకళల్ని

ముందుకుపోనీయకుండా బందిరిదొడ్డికిత్రోలి కళలు బక్కచిక్కి బొమికల ప్రోగయ్యేటట్లు చేస్తున్నారు.

కేవలం డబ్బుకోసం నాల్గురకాలైన నానా దేశ వేషగాళ్ళని పాటగాళ్ళని బిగించుకొని తులాభారమో ఇలాభారమో చూపి పోతున్నారు. నాటకం ఆడతామని ప్రకటించి అడిగే దిక్కులేదని నాటకం పాడి పోతున్నారు.

అసలు ప్రజలెంత అమాయకులైపోతుంటే ఈబాపతు నానా నాటకాలాడేవాళ్ళకి అంత మెఱుగ్గావుంటుంది.

వీళ్ళు సావిత్రి సీత దమయంతి మొదలైన వీరసాధ్వీమణుల్ని సంఘంలో తిరిగి తలెత్తకుండా, ఆ నాటకాలు కట్టిపెట్టి ద్వీపాంతరవాసాలకి తరిమేశారు. లేక ఆనాటకాలే ఆడిఆడి మళ్ళీమరామత్తుకు రాకుండా హాజామత్తు చేశారేమో! బహుశా అదే అయివుండవచ్చు. కురుక్షేత్రసంగ్రామంమాత్రం మిగుల్చుకొన్నారు. దాంతో సూర్యోదయందాకా గొంతులు చించుకొంటున్నారు. చివరికి పుస్తకాల్ని చూచుకొనియైన సంతోషించటానికిలేకుండా చేస్తున్నారు. నాటకాలాడుతుంటేనే నాటకాలచ్చుబడి ప్రజల్లోకొచ్చేది. విజ్ఞానాలిచ్చేది.

అయితే! నేను మొదట చెప్పినట్లు నటీనటులు జ్ఞానధనులై నాటకకళ చూపించటానికి కవులు నాటకం కొద్ది పద్యాల్లోనే మాట లేమాత్రంలేకుండా వ్రాసివ్వాలి. వాటిని చక్కగా ప్రదర్శించి సంతోషపెడుతున్న నటీనటులు నాటకాల్ని చదువుకొని సంతోషపడటానికి పద్యగద్యగేయాలతో నాటకాల్ని రెండోరకంగా కవులు

వ్రాసివ్వాలి. ఈబాపతు చదువుకొంటానికితగ్గట్లు వ్రాసే నాటకాలు కేవలం గద్యంతోనే పూర్తిచేసి సంతృప్తిపడచవచ్చు.

ఈనాటకాలాడే నటకాగ్రేసరచక్రవర్తులంతా సమైక్యతతో లలితకళాప్రపంచభాగ్యోదయానికి సంఘంగా నిలబడి ప్రభుత్వంవారిద్వారా వజ్రశాసనం పుట్టించి ప్రతిచ్చూరి సినీమాహాలువారిచేత విధిగా నెలకు రెండునాటకాలేవో ఆడించుకొంటున్నట్లైతే యిట్లా నాట్యకళకీడ పట్టేదికాదు. సినీమాలిట్లా మొగబడేవికావు

సినీమాహాలువాళ్ళు వాళ్ళస్వంతఖర్చుతో నెలకు రెండునాటకాలేవో తప్పక ఆడించేటట్లయితేనే, సినిమాహాల్సుకి, సినీమా డిస్ట్రిబ్యూటర్సుకి, సినిమాలు తయారుచేయిస్తున్న ప్రొడ్యూసర్సుకి లైసెన్సులిచ్చేటట్లు గవర్నమెంటువారిద్వారా నాటకకళాపరిషత్తువారు నటీనటులంతా కలసి శాసనం పెట్టించుకొని అమలు జరిపించుకొని తీరాలి.

అంతపని కట్టుదిట్టంగా జరిపించుకొన్ననాడే యీసినీమా యుగంలో నాటకకళ నాట్యకళ బ్రతికేది. నాటకాలు తలెత్తేది.

ఆనందరససుందరీ! గ్రీన్ రూమ్మీాదా ఆర్చిస్ట్రామీాదా ప్రాణాలుపెట్టుకొని కోటాలుకొట్టుకొని పటాటోపాలు బిగించుకొని, కంట్రాక్టర్ల కృపారసప్రసాదం పరిగ్రహించి, ప్రామ్టర్లని రెండువైపులా భుజకీర్తులమాదిరి తగిలించుకొని ఆడుతున్న సావిత్రినాటకంలోంచి తారాశశాంకంలోకి బొబ్బిలియుద్ధనాటకంలోంచి గయోపాఖ్యాన నాటకంలోకి బదిలీలుకొడుతున్న నాట్యాచార్యులు రంగమార్తాండులు జగజ్జేగీయమానంగా చెలామణీ కాబడుతున్న రోజులలో నాటకం కేవలం కబళం కోసంకాదు నాటకం కళకోసం అని నవరత్నస్థగితవాక్కు

లాసంతో విశ్వాసం విజ్ఞానం పట్టించి చెప్పేమహోపన్యాసకులు నాటక కళోపాసకులై బయల్దేరని కారణంతో సుతారమైన సున్నితమైన నాటకకళ బహుగిరాకీయై నాటకకళామనోహారి యేకాకియై యేదుస్తున్నది.

ధృతరాష్ట్రుడు గ్రుడ్డివాడన్న సంగతి తెలిసికూడా తన అప్రతిహతమైన గదాకౌశలాన్ని ధృతరాష్ట్రుడి దగ్గఱ ఏవిధంగా చూపాలో తెలిసియేడ్వక, గ్రుడ్డిరాజుముందు పంగిడిగూడెం గారడీ సాహెబు మాదిరి సాముగరిడీలు చేస్తున్న నాట్యాచార్యుల్ని చూచి యెంత సంతోషించాలి ?

తన పోర్షన్‌లో గుర్తుకోసం బ్రాకెట్టువేసి వ్రాసిన విషయాల్తో సహితం భట్టీపెట్టి రంగంమీద యధేచ్ఛగా స్వేచ్ఛగా జలద గంభీర స్వనంతో విశదం చేస్తున్న నాటకరంగ భేతాళసామ్రాట్టుల్ని చూచి కలానికి వస్తున్న నవ్వులు నాల్గు సముద్రాలైనై.

ఈ బాపతు కవి పండిత వేదండాల్లోంచి, పత్రికాసంపాదక లలితకళాతుషారాట్టుల్లోంచి నటనా ప్రపంచ రావణ మైరావణ బ్రహ్మల్లోంచి తయారైన మహానుభావులు అజానుబాహులు మానవ సేవా పరాయణులై విలసిల్లుతున్న యీనాడు

నాయకులెందఱో పొడమినారు వినాయకులై కళా జగ
న్నాయకులై మఱెందఱు ఘనంబుగ లెక్కకు వ్రేళ్ళకెక్కిరో
యీ యుగవాణి వేయు చెవినింక మహాజనులార. సూర్యనా
రాయణమూర్తిలో వెలుఁగురాఁగల నాయకుఁడేడి చెప్పుడీ !

రసరాణీ! ఇట్లా నీ అద్వితీయ కళా మనోహర భువనంమీద తండులధ్వంస కర్తలై దిగజారుతున్న బొగ్రలతో కనిపిస్తున్న వివిధ

విజ్ఞాన ప్రజాప్రపంచనాయకులు నీకూ, నీ నిష్కామయోధులకూ ఎంత బాకీ పడినారో చూచుకో.

నిస్వాసుహాసినీ! పిచ్చమారాజులై వీరమూర్తులై తమతమ వీరనారీమణులైన యిల్లాండ్రతో వజ్రాల కొడుకులతో మండిపోతున్న ప్రళయ మారణహోమగుండాల్లో దూకి ఉరికంబాలెక్కి, ఇనుప కోరలమధ్య నొక్కిపట్టి ప్రాణాలు పోనీయకుండా హింసిస్తున్న కారాగారములలో తిండికిమాడి చలికి వొళ్ళు ల్లులుపడి సమస్త జగదేక వీరజీవితాలు పగులకొట్టుకొని, రసవాణీ! శాసలెట్టివో యెఱుగని యీ నిరంకుశ ధన భోగలాలసులకు, ప్రపంచ మహాజనసేవ గిట్టక యేటవాలు తత్వాలు బిగ్రబిగిసి బలిసిన యీ హేమాహేమీలకు సుకుమార సువర్ణ సింహాసనాలు తయారుచేసిన మహాత్యాగాలు శౌర్యాలు నీవుకూడా మఱచి పోలేదుకదా!

రసభవానీ! కులపర్వతాలు గిరగిరా తిరిగినప్పటికీ, సప్త సముద్రాలింకి నిర్జలప్రదేశాలై పెద్ద యెడారులై యెండి మండి పగిలి పోతున్నప్పటికీ యీ ప్రపంచాధీశులైన నాయకులు పాలకులు ఉదయం శాసించిన శాసనం సాయంత్రానికి నాశనం కావాల్సిందే అజీర్తి రోగపైశాచికి పల్లెపట్టణాలమీద పడకుండా రేషన్ బాంబు ప్రయోగించి మహోపకారం చేసిన యీ నాయకవరేణ్యుల్ని మఱువలేరు దుష్ట దైత్యులు జన్మించిన పాపిష్టి విషయఘడియలే యీ మహా నాయకులు యీ పెద్దతలలు సింహాసనాసీనులైనప్పుడు మళ్ళీ కనిపిస్తున్నై.

రస జగజ్జననీసంతానములారా !

పాతర్లు జాతర్లు — బ్రహాండంమట్టుకొన్నై
తల్లడిల్లి దద్దరిల్లి — వల్లకాళ్ళు మండుతున్నై
నదీనదాలు మహావనాలు — అధోగతులతో వృథాలయిపోతున్నై
ఆపండి ఆపండి — ఆపండి జాతర్లు
దిక్కులన్నీ పిక్కటిల్లి — ముక్కచెక్కలవుతున్నై
ఫెళఫెళా ఫెళఫెళా — ఫెళఫెళా విఱిగిపడె
నక్షత్రగోళాలు — నలభై ఖగోళాలు
లేవండి లేవండి — లేవండి చావక
పాతర్లు జాతర్లు — బ్రహ్మాండం ముట్టుకొన్నై
బలాబలాలు — కళేబరాలు
బలేగతేలైనై — జిలేబిచుట్టలై
చూడండి చూడండి — చూడండి చుట్టూసముద్రం
గిరగిరా గిరగిరా — గిరగిరా తిరిగెరా
సుడిగుండం — యమదండం
గుడిపిండం — బ్రహ్మాండం
హరహరా — హరహరా
పాతర్లు జాతర్లు — బ్రహ్మాండం ముట్టుకొన్నై

ఇంతమహాఘోర ప్రళయతాండవాలు ఈప్రపంచప్రజాప్రభుత్వ మహోదయమంగళారావాలుకాబోలు. ఈప్రభుత్వ నియంతలు.

కులంనిషా — మతంనిషా
అహర్నిశా — ఎక్కించి
ఎక్కించి — ఎక్కించి

ప్రజలకు — అధికారులైనారు
బధిరాంధులైనారు — జోగులార
ప్రేగులార - ఎండిపోయిన - ఎముకలార.

రసలహరీలలామ ! ఏఆఫీసుల్లోచూచినా ఏదొడ్డింలోచూచినా బెత్తెడుజాగా కూర్చునిజావత్రాగటానికి లేకుండా చెట్లునాటారు. పళ్ళికలెత్తుకొని తట్టలెత్తుకొని పాట్లుపడుతున్నాగా ఇనా వంట చెఱకు వ్యాపారంకూడాచేసి ప్రభుత్వాధనాగారం భర్తిచేయటానికి నా య కు ల ం తా గొడ్డస్వీకరించి మొన్నమొన్నొనాటుకొచ్చిన మొక్కల్ని పడగొట్టటానిగ్గానుల్లు సుముహూర్తాలు పెట్టెస్తున్నారు.

అన్నపానాలకు ప్రాజెక్టులు ప్రారంభించటానిగ్గామల్లు మహా నదీప్రవాహాల నోళ్లొత్తబోతున్నారు. అమాయక ప్రజానీకంలో అఖండ విద్యాసాగరుల్ని తయారుచేసి పెట్టటానిగ్గాను పల్లెటూరు బడిపంతుళ్ళచేత చెత్తా చెదారాలూడ్పించి రాసులు రాసులు పోయి స్తున్నారు.

రస కళాకుసుమ కోమలగాత్రి ! ఈ నాయకుల హయాంలోనే హరిజన సేవ హరిహర సేవైంది. వీళ్ళ పెత్తనం పెట్టిపోతున్న రోజల్లోనే వీళ్ళధర్మమా అంటూ ఊరూరా క్షయరోగ ఆస్పత్రులు విరివిగా నెలకొల్పుకొని వస్తున్నారు. వీళ్ళ యేలుబడిలో ప్రజలెంత ఆయురారోగ్య భాగ్యవంతులై వర్ధిల్లుతున్నారో యింకా వేరేచెప్పఖ్ఖర్లేదు విదేశీ వస్తువస్త్రాలకంటే స్వదేశీ వస్తువస్త్రాలెంతో గిరాకీ చేసి పరిశ్రమలన్నింటిని మళ్ళీ యేశ్రమ లేకుండా ప్రోత్సహిస్తున్నారు

మద్యపాన నిషేధచట్టంతో కట్టుదిట్టంగా భట్టీలింటింటా జోరు చేసుకోనిస్తున్నారు. రవి అస్తమించని బ్రిటీషు సామ్రాజ్య విస్తరణ

కంటే బ్లాక్‌మార్కెట్టు విస్తరణం లంచగొండి విస్తరణం ఎక్కువ చూపిస్తున్నారు అధికార్లంటే నిర్భయం అవినయం అతిసులువుగా నేర్పి ప్రభుత్వాన్ని పెళుసు చేసి పారేస్తున్నారు.

ప్రళయలోక భైరవీ! అవ్యాజ కరుణా కటాక్షంతో కారాగృహాలన్నీ ఖాళీచేసిపారేస్తున్నారు. నిమిషం తీరికలేని నిరంతర నిర్నిద్రావస్థతో అనిమిషత్వంతో భువన పర్యటనంచేసి వస్తున్నారు. ప్రపంచ ప్రళయాలుచూచి విశ్వవిద్యాలయాల్ని తిరుపతి వేంకటేశ్వర స్వామికి మీదుకడుతున్నారు. ఎప్పుడేవేవి తారుమారయ్యే పరిస్థితి విరచుకొని పడుతుందో అని తిరిగి సరిహద్దులన్నీ బందోబస్తు చెయ్యటానికి బౌండరీరోడ్లు నగిషీలు చెక్కి తయారుచేస్తున్నారు.

కొన్నాళ్ళికి ఆయుధ విసర్జన శాసనం బిగించి సైనికులందరి చేతికి నాశికా కేశోద్ఘాటనచేసే తంటసాల్ని సమర్పించే జ్ఞానమార్గం త్రొక్కపోతున్నారు. రామాయణంలో రాముడొక్కడితోనే కథావస్తువు తయారుకాలేదు. రావణాసురుడితోగూడ కథరక్తికట్టింది కనుక, రామరాజ్యంతోనే మహాత్ముడికథ రక్తికట్టదని, రావణరాజ్యం రామరాజ్యంకలిపి చూపిస్తున్నారు. ఆర్థిక మంత్రులు అవస్త్రమంత్రులు విద్యామంత్రులు ఫిర్యాదుమంత్రులు సమావేశాలు చేసి సమాలోచనలెన్ని జరిపినా దేశానికి చేయాల్సిన చికిత్సలు శతసహస్రాధికంగా వచ్చి మీదపడుతున్నై.

విచక్షణాస్వరూపిణీ! విశ్వవిజ్ఞాన దాక్షాయణీ! భావిభాగ్యోదయ బాలసూర్యరాజులైన విద్యార్థుల్ని రాజకీయాల్లోకి రాకూడదని రాజకీయ సమస్యలెత్తుకొని నాటకాలాడగూడదని చండశాసనాలతో ముళ్ళకంచె లేస్తున్నారు. తమకవసరమైన ఉద్యమాల్లోకి విద్యా

ర్థుల్నే బాలశూర వీరాభిమన్యుల్ని చేసి దుమికించి దూకులు పెట్టించారు.

రథసారథి - రథసారథి - రథసారథి
విద్యార్థి - స్థిరశౌర్యంతో - శరవేగంతో
చెకచెకచెకచెక - పుడమిరథాన్ని - నడిపిస్తాడు ॥రథ॥
ఉద్యమాలు - మహోదయాలు - హృదయంలోంచి
ఉరికిస్తాడు - వడివడిగా - వరవడిగా
ముందడుగు - అందంగా - వేస్తాడు-కవ్విస్తాడు ॥రథ॥
నాళాలికి - గోళాలికి - గంగాళాలకి
బంగాళాలకి - గందరగోళాలకి - క్రిందిపాతాళాలకి
ఉడుకురక్తం - ఎక్కిస్తాడు - కడలిగొంతు-నొక్కేస్తాడు ॥రథ॥
అక్షరకుక్షికి - యక్షులపక్షికి - ప్రాణంపోసి
గానంచేసి - ఉపాధ్యాయుడై - యుగాధ్యక్షుడై
కళాశాలలో - ప్రజాశక్తిలో - ఉరుములు
మెరుపులు - ఉరుములు - మెరుపులు - పరుగులు
పెట్టిస్తాడు - బ్రహ్మాండ భాండం
పగిలిస్తాడు - భగవంతుని - గుండెలు - కరిగిస్తాడు ॥రథ॥
అధికారికి - రుధిరోద్గారికి - సభికులలో
ప్రభవలలో - చిట్టచివరలో - గట్టిపవరులో
కుర్చీలన్నీ - పర్చేస్తాడు ॥రథ॥
పవిత్రధాత్రికి - ప్రఫుల్లనేత్రం - ప్రచండధాటికి
ప్రపంచగాత్రం - ఫిరంగిగుండ్లకు - సివంగిగండ్లు
మనోహరంగా - మనోబలంగా - ఎగబడి

తెగబడి - త్వరబడి - చొరబడి - తెస్తున్నాడు
వస్తున్నాడు - రథసారథి విద్యార్థి ॥రథ॥

రసభారతీ! అంతఅనంతప్రజ్ఞావంతులైన విద్యార్థుల్ని అవసరాల పట్ల ఈ ప్రపంచనాయకాగ్రేసరులు ఎంతో అప్యాయమానంగా వాడుకొని కృతార్థులవుతున్నారు. చరితార్థులవుతున్నారు. అవసరం లేనప్పుడేమో, ఈ విద్యార్థి ప్రహ్లాదుల్ని హిరణ్యకశ్యపులు చండామార్కులకొప్పగించి, చండాలమైన మార్కులతో రిమార్కులతో నానాబాధలపాలు చేస్తున్నారు. ఇటువంటివన్నీ యెప్పటి కప్పుడు విచారించుకొని, సరిదిద్దించుకొనటానికి, విశ్వవిజ్ఞాన భాగ్యాలు దినదినాభివృద్ధిగా విరాజిల్లుటకు గాను, విద్యార్థి ఫెడరేషన్ వారు గూడా పట్టుపట్టి తమతరఫున ప్రతిరాష్ట్ర అసెంబ్లీలలో శాసనసభ్యులుగా మంత్రిపుంగవులుగా విద్యార్థుల్ని నిలపెట్టుకొని తీరాలి.

రసప్రసూన కోమలీ! మొన్నమొన్న రాష్ట్రావతరణ కోసం ప్రభలుకట్టి సభలుజరిపి ఉపవాసములుచేసి ఉద్రేకాలూపి పంచభూతాల్ని పంచేంద్రియాల్ని నిర్బంధించి విశ్వమహాజన సముద్రంలోంచి విప్లవబడాగ్ని విద్యార్థికోటితో చిట్లించి పెట్లించి చివరికి దౌవిజాన్నిగూడా సిద్ధం చేసుకున్నారు.

విశ్వమాత ముద్దుబిడ్డలారా!
పై మెఱమెచ్చుమాటలకు వాములువాములు మేసి నాయక
స్వాములు రాజకీయ బలపౌరషముల్ దుమికించి రాష్ట్రసం
గ్రామ సముజ్వలాగ్ని శరకాండముపై నవలీల పొట్టి శ్రీ
రాములు ప్రాణముల్ పఱచి రాజసముల్ కొలఁబోసినారయా!

నగా నాణానికి కావల్సిన బంగారాన్ని కుంపటిలో వేసి గొట్టాలతో వూది కరగించి దిమ్మపైకి తెచ్చి సాగగొట్టి యెవరికి కావల్సిన నగా నాణెం వారు తయారుచేసుకొన్నట్లుగా బంగారంవంటి త్యాగధనుడైన ప్రతిఫలవాంఛారహితుడైన పొట్టి శ్రీరాములు జీవితభాగ్యానికి రాష్ట్రోద్యమ ప్రళయవహ్ని ముట్టించి పవిత్రసువర్ణ దేహం కరగించి యీనాటి ప్రజారాజ్యధౌరేయులైన నాయకులంతా పసిడికోటలు సువర్ణ సింహాసనాలుతయారు చేసుకొని పొట్టి శ్రీరాములు ధర్మమా అంటూ ఆంధ్రరాష్ట్రలక్ష్మీవల్లభులై పాలిస్తున్నారు గాని యుగాలు జగాలుపడ్డ యీబాకీ యేనాటికీ తీర్చుకోలేని అమరజీవి పొట్టి శ్రీరాములుగారి అఖండ ప్రాణత్యాగానికి వారి పవిత్రాత్మ శాంతికి భగవత్ప్రీతికి అందటికి ప్రకాశవుండింకూడా "శ్రీ రామ రాష్ట్ర" వల్లభులై ప్రకాశించలేక పోతున్నారు బెజవాడ విజయవాడగా మార్చినట్లు ఈ ప్రజానాయకులు సమస్త దురితదోషపరిహారణార్థమైనా ఆంధ్రరాష్ట్రాన్ని శ్రీరామరాష్ట్రం చేసుకొన్నట్లైతే రామరాజ్యాన్ని సంస్థాపింపదలచుకొన్న గాంధీ మహాత్ముని విశాల పవిత్రాత్మకూడా శాంతిస్తుంది.

ఇంత స్వార్థం కరడుకట్టి గడ్డకట్టి మనుషులు విషపుదినుసులై డిప్లమసీ తంత్రజ్ఞులుగా తయారవుతున్న రోజుల్లో అంత పరమార్థమే.
రైల్లో జాగా ఇస్తే — జైల్లో స్వేచ్ఛావిహారసౌఖ్యం తెస్తే
అల్లాస్వరాజ్యమొస్తే — ఖిల్లాలన్నీ వరాలక్షేత్రాలేగా !

శాంతరసస్వరూపా ! నీపవిత్రశాంతి సత్యాగ్రహ యాగంతో ప్రపంచాన్నంత పండువెన్నెలచేయటానికి బోసినోటిముత్యాల తొలకరి కులికించావయ్యా?

శక్రాదుల్ తెలతెల్లబోయెడి యహింసాజ్యోతి వెల్గించి, భూ
చక్రం బీ వొకరాట్నచక్రముగ నిష్టంద్రిప్పి యీ సృష్టి ని
ర్వక్రప్రేమ హిమాలయాగ్రమున లేపం దర్లినావయ్యా! రా
జక్రీడాధరణీత్రివిక్రమభుజస్కంధమ్ముతో బాపూజీ!

రసమందాకినీలలామ ! ఈ మహాత్ముండు అహింసావజ్రకవచ ధారుండై పశుబలహింస్యాత్ముల్ని యెదిరించి జయించి సంపాదించి యిచ్చిన స్వతంత్రవీరభారతక్షేత్రం దురాశాపీడితులై పరస్పర ద్వేష రోషావేశ నిరంకుశపిశాచనిశాచరులై కుల మత జాతి పార్టీ పక్ష కక్షలతో యెవరికివారు స్వాధీనంచేసుకొనటానికి విడివిడిగా చీలి ఒండొకళ్లు ప్రేలిప్రేలి భూమ్యాకాశాలు ధూమస్తోమ ధూళిధూసరిత భయంకర యుద్ధక్షేత్రాలు చేస్తున్నారు.

మహామేఘమండలాలువర్షించిన కృపారస వర్షధారలతో ప్రపంచభవనం చూరులు కడవపోతపోసి, యీనాంటి యీవిపరీత దుస్థితిగ్గామల్లు చింతించి చిటపొటి చినుకులు రాలుస్తున్నై.

ఇంట్లో ఎలుకలబాధ ఎక్కువైందని పొలం చొడేసి కలు పెక్కువైందని వృధాగా వొదలేసేవాళ్ళున్నారా? లేనప్పుడు ఈనాడు ఈ వీరభారతదేశాన్ని ఎంతో తపస్సుధారపోసి సంపాదించిన వీర సాహసాలు మహాత్యాగాలు మరచిపోయిన హేమాహేమీల్ని చూచి ఏమనుకోవాలి?

ఒక యింట్లో ఎన్నోగదులున్నట్లు ఒకస్కూల్లో ఎన్నో క్లాసులున్నట్లు ఒక దేశంలో గూడా అనేక పార్టీలుండవచ్చు. అయితే గదులన్నీ యింటికే అండగావున్నట్లు క్లాసులన్నీ స్కూలుకే పుష్టిగా

వున్నట్లు వివిధవర్గాలు పార్టీలు దేశాన్నే అంటిపెట్టుకొని అందగా వుండాలి.

విశాలభూమండలంమీద ఎన్నిపల్లెపట్టణాలనైనా కట్టుకోవచ్చు మార్చుకోవచ్చు, కానీ భూమివదలి దానికంటె అతివైశాల్యమైన ఆకాశంమీద పల్లెపట్టణాలు కట్టటానికి ప్రయత్నించరాదు.

విశ్వమహాజన ధనుర్బలా!
నీచముగ నిందించకన్నా - అన్నదమ్ముల మాదుమన్నా
కూలిరైతుల కూడదీసి - ధాత్రియే తలక్రిందుచేసి
దివిని భువిపై - దించినాడోయ్
మరువలేని మార్క్సు గురువోయ్ ॥నీచ॥
దేవునికి దేశమ్ముజూపి బోసినోటితో పూజచేసి
జాతిగుండెను కరగినాడోయ్
ఖ్యాతిగా మనగాంధితాతోయ్ ॥నీచ॥
రోసగాడయి చురుకుగాను దేశదేశము తిరిగివచ్చి
తరుముకొని భవితవ్యమునకు అండ జవహారుండుండెనోయ్ ॥నీచ॥
పిడుగుమాదిరి అడుగువేసి పుడమి గడగడలాడ జేసి
దొరలగుండెకు దూసుకొనెనోయ్
బోసువీరుడు పూజితుండోయ్ ॥నీచ॥

ఋష్యాదుల్ని పూజిస్తున్నతత్వాలు రష్యావాదుల్ని పూజిస్తున్న తత్వాలు ప్రజాప్రభుత్వాల్లో జీర్ణంకావాలి.

ఋష్యాదులహృదయం రష్యాదేశాభ్యుదయం
పశ్చిమదిక్కుల్లోంచి తూర్పుదిక్కుల్లోంచి
దేశములన్నిటికీ దూసుకువచ్చిందోయ్
ఋష్యాదులహృదయం రష్యాదేశాభ్యుదయం.

రసవాక్యచమత్కారిణీ! లలితకవితాగానమురళీధరుఁడైన పరాత్పరుడు గోపాలకృష్ణ కిశోర చక్రవర్తియై ఇంత ఱాళ్ళవానలో తలలు చిల్లులుపడుతున్నవాళ్ళదగ్గఱకొచ్చి గోలపడి జాలిపడి గోవర్ధనగిరియెత్తి క్రూరరాక్షసులచేతిలో నలగినలిగి బలియైపోతున్నట్టి ప్రకృతి రమణీ లలామమైన రసకిశోరిని కాపాడి కట్టుకొంటానికి యేయేమహామహుడు యేయేటికెట్టుతీసుకొని యీపట్టాభిషేకానికి వచ్చాడో ఒక్కొక్కర్ని బాగాతనిఖీచేసిచేసి ధరుడుక్లాసుటికెట్లే రాశి పడ్డదానికి ఆశ్చర్యచకితుడై నిమీలితనేత్రుడై "పట్టాభిషేకం" ఎవరికో ఎవరికో అని విజ్ఞానభువనం పండిస్తున్న ఋషులనూ విశ్వంభరాస్థలిపండిస్తున్న ఋతువులనూ చూచి తూచి తెలుసుకొంటున్నాడు. త్రిజగన్మనోహరుడై రసకిశోరి నయనవీధిలో కలుసుకొంటున్నాడు.

ఇహాపూర్వంనుంచి బేళ్ళకు బేళ్ళుగిగుతున్న ప్రబంధ రచనా వైదుష్యాలు వాటివాటి గంభీరభావభాగ్యక్రమవిన్రమ చరణకిరణ మనోహరభాష్యాలు సాహిత్య సంక్రాంతి విక్రాంతి కళాదిగ్భ్రాంతి గొల్పుతున్నై.

అతిరమణీయమైన రసప్రకృతి గమనించినట్టి చిన్ని ప్రసన్న కావ్యసృష్టితో సుకుమారసౌందర్యకళాదృష్టితో సంఘు విజ్ఞానమేధా పుష్టి వస్తుంది. అటువంటి కావ్యాలు ఈవినోదవివాద విభేద విశాల రంగంలో కులుతున్నవెన్నో ఫ్రేళ్ళకెక్కించి చెప్పే నిర్మొహమాట

మైన విమర్శనాఖండలుడు రావాలి. శబ్దఛందస్సు పగులకొట్టించే కావ్యాలుకాకుండా భావమేధస్సు పగులకొట్టించే కావ్యాలేవో చూడాలి. ఇల్లువాకిళ్ళు వాహనాలు నికేతనాలు వర్ణించటానికి, శబ్ద జలధి కవిపండిత దేవదానవులు మథనచేసి కథాకథనలావణ్యంకోసం, మనోహరశబ్దచమత్కారవిన్యాసంకోసం, బహుపాట్లుపడ్డట్లు వళ్ళు బిగించి ప్రాణాలు బిగపట్టి వ్రాసిపడేసినగ్రంథాలు చెబుతున్నై. శబ్ద నాడిపట్టిచూస్తున్న పండితుడికి శబ్దసందర్భాలు బాగాతెలుస్తున్నై. సమన్వయజ్ఞానబృందావనభాగ్యం ప్రాప్తించటానికి విజ్ఞాననాడి పట్టు కోవాలి. దానికి తరిఫీదైన విద్వజ్జన విజ్ఞానదుందుభి పుట్టలేదు. అందు చేతనే మేధస్సు ఖర్చుపెట్టి తెలుసుకొనే ధ్వనిమనోహరం రస చమత్కారంగలకావ్యాలు సుతారంగా సుకుమారంగా పుట్టటంలేదు. శబ్దాడంబరం, కథాకాలక్షేపజ్వరం గలపుస్తకాలు పురాణాలు విరి విగా విఱగకాచినై. వీటి పుష్టితో సాముగరిడీలుచేస్తున్న సహస్రఫణి ఫణాగ్రవేదాంతశాస్త్ర పురాణ హరికథాగానకళాగంధర్వసార్వ భౌములకు ఈ "పట్టాభిషేకం" చెప్పుకోలేనంత విపరీత బాధ పుట్టిస్తుంది. అణువులో అనంతమహాశక్తి యిమిడినట్లు బహుసున్నిత మైన యీ చిన్నికావ్యంలోగూడా అనంతదిగంతకవితానందనందనో ద్యాన మధురవసంతశకుంతమనోహరాలు సరోవరాలున్నై. చిరంజీ విపై రసవిహారి! హాయిగా ఇందులోషికారుచేయవోయి.

సమస్తచరాచరజీవకోటిలో ఆత్మప్రవేశించి ప్రకాశించి తనకు కావల్సిన నిర్మలం తన సృష్టిస్థితిలయకారణాలవల్ల, తన మధురాతి మధురసౌందర్య శౌర్య సౌఖ్యపరిణామసంఘట్టనలవల్ల దేనిలో కని పించక ద్వైత విశిష్టాద్వైత కర్తవ్యాలతో అద్వైతమై అద్వితీయమైన ప్రేమవీరగళంతో "పట్టాభిషేకం" ప్రకటించి ప్రబలించి ప్రదర్శించింది, దానికేనా ఈత్రొక్కులాట? కీచులాట?

నడుంబిగించి పడండిరైల్లో - కేకలుపెడుతూ
దూకులుపెడుతూ - రైలొచ్చింది
మేలొచ్చింది - నడుంబిగించి పడండిరైల్లో
ఐక్యం లౌక్యం - సౌఖ్యంయిస్తె
వాదం భేదం - ఖేదం తెస్తె
నడుంబిగించి పడండిరైల్లో - పిల్లాజెల్లా జాగ్రత్త
మూటాముల్లే జాగ్రత్త - మంచీచెడ్డా లేదా?
ఏంచూచుకొనిపోదా? - నడుంబిగించి పడండిరైల్లో.

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

1

తోడిమలు

ఋతువులన్నింటిని అలంకారాలుచేసుకొని కులుకుతున్న నీ చక్కదనాలు కవనభువనాలైన శతసహస్రకోటిజీవరాసులకు అపేక్షణీయమై ఆకర్షణీయమై ఆలవాలమైన అమృతప్రకృతీ! వివిధవిధివిధాన విఖ్యాతవిజ్ఞానవేత్తల్ని విలాసాలతో దిలాసాలలో బులిపిస్తున్న నీవు రసకిశోరివి. అవసరాలకోసం ఒకరికొకరు భట్రాజుస్తోత్రాలు చేసుకోకుండా అంతానికేభట్రాజులయ్యేట్లు అందరిజిహ్వాగ్రములందు నీవు మరాళనాట్యంజేసి రసగంగాధరుణ్ణి మురిపించినమాదిరి కులికించు.

రసకిశోరి

శ్రీజగదేకసూత్ర! సరసీరుహపత్ర
విశాలనేత్ర! అ
వ్యాజ కృపాకటాక్ష ఘనభావ
విహార మనోజ్ఞపాత్ర! భ
ట్రాజులు కాగనీకు మృదురాగ
సుధారస బ్రహ్మలెల్ల! సా
మాజిక జిహ్వాలందు రసమౌని
మరాళమ! నాట్యమాడుమా.

2

తొడిమలు

దూరంనుంచి చూస్తున్న మనోహరభావదృష్టి కేమో యీ అనంత ప్రకృతి అప్సరసలాగా రసకిశోరియై, రసికులై మొగబడ్డవాళ్ళ కేమో బ్రహ్మరాక్షసిలాగా మహాంధకారమై కనిపిస్తున్నది. ఈ మహాప్రళయగాడాంధకారానికి పూచినపువ్వుమాదిరి అభ్యుదయ విశ్వకళ్యాణకళాప్రభాతలక్ష్మి ప్రసన్నురాలవు టెప్పుడో ?

చీకటిపువ్వు

అణచి పెట్టిన నణగారని యలజడి
వివిధతరంగవార్ధి విలయాలు
చిక్కచీకటిముద్ద గ్రక్కిన గడబిడ
గండశిలలగుండె గాబరాలు
పెరిగి ముదిరి భయంకరమైనయెద రొద
క్రూరఘోరారణ్య రోదనాలు
జడిపించి వణకించు జడివాన దడదడ
నిర్ఘోష జీమూత నిస్వనాలు

ఈ యెద ఝంఝానిలోద్ధూతపటలిపగిలి
కర్మసాక్షి మెల్లగజారి కన్నుమూసె
అభ్యుదయమార్గ నవయౌవనాంగికొఱకు
క్రేలుచున్నదో తొలికోడి మేలుకొలుపు.

3

తొడిమలు

అవస్థలణగారని బ్రతుకులకే కమ్మని కైతపూచినట్లు, అగ్నిదుమారాలు లేపే వెచ్చవెచ్చని కినుకల్లోంచి తొణికిసలాడు వసంత ఋతువు కోకిలస్వరమై మధురసృష్టి పల్లవింపచేస్తున్నది. మండుటెండకు మలయ మారుతం పూయిస్తున్నది.

కోకిలస్వరం

అలుకల్ ప్రేల్చెడి దోరటెండవయి
        బ్రహ్మాండంబు వేగించి గా
డ్పులు తూర్పారనుబట్టి నిర్ఝరుల
        కమ్మో డొక్కలెండించి, చిం
దులు త్రొక్కించెదవేల నీచిగురువిందుల్
        కుల్కు క్రొందళ్కుతో
కలవెన్నో సుఖదుఃఖముల్
        మధుతరంగస్వామి! నీగొంతులో.

4

తొడిమలు

ముదిరిపోయిన స్వార్థబుద్ధి పెంకుకట్టినవాడు ప్రతిసంసార సముద్రం లుబ్ధుడై పొట్టపెట్టుకొని రాండోలుపొట్ట దిగజారి నోటమాట రాక కళ్ళుకనిపించక చెవులు వినిపించక దిగజారిన బిర్రుబొర్రతో లేవలేక ఆవసోపాలతో అఘాయిత్యాలతో తూలుతూ సోలుతూ నానా వీధుల్లోంచి తిట్ల దుమ్ముదుమారాలు నెత్తిమీదపోసుకొని అగ్నికిరీటధారుడై గ్రీష్మఋతునామాంకితుడై ప్రళయకాలవాయుదేవుణ్ణి హడలుగొట్టి యెఖ్ఖడా ఆకును కదలనీయటంలేదు.

అగ్నికిరీటం

స్తంభించెం ప్రళయప్రభంజనునితో
సైతమ్ము; లంబోదరుం
డంభోధుల్ తెగపొట్టఁబట్టి
విపరీతాయాసముల్ ద్రోపుతో
సంభావించక యే దుమారములు
విశ్వంబందు లేపించెనో
శుంభత్సౌధములెల్ల మాసి ధనరాసుల్
తీసి తీవ్రమ్ముతో.

5

తొడిమలు

కూపస్థమండూకాలైన సనాతనతత్వాలు వినూత్నవిప్లవవర్షాల్ని చూసి విశ్వవిప్లవయుగభాగ్యవిశేషసంతోషాల్ని చూచి సహించలేక ఓర్వలేక ప్రేలిప్రేలి పెద్దగోలపెట్టేట్టు ఈవిశ్వవిజ్ఞాన మేఘా లుఱుములతో మెఱుపులతో ప్రళయాంధకారంలో పాతుకొనిపోయిన ప్రవాహాల్ని పర్వతాల్ని కుదించి తొలకరితల్లియైన వర్షఋతువును చూపిస్తున్నై.

తొలకరితల్లి

పిధులుఁబ్రాల్ల భేకములుప్రేలెడి విప్లవ విశ్వశౌర్య ధా
రాఘరపంక్తి గర్జనలు రకౘసిరాజ్యము చిట్లగొట్టి బల్
క్రోధము దూసిపోసి పిడుగుల్ చెడుగుల్ ప్రళయాగ్నిధూమకే
ళీ ధవళాయతాక్షి పగిలించి కుదించె మహాఝరుల్ గిరుల్.

6

తొడిమలు

చల్ల చల్లని దయారస నీలమేఘస్వాములైన విశ్వకళ్యాణ మూర్తులు సమస్త సంఘాల్లో రంగాల్లో పాల్కడలి కెరటాలవంటి పండువెన్నెలకాయించి చక్కచక్కని శరదృతువును వెల్తురుపిల్ల జేసి చిందులు త్రొక్కిస్తున్నారు.

వెన్నెలపిల్ల

ఆపద్బాంధవులైన చల్లని ఘనశ్యాముల్ ప్రభాత ప్రభు
త్వోపన్యాసకులై సుధారస తరంగోత్సాహ భాగ్యోదయ
శ్రీపుణ్యంబులు క్షీరసాగరములుద్వ్రిందించెఁగాఁబోలు; నా
నాపాడైన ప్రదేశముల్ సహితమానందోత్సవాలేలెరా.

7

తొడిమలు

విప్లవకాలమేఘపంక్తి ప్రళయనాట్యాలతో భువనం దద్దరిల్లి దిక్కులు పిక్కటిల్లి సుకుమార నిరంకుశ సుఖభోగలాలసులైన రాజ ప్రముఖుల్లో తీవ్రక్రోధాగ్నిజ్వాలలు చప్పగా చల్లారిపోయి గడగడలాడుతున్న భయం, దురాక్రమణదారులై దురాశాపీడితులై బలిసిపోయిన వాళ్ళు పిల్లగొబ్బెమ్మమొహాలుపడి వణకుతున్నభయం బలగర్వంతో బడాయిజోరులై యెగిరిపడి తునాతునకలై కోడిపుంజుయీకలై దూది పింజాలవంటుమబ్బులై తేలిపోయి గోలపెడుతున్న గొప్పవాళ్ళభయం, పట్టుపగ్గాల్లేకుండా మహాధనగర్వంతో పరుగులువెట్టి గుండాలువేసిన వాళ్ళ గుండెలు పగిలిపోయి గ్రుడ్లనీరుగ్రుక్కుకొని గోలపెడుతున్న భయం యేకమై చలికాలమైన కారణంతో హేమంతఋతువు హేమాహేమీలైనవాళ్ళందరి కాళ్ళు ముడుచుకొనేటట్టు చేసి సంగీతరాణి నాట్యం చూపిస్తున్నది.

సంగీతరాణి

మండి గుండెజ్వాల పండునిప్పులకొండ
　　　చల్లారి నుసియయి జారెనేమొ
కొండంత మనవర్తి తిండిమఱిగి మోము
　　　పిల్లగొబ్బెమ్మయై వెలిగెనేమొ
పుంజు ముదిరి మాడు బొచ్చదరి బెదరి
　　　వెయ్యిమబ్బుతునకలయ్యెనేమొ
పరుగులతో పెద్దనురుగులు చెడగ్రక్కి
　　　గుండాలు, గ్రుడ్లనీర్గ్రుక్కెనేమొ
పసిడిరాసులయిన మేలిపంటచేలు
దక్కునో దక్కవోయని దిక్కులెల్ల
మంచుముప్పటితో లేచి మంచెలెక్కి
గడగడవణకి కాళ్సేయి ముడుచుకొనియె.

8

తొడిమలు

లోకకంటకులైన రాక్షసులు బొమ్మలు విఱచుకొని మహాఘోరఘాతుకచర్యలు విపరీతములుచేయటంమూలాన సమస్తైశ్వర్య పత్రపుష్పఫలరసాలు భువనైకరక్షకునికి చెట్లుచేమలు ధారబోసి ప్రశాంతనితాంత తపోధ్యానపరవశత్వంతో శిశిరఋతువును చూపిస్తున్న ఎండుకొమ్మమీద సత్యమూ ధర్మమూ అనే రెండుపిట్టలు తమకింకా ఈలోకంలో పరమేశ్వరుడే దిక్కని బహుజాలిగా చెప్పుకొంటున్నై.

హరేరామ హరేరామ

తొడిమలు తున్గి రాలెడిగతుల్ విపరీతములౌటజేసి అ
ట్టుడికెడి దెబ్బతోడ తరువుల్ బహుమోడయి బోసిపోయి వ
చ్చెడి భువనైకమోహనునిచే చిగిరించెడి యెండుకొమ్మపై
జడిసిన రెండుపిట్ట లతిజాలిగ వాకొనుచుండె గాంచుడీ.

9

తొడిమలు

జగచ్ఛాసన పాలకత్వాలకోసం బ్రహ్మ విష్ణు మహేశ్వరులు ముగ్గురు (అంటే సత్వరజస్తమోగుణాలు మూడు) మహాసరస్వతి, మహాలక్ష్మి, మహామహేశ్వరీమణుల్ని ఒక్కొక్కరు యిల్లాండ్రుగా తీసుకొని ఆరుఋతువులతో వ్యవహరించి కాలచక్రరథారూఢులై పాలిస్తున్నారు.

ఇక్కడ రసకిశోరి కిసలయపాణియై వసంతఋతువుగా కులికి గంభీగమూర్తియైన సప్తాబ్ధిబడబాగ్ని చతుర్వేదరాజీవముఖుణ్ణి బ్రహ్మగా గ్రీష్మఋతువుతో తేల్చి ప్రేమించి పాలిస్తున్నది.

నీలమేఘాలమధ్య నిలకడలేకుండా కులుకుతున్న మెఱుపుతీగెవంటి చపలమైన మహాలక్ష్మి వర్షఋతువుగా మెరసి సహకార సౌందర్యకవితాగానబృందావనంలో భువనమోహనుడైన నారాయణున్ని ప్రేమించి లక్ష్మినారాయణున్ని చేస్తున్నది.

దురాశాదురాగ్రహ దురాక్రమణ దుర్నీతి దుర్వ్యసనరోగ సంగ్రామవిహారాలతో మహామహేశ్వరి మహాకాళియై తేజరిల్లి శ్మశానరాజ్యపట్టాభిషిక్తుడై త్యాగరాజైన శివుణ్ణి విశ్వకళ్యాణంకొఱకు ప్రేమించి భువనం పాలిస్తున్నది.

ఈవిధంగా త్రిమూర్తి దాంపత్యాలు త్రిజగన్మనోహరములై కులుకుతున్నై.

త్రిమూర్తి దాంపత్యాలు

శుద్ధాంత శుభ్రాంశు సుస్నిగ్ధ శృంగార
కిసలయ మృదుపాణి రసకిశోరి
సప్తాబ్ధి బడబాగ్ని తప్తావనీక్రాంతి
భీష్మప్రతాప గంభీరమూర్తి
నీలనీరదరమ్య నిర్మలామృతహర్మ్య
సౌఖ్యసౌదామిని జలజనయన
నవమనోహరగాన భువనబృందావన
రత్నమాణిక్య కిరణధనుండు
శతసహస్రరోగభయ సంసారవనిత
హేయగుణజీవిత కిరాతహితుడు కనుడు
యుగయుగప్రఫుల్ల చిరాయురోన్నతులయి
కాలచక్రశకటమెక్కి యేలిరవని.

10

కథాతలంత్రాలు

కర్ణానందము సేతు సర్వజగదేకచ్ఛత్ర ! శ్రీమన్ మహా
స్వర్ణోత్సాహ కథాసుధార్ణవ కళాసౌందర్య సామ్రాజ్య సం
కీర్ణాశాలత లెన్ని యోకులికి లక్ష్మీరత్న మాణిక్యముల్
వర్ణప్రీతి సుమించి ఘోరభయజిహ్వాల్ విప్లసందర్భముల్.

11

ఈధాత్రి కీర్తి పూయించి శరద్రాత్రి
పచ్చి నెత్తురుబొట్లు వెచ్చబెట్టి
ఆ రుధిరజ్వాల వీరపాయసమేలి
దుబ్బుకట్టి పొలాలు జబ్బదట్టి
ఈ యభూత ప్రతిజ్ఞ వేయిపడగలెత్తి
నటనలన్నియు జిత్రపటమునింపి
అంత పద్మవ్యూహమైన ప్రపంచమ్ము
నాల్గుగోడలమధ్య వెల్గజేసి
ఇక జగచ్చక్రవర్తి వాహినిపయిబడి
శాకినీ ఢాకినీ మృదుస్వర విభావ
రీ ప్రఫుల్ల సుహాసినీ ప్రియుడొకండు
నా నయన వీధికరుదెంచె కానుకలకు.

12

ఇతణ్ణిగురించి యిరుగుపొరుగు అమ్మలక్కలు

ఇతఁడటే గ్రామమందింపైన సొంపైన
యిలుకట్టిన ప్రముఖుడెత్తులెత్తి
ఇతఁడటే పెళ్ళింట చతురబ్ధి చతురోక్తి
సిరినింపిన ఘనుఁడచ్చెరువు గొల్పి
ఇతఁడటే కొలముఁలో శ్రుతిచూచి గతిమాచి
పీరమెక్కినదొర విజ్జివీగి
ఇతఁడడే నుడులకున్నతదృష్టి రపుష్టి
తెచ్చిపెట్టినధట్టు డచ్చుగ్రుద్ది
సీసములుకాచి చెవులకు పోసినట్లు
ఈ యఖండవదంతి బాహిరముకాఁగ
కోటగుమ్మమాతడు దాట గుండెలేక
రంగమార్తాండులను త్రోలె ప్రజలపైకి.

13

ఆ మొనగాండ్రు గ్రామజనులందు జపానుతుపానులూపి సం
గ్రామ పయోధి సంకులము రక్కసులై మినుముట్టజేసి, మొం
తో మొహరీల కాపురముఁద్రోసి విషాదదవాగ్ని విశ్వ వా
ణీ మహిళాలలామ కరుణించెడి మానిని బట్టిరక్కటా !

14

గుండెధైర్యం తెచ్చుకొని దుష్టకిరాతకుల్ని పైకిత్రోలిన కర్మార నాయకుడు

క్రకచదంష్ట్రాభీల వికచనేత్రాలోల
శౌర్య పాండిత్య శౌండీర్యుడౌచు
ప్రళయసింహనినాద భయదమూర్ఛోన్మాద
ఛిద్రముద్ర సముద్రరుద్రుడౌచు

కుటిలకర్కశమహా జటిలతర్కవిదాహ
హస్త విన్యస్త మోహాంధుడౌచు
విరహజాడ్య ఝరాహ విలయ మాధ్యకరాళి
మక్షిక మధుపానమత్తుడౌచు

విదళిత దయార్ద్రయాగ దుర్మదపరాగ
విషకషాయ దైత్యేభ్యుడై ప్రియుడు గయుడు
కష్టసంసార తిమిరాంగి కలచి తొలిచి
అంత క్షయరోగపీడితుడయ్యె తుదకు.

15

ఈ కిరాతకుడికి చిక్కి రసకిశోరియైన ప్రకృతి యీవిధంగా శోకాగ్నిలో కుమిలికుమిలి అన్యాపదేశముతో భగవధ్యానమునకు దిగి

రత్నాలుపూచి చిత్రవిలాసములువీచి
కులుకుచున్నది వీనికొఱకుగాదె
వీరమాగాణమ్ము దోరబారి ఫలించి
పరిమళించుట వీనికొఱకుగాదె
నీలిమబ్బులు పైరగాలి చల్వచిగిర్చి
ధరఁబట్టుట వీనికొఱకుగాదె
చక్కనయ్యలచెల్వు దిక్కులకెగదన్ని
సిరిమెఱయుట వీనికొఱకుగాదె
తునిగి తుహినాద్రి పడినదెవ్వనికొఱకిల
చెట్టుచేమ నోమేజగాజెట్టికొఱకు
ఇంతప్రకృతిసౌందర్య మేనెవనికిడుదు?
జతకురమ్ము కృష్ణకిశోరచక్రవర్తి !

16

రసవిహారి

చిన్నిసన్నాయి మొనోన్నాయి విన్నదోయి !
సన్నవిఱజాజి చిఱునవ్వు కన్నదోయి !
ప్రళయములు లెక్కబెట్ట వీప్రణయులతలు
రసకిశోరి మనోవీధి రసవిహారి.

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

చినుకు తళుకులు

మహాకవి, మహోపన్యాసకులు, శ్రీ వేదాంతకవిగారి పరిచయభాగ్యం నాకు కల్గిననాటినుండి వారి మృదుమధుర వాగ్విలాస ప్రతిభను, వారి కావ్యగానముద్వారా, మహోపన్యాస విన్యాసముల ద్వారా తరుచు విని ఆనందించు మహదవకాశములు కలుగుచున్నవి. వారు రచించిన "తెనుగుతల్లి" మహానాటకము యావదాంధ్రదేశమునకు చిరకాలపరిచితమే. ఈ నాటకంలోయున్న కవితాప్రభుత్వం వారి రచనా నైపుణ్యానికేగాక రాష్ట్రరాజకీయ గోళానికిగూడ పెట్టనికోటగా ముద్దులమూటకడుతున్నది. వారు కష్టకాలం, ఆకలిమంట, విశ్వస్వరాజ్యవిజయాలు, యుద్ధభూమి మున్నగు నాటకములనేకములు రచించుటచే వారికి నాటకరచనలో అశేషానుభవమున్నట్లు తేట తెల్లమవుచున్నది. వారు రచించిన కల్పతరుపు, మాఇలువేల్పు మున్నగు మహాకావ్యము లత్యంతభక్తిరస ప్రధానములై మోటుబారిన ప్రజాహృదాయాలను చిగురొత్తింప జేయుచున్నవి.

"ఘుమఘుమలాడు పదము లేరికూర్తును కవనంబు దవనంబు కరణినేను" అని వారు సగర్వంగా సహేతుకంగా చెప్పుకున్నారు. వారి కలము నడకా, నోటి మాటా మధురాతిమధురమై గంభీర భావగర్భితమై యొప్పుచుండును. వారు ఉపన్యాసము నడిపించునపుడు పొంగి పొర్లివచ్చు భావపరంపరతో యే చాటుమాటున డాగియున్న పదజాలములూ కందత్రొక్కులేక బాగా పూతపట్టి, కాపు విరగకాచి, గుత్తుగుత్తులతో సోయగం వొలకపోస్తున్న తీయమామిడి గున్న కొమ్మలవలెవంగి మకరందభంగిమాలు కులికిస్తూయుండును.

వేదాంతంవారంటె విద్వత్కుటుంబ సంస్థానాధీశ్వరులు. వేద శాస్త్రపారీణులు, లలితకళానాదోపాసకులు, ధర్మనిరతులు, దేశసేవా దురంధరులు. బ్రహ్మశ్రీ శంభుశాస్త్రిగారు వీరి జనకులు. శ్రీ వేదాంతకవిగారు సారస్వతసేవేకాక, దేశసేవకూడా చేసిరనుటకు వీరి విశ్వరాజకీయ చైతన్యపుష్టిగల రచనలే తార్కాణం.

వీరు వ్రాసిన "కవితాసంస్థాన్" అను విమర్శక గ్రంథము వీరి అనంతవిజ్ఞానపుష్టిని, స్వతంత్రవిచక్షణాదృష్టిని నిరంకుశ విమర్శనాసృష్టిని నిరూపించుచున్నది. ఈ మహాకవి నిరంతర విర్నిద్రావస్థతో అకుంఠతపస్సుచేస్తూ "కవితాసంస్థాన్" సంస్థాపించి దానిద్వారా ప్రతిమాసము కవిపండితులను, దేశారాధకులను రప్పించి వారి నుచిత రీతిని సన్మానముచేయుచూ విశ్వవాఙ్మయోద్ధరణ గావించుచున్నారు.

ఈ "పట్టాభిషేకం" అనే కావ్యమును వీరు పదిహేను పద్యములలో యిమిడ్చి అత్యంతమనోహరముగా వ్రాసి తమ నిరుపమాన కవితాప్రతిభను చాటుకున్నారు. "తరతరమ్ములదాక తరిగిపోని యశస్సు"ను ఈకావ్యం "తలదాల్చు" కుంటున్నది.

వీరిని "జన్మతః కవివీఁడు, సాహసికుడు"; "కొత్తపోకడ వీని కూర్పులోకనుపట్టు" అని అంటూ "తెనుఁగుతల్లికి వీఁడు తెనుఁగుతండ్రి" యని వీరి గురుదేవులు శతావధానులు కీర్తికాంతులు శ్రీ చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రిగారు చెప్పిననుడులు వీరి నిరంకుశస్వరూపమును చిత్రించుచున్నవి. "తెనుఁగుతల్లి"ని రూపొందించింది వీరేగా ! వీటినిబట్టి వీరు నిజముగా తెనుఁగుతల్లి నోచిన నోములపంట యని చెప్పక తప్పదు.

"నా ఆకృతినిబట్టి మీరు యీకావ్యాన్ని నాకు కృతి యిచ్చుచున్నారా?" అని నేననగా వారు "మీ ఆకృతినిబట్టి కాదు ఆ కృతినే మీకు యిచ్చుచున్నాను. వేఱే కృతికాదు" అని వెంటనే చమత్కరించారు. యావద్విద్వజ్జనులు యీ కావ్యాన్ని సహృదయంతో గ్రహించి రసాస్వాదనం చేస్తారని నేను విశ్వసించి, కృతజ్ఞతాంజలితో యీకృతిని మహద్భాగ్యముగా స్వీకరించుచున్నాను.

ఇట్లు,

మేడిచెర్ల గోపాలకృష్ణమూర్తి, బి. ఎ.

ప్ర భు త్వ ం

నా గురుదేవులు

తిరుపతి వేంకటేశ్వరుడు
పరపతి గల గురుదేవుడు
ధరలో అతనికన్న మొనగాడూ
తరువాత ధాత్ర వాతకు లేడూ ॥తిరు॥

అతడు వడ్డికాసులవాఁడూ
ప్రతిభ కేడుకొండలవాఁడూ ॥తిరు॥

శృతి కలువని కవులకు నేఁడూ
బ్రతుకు తెరువు చూపెడి తేడూ ॥తిరు॥

ఏజగాజెట్టులైనను మీరూ
మీజుట్టిచ్చిగాని పోరూ ॥తిరు॥

కవితా సంస్థానములందూ
కలముల కొసరించెను విందూ ॥తిరు॥

గోదావరి వాహినిలో
వేదాంతకవికి దొరికెను
తిరుపతి వెంకటేశ్వరుడు
పరపతి గల గురుదేవుడు॥

మంజులవాగ్విలాసం, మనోవికాసానికిమార్గం. అంటే మాట పసందులో మనస్సు పుష్పంమాదిరివిచ్చి వికశిస్తుంది. అప్పుడు ఆలోచనసుతారమై హావభావపరిమళాలువీచి అంతరాత్మని ఆనందడోలిక లూగిస్తుంది ఈపని ఎంతరమణీయంగా, సురుచితంగా చేస్తైతే దాంతో అప్పుడు విశ్వబృందావనాన్ని కవివృషభులు అంతమనోహరంగా కులికిస్తారు. పలికిస్తారు.

ఈసత్తా కలవార్ని మనహయాములో ఒక్క తిరుపతివేంకట కవుల్నే చూచాం. వీరుభయులు అఖండగౌతమీ మండలవాస్తవ్యులు. దివాకర్ల తిరుపతిశాస్త్రిగారనీ, చెళ్లపిళ్ల వేంకటశాస్త్రిగారని వీరిని విడివిడిగా పిలుస్తుంటారు. ఐతే యావదాంధ్రదేశంలో వీరిద్దరూకలసి కవితాసామ్రాజ్యంపాలిస్తున్నప్పుడు తమగురించివారు "తిరుపతియతండు వేంకటేశ్వరుడనేను" అని వెరసి "తిరుపతివేంకటేశ్వరులమేము" అనియెంతో రమణీయమైన ధ్వనితో నిరంకుశవాచా వైదుష్యంతో వినిపించి ముక్కోటి తెలుగు దేవతల్ని ఆనందపరవశుల్నిచేశారు. ఈనాటికిలెక్కకొక్కరైన యిట్లాపేర్లు కలసిగాని యింతరస మనోహరంగాగానిః జంటకవులై కవితాచాతుర్యాన్నిచూపి, కవితామాధుర్యాన్ని కురిపించి మురిపించినవాళ్లున్నారా? సందేహమే; శ్రీవారు పైచెప్పినట్లు "తిరుపతియతండు వేంకటేశ్వరుడనునేను వెరసి తిరుపతి వేంకటేశ్వరులమేము" అన్నదానిలో చమత్కారం ఎంత రసవంతంగా వుందో చూడండి. ఎంతో డబ్బు ఖర్చుపెట్టుకొని ఏడుకొండలెక్కి పెద్దశ్రమతో ఆ తిరుపతి వేంకటేశ్వరుడికి మ్రొక్కివచ్చేబదులు అంతా ఆహ్లాదకరంగా అనాయాసంగా మా దగ్గరకొచ్చి మా పాదాలు పట్టి మీ మ్రొక్కుబళ్లన్నీ చెల్లించుకొని

పొందని చక్కగా చమత్కరించారు. ఇటువంటి చమత్కారమే రమణీయం. ఈ అర్హతపుట్టువుతో రావాలికాని పట్టభద్రులైతేనూ నలుగుర్ని కూడగట్టుకొని బహుమానాలు సన్మానాలు పడితేను రాదు.

నిజంగా జాతి దేవుళ్లని మొక్కితే ఏముంది? జాతి దేవుళ్ళని మొక్కండని చక్కని ధ్వనిగల కవిత్వంతో హెచ్చరించారు. జాతికి దేవుళ్లు కవులు. సంఘానికి కవులెంత ప్రధానమో శ్రీ తిరుపతి వేంకట కవులు కలసి చెప్పిన పైపద్య పాదంతో విశదమౌతున్నది. కవితల్లజులు ప్రజల మొక్కులన్నీ వినిపించుకొని ప్రజాజీవిత పారిజాతాన్ని మహాదైశ్వర్య విశ్వ విజ్ఞాన సౌందర్య కిరణాలతో విరాజిల్ల చేస్తారని బోధపడుతున్నది కవితా పరమేశ్వరులు దేశానికి కాలానికి పాత్ర వైభవానికి ప్రాణంపోసేవారని, జ్ఞానం ధారపోసేవారనీ, దేశభావి భాగ్యోదయానికి దేవదత్తాలంటి వారని ప్రజాసంఘాలు గుర్తించాలి. అంతేగాని కవులు కేవలం పిల్లి పేరంటానికి పద్యాలు వ్రాసిపెట్టేవారని భావించకూడదు.

అట్లా కవిపుంగవులెన్నడూ తయారు కాకూడదు. కవులు జగచ్ఛాసనకర్తలు. కవులయొక్క కలం కన్నీటి మరకలతో కనిపిస్తే మాత్రం జాతికళంకమై పోతుంది. శ్రీ తిరుపతి వేంకట కవులు, చమత్కారంగా చెప్పిన పైపద్యపాదంతో మేమే దేవుళ్ళము రాతి అప్పలుకాదు. మమ్మల్ని పూజించి భూషించి ప్రజలంతా ధన్యులు కండన్న పవిత్ర విశ్వవిజ్ఞాన భాగ్యం బాగాధ్వనిస్తున్నది. గ్రహించండి.

నిరంకుశ కవులై నిరుపమాన కవితా చతురోక్తితో అత్యద్భుతమైన సమయస్ఫూర్తితో సమ్మోహనాస్త్రంవంటి మధుర కావ్య

గానంతో యావదాంధ్ర భువనం పర్యటించి మకరంద జలద గంభీరులై కవ్వించి గర్జించి అమృతధారలు ధారబోసిన వజ్రివాఙ్మయ సింహాసనాసీనులు శ్రీ తిరుపతి వేంకటకవులు మాదిరి నేడెందరు కనుపిస్తున్నారో చూడండి. మచ్చుకొకరైనా సాక్షాత్కరిస్తే మాత్రం బంగారు భాషతో సంఘంనిండా పండువెన్నెల కాయించవచ్చు. అసలు అటువంటి నిరంకుశ కవితా పరమేశ్వరుడు.

" ఎవ్వని లెక్కఁబెట్టఁడు; మఱెప్పుడు బెబిరిగొట్టుమోముతో
గవ్వకుఁ జేయిఁజాఁపఁడు; ముఖంబున రాచతనంబు చెక్కఁబో
నివ్వఁడు; డొక్క లేద్చునపుడేని వచింపఁడు దీనవాక్కు; నీ
డెవ్వఁడె యీ నిరంకుశ కవీంద్రుని కెమ్మెయినైన భూమిపై."

అంతకవితా జగదేకవీరులు కీర్తికాంతులు శ్రీ తిరుపతి వేంకటకవులు వారికివారేసాటి, తమహాయాములో, వారు తమకంటేమిన్నలైన, జగాజెట్టులైన కవిసామ్రాట్టుల్ని, వెలమీదకురప్పించే వీరకాతూహలగళంలో యీమాదిరి మీసముమెలివెట్టి,

"దోసమటం చెఱింగియును దుందుడుకొప్పఁగఁ బెంచినార మీ
మీసము రెండుబాసలకు మేమె కవీంద్రులమంచు దెల్పఁగా
రోసముగల్గినం కవివరుల్ మము గెల్వుఁడు గెల్తురేని యీ
మీసముఁదీసి మీపదసమీపములం దలలుంచి మ్రొక్కమే"

యీతరహాగా కవ్వించి గర్జించారు. నిఖిలాంధ్ర కవిపండిత వేదండమండలాన్ని గడగడలాడించారు. శ్రీ తిరుపతి వేంకటకవులు గ్రామగ్రామము తిరిగి ప్రచండకవనసంగ్రామంగావించి జయభేరి

ప్రయోగించి సమస్తమనస్తత్వాలు రసమనోహర తరంగాలుచేసి అష్టావధానాలు, శతావధానాల్లు, ఆశుకవితాప్రవాహాలు, ప్రౌఢవాగ్వైఖరితో గావించి మధురమంజులవాగ్విలాసమకరందవర్షం కడవపోతగా గ్రుమ్మరించి రసిక మహాజనహృదయక్షేత్రాల్లో ఆనందప్రవాహాలు మూతులు పెట్టించిచారు. ఎడారులు మరుభూములు, సస్యశ్యామలంచేశారు. శుభసుందరన[illegible]ాలు మొలిపించారు అంచేతనే యీనాడెటు చూచినా కవిరాజులు, కవిచక్రవర్తులు, కవిరాజవసంతులు, కవిదిగ్గజాలు, కవిసామ్రాట్లు, కనిపిస్తున్నారు. శ్రీ తిరుపతి వేంకటకవిశకం వచ్చినందువల్ల నేగదా!

వారికిపూర్వం మోడుబారి, గిడసబారి, గడ్డకట్టి పోయిన భాషాక్షేత్రంలో ఆనంద బృందావనం లేచింది. అంచేత శ్రీవారికి శిష్యప్రశిష్యులు, ఏకలవ్యులు, శత సహస్రాధికంగా దేశంలో తేజరిల్లు తున్నారు.

చిరునవ్వు పువ్వుల్లొంచి, చిన్ని చికిలినవ్వులు వొలికించి అక్షర దరహాస విలాసం పూయించారు. అక్షరాల్ని అప్సరసల్ని చేశారు. అమృత కవితాగానం వినిపించారు. శ్రవణానందం గావించారు. కమ్మని కావ్యాలు శ్రావ్యంగా రచించారు అంతేగాదు కవిబ్రహ్మలైన కవిత్రయంవారు రచించిన మహాభారతాన్ని జగన్మనోహరంగా నాటకాలువ్రాసి, నాటక కళాసౌదామిని మధుర నాట్యం వూరూరా నోరూర చేయించారు. శ్రీవారు రచించిన పాండవోద్యోగాలు చదవనివారు, చూడనివారు లేరు. ప్రపంచ మానవ రాజకీయ విలాసాల్ని పాండవోద్యోగ విజయాలతో కళ్ళకకట్టినట్లు చూపించారు. త్రిదండి రాజపరమేశ్వరుడైన, అహింసా వజ్రకవచధారుడైన బుద్ధ

భగవానుని చరిత్ర అతిమనోహరంగా రచించారు సంస్కృత దేవీ భాగవతాన్ని చక్కని శైలిలో తెనిగించారు. సంస్థానాలన్నీ యెక్కి మదపుటేనుగుల నెక్కి, గండ పెండేరాలలో నిక్కి, నానారాజ సందర్శనాలు రచించి, కవితా సరస్వతిని నవరత్న ఖచితవజ్ర సింహాసనం యెక్కించారు.

"భారతము గురించి గీరతము రచించి
క్షీర సాగరము నూగించినారు"

రసవంతమైన శబ్దచమత్కారంలేని ధోరణి చత్వారంవచ్చినవాడి మాదిరి నడుస్తుంది. ఏరసంలోనడిచిన ధోరణికైనాసరే రమణీయమైన చమత్కారంవుండితీరాలి. ఒకానొకప్పుడు మద్గురు దేవులు, శ్రీ చెళ్లపిళ్ల వేంకటశాస్త్రిగార్ని నాయింటికి తెచ్చుకున్నాను. ఆనాడు వారిశిష్యులు చాలామంది వారివెంటవచ్చారు. వారందరికి నేను యేదోనాశక్తికొలది మర్యాదతో పూజించుకొంటున్నాను. అప్పుడే నాయింటిమీాద బాకీదారుడువచ్చిపడ్డాడు. నిరంకుశ కఠోరవాక్యాలు దూసిపోస్తున్నాడు. అప్పుడు శాస్త్రిగారు అంతాతలోపద్యమైనా చెప్పి అప్పులవానిదూకులు తగ్గించమని సెలవిచ్చారు అంత నేను నాసహజ కవితాధోరణితో

"అంబరవీధినుండి విలయమ్ముగ దూకెడి బాకిదారుపై
నంబకటాక్షలేశమున నల్లెడి పద్యముగూడ రెండుపా
దంబులె పూర్తియై పిదప తట్టక యప్పులవాని రెండుపా
దంబులు పట్టినట్టి కవితల్లజు డీతఁడు సత్కరించుఁడీ"

ఈపద్యం చెప్పి అప్పులవాణ్ణి గురుదేవుల్ని దగ్గఉన్న రసజ్ఞుల్ని, క్షీరసముద్ర తరంగాల్ని చేసుకున్నాను. శ్రీ వేంకటశాస్త్రిగారు సరసులు, తెనుఁగుతల్లి కాసులపేరులో నవరసులుకాబట్టి అంత ఆనందించగలిగారు.

చమత్కారం అట్లా వుండాలని శిష్యుల్ని ప్రోత్సహించారు. శ్రీ తిరుపతి వేంకటకవులు కురిపించిన ప్రసన్న దయారస దృష్టితో, మధుర కవితా రసవృష్టితో యీ తెనుగుగడ్డ పోతుగడ్డయై, విశ్వ విఖ్యాతి గడించుకొంటున్నది. అసలు కవులలో పరస్పర ప్రేమ స్వభావాలుండవు. సహన స్వభావాలు కనిపించవు. శ్రీ తిరుపతి వేంకటకవులు ఉదయించి చల్లని కృపారస హిమాలయంనుండి ప్రేమ రసజాహ్నవిని దుమికించి దూకులు పెట్టించి ఎన్నో నందనవనాలు, కల్పతరువులు, విశాల విశ్వ విజ్ఞాన క్షేత్రాలు పండించారు.

ఇంకో రాజదర్బారులో శ్రీ వేంకటశాస్త్రిగారు ఇట్లా ప్రశ్నించి నన్ను "నేనుగూడా ఒక కవినేనా?" అని అర్థంవచ్చేటట్లు అన్యాపదేశమైన ధోరణితో సీసపద్యం బహు చమత్కారంగా ఒకటి చెప్పమని సెలవిచ్చారు. దానికి నేను గురుదేవుని యాజ్ఞతలదాల్చి గురు కటాక్షంతో, ఇట్లా చెప్పాను.

పురిటి మంచమునుండి యరటిపిల్కలు తీసి
వంశవృక్షము పాటపాడినాడు
పల్వురాడెడిమాట చిల్వపల్వలుచేసి
వాఙ్మయబ్రహ్మ పేర్వడసినాడు

అరిశాకుగము సూచి మురిసి వెన్నలకాచి
వెఱ్ఱిబడుచు తేన జుఱ్ఱినాడు
కపట రాక్షసులకు త్రిపుట తాళము వేసి
వారిచెప్పులుమోసి బ్రతికినాడు

వీఁడు చేసిన ఘనకార్య విజయ మేమొ
విశ్వమోహన సౌందర్య విభవమేమొ
కంచు కాగడా కేనియు కానరాదు
నను మహాకవి యనుకొన్న నాన్నలార॥

అన్యాపదేశమైన అలంకారం చమత్కారంతో అట్లా నడిపించాలని శ్రీ గురుదేవులు దీవించారు. చిన్ననాటి శిష్యకోటి నా గురుచరణ క్షేత్రంలో చక్కని కాలక్షేపాలతో లోకాభిరామాయణాలతో విద్యాభాగ్యం గడించింది. బాదరులో శ్రీ చెళ్లపిళ్ళ వేంకటశాస్త్రి గారు, ఉపాధ్యాయులై, హైస్కూలు విద్యార్థులకు ఇటువంటి కాలక్షేపాల్లోనే విద్యాప్రసాదం ప్రసాదించారు. దయారసగురుహిమాలయపాదసాన్నిధ్యమందు, ఏమాటలైనా సరే, ఏకాలక్షేపాలైనా సరే అమూల్యమైన విద్యాధన మౌతుందని మద్గురుదేవులు శ్రీ చెళ్ళపిళ్ళ వేంటశాస్త్రిగారి చల్లనిచల్వ సాక్ష్య మిస్తున్నది. ఈ తెలుఁగు భువనంమీద గురుశుశ్రూషతో అఖండ విద్యాపాటవం పట్టిన విద్యావంతులనేకులు, శ్రీ వేంకట శాస్త్రిగార్ని స్మరించని రోజుండదు.

"దొరలయి రమ్యహర్మ్యము వధూజన సౌఖ్యము పీడలేని భూ
వరులనుగూడ లేపి నిజపాదసరోరుహభాగ్య మిచ్చు శ్రీ
తిరుపతి వేంకటేశ్వరుని దివ్యప్రసాదము పెట్టినట్టి వి
స్తరినయి దుర్గతల్లి! కవితారస పాకములెల్ల జూపెదన్"॥

ఆహ్లాదం

కృష్ణాయపాలె మంటే
కృష్ణార్పణమైన విశ్వకీర్తిధనంబుల్
కృష్ణార్జున శౌర్యములై
కృష్ణా గోదావరికి మొగబోసె కళల్.

2

కృష్ణపక్షకాదంబినీఖేలనమున
తెలిచి వేదాంతకవి విశ్వదృష్టి నేడు
నుదుల కెక్కడో చిల్లులు పొడిచినాడు
రసతుషారబిందువులు వజ్రాలుపూయు.

3

ధరపై నీమురళీనగర్ కనినచో ధారాళ దాతృత్వ సుం
దరు లశ్రాంతము లేచి బొంగరములై దర్పంబు కప్పంబు మా
దిరి నిక్కంబుగ కట్టిపోయెదరు సందేహంబులే కింక పే
ర్చిరి త్వచ్ఛాభర్య విభూతికై రసవిహారీ! విశ్వ సౌందర్యముల్.

4

అమృతానంద పయోధియై భువన భాగ్యంబైన కృష్ణాయ పా
లెము కాపాడెడి సూర్యచంద్ర నగరీ లీలా జయధ్వాన డిం
డిమమై వీరధరిత్రియై వెలుఁగు తాడేపల్లిగూడెమ్ము ప్రాం
తములోఁ జెల్వులు పూచుచున్నది కళా తారుణ్య లావణ్యమై.

5

నవకపు టతురాల చిఱునవ్వులలోఁ జిగిరించి విశ్వ మా
నవ మధుర ప్రభాత కిరణమ్ములు పూచి కిశోర కృష్ణ ప
ల్లవ చరణద్వయాంబుజ కళామురళీస్వర సౌఖ్య కౌముదీ
స్తవములు రాశిపోసిన కతమ్మున కృష్ణయపాలె మాయెనా.

6

వ్యాజ్యాలాడక వీరభారతము మా పట్టాభి త్రైలోక్యసా
మ్రాజ్యానందమహోత్సవోజ్వలకళా మాణిక్యసింహాసన
శ్రీజ్యోత్స్నల్ కురిపించినట్లు మురిపించెం చంద్రుడు పట్టాభిరా
మజ్యోతిప్రభ కృష్ణాపాలెమున కర్మజ్ఞానకేయూరమై.

7

ఉమ్మరాలిషమాని కమ్మనివాగ్దవి
తోడుపెట్టిన పెద్దపాడికుండ
వారణాసిపసందు పేరువాసి పసిండి
మింటినంటించిన పంటచేను
మేడిచర్ల వరాల మేల్మిచెల్మిచలువ
పండువెన్నెలయిన వెండిగిన్నె
పుట్టాపురోగామి పట్టాభిషేకంబు
కన్నుకుట్టించిన పెన్నిధికద
రామలక్ష్మణశౌర్యసర్వశ్రీభాగ్య
సౌఖ్యగ్రామాధిపత్యాలు ముఖ్యమైన
దైవభక్తిసాహిత్యాలకోవగాదె
చాలచెలువైన కృష్ణాయపాలెమయ్య!

8

ధనసంపాదనకేమిగాని ఘనవిద్యల్ పుట్టలై కమ్మ క
మ్మని మాకమ్మని కమ్మవారు విజయ త్సామ్మండలాఖండ ల
స్వనపాథోధులు శౌర్యధుర్యులు కృపా భాస్వంతులం చెంతటా
వినుచుం బ్రుత్వని రెడ్డి రెడ్డిగము పై శేరీగుణ శ్రేణితో.

9

రెడ్డి లక్ష్మయవేల్పు గిడ్డిదొరలనెల్ల
రప్పించి గుప్పించు గొప్పదాత
చంద్రు సుబ్బారావు చుఱుకుచూపులనెల్ల
సానబట్టిన పెద్దజ్ఞానధనుఁడు
గుణము రామారావు ధనజాతకంబెల్ల
తులతూచి కొలఁబోయుదొడ్డయశుఁడు
చంద్రు రామారావు గంద్రకొయ్యలనెల్ల
వెంటాడి చెండాడు వీరసుతుఁడు

గ్రుడ్డిదర్బారు కనఁ డేమి రెడ్డిసామి
రేడితో నాడి పుట్టా చరిత్రదాడి
ఇంక సుమరాలివ గిజిగా డంకినీడు
మేలు కొదవేమి కృష్ణాయపాలెమునకు.

10

గాంద్రుగాంద్రు మనుచు బక్కవాంద్రపైన
దుమిదూకెడి బెబ్బులి దుర్మదమ్ము
చంద్రు మొనగాం డ్రోడిచిపిందుచుం డ్రటంచు
ప్రబలి చంద్రు సుబ్బారావు ప్రతిభ చెప్ప.

11

ప్రజలే పాలకులైరికాన కవితాపట్టాభిషేకమ్ముఁ జే
సి జయధ్యానములోఁ బ్రభుత్వము ధరాశ్రేయమ్ముకై నేఁడు ది
గ్విజయప్రాప్తికి నేనొసంగితిని సత్కీర్త్యాయురారోగ్య భా
గ్యజనామోదబలమ్ము! కృష్ణమురళీ గానామృతా స్వాదనా.

12

మూఁగనోమునుబట్టి మోడుమోకయినట్టి
బ్రతుకు చిగిర్చెడి రసఫిరంగి
అడవిలోఁ బడిపోయి నడుము విఱిగిపోయి
నడవని జన్మ లేపెడి తపస్వి
దిగులు తెగులువడ్డ మొగములు వెల్గెడి
గురుకటాక్ష గవాక్ష కోవిదుండు
కవనబాలిక సిగ్గు భువనభాగ్యము నిగ్గు
రక్తి కట్టించెడి రసవిహారి
ఇచ టెపుడు పార్వతీపరమేశ్వర మృదు
చరణరాజీవ కిరణామై కరణమైన
ఘనయుగంధరుండు కలండు జనప్రియుండు
నా ప్రభుత్వము మురళీవనమ్ము కాదె.

13

పట్టా లేకఁడ బండితప్పని ప్రభుత్వ శ్రీ మహత్వమ్ముతో
చెట్టాపట్టము పట్టునట్లు విజయశ్రీ శౌర్య చాతుర్య సా
మ్రాట్టై దొడ్డ వినాయకుండు కవితా మాధుర్య వాత్సల్యముల్
వట్టించెం మురళీనగర్ పయిన విశ్వప్రేమ ధౌరేయుఁడై.

14

రెడ్డిగము వేసుకొని పోతుగడ్డపైన
వేల్పుతోటలోఁగల కల్పవృక్షములను
దించి కృష్ణపాలెమ్ము పాలించినావు
రెడ్డి లక్ష్మణస్వామి! నీ ప్రేమయేమి.

15

రామచంద్రుని చల్వతో గ్రామమెల్ల
పండువెన్నెలకాచి కన్పండువయ్యె
కృష్ణపాలెమ్ము పరమాత్మ కృపనుజూపె
భక్తిగాలమ్ముతోడ భూప్రజకు నేఁడు.

16

ఉర్విపైఁ గమ్మగా వినుచుంద్రు మిమ్ము
గంద్రగొడ్డలిగా కనుచుంద్రు మిమ్ము
తాంద్రపోసి రోసము కొనుచుంద్రు మిమ్ము
చంద్రువారి పే రెక్కించు చంద్రు రామ.

17

ప్రెసిడెంటై రసికుండై
కొసదాఁక జనాభిమాన గుణవంతుండై
సిసలైన సత్యమయ్యెను
మన కెఱుగని కృష్ణపాలెమహానీయులలో.

18

ఏడుకొండల వెంకన్న కీడుజోడు
కలఁడు ప్లీడరు వెంకన్న గ్రామమందు
వడ్డికాసులవానికైనడి యొగఁబడి
జుట్టుమాత్ర మెప్పు డతండు పట్టుకొనడు.

19

ఉమరాలీషకవీంద్రపాదములు నవ్యోత్సాహ సన్నాహ మో
హములోఁ బట్టి కవిత్వతత్త్వ ఘనబ్రహ్మాండంబుఁ జూపెట్టి భ
క్తి మహాత్మ్యంబును గాంగనిర్ఝరిగ ధాత్రిన్ సత్యనారాయణుం
డమల శ్రీపద వారణాసి నిగమ వ్యాసాత్మతో నింపెరా !

20

అందటిమాట కేమి వినయం బనయంబు విలాసమైన ఆ
నందమురారి చాతురి మనఃప్రసవార్ద్రి కళాచలోక్తియై
చిందును మాచిరాజు సరసీరుహ నేత్రునివంటి వేచి రా
జందును తన్మహాత్ముని మహః సహకారముపూచె పున్నముల్.

21

కృష్ణాయపాలెమందున
జిష్ణులు వర్ధిష్ణులైన శ్రీమంతులు శ్రీ
కృష్ణులు మెచ్చు జమీందార్
తృష్ణ నెఱుగకుండిరే సిరికి సత్యముగా.

22

కోటప్పకొండనుంచియు
కోటయు దిగి పాండురంగ కోటిప్రభలతో
ధాటిగ ప్రభుత్వకావ్యము
చాటెను కృష్ణాయపాలె భజనావళిచే.

23

అమ్మాన్యుల్ పురుషార్థముల్ పుడమి విందైనట్లుచెల్వై యమూ
ల్యమ్మై కాటుకకంటి సోయగము మేలై యావు ముత్తైదువుల్
సమ్మానించెడి పాడిపంటలకు విశ్వశ్రీ కళారామరా
జ్య మ్మిప్పింతురు కృష్ణపాలెమున నిచ్చల్ దొడ్డ సాధ్వీమణుల్.

24

సామవేద సీతారామశాస్త్రి బుధుఁడు
రామనామరసము దిగద్రావు యశుఁడు
కీర్తి పట్టాభిరామయ్య కృష్ణహాంగు
దయను నాప్రభుత్వమున కధ్యక్షుఁడయ్యె.

25

చెవి కింపైనవి సామవేదమహతి శ్రీ సామ్యవాదస్వర
వ్యవసాయంబులు పల్లవించు ఘనుఁడై యానందసామ్రాట్టు మా
నవకళ్యాణ కళాప్రభుత్వమున కేనాఁడో సభాధ్యక్షుఁడై
కవిసన్మానము కర్షకోత్తములచే గావించిపాలించెరా.

26

గుణ్ణమువారి యశస్సుకి
దణ్ణమువెట్టని నియంత ధరపై గలడే?
క్షుణ్ణముగా తెలియని దే
పణ్ణము మీతో నెవండు పట్టడు రామా.

27

కమ్మకమ్మనివారు కమ్మవారేయని
నమ్మి మీ గుణగౌరవమ్ముఁ గొలిచి
కమ్మకమ్మనివారు కమ్మవారే యని
నమ్మి మీమేలి త్యాగమ్ముఁ బొగడి
కమ్మకమ్మనివారు కమ్మవారే యని
నమ్మి మీదొడ్డధైర్యమ్ము మెచ్చి
కమ్మకమ్మనివారు కమ్మవారే యని
నమ్మి మీరామ నామమ్ముఁ దలఁచి

లోకమున సూర్యచంద్రాదు లేకధాటి
ఇహపరద్విచక్రశకట మెక్కి రాము!
నడుపలేక లోకత్రాతకు విడిచి రేను
లాడనేమిటి గెలుచు భూమండలంబు.

28

కవినై పర్ణకుటీరవాసినయి సౌఖ్యశ్రీలోద్యాన ప
ల్లవ సామ్రాజ్యము నీరభోజ్యముగ కల్యాణస్వరాలాప వి
శ్వవసంతుండయి మావిపై మధుర భాషాకోకిల స్వామినై
స్తవనీయప్రభునిం స్తుతించుటలు కృష్ణా! ధాత్రిపై వింటివా?

29

శ్రీరాగప్రద! సద్యశోధన జయశ్రీమోహినివారిదా!
యే రత్నాకరుడైనగాని ధరపై హీనస్వరం బెంతయో
నైరాశ్యమ్మగ విప్పుచుండెను; జగన్నాథుం డదే గొంతుతో
హోరెత్తించిన విశ్వముల్ నిలుచునా? యుల్లాసముల్ సాగునా?

30

ఊరేరిగించినారు, కళలూరెడి విశ్వకవిత్వరాణి నో
రూరెడి వాగ్విలాసము మహోజ్జ్వలభాగ్యము జూపినారు; కే
ళీరమణీయ కృష్ణమురళీ నగరంబును జాటినారు. మీ
పేరులు సర్వకాలము శుభంబులు గైకొనుచుండ్రు ధీమణీ.

31

ఏనుగు నెక్కగాని పరమేశుని మోసెడి గోపురాజుపై
నేనరు డెక్కలేదని కవీశ్వరునిం వృషభేంద్రకోటిపై
ధీనిధి నెక్కజేసి సురదీర్ఘికతో జయభేరిగొట్టి పూ
వానలు జోరుగా శిరముపై గురిపించితివయ్య కృష్ణయా.

32

మహిషాసురమర్దని వా - గ్లహరీ ననుచున్నమీనకాత్యాయనినై
మహవాశిస్సుల నిచ్చుత - గృహలక్ష్మికి రైతులారా! కీర్తించునటుల్.

ప్ర భు త్వం

శ్రీ సుగుణోదయమ్ము చిగిరించి సుమించి కళావికసింత వి
న్యాసవసంతసౌఖ్య దాహోస దిగంత శోభా ప్రభాతముల్
రాసులు రాసులైన మకరందమనోహర వాగ్విలాస ల
క్ష్మీసుముహూర్తవేళ ప్రణమిల్లెడి సంఖ్య లనంత మానయా.

అక్షయపాత్రమై యువని యందలి జీవన భాగ్యసౌఖ్య సం
రక్షకు లక్షలాది ధనరాసులు పోసినగూడ దేనికో
కక్షలు? క్రౌర్యశౌర్య గుణకార్యమనుష్యులు ప్రేలు టేలకో?
కుక్షికి కుమ్ములాటల? రణంబని మంచిది తెల్వితేటలా?

అ క్ష రం

లక్షచక్షువులే కళానటీనటులవో
గగనజఘనము స్వర్గతలమయ్యె
బృహదోజ్వలహరిత్తు లేయో మహాత్తులో
చతురబ్ధిగళము విశ్వము కుదించె
మృగనగోర్వీతపాత్రమె రణక్షేత్రమో
భువనమోహనము కప్పంగ మొనర్చె
రసప్రవాహ విదాహగసనమె వ్యసనమో
వ్యామోహవల్లి ప్రపంచమల్లె

నవ్యరసమై మయూరనాట్య జగదేక
సౌఖ్యనసరాశి దివ్యపింఛమ్ము విప్పి
కంఠమెత్తి వైకుంఠమ్ము కనులగట్టె
అక్కడక్కడో అక్షరాభ్యాసములకు.

కథాతరంగాలు

కదళీస్నిగ్ధరసాలసాల మురళీకంఠస్వర శ్రావ్యమో
మదమాతంగ గభీర వీరవనితా మంజూషికా రావమో
అది యే రాపిడిఁబట్టి వాడి యడిదంబై ప్రాణముల్ కోసెనో
గద, బ్రహ్మాండము లెన్నియో పగిలి మొలకల్ లేచెరా తీపితో.

స్వర్ణ నీలాంబరోజ్వల రత్నవల్లికా
శా విలాసోర్వశీ చక్షువులకు
అజవచో రసధునీ గజగామినీమోహ
నాకురదేవీ మహాశ్రుతులకు
మధురాణ్మసృణ ఘుసృణ ధనుర్గుణ
ప్రసూనలతాంగి సుస్నిగ్ధనాశికలకు
బ్రహ్మాండసౌఖ్య శుభ్రాంశురేఖార్ద్ర
సుహాసినీరక్త కీర్త్యధగములకు

చాకచక్యమా? రాసిక్యమా? కళామ
నోహర వివేక మాణిక్యమా? హరిహర
బ్రహ్మమూర్తిత్రయమ్ముతో పరిఢవిల్లి
క్రుళ్ళిరిల సూర్యచంద్రు లోకళ్లోకళ్లు.

అరదంబుల్ ద్విరదంబులా ఘనసమూహంబై చమూ సంఘముల్
వరనక్షత్ర బలమ్ములై నడచి దీవ్యచ్ఛౌర్య గర్వధ్వజా
భరణశ్రీ కిరణప్రసార బలదర్పంబుల్ భుజాస్ఫాలనల్
ధరపై జేయుచు నస్తమించిరి నియంతల్ సూర్యచంద్రప్రభుల్

చంద్రభూపాలకునిపక్షమున నిల్చి కీర్తించెడి ప్రముఖులంతా పరిహాసపూర్వకముగా సూర్యుణ్ణి హేళనచేస్తున్న సందర్భాలివిగో.

7

చండగభస్తి తీక్ష్ణ మజస్రసహస్ర పవిత్రదేశ భూ
ఖండముపైన జూపి బలగర్వము సర్వము నేఁడు పట్టలే
కుండెడి జొమ్ముపుష్టిని మహోన్నతవైభవ మూపి యూపి మా
ర్తాండుఁడు చిక్కినాఁడకట రాహువునోటికి తాటిపండుగా.

8

ఎండి మండి మసి యయి యెడారియై పోయి
బావురు మనె వేఁపు పంటచేను
ఇగిరి యూపిరి తిత్తు లెగిరి తుత్తునియలై
కఱవయినవి చేప కాపురాలు
రగిలి రగిలి మంటపగిలి నాలుకలయి
రచ్చచావడి కెక్కె చిచ్చుబుడ్లు
నెఱియలువడి కొండచెఱియలు కైవడి
యిరులిరికిరికి క్రిక్కిరిసె పుడమి

తత్తడులు కట్టి యే డరదమ్ము నకటు
పెత్తనమున కేగి వెలిగి పెద్దవెలుగు
గుట్టుచప్పుడు కాకుండ క్రుంగిక్రుంగి
మాయమగుచున్న ప్రొద్దుద్రిమ్మరికతాన.

9

కులికెడిగట్టుపై గరికకూన వరాల జరీలగౌనుతో
చెలువులు మొలకనవ్వులు విచిత్ర కళానవరత్న భూషణ
మ్ములు భువనైకమోహన తపోధన జీవనమాధురీ కథాం
జలుఁ లాలికించి భక్తికిరణా లెగబోయుట గిట్టకుండెనా?

10

ఘృతకోశాతకివోలె పేరుగలవాఁ డెంతో జగద్బాంధవో
న్నతనామాంకిత గర్వరేఖలకు పన్నాగంబు లల్లించి స
న్నుత సన్నాహము లెన్నియో నడిపి కన్నుంమిన్నునుం గాన కు
ద్ధతకృద్ధానల ఖండకేశుడయి పాత్రం ధాత్రి జాలించెనా?

చండశాసనాలతో మండిస్తున్న మార్తాండభూపాలకుడు నిరంకుశ ప్రతాపం చల్లారి దిగజారి పట్టుబడ్డతర్వాత ప్రకృతి సుందరి మెల్లగా గోలాటని చల్లగా కాపాడే చంద్రభూపాలకునికోసం తయారవుతున్న తీరు చూడండి.

11

అతినిర్మల మహావియన్నదీ నళినాక్షి
రసగళోర్మిక మెల్లగ సుఖ మరసి
లక్ష్మీకళాప్రఫుల్ల ప్రసూనాత్మ శ్రీ
కిరణచరణము సుందరము తలచి
మణికిరీటఘృణి హిమగిరి శృంగ శుభాంగి
వజ్రమానస సరోవరము తెలచి
ఘనదర్శన సుదర్శన నిదర్శనోజ్వల
పింఛరింఛోళిగర్వించి విప్పి

అఖిలభాగ్యరమ్య మాబాలగోపాల
ప్రాణిమోహనము కవనభువనము
హాయలు లయలుజేసి యుత్సాత లూగించి
ప్రకృతిసుదతి సొగసు పరిమళించె.

ప్రకృతి రమణీలలామ అతిలావణ్యాయై మురిసిపడుతున్న చంద్రుణ్ణి విరహజ్వర పరవశుణ్ణిచేసి,

12

ఆ రమణీయ రేఖలు మహాసుకుమార పరీమళమ్ములై
యీ రుధిర ప్ర ముడికించి పరాక్రమ వీరశౌర్య శృం
గార వివేకనాళముల క ల్లిపుడో సడలించి చెట్లలో
చేరిచె కొమ్మరెమ్మ కసిచెల్లని చల్లని వాని వెచ్చతో.

13

కవితాకింకరుడైన శంకరుని సౌఖ్యశ్రీలసత్రోత్సీతసీ
నవరత్నాభరణాంగినాట్యము లఖండ ప్రేమబృందావనో
త్సవ మందార మహీరుహ ప్రసవ సంధ్యారాగభాగ్యమ్ములై
నవులాటల్ చిగిరించుచున్న కనుసన్నల్ చంద్రుడూహించెనా ?

అమృతము గూడుకట్టిన సుధాంశుణ్ణి సమస్తభువననిర్మాత యైన విధాత్రుడు విశ్వసౌందర్యము పులకించెడి వనితనంతో యెట్లా తయారుచేశాడో చూడండి.

14

సుఖనఖజ్వాల సమ్ముఖ జలజవిహాంగి
మధురస్వరవసంతరుధిర మోడ్చి
దరహాస విన్యాస కిరణ కీర లతాంగి
వ్రీడా విలాస పరిమళమిచ్చి
స్నిగ్ధపల్లవ కావ్యముగ్ధసురుచిరాంగి
వాక్యార్థ రమణీయపాక మొసగి
రసఝురీ నవ్యతరంగ భాగ్యకురంగి
త్రిజగన్మనోహరక్రీడ గటిపి

బ్రహ్మపుణ్యాహవాచక వనవిపంచి
శుభ్రసర్వాంగ సౌందర్య శోభగూర్చి
సకల నిర్జరకోటి పోషకుని జేసి
స్త్రీవదన సదన శ్రీ శశిని సృజించె.

15

సర్వసుపర్వకోటి బలశౌర్యపరాక్రమ భోజనక్రియా
నిర్వహణైకదక్షతకు నిక్క సమస్త జగత్ప్రభుత్వముల్
దోర్విభవమ్ముతో నడుపు ధూర్జటి మస్తకమెక్కి యెంతయో
గర్వము జున్నగా కరడుకట్టిన వెన్నెలరాయు డూగెరా.

16

ప్రళయగళప్రగల్భములు రాక్షసకృత్య జగత్క్షుపాతటి
ద్దళ దళితప్రహార భయతాండవ ఖాండవవహ్నినీచికాం
గుళి నివహప్రచండములు కొండల గుండెలు జార్చి కామినీ
కళ ప్రియ మెప్పుచేయుటకు గారణ మా యమృతాంశుడే సుమా!

17

చతురుండై నవమోహనాంగు డయి యీ సమ్మోహనామ్నాయముల్
బ్రతుకుల్ పూచుట కెక్కడో గలచి తారల్ కళ్లలోపోసి యె
న్ని తెగుళ్లున్నను చీకిపోయినను వన్నెల్ చిన్నెలై పోయినన్
రతనాలొల్కెడి తోరణాలను తమిస్రస్వామి కులికించెరా!

ప్రకృతి స్వరూపిణి, విరహాశియై తనను పాలించెడివాడి కోసం అఖిలోకభీకర పరిస్థితులతో దిక్కులుపిక్కటిల్ల చేస్తున్నప్పుడు వ్యామోహపరవశుడైన చంద్రుడు గుండె పీచుపీచైనప్పటిగ్గూడా కాటుమబ్బుల్లోంచి ప్రేమకిరణాలు పూయించటం చూడండి.

18

ఎంచుట కించుకేని రుచియించక యింకొకగోడు కున్కఁ ప
ట్టించని మన్మథానలసెటిల్లత చిట్లి మహోగ్రలీల బృం
హించెడి వేళ భీకర వినీల వలాహక పంక్తి వెనకఁ జీ
వించుట కింక దాగి కనిపించిన వెన్నెల తునకఁ గాంచుడీ.

భువనమోహనాంగియైన పకృతి సురుచిరాంగికోసం తపించి తపించి సూర్యుడుకూడా ఏమయినాడో కనిపెట్టండి.

19

సంధ్యారక్తిమనోదవానల మహాజాజ్వల్యమానైక దో
ర్వింధ్యగ్రావకషాయజిహ్వాకుహరక్రీడోగ్ర శార్దూలమై
సంధ్యావందన మాచరించెడి జగత్సాక్షిం సమీపించి భ్రమి
గెం; ధ్యానముమాని వృక్షములు దించెం పక్షిసంక్షోభముల్.

20

ఏరై క్రూరమృగప్రపంచవనమం దే దిక్కుఁ బ్రొక్కింత లే
కా రమ్యాంగనయైన క్రొంబసిఁడి ఛాయాదేవి శుష్కించి దుః
ఖా రూఢక్షపయై విదల్చిన కుహువ్యామోహ హస్త్రాలతో
గౌరీశంకరపూజ జేసి పతికై కంజాక్షి యాచుండెరా॥

21

నాడుల్ జ్ఞానమహార్ణవోదయ కళానారీ తపస్తప్తమై
నేఁ డే మానవయంత్ర దివ్యబల మన్వేషించి బృంహించెనో
గూడల్ వంగి యరిప్రభుప్రతతిచిక్కుల్ చేతికిం జిక్కఁ నా
జే డక్కంజదళాప్తుఁ డార్తుఁడయి పేర్చెం శౌర్యముల్ ఖైదులో.

22

చూపులువచ్చి దుర్మదరుచుల్ కడుహెచ్చి దివాంధముల్ మన
స్తాప దురంతముల్ కుదిపి శౌర్యనిశీధి మహోదిగంతముల్
పాపపయోధి దుర్వ్యసన పారణ కారణ ఘోరవీచికా
లాప కలాపముల్ వలె వెలార్చె జగత్పతి క్రుంగినందుచే.

23

నిబిడధ్వాంతము నీలమేఘమయి మాణిక్యాలు పండించి మ్రొ
క్కుబడుల్ తీర్చి త్వదీయదివ్య మధుర క్రోధానలజ్వాలమా
లం బరోక్షమ్మున డాచి దేవ యశముల్ లక్ష్మీప్రసాద మ్మొన
ర్చి బలంబిచ్చినమాడ్కి చూడవటె మా ప్రేమాంధకారమ్ముతో.

24

ఎవలేకుండెడి లోకబాంధవుఁడు నేఁడే క్రూరుఁడై దూకి నా
డని యాకర్కశకాశ్యపీవలయ కారాగారమం దిట్లు దు
ర్జనపైశాచికకోటి మైమఱచి నిర్బంధించెనో శౌర్యమం
డన! నీ దివ్యసహస్ర నేత్రములతో నల్దిక్కు లీక్షించుమీ !

25

క్రొంజీకట్ల ముసుంగుతో పసిడినిగ్గుల్ తూగుటుయ్యాలతో
కెంజాయల్ చిగిరించు క్రొందళుకుతో గీర్వాణ మొల్కించి పం
చం జాగ్రత్తగ గండుపిల్లి యయి యాజాబిల్లి కాలూని యీ
కంజాక్షిం జడిపించి మూసెను కనుల్ కల్లోలమై గుండియల్.

26

దిక్కుం మ్రొక్కెటులేకయుంటి కరుణార్ద్రీభూతచేతస్కు లే
ప్రక్కం లేదు మదీయజన్మము జగత్పారుష్యకాలుష్య ధీ
దృక్కోణాఖిల పంకమందు విలసత్కీర్త్యామృతాంభోజగా
ముక్కాలంబున వెల్గ జేసెడి విభుం ముక్కంటి! చూపించవే.

27

ఈనిశ్శబ్దభయానకాలయము నేఁ డీ క్రౌర్యశౌర్యక్రియా
స్థానాధీశ్వరకోటిచే తెఱచి క్షుద్రప్రేతభూతవ్రజా
దీనశ్రేణికి విందుజేసి విలయోద్రేకమ్ము రేగించి వి
జ్ఞానక్షోణిన్ విషాదవైతరణి విశ్వగ్రీవ ! కావింతువా?

28

క్రొవ్వి క్రోల్పులినెత్తు రవ్విధమ్ముగ ద్రావి
కారీగబాధతో కాయగలదె?
పడగవిప్పిన త్రాఁచు పరవశత్వము నొంది
రాగడోలిక దిగిరాఁగల దటె?
కళ్ళనెత్తికివచ్చి క్రుళ్ళి యేడ్చిన కూన
పెద్దవెలుగుఁ జూచి ముద్దులిడునె?
మెఱుపుమెఱసి ప్రేలి కొఱవిదయ్యముగుండె
జాలి కేనాడైన స్థానమగునె?
సర్వదేవతాశనమైన చందమామ
చల్లచల్లని కరుణారసమ్ము మఱగి
గుఱకపెట్టిరికాబోలు సురలుకూడ
చిక్కచీకటిచీల్చువాఁ డెక్క డుండె॥

29

వారిజలోచనా! పదునుబారెడి కోఱలుతేలి పర్వతా
కారముగా వరాహములు కన్నులుపూడి భయంకరాటవీ
స్వైరవిహార సౌఖ్యవిలసన్నవకైరవ కౌరవేంద్ర శృం
గార కళామనోహరము కన్గొని మూల్గిన వెంత బాధయో?

30

ఇక్కడ యిమ్మాయి నుండగ
అక్కడ కమాలాప్తుడు విరహాజ్వరవశుడై
స్రుక్కుచు స్వప్నసుఖంబున
మిక్కిలి చెప్పందొడంగె మేలిమిహితముల్.

31

ఛాయాదేవి! జగన్మనోహరకళాబ్జశ్రీవిశాలాక్షి యే
మాయాభీలనిశాచరాధములచే మాగ్రొమ్మగి మూర్ఛిల్లెనో
యే యధ్యాయముగా తయారయి తపం బీనాడు గావించెనో
న్యాయం బారసి నా చెవిం బడుము పుణ్యాం బో సుఖస్వప్నమా.

32

వేకువజాము కోడి తెగ ప్రేలెడివేళ యధార్థభాగ్యముల్
నీకు లభించితీరు గమనించుము పైనముగూడ యప్పుడే
శ్రీకులికించు; కాకి చెలరేగకమున్నె జయాభిలాషతో
నా కమలాలయమ్ము భువనస్తవనీయము సేయుమో కలా.

33

అందము చిందుచుం చిగురుటాకులుకుల్కెడి విశ్వసౌఖ్యకా
వ్యేందిరవై ప్రభాతపరమేశ్వరివై నవయౌవనాంగివై
అందరిడెందమందుఁ బ్రళయంబులు లేపెడి సఁజ కన్గవల్
ముం దిదుగో కనుంగొనుముమొత్తము తేలును స్వప్నసుందరీ!

34

కాంచు మరాళకుంతలముఖస్మిత పంకజ మొట్టు లున్నదో
చుంచలమై మహాశ్రమ కషాయ పరిస్ఫుటనేత్రగోళలో
లాంచల మగ్నఘుగ్నహృదయాచలవార్ధి కథాతరంగమై
మంచము పట్టినట్లయిన మర్లుము తర్లుము స్వప్నశోభినీ.

35

తొడవుల్ పీడిన మేనితో ప్రళయరాత్రుల్ నెట్టు కై మోడ్పుతో
అడవుల్ సొచ్చిన జన్మతో గిరులు వ్రయ్యల్ వ్రయ్యలైపోవు వా
గుడుతో నిర్ఝరులైన చక్షువులతో ఘోషించి ఘోషించి చూ
చెడి నల్దిక్కులు తెల్లవోయెడి యుషశ్శ్రీ కొల్వువెూ స్వప్నమా !

36

ఆపెయె పతివ్రతాంగన
ఆపె కటాక్షమున విశ్వమంతట తృటిలో
పాపతిమిరమ్ము లింక ప
టాపంచ లవునుకదా తటాలున జనుమా.

37

నే నెట్లుంటినొ నీవు కంటివికదా నిక్కంబుగా నాముఖం
బే నాడై ననుగామపంకతిలకం బేమాత్రమైనం సుఖ
ధ్యానజ్ఞానవిలాసినీపరవశత్వం బొంది చూపించెనా?
నానిర్నిద్రపరాయణత్వమును స్వప్నప్రౌఢ! శంకించకే!

38

నా వృత్తాంత మభూతకల్పనకు జింతాకంతయుం దాక న
ట్లీ వేదాంతముమీఁద నే నడిపి నన్నీరీతి మర్యాదతో
నీ విశ్వాత్మను నిల్పి చెప్పుము విరించిశ్రీ విపంచిశ్రుతి
ప్రావీణ్యంబు శరణ్యమై కులుకు స్వప్నశ్రీ పురంధ్రీమణీ.

39

కులుకుముత్యము మేలి తళుకున్నృత్యముగూర్చి
గిరులు నిర్ఝరులు దూకించినావు
కాఱడవి నెమిళ్ల జారుకొప్పును విప్పి
నీలి మబ్బులు పైకి ద్రోలినావు

క్రూరమృగాళి సంక్షోభమార్గము నూపి
గుప్పిటప్రాణాలు గ్రుక్కినావు
కడలిరాయడు గొంతుపిడికిలితోఁబట్ట
ముజ్జగమ్ము బ్రతుకు ముంచినావు
రత్నమాణిక్యసౌధాంతరమ్మునుంచి
పూరికొంపలోపల దించి పోయినావు
నీకు నీవె దైవమ్ముతో నిలిచి గెలిచి
యేలుచున్నావు స్వప్నలక్ష్మీలలామ.

40

నీ కెవ డడ్డు రాగలఁడు ని న్నెటువంటి మహాభయంకర
వ్యాకుల ఘోరవీరవిరహ ప్రళయస్థితు లడ్డలేవు లో
కైకబలాధ్యురాలవు మహీతలమంతయు రెప్పపాటులో
గైకొని త్రిప్పఁగల్గుదువు గారడికైవడి స్వప్నమాధవీ.

41

ఇదిగో! నే నసలైనదే మఱచినానీ గుండెకొట్లాటలో
అది యే దేశనివాసురాలయినదో యాతన్వి యేవాడ ను
న్నదియో చెప్పెదఁ; బ్రహ్మపట్టణము సౌందర్యప్రపంచంబులో
విదితంబై విలసిల్లుచుండె కల ద వ్వీటం కళారామమై.

42

సౌందర్యసౌఖ్యనిష్యందామృతోత్సవ
శంపాలతలు పూచి చమనులమ్యో
మధురమోహనకళామందారపుష్పవి
శ్వవిలాస మొలికి భవంతులమ్యో

ఆనందవాక్యనాట్యసుమనోహర సరో
వరము పొంగి సిరికాపుర్ములయ్యె
ఔదార్యశౌర్యధైర్యస్థైర్యగాంభీర్య
సద్యశోధనమెల్ల జ్ఞానమయ్యె
అసహానవికారదుర్వారరసవిహీన
దుర్మదాంధదుష్టాంకారదార్బలాత్మ
ఘోరక్రూరమనస్తాప తీరమైన
బ్రహ్మపట్టణమున నలుప్రక్కలందు.

43

నీ వేమాత్రము జాగుసేయక మహానిర్నిద్రపాథోధి కే
ళీవిన్యాసకథామనస్కుడగదా మ్లేచ్ఛావరోధమ్మునో
జీవుల్ తావులుతప్పియుంటి నడు మే శ్రీమంతుతోనైన వా
చావైదుష్యమువెట్టితేని యికనాజాబుల్ వృథా స్వప్నమా.

44

పైనము గమ్మ రమ్మ తెలవారకమున్నె మదీయదివ్య సం
ధానముగూర్చి మోడ్చి కనుదమ్ములు భీకరలోకయామినీ
మానినినై తపంబున నిమగ్నమొనర్చి సమస్తప్రాణముల్
ధ్యానము సేయుచున్నదికదా! రమణీమణి! స్వప్నభారతీ.

45

ఏగితివా? కనంబడ వదేమిటి? మాటిదిగో! మరొక్కమా
టాగుము కానరా వెచట కర్గెదు? స్వప్నకళామయూరిణీ!
ఈగడుసైన బెబ్బులులవేమయినం దిగమ్రింగెనా? కటా!
ఓగురు! తెల్లవారినటు లున్నది చెందొవ చిక్కచీకటుల్.

46

అని నిప్పుముద్దగ నినుడు
వననిధు లుప్పొంగు శౌర్యవర్చస్సులతో
వనజదళేక్షణకై మొ
కఁనుబోని కరానగూల్చె కారాగృహముల్

47

అంతట ప్రాక్సరోవరకళాబ్జమనోజ్ఞ మయూఖ విశ్వ ది
గ్దంతము లద్భుతంబయిన కాంతులు పూచెడిరీతి వ్రజ శు
ద్ధాంతమునుంచి దివ్యకవితా నవరత్న విభూషితాంగియై
కాంతునిగూర్చి పొల్చె భయకంపితుఁడై విధు దకఁ డుండగా.

48

వెచ్చనిమాడికఁతో నినుఁడు విస్మయుఁడైకని చంద్రబింబముల్
పిచ్చమనుష్యుఁడై నిలిచి పెచ్చుతలంపులలోన మున్గి యే
మచ్చట నున్నదో కనక యచ్చరువైననిమేషమందు వి
య్యచ్చరపిఁడు దూరెడి సుధాంశుఁడు మెల్లఁగ దారిబట్టెరా.

49

సూర్యుఁడు కార్యధుర్యుఁడు యశోధనమండనచండశాసనా
చార్యుడు ప్రాక్సతీమణివిశాలముఖాబ్జము జూచి చాలు చా
తుర్యము కట్టిపెట్టుము విధుం డపుడే పయనించె నేమి? సౌ
కర్యము వెల్తి లేదుకద! గట్టిగ చెప్పు మటంచు నడ్గెరా.

50

వెలవెలబోయె నీప్రియుఁడు వేలుపుబువ్వయిగూడ దేనికో
గడగడలాడుచుంవెడలె కామిని! యేమని యానతిచ్చితో
కులుకుల కేమిగాని పయికూరిమిపేరిమి నా కదేల? నీ
వలపులు తెల్లమాయె భగవంతుఁడయోమయ హౌను ప్రేమతో.

51

ఊరిన భావముల్ మధునవోదయముల్ మృదుకంఠనాళముల్
మీ రమణీలలామలకు మెల్లగచల్లగ మేళవించి కం
సారి కుమారుఁ డెంత విలయస్వనవిశ్వగళమ్ము విప్పి నాఁ
డో రసరూపిణీహృదయడోలిక లూపులు మిన్నుముట్టెనే?

52

నళినీమణీ నవ్యదళినీ ఘృణీదివ్య
నయనోజ్వల కళాధనమ్ముకొరకు
జలజ విద్యుల్లతా మలయమారుతకథా
వాగ్వధూటీ వైభవమ్ముగూర్చి
మహతీసుహాసినీ లహరీవిలాసినీ
రసపల్లవశ్రీ చరణములకయి
హిమబిందు సుందరీ సుమనోజ్ఞమాధురీ
నవరత్నపారాణి నగవుగుఱిచి

సప్తసాగరబడబాగ్ని తప్తచిత్త
తీవ్రసంక్షోభ దుర్మోహదేహలోహ
జాతి చిట్టెమ్ముకట్టి దుర్నీతి జగతి
పెంచి పోషించి భూషించి విరగబడిమొ.

53

ఛాయా! తావకపల్లవార్చన కళాసౌందర్య వాల్లభ్య జా
తీయేభ్యుల్ నవనందనోత్సవధరిత్రీ వల్లరీ సభ్యులై
మీయుత్సాహ తరంగడోలికలతో నిర్నిద్రశౌర్యార్ణవ
శ్రీయోగమ్ములు పట్టిరెంత సుకృతా శీర్దేశ మూర్ధన్యులో.

54

ప్రాచ్యశ్రీరమణీలలామ ! ధగణీప్రాగబ్ధపాథోధిలో
నైచ్యశ్రేణి ముదావహమ్ముగ భవన్నైష్యశీత్యసాహిత్యస
ద్వాచ్యామోదలసత్ప్రసూనగుణ సౌభాగ్యమ్ముతో హాయిగా
శౌచ్యశ్రీ కుసుమాభిషేకములు నిచ్చల్సల్పె కన్పట్టవే.

55

ఉదయశ్రీనవకోమలాంగి ! మృదుభావోద్యానశైత్యోపచా
ర దయాంతఃకరణైకకల్పతరు పత్రచ్ఛాయలై యెందరో
చదువుల్ సంధ్యలు ధారబోతురు భవత్సౌందర్య మాధుర్యసౌ
ఖ్యదశానంతవసంతులైన రసికుల్ కళ్యాణముల్ సూతురే

56

ఆమందారవనమ్ములో పెరిగిఛాయా ! యింక యెన్నెన్ని రో
ప్రేమోపాసనచేయుచున్న విహగశ్రీ రత్నమాణిక్యముల్
నీముందుం దలయెత్తలేవు రసకేళీసౌఖ్యసుస్నిగ్ధపు
ష్పామోదప్రియుఁడైన మాధవుఁడు నీయాలాపముల్ మెచ్చెనే.

57

విఫలాయాసము లేల సాధ్వి! రసపృథ్వీరత్నమాన్వీఁ ది
వ్యఫలశ్రావ్యముకంటె నవ్యభనదీయచ్ఛాయ నేఁ డెంతయో
సఫలంబై శుకశారికాదిసుకవిస్వాముల్ మహోత్సాహ గా
థఫలాపేతు కసంతులై కలపుపోట్లం తేనె చిందించిరే.

58

ఇక నన్నొకఁ-నిగూర్చి నీ విపుడు దేవీ! యీకళోపాసనా
ధికులం విష్ఫలభావనాపథకథా ధీశాలురం జేతువా
సకలైశ్వర్యవసంతమోహాన తపత్సూర్మజాని హార్మ్యంబులో
సుకుమారత్వము దివ్యజీవితము వీచుం పుష్పసౌరభ్యముల్.

59

అడ్డము లెవ్వరటంచు ప్రణయ ప్రగతుల్ విరమించు మంచుఁ గ
న్పడ్డ సుఖస్వరూపచరణమ్ములు పట్టు మటంచు మింటిపై
దొడ్డవ యూఖుఁ డెక్కి జలధుల్ జగతుల్ ప్రళయాగ్నిదృష్టితో
గడ్డగమార్చి మాడ్చి యలుగల్ వడగాడ్పుదురుల్ పగిల్చెరా.

60

మధ్యస్యందన చండభాస్కరుని బ్రహ్మాండ ప్రతాపంబుతో
సాధ్యాసాధ్యము లేవిటో, కనక విశ్వంబెల్ల మార్మ్రోగి సా
రథ్యం బెవ్వని కివ్వలేక జగదారాధ్యుం డెవండో మహో
పాధ్యాయుం డెవడో కనుంగొనుటకై ప్రారబ్ధమై వేగరా.

61

గుండియపైన పెంకులు చిట్లిపోయెడి
వాడికత్తులు త్రుప్పుపట్టె నేమొ
కడలిదయ్యము కాళ్ళుముడుచుకొని పడెడి
వీరపౌరుషము చల్లారెనేమొ
గహనక్రూరమృగాలు గుహలలో జొచ్చెడి
మొగిలిలు నభమం దణగిన వేమొ
కొండలమొకిమీదు గొణుగుచువణకెడి
ఆఖండలుడు మానియయ్యె నేమొ
యింతప్రళయమార్తాండవహ్ని రగిలి పగి
లి దశదిశలెక్క భగ్గున లేచిలేచి
దాహతాప విరహమనస్తాప మయ్యె
కోకిలస్వామి! నీవైన దూక వేమి?

62

తావకపంచమస్వరసుధారస మేరికిధారవోతువో
జీవము లేచివచ్చి నవజీవితకోమలపల్లవార్చన
శ్రీవిభవమ్ముతో పుడమిచేడియ పూజలు సేయు నీకు నీ
రావము మోడుమోక కొనప్రాణములో దిగనిమ్ము కోకిలా !

63

ఏమధురప్రభాతమున కీవుసుమించితివో కదా! పిక
స్వామి! త్వదీయరమ్యమృదుపల్లవ కోమలకంఠమాధురీ
ప్రేమరసాభిషిక్తు డయి విశ్వమయుండు దయార్ద్రభావజీ
వామృతవర్షముల్ బ్రతుకులన్నిటిపై గురిపించుఁ గూర్మితో.

64

ఏమేమీ కోయిలరాజ! దేనికి వృథావిశ్వంబు మార్మ్రోగు న
ట్లు నినాదమ్ము కుహూకుహూ యని పటాటోపంబులం జేతు మం
దినమార్తాండుడు శాంతిచెందెడి కళానృత్యోత్సవశ్రీప్రస
న్ననవాలాపకథాకలాపమధుగానం బింక వర్షించుమీ.

65

శుంఠవు నీవు నీసొగసుమాడక కంఠము చించుకొన్నవై
కుంఠము ముందు నూడిపడి కోటి జయంబులు నీకుగొల్చునా?
శొంఠికషాయ మేమయిన జుర్రితివా? నవపల్లవార్చనో
త్కంఠత హెచ్చుజేసి వడగాడ్పుడికించితి వక్రదృష్టితో.

66

ఋతుభూపాలకులార! విశ్వమురళీ ఋష్యాదులారా! జగ
న్నుతికెక్కించెడి మీరు మీతపము మిన్నుంముట్టి మేఘంబులై
బ్రతుకుల్ పచ్చగ పల్లవించుటకు ధారాళమ్ముగా కుంభవ
ర్ష తరంగమ్ములు నెత్తిపోయుడు కృపార్ద్ర శ్రీ కటాక్షమ్ముతో

67

మండినస్వార్థవహ్ని మతిమంతులలో ప్రళయాగ్నిగోళ మా
ర్తాండవిదాహతీవ్రపరితాపములై దిశ లెక్క నేను బ్ర
హ్మాండము నిప్పుముద్దయిన దయ్యొ! తపోధనులార! మింటిపై
లెం డిక శాంతివర్షము ఒలీయముసేయు డుదారదృష్టిలో.

68

ఈ ఘనమేధావులలో
మేఘోదయ మైననాడు మేదిని కులుకుల్
శ్రీఘుల్లు ఘుల్లనుచు క డ
మోఘముగా కుట్మలించి పుష్పించు జుమీ.

69

పుష్పకిశోర! నీభువనమోహను డౌనె మహాత్ముడో కళా
శొప్పము గొడ్చి నీ ప్రణయభాగ్యము మేలిమి జేసె దేశముల్
నిష్ఫలమైనవెన్క రమణీయ సుఖా లెటు పల్లవించు? సు
పుష్పవిహారిపుష్టి కొలబోయును నుండెడి క్రూరసృష్టిపై.

70

దళవెల్గు వారిసృష్టికి
మశకంబై, విశ్వకర్త మాయామహిమా
తిశయంబు లకురములో
నిశితంబుగఁ ద్రవ్విపోయు నేర్పరి కవియే

71

ఆవిభు డక్కవీశ్వరుఁ డహర్నిశ మతుగదృష్టిలో ధరా
దేవి వరాలనోములకు దిక్కయి యాప్రళయాగ్నిశైలలో
కావళిపై మహాముని ఘనావళి దెచ్చికృపాభిషేకముల్
ప్రోవులుపోసె! దూకగ నమోఘతరంగమృదంగనిర్ఘరుల్.

72

నెత్తురుగ్రుడ్లుగూడ గమనించెడివిశ్వకవీంద్రవాక్కులో
మొత్తని వేమిటో బహు సుమించి రమించి. జగద్ధితంబులై
హత్తిన వేమిటో ఋతుచయంబు మహాఋషివంగడంబు దం
డెత్తెను నీలిమబ్బులయి హెచ్చులు చిచ్చులు జిమ్ము వానిపై.

73

ఆశాలతా స్వర్ణహార సౌదామిని
జయహారతులు దిగ్విజయములయ్యె
జలద గంభీరనిస్వనవిధాన విమాన
పౌరుషమ్ములు జయభేరు లయ్యె
బృందావనోత్సవ మందారపుష్ప వి
తానమ్ములు జయపతాక లయ్యె
రసవిలాసధునీతరంగమ్ములు తురంగ
మాతంగ చతురంగజాతు లయ్యె

గగనమండలిమార్మ్రోగి పగులుచుండె
రోదసీగహ్వరమ్ము నిర్ఘోషమయ్యె
ప్రచండభాస్కరుఁడు చల్లారుచుండె
మునివరులు జన్మధారంబోసినకతాన.

జ గ జ్జ న ని

గీతాంజలి

శ్రీకార జగజ్జననీ
ప్రాకార సువర్ణవజ్రవైడూర్యమణీ
నీ కారుణ్యార్ఘురిపయిన
నా కావ్యము క్రొంబసిండినావ కదమ్మా॥

మేరువై తొడిగెగా పేరు నిల్పఁగ నీకు
నూరుయుగాల బంగారుతొడుగు
జలధినై లేపెగా జయదుందుభిగ నీకు
దేశదేశాల కీర్తి ప్రతిష్ఠ
తనయుఁడై తలఁచెగా దయపుట్టగా నీకు
వేదవేదాల గంభీరసూక్తి
రసికుడై కొలిచెగా రసమాధురిగ నీకు
రత్నమాణిక్యాల రాశిరాశి

ఏమి తక్కువచేసె నేఁడింక నీకు
విజయవాడ వేదాంతకవి వరుఁడమ్మ
ఏలవమ్మ నీ వరహాల బాలుఁడమ్మ
కరుణరసవర్గ! చల్లని కనకదుర్గ॥

" ఆంధ్ర బెర్నార్డ్‌షా "
వేదాంతకవి

నన్ను చెప్పనీ

నవ్విస్తున్న వరహాలు, కవ్విస్తున్న కలహాలు, దువ్విస్తున్న తరహాలు, త్రవ్విస్తున్న సలహాలు పుస్తకాలై, దస్తరాలై వేనకు వేలు, లక్షలకు లక్షలు సంపాదించిపెడుతున్న లోకంలోవాణ్ణి. ఎక్కడా అయిపూ అజా లేకుండా వున్నవాణ్ణెవణ్ణో నమ్ముకొని, గొంతులు చించుకొని గోలపెడుతూన్న, గుండెలు పడుతూవున్న యిరుగు పొరుగులో ఇరుక్కున్నవాణ్ణి.

అంచేత నేనుగూడా యీ బాపతు భయభ్రాంతులతో వులిక్కిపడి, గడబిడపడి, అయోమయంలోపడి, అలివికాని రాపిడిలోపడి నలిగి నలిగి నులినులియై, వాడివాడియై నీరసమై, భక్తిరసమై, పాదరసమైన మనస్సుతో నిలుకడలేకుండా నిబ్బరం లేకుండా వున్నా. దేనంతూ కనుక్కోలేని వేదాంతాల్తో సిద్ధాంతాల్తో పల్టీలు కొడుతున్నా. ఉల్టాసీదాలు కొడుతున్నా.

ఈ విధంగా వుక్కిరి బిక్కిరియై, చిక్కిరి బిక్కిరియై చివరకు చేసేదేమీలేక, చేయటానికేమీతోచక యీ జగత్తంతా వట్టి మాయే అని వొక్క నిట్టూర్పువిడుస్తున్నా.

బ్రతుకుకోసం బయల్దేరి యిన్ని దండకారణ్యాలలో, ఇన్ని బంగాళాఖాతాల్లో సంపాదించుకొన్న యీ మాయతో జీవిస్తున్నవాణ్ణి. అయితే యిది పబ్లికులో కెక్కించేటప్పుడు మాత్రం నన్ను మాయగాడని యెవడూ తెలుసుకోలేనట్లు శాస్త్రాల్తో, సంగీత సాహిత్యాలతో, కవిత్వాలతో, వాఙ్మయ ప్రభుత్వాలతో జబర్దస్తీగా

కనిపిస్తున్నా. ఇంత హోదా వెల్గబోస్తున్నవాడు ఈతనిది "కుంచారం" కాదటయ్యా అని నేను పుట్టి పెరిగిన పల్లెటూర్ని యెవరన్నా చేయెత్తి చూపిస్తేమాత్రం యినాటి నా బస్తీ అవతారం నరసింహావతార మెత్తకమానదు. నా నేటివ్ ప్లేస్ ఢిల్లీ అంటేకాని నా ఫీవర్ తగ్గదు. అంత ముదురుపాకంగా కనిపిస్తున్నానన్నమాట. ఈమో స్తరుగా నేను గీతాపారాయణయుగంలో దైవధ్యాన జగంలో తయారైన సరుకుని. ఇంకా ముందేమాదిరిగా నాజూకైనసామానొతానో అసలందటికీ నిజంచెప్పనీయని కత్తులమీద నివాసాలైతే నావంటివాని భూతవర్త మాన భవిష్యత్తులెట్లానికప్పిచ్చిగా, నిర్దుష్టంగా బయటికొస్తై ? అం చేత నా మాయ జీవితానికి యిదీ ఒక విధాన మెఱుగ్గానే కనిపిస్తున్నది.

దగా జీవితానికున్న దర్జా, తడాఖా మజే దేవత్వానికిలేదన్న అభిమానం, అసమాన విజ్ఞానం నాలో ముదురుతున్నవి. దాంతో నేనెంతవాడికీ పట్టుపడనంత వేషభాషల్లో ద్వేషరోషాల్లో మిడిసిపడే నా వాలకాన్ని, నా కీలకాన్ని అతి వినమ్రతా భావకిరణాల్లో విరా జిల్ల చేస్తున్నా. పరాక్రమిస్తున్నా.

ఇంత హడావుడి జీవితాన్ని, యింత హంగామాభాగోతాన్ని బలిపిస్తున్న యీ మానవసంఘ సంస్థానాన్ని మరామత్తుచేసే విశ్వ విజ్ఞాన విప్లవాలు పెద్ద తుపానుగా పట్టనంతవరకూ నా మాయల మారి గారడీలకీ, నా కపట నాటక జీవితాలకీ వుపద్రవం వుండ దన్న గుండెధైర్యంగలవాణ్ణి.

అంచేత అటువంటి విజ్ఞానవిప్లవాలు నాచుట్టుపక్లెక్కడా తలెత్త కుండా తంటాలు పడుతున్నవాణ్ణి. పహారాలు కాస్తున్నవాణ్ణి. దీనికి

తోడుపడే తోడేళ్లవంటి హేమా హేమీలతో చెట్టాపట్టాలుపట్టి సకిలింపుల్లో, ఇకిలింపుల్లో స్నేహం చేస్తున్నవాణ్ణి. ఈ ప్రజ్ఞా విశేషాలు ప్రదర్శిస్తున్న నా తమాషాలకింకా పూర్వ మూఢనమ్మకాల్లో క్రుళ్లి పళ్ళికిలించి పెద్ద మద్దత్తిస్తున్న సనాతన శల్యసంఘాన్ని మెడపట్టుకొని కూర్చున్న మేధావంతుణ్ణి.

ఇహ తాము చదివేది యేదీలేదని ఊమ్ము విరుచుకొని తిరుగుతున్న విద్యావంతుల అహంకారగోళం నాకు స్వేచ్ఛావిహారసీమైంది ఏనాటిగ్గూడా ఎంత ఆర్జించినప్పటిగ్గూడా తమకి సంతృప్తికనిపించకుండా, అసలు తమకెంతకావాలో ఆకాశపు నోరుతెరచి అడక్కుండా ప్రౌఢ్ధస్తమానం పైకం కోసం మైకంకమ్మి మైమఱచి తిరుగుతున్న శ్రీమంతులు దురాశాపిశాచ నిశాచరభూమండలం నాకు ఆఖండల సామ్రాజ్య కళ్యాణమహోత్సవ నవరత్నమండపమైంది. ఇహ విద్యావంతులకి అసంతృప్తి, శ్రీమంతులకి సంతృప్తికావాలన్న మాటెట్లా నా చెవినిపడుతుంది? నాకెట్లా ముందడుగు పడుతుంది? దానికి తోడుగా బడాయి కొట్టటం బాగా అబ్బింది. బజారులోబడ్డ బ్రతుకులకు బడాయి ప్రాణప్రదానమైందేగా.

అనాదినుంచి యీ మానవసంఘం పునాది కుదించి, పెకలించి చూస్తే రొండు పనికిమాలినవి కనిపిస్తున్నై. అవి యివిగో: బీదమొహం పడేస్తున్న బిచ్చాలు, భీష్మించి చేస్తున్న శపథాలు. జీవిత విజ్ఞాన సౌందర్య ధనాన్ని యీ బిచ్చాలు, శపథాలు నిట్టనిల్వునా ఖూనీచేస్తున్నై.

ఇలాటివి బోలెడనుభవాలు కళ్ళకి కట్టినట్లుగా వొకచోట కని పిస్తుంటే నా ముందు బిచ్చాలు పెట్టేవాళ్ళని ధర్మదాతలనటం, యీ శపథాలు పట్టేవాళ్ళని మహాత్ములనకోటం నాకు బాగా అబ్బింది. ఇదే యీ బానిసత్వానికి వారసత్వంగా వచ్చిపడ్డ ఆస్తి పాస్తి.

బిచ్చాలు పెట్టి పెట్టి తోటిమానవుణ్ణి యెంత హీనంగా దీనంగా తయారు చేసుకొంటున్నానో యీ నాడు నా దవడకింద దండకాలు, ధర్మశాస్త్రాలు నన్ను తెల్సుకోనీయకుండా కట్టేసినై. శపథాలు పట్టిపట్టి సన్నగిల్లిపోతున్న తోటి మానవోత్తముడు శివాలు పెరిగి, జుట్టు విఱగబోసుకొని వీధిని బడేట్టుగా, వాని వెంట వీరంగాలు వాయించుకొంటూ, గుగ్గిలాలు వేసుకొంటూ యెంత బలవన్మరణానికి అతణ్ణి లాక్కుపోతున్నానో నన్ను తెల్సుకోనీయకుండా పాతరపడ్డ పురాణాల్లో జాతరైన జీవితాలు నన్నాశీర్వదిస్తున్నై; అభినందిస్తున్నై.

ఇటువంటి నరహత్యా పాతకాలెన్నో మాయకథలతో, తీయని సంగీతాలతో మెఱుగులుపెట్టి నవరసులుగా మార్కెట్టు చెలామణీ చేసుకొంటున్నమాట నేను చెవినిబెట్టుకోకుండా వీటికి తతంగాలు పన్నిన వాళ్ళని చూచుకొని మధుర ప్రసంగాలు చేస్తున్నా.

ఒకళ్ళొకళ్ళు చంపేసుకొందామని తెగించి నడుం బిగించి దూకి యుద్ధానికి బాకులూ, తుపాకులూ తీసుకొని కళ్ళు చెదిరేట్లు, ఒళ్ళు గగుర్పొడిచేట్లు రక్తప్రవాహాల్లో తుండాల్ని, మొండాల్ని దొర్లించు కొంటూ చుట్టుపట్ల దుఃఖ సముద్రాల్ని పొర్లించుకొంటూ, జయ

భేరి ప్రోగించుకొంటూ పోతున్న రావణసంహార శౌర్యధుర్యుడైన వానిని చక్కచక్కని పద్యాల్లో, గేయాల్లో చుట్టి, కమ్మకమ్మని రాగాలతో దవడలక్రిందణచిపెట్టి యెంతకాలంనించో భక్తిరసం తీస్తున్నవాణ్ణి నేను. గెలిచినవాణ్ణి తలచినవాఁడు భక్తుఁడౌతాడన్న మాట సార్థకం చేస్తున్నవాణ్ణి నేను. ఈ బాపతు బాణీ పుణ్యమా అంటూ సంఘంలో ధనవంతులూ, బలవంతులూ కొనియాడబడుతున్నారు. అన్యాయంగా, అనివార్యశౌర్యంగా పైఁబడి పీక్కుతినే ముఠాల్ని యథేచ్ఛగా, పరీక్షగా వీరవిహారం చేసేటందుకు భజనతో వాళ్లని బలిపిస్తున్నా. ఇంకా "భజనపరులకేల దండపాణి భయము?" ధనముతో మూల్గిస్తున్నా, దుర్గర్వంతో దుమికిస్తున్నా, విజ్ఞానంతో నిమిత్తంలేని సంఘాన్ని. అంచేత నేను ధనదాసుణ్ణౌతాను గాని హరి దాసుడనుగాను.

ఈ వరస రామనామ సంకీర్తనలతో నేను నా ధన దాసత్వాన్ని తత్వాల్లో, కవిత్వాల్లో కప్పిపుచ్చి మహాకవిగా, మహాభగవద్భక్తుఁడుగా సంఘంలో చెలామణీ అవుతున్నా పైకి కనిపించని నా ముదిరిపోయిన స్వార్థం పెంకుకట్టి నే నిహా రాంబదులతెక్కల చప్పుడు పైకి వినిపించనట్లు త్యాగయ్య, క్షేత్రయ్య కీర్తి కళేబరాలపై ప్రాలి వంగనామాల్లో గరుడాళ్వారనిపించుకొంటున్నా.

ఈ తంతగంతోనే సంఘంలో బలిసిన ధనాఢ్యుని, బలాఢ్యుని శంఖచక్రగదారూఢుణ్ణిచేసి, వడ్డికాసులవాణ్ణిచేసి వూరూరా, యింటింటా వేంకటేశ్వరస్వామిగా నిల్పి కొల్పిస్తున్నా. వీళ్లందరిపైనా

హైకమాండ్ ప్రెసిడెంటుగా తయారుచేసిన యేడుకొండలవాడికి తిరుపతికొండ సెంట్రల్ ఎసెంబ్లీగా నిర్ణయించి, యిటువంటి యింత పెద్ద పంగనామాల రాయుడికి ఇహ అందరికీవొంటిమీది బంగారు లోడుగులు ముడుపులుగా కట్టించి, అమాయకులందరికీ జుట్టూ వాడి దివాణంలో సాంతంగొరిగించటానికి పంపిస్తున్న నేను సంఘంలో భాగ్యశాలికి భక్తాగ్రగణ్యుణ్ణైనాను. అందుచేత నాదేహం ఇంత బిదురుతో, దురదతో గిడసబారి, బండబారి నేనుకూడా అక్కడక్కడా నాప్రక్కను నాకు తాళంవేయటానికి నాకు భజనచేయటానికి కొన్ని వెట్టిమొహాల్ని లేవదీస్తున్నా. ఎందులోనన్నా కాస్త పేరు వస్తేసరి ఆపాట్న నావెంట భజనపరుల్ని వేసుకొని తిరగాలనిపిస్తుంది ఈ కండూతిజాడ్యం నాకు జాస్తిగావుంది. ఇది ప్రజానాయకత్వాలు సంపాదించిన పెద్ద తలలన్నింటికీవుంది. ఇందులో అందెవేసినచేతికే బజార్లలో జబర్దస్తీ పెత్తనాలు, అధికారాలు దొరుకుతున్నై. అంచేత ఎప్పుడూ ఎవడో వొకడు భజనపరుఁడుగా నావెంట తయారై చమ్మగా నావీపు గోకుతుంటే నాకు బ్రహ్మానందంగా వుంటుంది. ఇటువంటి భజనపరుడు నమ్మినబంటుగా హనుమంతుఁడుగా నాముందు నడచి యింకా తనవంటి కోతిమూకను తెచ్చి నా భజనపరులుగా కట్టేస్తున్నప్పుడు నాకు నేనే కోదండరామావతారమనిపించి యేమిటో చెప్పలేనంత విసురుడుగా యేదో వెట్టి ఉన్మాదం నాలోంచి గాలిదుమారంగా లేస్తుంది. దాంతో యిహ గ్రామగ్రామాల్లోనూ సంగ్రామాలు, హంగామాలులేపి వూరూ పేరూలేని, నోరూవాయూలేని వట్టి అమాయకజనం మచ్చ మాపి నా ముఠాదారులందరికీ పట్టాభిషేకాలు జరిపిస్తున్నా. కనుక వెంట భజనపరులుంటే ఎంత లాభమో, యెంత జగదేకారాధ్యుడు కావచ్చునో తెలుసుకొన్నా బాగా. ఈ భజనపరులకి, భక్తాగ్రేసరులకి,

కవిసార్వభౌములకి కావల్సినన్ని అగ్రహారాలు, మడిమాన్యాలు వెనుక బాగా కట్టబెట్టారు. ఈ పెళ్ళికూతురు సినిమాయుగంలో బాపతు భజనపరులైన పత్రికా సంపాదకులగ్గూడా కావల్సినవి కట్టబెట్టి వెంటపెట్టుకొన్నా. జయభేరి కొట్టుకొన్నా. ఈ రుచి మరిగే కాబోలు గుళ్ళల్లో కాపురాలున్న దేవుళ్ళందరిగ్గూడా తమ భజనపరుల మీద అంతమక్కువెక్కువై భక్తాగ్రగణ్యుల భక్తి పాశాలకి కట్టుపడ తామని, తామెప్పుడూ దాసదాసాను దాసులమని చెప్పుకొని మంచి నిషామెక్కించి భజనపరుల్ని తమ పాదాలదగ్గర కట్టేసుకొన్నారు. ఈ దేవుళ్ళ బ్రతుకూ, ఈ నాయకుల బ్రతుకూ, ఈ మహా విద్వాంసుల బ్రతుకూ భజనపరుల మీా దుందని నే తెల్సుకోక తప్పిందికాదు. రాగారాగా నా తీటకోసం నే నట్లా తయారుకాక తప్పిందికాదు.

అయితే ఈ వరస సంవత్సరాలతరబడి నువ్వోత్రిపోయదలచు కొన్న చెత్తా చెదారాలకి మేం సహించాలా ? అని దూకుతారేమో!

అట్లాగే యేండ్లతరబడి నేను సహించినట్లుగా ఇప్పుడు నేను చెఱిగిపోసేవన్నీ సహించి గ్రహించాలి. మఱి నిన్న మొన్నటివరకూ నీ చేతిలోవున్న ధర్మశాస్త్రాలన్నీ బస్తీరోడ్డుమీాది పోలీసు జవానుల మల్లే నిలబడి, బారలుసాచి, దారులు చూపి, బిగుళ్ళువేసి, బెదర గొట్టి, వట్టి అలిపిరికి మనుష్యులైన అమాయకుల్ని హడలగొట్టి చాటుగా చేతులుపట్టి ప్రభుత్వాలు వెల్గించినట్లు నా హయాంలో గూడా కాస్తట్లా, నన్ను చెలరేగనిస్తారా లేదా మీారు ? వ్యవహార మంతా యిట్లా అడ్డంతిరిగిందేమని భావిస్తారేమో. మఱి యాక్షనికి రియాక్షన్ సహజమేగా.

ఇన్నాళ్ళూ నువ్వు చెప్పేదానికి వెంట నేను ఫిడేలుమాదిరి వంత పాడుతున్నట్లు నేను చెప్పేదానికిహ నువ్వుకూడా ఫిడేల్లే వంత

పాడుతున్నప్పుడు మన చుట్టరికం సిగపట్లగోత్రాల కేనాఁడు సిద్ధంగాదు. ఈ లోకంలో ఫిడేళ్ళ బ్రతుకన్నా చూచుకోవాలి. తోడేళ్ళ బ్రతుకన్నా చూచుకోవాలి. ఈ రెండింటిలో యేదో వకటి అలవాటు కానివాని అగచాట్లు చెప్పి రాసులు పోయటానికి పద్యాల్లు భువనాలు గూడా చాలవు.

ఇటువంటి ఫిడేళ్ళు తోడేళ్ళు బ్రతుకుతున్న సంఘంలో వొక గ్రుడ్డిమాట పెత్తనం చేస్తున్నది. అది అందఱిమొగుడుగా "అదృష్టం" అని పేరుపెట్టుకొన్నది. ఈ అదృష్టానికి ముక్కూ మొహం లేమ, దిక్కూ మొక్కూలేదు. లేకపోయినప్పటికిగూడా జగన్మోహినివలె అందఱ్నీ బానిసల్నిచేసి బలహీనుల్నిచేసి తింటున్నది. ఈ అదృష్ట మనేమాట మానవసంఘానికి వేరుపురుగుగా పుట్టి సంఘాన్ని అభ్యుదయ మార్గంమీద అడుగుపెట్టనీయడంలేదు. నల్గురు కలిసి వొకణ్ణి ముంచి, తమ చేతులారా అమాంతం అట్లా మునిగినవాణ్ణి, పైకి తేలనివాణ్ని పట్టి దురదృష్టవంతు డని పెద్ద నల్లరాతి బండమీద దొర్లించిపోతున్నారు, ఖూని చేసిపారేస్తున్నారు. మళ్ళీ యింకో నల్గురువచ్చి మునిగినవాణ్ని బయటికితీసి యింతకు అదృష్టం వుండబట్టే నూకలింకా మిగలబట్టే బ్రతికి బయటపడ్డాడని వాఁడి చుట్టూతా చెక్కభజనచేసి చిందులు త్రొక్కుతున్నారు. అసలు నిఖార్సైన మనిషి జన్మ తయారు కాకపోవటంమూలానే సంఘంలో క్రూరమృగజీవనాలు కనిపిస్తున్నై. ఈ గ్రుడ్డిమూకైన "అదృష్టం" ఆటలు సాగుతున్నై.

ఈ మాదిరి మనిషిమాంసం బాగా రుచిమఱిగిన అదృష్టరాక్షసి ఆటేవున్న ఖామందులమీద అఘాయిత్యం చూపించటానికి పొదను కొంటూ. పట్టాభిషిక్తుడు కాఁబోతున్న రాముడు అమాంతం అడవికి

లేచిపోవాల్సిన అవస్థ వచ్చిపడ్డప్పుడు, రాముడు భీకరారణ్యంలో సీతను గోలుపోయి సీతాన్వేషణకోసం చెట్టుగుట్టలుపట్టినప్పుడు, రాముడు వట్టి దురదృష్టవంతుఁడని వదలిపెట్టక రాముడు కేవలం పితృవాక్య పరిపాలకుడని, దుష్టశిక్షణార్థం అవతరించిన అవతార పురుషుడని యీ సంఘం ప్రోత్సహించి, అభినందించి, అడవిలోగూడా ఆదుకొన్నది. ఈ రాముడు లేనివాడి కడుపునపడి నానా అగచాట్లు పడుతున్నప్పుడు మాత్రం సంఘంలో పుట్టిపెరుగుతున్న "అదృష్టరాక్షసి" హాతమార్చి పారేసేది. పురాణ ప్రపంచంలో బాగా కలవాళ్ల కడుపునబడ్డ బిడ్డలంతా యెన్నో కష్టాలపాలయినప్పుడు వాళ్లకి పేరు ప్రతిష్ఠలిచ్చి కష్టాల్నుంచి గట్టెక్కించిన సంఘం యీ నాడు కష్టపడుతున్నవాళ్లని కాపాడలేకపోతున్నది. నల్గురూ కలిసి ఆదుకొంటే అదృష్టం పడుతుంది. నల్గురూ కలసి నిరసించి అసహ్యించుకొని విడనాడినప్పుడు దురదృష్టంపడుతుంది. అయితే యీ అదృష్టం అనాదరణ చూపిస్తున్న సంఘంయొక్క హక్కుభుక్తంలో వుందని తేలింది.

ఒకానొక పేద దంపతులకి ఒక పిల్లవాడు పుట్టాడు. వాఁడఖండ మేధావంతుడౌతాడని, నవఖండలాధిపతియై తీరుతాడని వాఁడి జాతకం చూచి జ్యోతిష్యులంతా చెప్పారు. అట్లాగా అని ఆ పిల్లవాణ్ణి బహు భద్రంగా ఒక సర్కసు బోనువంటి బోనులో వేశి, వేళకి తిండి తిప్పలు చూచుకొంటూ ముప్ఫయేళ్ళు పెంచారు ఆ విధంగా బోనులో పెరిగిన ఆ మహాజాతకుణ్ణి ముప్ఫైయేళ్ళ తర్వాత బోనులోంచి బయిటికితీసి అంతా వాణ్ణి పలకరించి చూస్తే జ్యోతిష్యులు చెప్పిన లెక్క ప్రకారం, సంఘంలోవున్న మూఢనమ్మకాల ప్రకారం, మేధావంతుఁడుగా మాట్లాడుతాడా? అడవి మనిషిగా అరుస్తాడా?

అందరికీ సంఘములో తిరిగి ప్రపంచానుభవం సంపాదించి నప్పుడే మాయలు మహాత్తులూ వస్తై. ఈ మాయలూ, ఈ మహాత్తులూ నల్గురూకలిపి ప్రయోగిస్తున్నప్పుడే అదృష్టంఅనేది, దుర దృష్టం అనేది వస్తుంది. ఈ విశాల విశ్వవిజ్ఞాన భావభాగ్యంపట్టించే చదువులు సంఘానికి అంటినప్పుడే బ్రహ్మరాక్షసుల్ని తరిమి పారేస్తాం.

అదృష్టవంతుణ్ణెవడూ చెరపలేడనీ దురదృష్టవంతుణ్ణెవడూ బాగుచేయలేడని రాక్షస సామెతలు పెట్టుకొని తోటిమనుష్యుల్ని. అభ్యుదయమార్గాన్ని హతమార్చి బకాసురులు సుఖజీవనాలు చేస్తున్నారు. "కాకుసున్నా పెడితే ధం" అనే వట్టి బడుద్ధాయి రకాన్ని భాగ్యవంతులు కని పెంచుకొని వాడెట్లాగైనా అదృష్టవంతుడని భజనపరులైన లేకి మొహాల వాళ్ళచేత భజన చేయించుకొంటున్నారు, మండూ రాంబోతుల మాదిరి బలిపించు కొంటున్నారు. సంఘానికి విజ్ఞాన చైతన్యాన్ని ధారపోసే మహా మేధావంతులకి, శ్రమజీవులకి ధారకం లేకుండాచేసి మెండపెడుతున్నారు. చూడండి! అదృష్టం సంఘాన్ని యెంత ముద్రష్టంచేసి పారేస్తున్నదో; సంఘానికి దయ్యం మాదిరి పట్టిన మూఢవిశ్వాస మూర్ఖత్వాలు, అమాయకత్వాలు రోగిష్టి వాళ్లనీ, కుంటి గ్రుడ్డివాళ్ళని తయారుచేస్తున్నది. ఈ పరమ సత్యాన్ని ప్రజలు తెలుసుకోకుండా అదృష్టం అనే మత్తుమందు కథలలో, సంగీతాలతో కలిపి పోస్తున్నారు. కళ్ళు మూస్తున్నారు.

మనిషి గుండెకాయతీసి దాన్నింకోమనిషికి పెట్టి బ్రతికించి, చచ్చిపోయినవాని నల్లగ్రుడ్లు తీసి వాటిని పుట్టు గ్రుడ్డివాడైనవానికి పెట్టి చూపు తెప్పించి, వృద్ధుడికి మర్కటరక్తం యెక్కించి యౌవన పుష్టి రప్పించి, పరమాణుశక్తి ప్రభావంతో నక్షత్రగోళాన్ని పరామ

ర్శించి, మబ్బుల్ని పితికి మరుభూముల్ని పసించి మానవత్వానికి దేవత్వం సంపాదిస్తున్న యీ సైన్సుయుగంలో, మానవుణ్ని మృత్యుంజయుణ్ని చేయుటకు గొప్పగా సైన్సు డెవలప్పయిన యీ నవయుగంలో ఇంకా వాఁడదృష్టవంతుడనీ, వీఁడు దురదృష్టవంతుడనీ మాయపన్నాగాలు పన్ని బ్రతుకుదామని చూస్తున్న వెఱ్ఱివాళ్ళని ముందు యుగం ఎంత వెక్కిరిస్తుందో చూడకపోరు. అదృష్టవంతులమని విఱ్ఱవీగిన వాళ్ళగతి, దురదృష్టవంతులమని దుఃఖిల్లినవారి స్థితి మన ప్రక్కనున్న రష్యాదేశంలో, చైనాదేశంలో, యెట్లా తారుమారైందో చూడనన్నా చూచి వివేకం తెచ్చుకోవచ్చు. విశ్వకుంటుబం లోకి రావచ్చు.

అసలు తలో ఆచారం, తలో ఆహారం పెట్టుకొని బ్రతుకుతున్న బ్రతుకులు విశ్వకుటుంబంలో భద్రంగా వుండలేవు. తలో ఆచారం తలో ఆహారం పెట్టుకొన్న మూలంగానే మహాకాటకాలు, మతోన్మాదాలు, భాషోన్మాదాలు మన దేశానికి దయ్యాలుగా పట్టినై.

ప్రభుత్వంవారు టంకసాలలో అందరికీ వొకేరకమైన రూపాయలు చిల్లర్లు వేసి అందిస్తున్నట్లు ఈ నాటి మతోన్మాదాల దేశంలో, భాషోన్మాదాల రాష్ట్రంలో జిల్లావకటింటికి ఆహారశాల వొకటి కట్టించి, అందఱికీ వొకేరకమైన రొట్టెలు, బిస్కత్తులు, పానీయాలు, వివిధమైన ఆహారపదార్థాలతో తయారుచేసి చట్టబద్ధంగా, కట్టుదిట్టంగా అందిస్తుంటే యీ మతోన్మాదాలు, ఈ భాషోన్మాదాలు పటాపంచలైపోతై.

అయితే మనం ఇకనైనా కొట్టుకొనిచచ్చే భాషాప్రయుక్త రాష్ట్రాన్ని నిర్మించకుండా ముఖ్యంగా రాజప్రముఖ యాగంచేసి,

అందటికీ ముఖ్యమైన, కేంద్రమైన పట్టణాల పేర్లతో రాష్ట్రాల్ని నిర్మిస్తే భాషాపైత్యాలు తగ్గి రాష్ట్రోన్మాదాలు నిర్మూలనమైపోతై. ఐక్యాలు, సౌఖ్యాలునస్తై.

అంతేగాని వెనక సర్పయాగంచేసి సర్పజాతి మొత్తాన్ని అగ్నిహోత్రగుండంలో ఆహుతి చేసినట్లు ఆంధ్రమహాయజ్ఞం తలపెడితే మటుకు ఆంధ్రజాతి మొత్తానికే చివరికి ముప్పు వస్తుందనుకోవలసి వస్తుంది. ఎంచేతనంటే మఱి అది యీ ఆంధ్రమహాయజ్ఞం అన్న మాటలోనే కీడు జొరబడ్డట్టుగావుంది. దీనికంటే చేయాల్సిందసలు రాజప్రముఖయాగం. దేశ భావిభాగ్యోదయానికి పెద్ద అడ్డంకిగా హిమాలయాలై కూర్చున్న రాజప్రముఖుల్ని కుదించి కదిలించి ప్రజల్లో కలిపేయటానికి "రాజప్రముఖయాగం" తలపెడితే ఇహ దాంతో ఈ మైసూరు, నైజాము మొదలైన రాజప్రముఖులంతా సామాన్య మానవ జీవితాల్లోకొస్తారు. అప్పుడు కర్మాగారాలు, ప్రాజెక్టులు, ఫ్యాక్టరీలు, విద్యాలయాలు బోలెడు నెలకొల్పుకొని దేశాన్ని, ప్రజాజీవితాల్ని సుభిక్షంగా పండించి, విశ్వవిజ్ఞాన మాణిక్యాలతో పండువెన్నెల కాయించవచ్చు. ఆంధ్రమహాయజ్ఞం అందటికీ అనర్థదాయకం. అంచేత ముఖ్యంగా, మహామహులెవరైనా రాజప్రముఖయాగం ప్రారంభిస్తే విశ్వమహాజనులంతా మద్దతిస్తారు దానికి తోడుగా ప్రజాప్రభుత్వాలవారు కలగజేసుకుంటారు. అప్పుడు ఈ సుఖ-భోగలాలసులైన రాజప్రముఖులంతా మనమాదిరి "ఓటర్లయి" ప్రజలతో కలసి జీవించటానికి కదలివస్తారు.

ఏనాటికీ ముందడుగు వేయలేని ఘోర నిరంకుశ దారుణ శృంఖలాలు తగిలించి మతంనిషా బాగా ఎక్కించిన మూఢ విశ్వాస

హిందూసంఘంలో పుట్టిపెరిగిన జీవాలం మనం. ఆదరాభిమానాల్లో, ఆస్తి పాస్తుల పంపిణీలతో ఒకే కుటుంబంలో పుట్టిపెరిగిన స్త్రీ పురుషాదులకు సమానత్వం లేకుండాచేసి స్త్రీలని సంత పశువుల్లాగా వాడుకొంటున్న హృదయాల్లేని పుశుక్రూర మరలం మనం.

సీత, సావిత్రి దమయంతి మొదలైన సాధ్వీమణులు పతివ్రతా మతల్లులని పూజించుకొని, మన పిల్లలకి వాళ్ళపేర్లు పెట్టుకొని యీనాడు మన యిళ్ళల్లో మన తల్లులెన్నొంతమందిని కడుహేయంగా తయారుచేసుకొని, వాళ్ళని సీతా అనీ, సావిత్రీ అనీ, పిలుస్తున్న సిగ్గులేనివాళ్ళం మనం. కాలు సేతులకు సంకెళ్ళువేసి, మెడలకి పలుపులు తగిలించి, మోయలేని మోపెడు గుడ్డలుచుట్టి బందిరి దొడ్డిలో తోలిన గొడ్లమాదిరి ఆడవాళ్ళని యింట్లో ఆ జన్మాంతం కఠినఖైదు విధించి హింసిస్తున్న రాక్షసులం మనం.

పుట్టెడు పుణ్యం, కొండంత పతివ్రతా మహాత్యం వచ్చి విఱగపడుతుందని చెప్పి మనం తిని వదలివేసిన యెంగిలి పులిస్తార్లకుల్లో మన స్త్రీలకి కుక్కలకి పడేసినట్లు తిండి పడేయించి పాపిష్టి మొహాల్తో యికిలిస్తున్న వాళ్లం మనం.

ఏ పురాణాల్లో చూచినా, ఏ పవిత్ర చరిత్రల్లో చూచినా నల భీమ పాకాలున్నవి కాని, సీతమ్మపాకం, దువ్వూరి సుబ్బమ్మ పాకం మాత్రం ఎక్కడా కనిపించటంలేదు. అంటే పూర్వం ఆడది వంటింట్లో మసిగుడ్డగా తయారుకాలేదని తేలింది. అదేం ఖర్మమో మర్మమో దానికి విరుద్ధంగ మన ఆడవాళ్లని వంటింటి మసిగుడ్డలుగా, అమాయక వెఱ్ఱిజంతువులుగా తయారుచేసుకొన్న మొహాలు మనవి.

నిజంగా స్త్రీ హృదయం మంజుల మనోహరం కాబట్టే దయా దాక్షిణ్యాల్తో అష్టకష్టాలు భరించి, సహించి బిడ్డల్ని ప్రాణప్రదంగా పోషించుకొంటున్నారు. ఆదిదైవస్థానం అలంకరిస్తున్నారు. మగవాళ్ళకి ఆ దయా దాక్షిణ్యాలు శూన్యం కాబట్టే మగవాళ్ళ చేతుల్లో పిల్లలు బ్రతుకలేరు.

మనకిన్ని విద్యావైదుష్యాలు ప్రసాదించిన సరస్వతి స్త్రీ జన్మ యెత్తి యీ హేమా హేమీలందరికీ ఉపాధ్యాయురాలైనప్పటి గ్గూడా మనం గ్రహించలేక మగపోతుల్ని పాఠశాలల్లో వుపాధ్యాయులుగా నియమించుకొని మనకు వారి కఠిన కర్కశ పాషాణ హృదయాల్లోంచి వచ్చిన విద్యలబ్బి మనం ఒకళ్ళొకళ్ళం కొట్టుకొని, పొడుచుకొని తినే దుర్మద రోగాల్తోపడి యేడ్చి దుర్మరణాల వాత పడుతున్నాం.

ఈ ముప్పులూ, తప్పులూ తప్పించి సంఘాన్ని విశ్వవిజ్ఞాన భాగ్యోదయంమీద నడిపించటానికివచ్చిన హిందూకోడ్ బిల్లు నంతా బలపఱచి అమలుజఱపాలని జగజ్జననిని ప్రార్థిద్దాం. ఇహ వచ్చే ప్రభుత్వాలన్నా నేను చెప్పినవన్నీ జగజ్జనని సాక్షిగా జరిపితీరాలని కోరదాం. ఇహ ఎలెక్షన్లన్నీ కొత్తదారిత్రొక్కి ఏపార్టీలు ఎలెక్షన్ల ప్రచారాలు చేయకుండా కఠిన శాసనాలు పెట్టి, పోలింగునాడు ప్రజలు తమకిష్టం వచ్చిన పెద్దతలల్ని తెల్సుకొని యెన్నుకొనేట్టు, నిల్చిన ప్రతినిధులజీవితాల్ని. త్యాగాల్ని, సామర్థ్యాల్ని ప్రభుత్వం వారే సమత్వదృష్టితో రెండు నెలలకి ముందుగా పార్టీలన్నింటితరపున ప్రచారంసాగించాలి. పోస్టాఫీసువారు, టంకసాల అధికారులు

నాణాలన్నింటిమీద ప్రభుత్వంవారి మోహరు సమానంగావుంచి వాటి వాటి విలువలు ప్రకటిస్తున్నట్లు ఎలెక్షన్లలోకి దిగినవారిగురించి ప్రభుత్వంవారే ప్రచారంసాగించాలని కోరుతున్నా. దాంతో పార్టీకక్షలు లేవవు. దానికోసమే జగజ్జననిని ప్రార్థిస్తున్నాం.

పార్టీవ్యామోహాలు ప్రజలకీ, పదవీవ్యామోహాలు నాయకులకీ బలిసిపోయి పచ్చి కసాయి మార్కెట్టుగా మారిపోయిన యీ ప్రపంచంలో మహాకవుల్ని, మహామహా విద్వాంసుల్ని యెవరు చూస్తారు? చూడకుండాపోవడం మూలానే యీ మహాకవులు, యీ మహావిద్వాంసులూ ప్రతి గుమ్మాలముందు తామెత్తులుకట్టే దాసరోళ్ళమాదిరి, బాకాలుపట్టే కొమ్ముంగోళ్ళమాదిరి వ్రేలాడాల్సి వస్తున్నది. ఇట్లా విశ్వవిజ్ఞాన చైతన్యమూర్తులు తయారవుతున్నప్పుడు ప్రపంచసౌందర్య చైతన్యం మంటకలసిపోక యేమౌతుంది? అంచేతనే ప్రతి మహానుభావుడు కవుల్లో, విద్వాంసుల్లో తమకేమాత్రం నిమిత్తం లేనట్లు చిన్న చూపుచూస్తున్నాడు.

ఏమయ్యా వేదాంతకవిగారు! మీ గురువుగారైన తిరుపతి వేంకటశాస్త్రిగారు వెనక మీసాలు వడేసి కవిత్వాలు చెప్పి ప్రభుత్వాలెట్లా వెలిగించారో మఱచిపోయినట్లున్నారు. భలే పద్యం చెప్పారు. ఇది వారిదే సుమాండి.

దోసమటంచెఱింగియును దుందుడుకొప్పగఁ బెంచినార మీ
మీసము రెండు బాసలకు మేమె కవీంద్రుల మంచుఁ దెల్పగా
రోసము కల్గినన్ కవివరుల్ మము గెల్వుఁడు గెల్తురేని యీ
మీసముఁదీసి మీ పద సమీపములం దల లుంచి మ్రొక్కమే.

మీ కా రోసాలుంటే మీ గురువుగారి మాదిరి మీసాలు పెంచి కాలుద్రవ్వి కాలక్షేపాలు చేసేవారు ఆ తడాఖా లేక మీరు మీసాలు గొఱిగించుకొని తిరుగుతుంటే, మావంటి వాళ్లంతా మీరు మొనగాడు కవులని యెట్లా తెల్సుకొంటామని యెగతాళి చేయటానికి సిద్ధపడ్డ మహానుభావులముందు పడ్డాం అయితే మా గురువుగారి కీర్తి ప్రతిష్టల్ని నిలపెట్టాలిగాని, మేము పనికి మాలిన బొచ్చు పెంచి మీసాలు మెలిపెట్టాల్సిన వెఱ్ఱివెంగలప్పలం కాదని చెబుతున్నాం. ఇది చింబోతుమీసాల యుగం కాదు. ఇది ఆటంబాంబుల యుగమని తెల్సుకోండి.

మీపయిలేచు మీసములు మీ కిలలేని కళాన మీరు న
ల్వైపుల గొప్పగా దిరుగవచ్చుఁ గదామఱి మీరు మీసముల్
చూపెడి రోష పౌరుష వచోవిభవంబును సైపకుండ మీ
ధీపటిమాన మీ సములఁదీసి కవీంద్ర! యశస్సుబెంచుడీ.

ఇది పైపానికి సవాలుచేసి చెప్పిన మా జవాబు. సుప్రసిద్ధమైన, ప్రపంచ మహాజనజీవ చైతన్యమైన కవితల్లజులు సైడ్ కాల్వల్లో పడి క్రిమికీటకాలల్లే జీవించటానికి తయారుకాఁగూడదు. విశ్వవిజ్ఞాన చైతన్యమూర్తులైన కవి పుంగవులు, మహావిద్వాంసులు మహాజీవనదీ ప్రవాహాల్లో పడి మీన మాణిక్యాలల్లే పవిత్ర జీవనంచేయుటానికి జగజ్జననిని ప్రార్థిస్తున్నాం.

కవితా సంస్థానం
విజయవాడ
27—11—51

"ఆంధ్ర బెర్నార్డ్‌షా"
వేదాంతకవి

కృపాభిషేకం

దండాడించెడి కైతలు కొండాడి వరాల శిల్ప కోవిదమణులన్
ముందూరు వీరబ్రహ్మను పండించెను తెన్గుతల్లి వ్రజంబులలో.

శ్రీరాగోదయ భాగ్య వైభవకళా సింహాసనాసీనుఁడై
భారీమెత్తున బ్రహ్మదేవుఁడెపుడో బ్రహ్మాండముల్ నిల్పి మా
వీరబ్రహ్మ సహస్రశిల్ప ఘటనా విజ్ఞాన మాణిక్య శృం
గారంబుల్ నవరత్నహారములుగా గ్రాలించి గీలించెరా.

విశ్వబ్రహ్మ కళావిలాసములు పృథ్వీమండలాఖండ లా
ర్యాశ్వాసమ్ములు నిండి నిగ్గులయి శౌర్యశ్రీప్రభాతమ్ములై
విశ్వప్రేమ మనోహరమ్ములు మహావిజ్ఞాన సౌందర్యముల్
విశ్వంబేలఁగ వీరబ్రహ్మకరకేళీ కౌశలం బొల్కెరా.

తట్టిన మేలి భావము సుతారముగా చుఱుకైన చూపుతో
చిట్టి వరాలపూల నగిషీకులుకుం దొణకించి యే జగా
జెట్టులకైన స్వర్ణమణి శృంఖలముల్ తగిలించి శిల్ప సా
మ్రాట్టనిపించుకొన్న లసమాన సమర్థుఁడు నీరబ్రహ్మమే.

శిల్పకళాపురంధ్రి విలసిల్లెడి భాగ్యము రాశిఁబోసి, ము
వ్వేల్పులు సేతులెత్తి జయభేరిని గొట్టెడి విశ్వభారతీ
కల్ప మహీరుహప్రసవకాంతులతో మణిహారమల్లి మా
స్వల్పము వీరబ్రహ్మ యులి చక్కిలి గింతను గుల్కఁజేసెగా.

తన వియ్యంకుఁడు బాలబ్రహ్మ కవితాస్థానకుమారాజాని చ
క్కని కావ్యేందిర పూలకౌగిటను సౌఖ్యశ్రీలనిం దేలినాఁ
డని విన్నంతన వీరబ్రహ్మ బహు వీరాగ్రేసరుండై జగ
జ్జననీ దివ్యకృపాభిషేకము వంశశ్రీకి సల్పించెగా.

ఇమ్మహనీయుఁ డింత గడియించిన కీర్తి మనోజ్ఞ రేఖ చం
ద్రమ్మ పసిండిపంట; నవరత్న సువర్ణ వినూత్న పుష్పహా
రమ్మున మేలిసూత్రముగ రాజిలి చంద్రమ వీరబ్రహ్మము భా
గ్యమ్ముగ బిడ్డలైదుగురిఁ గాంచెను నోచిననోము తోటలో.

నాణ్యములైన శిల్ప ఘటనా చతురత్వములెల్ల నైమిశా
రణ్యము దిక్కుఁబట్టెసి నిరంకుశ పాలనలోన మా సుబ్ర
హ్మణ్యము వీరబ్రహ్మమున కగ్రతనూభవుఁడౌచు శిల్పనై
పుణ్యములెల్ల నిల్పె కవిపుంగవు లందఱు కొల్చునట్లుగా.

హాయిగ భోగియై సుకవులందఱు మెచ్చెడిమాడ్కి సత్యనా
రాయణ త్యాగియై ఘనతరమ్ముగఁ బెర్గుచు వీరబ్రహ్మ ల
క్ష్మీయుగ వైభవోన్నత విశేష యశోధనవాఁశి కింక దీ
ర్ఘాయువులం ద్వితీయ సుతుఁడై కులికించెను నద్వితీయుఁడై.

మూడవవాఁడు ముఖ్యుఁడు సుబోధిని సఖ్యుఁడు బాలబ్రహ్మ ము
ద్దాడెసి ముద్దుటల్లుఁడు మహాసుకుమార సునామధేయుడై
మేడలు వీరబ్రహ్మ సుతిమెత్తని కీర్తికి కట్టుచున్న మ
న్నిడయి నూరువేలను గణించి గడించుచు రామబ్రహ్మమై.

ఇతఁడే యాంధ్ర కథాసుధార్ణవ కళా హేలావిలాసైక స
న్నుత సమ్మోహనమూర్తి శిష్యుఁడయి కన్నుల్పండువై మున్ను సం
తత మాహ్లాదముఁ గొల్పి మా హరికథాధౌరేయుఁడౌ బాలబ్ర
హ్మతనూజం సువివాహమాడి యనసూయాదేవిఁ బాలించెరా.

ఈ యనసూయ కాపురము హేమముతోఁ గలికించి కీర్తి దీ
ర్ఘాయువు పుట్టినింటికి మహాసుగుణమ్మున మెట్టినింటికిన్
బోయుచు రామబ్రహ్మ తలపుల్ వలపుల్ పుప్పొడఁజేసి బల్
హాయిగ వెల్గె మా హరికథార్ణవ చంద్రుడు పొంగులెత్తగా.

రాకారామముగా మనోజ్ఞమయి వీరబ్రహ్మవంశంబు ల
క్ష్మీకాంతా సుకుమారికామణిని గాంచెం నోముపండించి దే
వీ కారుణ్య కళావిలాస వర సావిత్రీ మహాసాధ్విని
శ్రీకల్యాణిగఁ గాంచె; చంద్రమ తపశ్శ్రీ రమ్యహర్మ్యంబులో.

శ్రీ కనకదుర్గ కృపతో లోకైకశ్రీ జయంబులు యశంబులు స్వా
మీ! కైకొనుఁ డాయుర్ధన సౌకర్యంబులు చెలంగి చక్ర-గబ్రహ్మా.

"ఆంధ్ర బెర్నార్డ్షా"
వేదాంతకవి
విజయవాడ, 29-11-51

జగజ్జనని

శ్రీ సుమనః ప్రఫుల్ల సుమశీర్ష సుధాంశుమణీ, మయూఖినీ !
కోసలరాజపుత్ర నవకోమలగాత్రి సువర్ణరత్న సిం
హాసిని! మా జగజ్జనని! హాయిగ స్థాయిగ నీవు మా కళా
వ్యాసధునీ కృపారసవిహారిణివై మము మేలుకొల్పుమీ.

సురుచిర వేణి! సత్కవి వచోరస వాహిని! శైలరాణ్మనో
హార, నవరత్నసౌధ శిఖరాగ్ర సమగ్ర శుభప్రదాయినీ !
స్మరహరమానసాబ్జ మధుసద్మ సుఖాసిని! నీదు పాదకిం
కరులము మా జగజ్జనని! కత్తుల బోనులనుండి విడ్వుమీ.

త్రిభువనసౌఖ్య మంగళకరీ! శతకోటి తరంగధాటి దో
ర్విభవ కథాసుధారసఝురీ! కమనీయ మయూరిణీ! కళా
శుభకరి! మా జగజ్జనని! చుక్కల తోటనుబెంచి విశ్వ వ
ల్లభుడు త్వదీయకీర్తి ధనలక్ష్మిని గుల్కఁగ జేసె నేలుమీ.

అంబ! కృపాంబుజేక్షణ కళామృత దివ్యధునీకదంబ! భా
వాంబురుహోద్భవాది దివిజాళిసేవిత రత్నరేఖ పా
దాంబుజ! మా జగజ్జనని! అన్యులటన్న విభిన్న దృష్టి నీ
కుం బొడగట్టియున్న బ్రతుకుల్ తెలవారున మాకు బ్రోచుమీ.

తోయజ కౌముదీ కనకదుర్గ! పయోధిపరీత ధారుణీ
న్యాయ విశారదైక నయనాంబుజవర్గ! సహస్రకోటి వా
క్ఛాయకు మా జగజ్జనని! స్వర్ణమయూఖ విశాఖవ్రజ దీ
ర్ఘాయువుపోసి నమ్మవుగదా! కొదవేమిటి నీకు నేలుమీ.

హైమవతీ! కృపారస మహావిభవైక మనోజ్ఞ సత్కళా
రామసతీ! సమస్త కవిరాడ్గజరాడ్వృభ విశ్వభారతీ!
ఏమని మా జగజ్జనని! యీ కొలమాలిన వెఱ్ఱి నోటితో
నీ మహిమంబు లేను రమణీయముగా కొనియాడనేర్తునే.

గేయ కళాప్రఫుల్ల శుభకీర్తి వసంత దిగంతమూర్తి కా
త్యాయని! నవ్య దివ్య కవితామృత మంజుల భాగ్యవాహినీ!
రోయక మా జగజ్జనని! రోజు తరాజు రివాజు లెన్నియో
నా యనురాగ భక్తి కిరణా లెగబోసెను చూడరాదటే.

మంజుల భావభాగ్య సుకుమార మరాళ మయూర నాట్యగీ
తాంజలి! విశ్వకావ్య మహిమాన్విత కార్య కళా పతంజలీ!
పుంజులు మా జగజ్జనని! పుట్టెడు పౌరుష ముట్టిపడ్డవి
గుంజలు పెళ్ళగించియును గూడలు వంగి నమస్కరించవే.

శాంభవి! సర్వసౌఖ్య శుభశాంకరి! సజ్జన రమ్యహర్మ్య సం
రంభ సభాతలోదరి! పరాక్రమసింహ కళాకృశోదరీ!
సంభవమా జగజ్జనని! జ్ఞాన పటుత్వము లీ యుగంబులో
డింభకుడైనవానికి కడింది బెడంద యెడంద బాపవే.

దేవి! మహాతపోవన సుధీజన పావన భాగ్యరాశి సం
జీవి! దయాసముద్ర ఘన శృంగ తరంగ మృదంగ జాహ్నవీ!
కావుము మా జగజ్జనని! గ్రాలుము నా వసుధైక రాజ్యల
క్ష్మి విభవమ్ములతో కొలుతు కేలుమొగిడ్చి నిగిడ్చి కన్గవల్.

శుభకరి! మాధురీ త్రిపురసుందరి! గంధమదేభ శత్రుదో
ర్విభవ పరాభవాగ్ని పదవీ పరివేష్టిత శౌర్యమంజరీ!
ప్రభలను మా జగజ్జనని! ప్రాణము తానము నీవు కాని యీ
ప్రభువులు కారు; నా యెడఁద రాపిడి చూచి యనుగ్రహింపవే.

ఈశ్వరి! వామదేవ హృదయేశ్వరి! పౌరుషలోక రాజరా
జేశ్వరి! నవ్య దివ్య భువనేశ్వరి! మంజుల కావ్యభాగ్య శా
మేశ్వరి! మా జగజ్జనని! యెంత రచించి నుతించినన్ బుధుల్
శాశ్వత భక్తి గోరితి నజస్ర సహస్ర భవత్కథాయుచుల్.

అక్షర రూపిణీ! శుభ సుధాంబుధి కావ్య కథాతరంగిణీ!
దక్షధరాపురందర విధాన వధాన భయానక ప్రజా
యక్షిణి! మా జగజ్జనని! యద్భుతమైన త్వదీయ శౌర్య హా
ర్యక్షము ముందెవండు విజయ ధ్వజ మెత్తగలండు బ్రోచుమీ.

పార్వతి! శైలరాజ ఘనవంశ సురద్రుమ పుష్పభారతీ!
గర్వతమోఘునైక ధనగంధ గజేంద్ర జితేంద్ర హారతీ!
సర్వము మా జగజ్జనని! చక్కని చల్లని నీ మహత్కృపా
నిర్వహణముతో జరుగనేర్చు నటంచు గ్రహించు బిడ్డనే.

కోమల వాగ్విలాస మణి కుడ్య నికేతన సర్వమంగళా !
సామజ భాగ్యవైభవ రసాతల మంజుల మాధురీకళా !
ప్రేమను మా జగజ్జనని ! బిడ్డల కష్టము సైచవంచు మా
రాములువెట్టు కుఱ్ఱను; చిరాకు పరాకు మరేమి లేపకే.

ఘన గిరిజా ! ప్రసన్న గుణకల్ప మహీరుహకోటి వారిజా !
మునిజన పూర్ణ యోగబలమూల కుశాగ్రవివేక నీడజా !
అనయము మా జగజ్జనని ! యంతయు హూనము హూనమైన మ
న్మనము త్వదీయ దివ్య చరణమ్ముల వట్టెను శ్రావ్యకావ్యమై.

గౌరి! కథాప్రసన్న శుభకార్య మనోజ్ఞ కళా విభావరీ!
శూరకులైకమండన యశోధన వర్ధన వాఙ్మనోహరీ!
మేరువు, మా జగజ్జనని! మ్రింగెడి నోరు వరించలేదె, బం
గారము పండి రత్న సహకారము చేసెడి మట్టి నియ్యవే.

హూణ కళాప్రపంచ సుముహూర్త సముజ్జ్వల హావభావ శ
ర్వాణీ! మృణాల కోమల మరాళ సరోవర కావ్య గామినీ!
ప్రాణము, మా జగజ్జనని భావ్యముగా భవదీయ భాగ్య ని
ర్మాణముఁ గోరుచున్నది; సరాసరి వచ్చి యనుగ్రహింపవే.

కావ్యభవాని! విశ్వజనకౌతుక జాతక భాగ్యపావనీ
దివ్య కళాతపోధన సుధీజన మండన చంద్రికావనీ!
ద్రవ్యము మా జగజ్జనని తావక మంజుల పాదపద్మ సం
సేవ్య మటంచు గొల్చితిని జీత మొసంగని జీవితమ్ముతోన్.

సులలిత విశ్వగాన శుభసుందర మందిర రత్నవల్లికా!
విలసిత వజ్ర పుష్ప పరివేష్టిత శోభిత శబ్ద మల్లికా!
కలుములు మా జగజ్జనని గంపలు గాదెలు నింపినం; భవ
న్నిలయములోని బిడ్డలము నీకయి యేద్వక యెట్టు లుందుమే ?

శక్తి ! సమస్తలోక బల శౌర్య సముజ్జ్వల కార్య జీవనా
ర్యోక్తి ! మహాజనార్ణవ మహోదయ మంజుల భావరక్తి త్వ
ద్భక్తులు మా జగజ్జనని తామర తంపరలై త్వదీయ స
న్మౌక్తిక తారహారమణిమండనులై కయికొన్నదివ్వవే.

మంగళవాద్య భాగ్య రసమార్గ నికేతన విశ్వచండికా !
భంగిమ సౌఖ్యసంయుత సుభాషిత శోభిత భారతాంబికా !
దొంగలు మా జగజ్జనని దూకులు దూకెడి కాళరాత్రి గ
న్నుంగవ గప్పుకుండుము ననుం గనిపెట్టుముచంటి బిడ్డనే.

తాళ తరంగమాళి ! కవితా వనితాంగుళి ! వాఙ్ఘరీ మహా
కాళి ! విహంగరాడ్వినుత కాంచనపుష్ప నివాళి ! నీ కళా
గోళము మా జగజ్జనని ! కుట్మలమై మకరందమొల్కఁ గం
గాళముగా తయారయిన నన్ను వినాయకుండంచు నెంచవే.

చిత్ర కళాప్రపంచ యమచిత్ర పరిభ్రమ వీరశౌర్య సా
విత్రి ! త్రిలోక పావన నివేదన దివ్య కథాసవిత్రి ! యీ
పాత్రలు మా జగజ్జనని త్వచ్ఛుభ సుందర గానమాధురీ
గాత్రములోని రాగరసకావ్యముతోచు మనోజ్ఞమైనవే.

శ్రీ జగదంబ! మంజుల శిరీష కళా కవితాకదంబ! వి
భ్రాజిత పద్మసంభవ సభాజన సేవితడంబ! విశ్వ భ
ట్రాజులు మా జగజ్జనని! ప్రక్కను రక్కసి రాజ్య కాంతుచే
పూజలు సల్పునట్లు తలపుల్ వలపుల్ పెనవేయనీయకే.

శైలసుతా! ప్రఫుల్లసుమసౌఖ్య పరీమళ భావసన్నుతా!
బాలరసాలవృత్తు మృదుపల్లవ భాగ్య పికస్వరామృతా!
యేలుము మా జగజ్జనని! యీ కవితా ఘనచాతురీ భుజా
స్ఫాలన దిక్కుదిక్కులకు శౌర్యములై మొగఁదన్నునట్లుగా.

సుమ సుకుమార వర్ణ! నవచూత విశాల కళాప్రపూర్ణ! గీ
త మధుకథాన్నపూర్ణ! కవితా వనితా చతురోక్తి వర్ణ! కా
వుము మము మా జగజ్జనని! పువ్వుల తొల్కరి కుల్కునట్లు, వి
శ్వముపయి మేము నీ కడుపుపంట గదమ్మ ముదావహమ్ముగా.

నందన భాగ్య వైభవ ఘన ప్రతిభా కవితా విపంచికా
సుందరి! విశ్వమోహన యశోధన మండన వాఙ్మహేశ్వరీ!
అందరు మా జగజ్జనని! హాయిగ నీ నయనాల చల్వతో
చందురులైరి సస్యఫలసంపద లిచ్చెడి చంద్రమౌళికై.

జయ జయ సద్యశోభువనచందన కుందన భాగ్యవల్లి! సం
శయరహితాత్మ సౌఖ్య సువిశాల కళా కవితామతల్లి! ని
ర్భయముగ మా జగజ్జనని! పైబ్రతుకుల్ తెలవారనిచ్చి, లేఁ
త మొదఁదలో మరే బెడఁద త్రవ్వక నీ కడగొట్టు బిడ్డనే.

మా ఇలువేల్పు

శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామికి

మా కృతి కృతజ్ఞతాంజలి

శ్రీ మాణిక్య గిరీంద్ర సౌధ నవరాజీవ ప్రభాసీక దు
ర్గా మల్లేశ్వర! విశ్వమానవ మహాకాలుష్య ప్రక్షాళిత
ప్రేమాశీః ప్రణవైక నిర్ఝరధరా! వేయేండ్లు గొంతెత్తి నీ
నామంబుల్ రతనాల తోలకరిగ గాంచంజేసె మాకోటయే !

2

స్వామీ! స్నిగ్ధ శిరీషముగ్ధఘన పుచ్ఛావంశ దుగ్ధాబ్ధి దు
ర్గా మల్లేశ్వర కోటిలింగ నవశృంగార ప్రజాస్వామి! మా
సీమన్ తావక దివ్యభవ్య కరుణాశీర్వాద సమ్మోద పు
ష్పామోదమ్ములఁ జిమ్ము చంద్రికకు కోటయ్యే మెఱుంగయ్యెగా!

3

వేసిన తోటలో పరిఢవిల్లెడి చిన్ని రసాలతర్వుపై
నీ సిరులెల్లఁ గ్రొంబసిఁడి నిగ్గులుగా విలసిల్లువేళ, క
న్వేసితి, గాలిదుమ్ము వినువీధికి లేపితి, కోయిలెంతయో
జేసిన గోలయుంజెవిని చేర్పకపోతి వుమామహేశ్వరా!...

4

ప్రమధపతీ! త్రినేత్రసతి! త్వత్కృపనోములతోట కుట్మలిం
చి, మును ఫలించినట్టి తన చిట్టివరాల ఫలమ్ముపేరు వే
యి మడుఁగులింక పైడితలకెత్తెడి కోటయుకొండయెక్కి ధ
ర్మము నడిపించె: మీకు హనుమాయుమ మేలిమి పూజగిట్టదా?

5

మా హనుమాయమ, మానవ
మోహన ధరణీ కుమారభూపతి యున్నఁ
శ్రీ హిమగిరి జామాతా!
ఈ హంపీక్షేత్ర మెంత యేతైపోనో!

6

మా దుర్గాజనయిత్రి, విశ్వకవితా మాణిక్య వీణేందిరా
నాదోపాసనతో, సువర్ణ సుమ గంధ శ్రీ సుధావృష్టితో
నీ దాంపత్య లతానికుంజ రమణీ నిత్యోత్సవ శ్రీల నెం
తో దివ్యమ్ముగ వెల్గఁజేయుటలు మాన్యుల్గాంచగా ధూర్జటీ!

7

నిత్యము మీ యమూల్య కమనీయ పవిత్ర సుఖైక దివ్య దాం
పత్యమహాత్మ్యముల్ పతితపావన మైనవటంచు వేద సా
హిత్య మహీరుహ ప్రసవ హేమ పరీమళముల్ గ్రహించి సం
స్తుత్యపు భక్తురాలయిన దుర్గనుజూచి సహించరా శివా!

8

ఏ లోపంబెటు లేనివారలని మిమ్మేనమ్మి కొల్పించగా
నీ లోగిళ్ళకు నీ కథా శ్రవణముల్ నిత్యమ్ము సాగించు బ్రా
హ్మీ శేఖర్షభ సార్వభౌములకు కల్మిం రాశిగాఁబోసి మీ
కాలక్షేపమొనర్చు దుర్గకిట దుర్గాస్వామి! దుర్యోగమా!

9

ఈ సుగుణఁ ప్రసూన లత కింపెసలారెడి వజ్రసౌధ సిం
హాసన మూర్తియై, గణన కాతని కాతఁడె సాటియైన ధా
త్రీసుర చక్రవర్తియయి తెల్గుల వెల్గులలోన నందెయున్
వేసిన చక్కనయ్యయయి విశ్రుత కీర్తికి నెక్క కోటయే...

10

తడియారని కనుగవతో
గుడిపావురమైన దుర్గ గుండియలోనన్
పిడుగై పడి మా కోటయ
యిడె నభిషేకమ్ము నీకు నెల్లప్డు శివా !

11

ఈ విధమైన ఘోరముల కీవపకారము లెన్నియో మహా
దేవ! ఘటించి నీయశము దిబ్బను బెట్టుటఁ జేసి నీ యుమా
దేవి విచారముంగని గదే యిటు దుర్గ త్వదీయ దుర్గ్యశం
బీ విధిఁ బాప మా శరభయే సహకార మొనర్చె సత్కృతిన్ ...

12

తన ఇలువేల్పు దుర్గయయి తజ్జనయిత్రి మనంబు నిర్మలం
బున విలసిల్ల జేయుట కపూర్వముగా శరభయ్య సాయ మి
ట్లనయము దుర్గ కై కొనుచు నచ్చెరువైన మదీయ కావ్య మి
ద్దినమున నీకు నిచ్చుటకుఁ దెచ్చెను కోటయ పేర ఈశ్వరా !

13

నరనారాయణులైనవారి శుభసాంగత్యంబులో లోపము
చ్చెరువై యుండిన నుండవచ్చు; త్రిజగచ్ఛ్రేయోభి లాషుల్ వలెం
హరనాథా ! మఱిమాదు వీర శరభయ్యాఖ్యుండు, కోటయ నా
మరవీంద్రుం డొనరించినట్టి చెలిమిం మచ్చేమి లేదెచ్చటన్

14

శరభయ్యాఖ్యుఁడు శౌర్యధుర్యుఁడయిభీష్మ(శ్రీ) ప్రతిజ్ఞాధురం
ధరుఁడై యీ పది దిక్కులం దెవని మేధాపుష్టిమైనం సరే
కరగింపంగల శేముషీ మకుట భాగ్యప్రౌఢ వాచాపురం
దరుఁడై పెట్టనికోటగా నిలిచెఁగాదా నీకు దుర్గేశ్వరా!

15

ఆ ధనశాలి సేవకు దయారస మొల్కని వాఁడవైతి గం
గాధర! నీళ్ళ బ్రాహ్మణునిగా నిను బిల్చిన తప్పదేమి? గం
గాధర! నీ దయారసము గడ్డయి నీ బిరుదమ్మదే వృథా
గాథల పాలు సేయని యుగమ్మిఁక మా శరభయ్య నిల్పెడిన్—

16

తనయగచాట్లకోసమయి తావక సేవకు నడ్ముఁగట్టలే
దనయము మాదు వీర శరభయ్య త్వదీయ మహా యశోధనం
బును ఘనమైన నీ బిరుదముం నిలఁబెట్టుటకై సమస్త శ
క్తిని యిల ధారఁబోసెడి విధేయుఁడు నీకు సుధాంశుశేఖరా!

17

కోటయలేని లోటు తనకుం మఱి యెవ్వరుఁ దీర్చలేరుగా
నీ, టకటొంకు కాలమున నీచుల నుక్కడగింపనెంచి క
న్నీటిని నాను దుర్గ కయి నేఁడు కుమారగ సునామధేయునిన్
కోటకు దత్తుఁ దెచ్చె తన కోటయకుం శరభయ్య మిత్రుడై...

18

నీ వేనాడపకీర్తి పాలసలు తండ్రీ! యింక గాకుండగా
దేవీ భాగవతంబు గొప్ప కవిచే దిక్కక్కగాఁజేసి, నేఁ
డీ వేదాంతకవీంద్రు కావ్యమును నీ కిప్పించి, గుప్పించె నీ
శా! విన్నాణపు కట్నకానుకలు మెచ్చం విశ్వవిద్వజ్జనుల్...

19

ఘన దుర్గామల్లేశ్వర!
నిను గొల్చెడి దుర్గతల్లిని, కుమారస్వా
మిని, వీరశరభయను, భూ
జనమును, వేదాంతకవిని చల్లగఁగనుమీ

మా ఇలువేల్పు

స్ఫటికచ్ఛాయ విభూతి ధారణభవా! శంభోమహాదేవ! త్వ
న్నటనాకౌశల భావభాగ్యఘటనా నైపుణ్య లావణ్య మి
చ్చట గంగాతటిని తటాంచల కళాసాధ్వీతరంగమ్ములో
స్ఫుటమై నవ్యనటీనట ప్రణవమై పోషింపగా జేయుమీ...

2

శుభగీతిం నటరాజువై నవసుధాంశుజ్యోత్స్నలో కోటి భూ
నభముల్ పూచెడి సర్వమంగళకళా నందోత్సవ శ్రీ జగ
త్సభ నుయ్యాలల నూపుచున్న ప్రభువై శంభోమహాదేవ! త్వ
త్ప్రభ నగ్గించు నటీనట ప్రణవ సంధ్యాకేళి నెగ్గించుమీ...

3

మహిపై కొండల చక్రవర్తి విలసన్మాణిక్య గాణిక్య సం
గ్రహ కోటీర మయూఖ సౌధ శిఖరాగ్రంబందు చిన్నారి త్వ
త్సహాకారంబున గండుకోయిలవలెం శంభోమహాదేవ! వా
గ్లహరీ ఘోష ముహుర్ముహుర్మధు తరంగాళ్జేసె పాలించుమీ...

4

స్తవనీయ స్థిరశౌర్య వజ్ర కవచ స్త్రైలోక్య మృత్యుంజయా!
భవదీయ ప్రభకింకొకండెదురు నిల్వం లేడటంచేము వా
స్తవమార్గమ్మున మాసమస్తమిడుచుం శంభోమహాదేవ! నీ
కవనిం చక్కని పాదరక్షలముగానై పోతి మోదార్చుమీ...

5

ఈ బ్రహ్మాండము రంగభూమియయి నీకెన్నోయుగాల్నుండి పె
ల్లబ్రంబైన త్వదీయ నాట్య ఘనవిన్యాసైక సౌందర్య హ
ర్షశ్రీ బ్రాహ్మణ్య మృదంగ గర్జిత తరంగాదుల్ మహాదేవ శం
భో! బ్రహ్మాండముగా నదీ నదములై పొంగెం కటాక్షించుమీ...

6

నీ లావణ్యము, నీ కృపారసధునీ నిర్నిద్ర కల్లోలినీ
డోలాందోళిత పారవశ్యము కళాఢ్యుల్ ధీవిరాట్టుల్ మఱే
లీలం వర్ణనసేయలే రనని గాలించం మహాదేవ శం
భో! లభ్యమ్మెటుగారు నీవగిది స్వాముల్ మాకు; కాపాడుమీ...

7

వీరోత్సాహము లేఱులై దుమికి పృథ్వీమండలంబెల్ల త్వ
ద్ధీరోదాత్తతఁజాట తక్ఝుణుత ధింధింతోమటంచెంతయో
వైరుల్ జంకెడి యశ్వధాటిమెఱుగుల్ పర్గుల్ మహాదేవ శం
భో! రోషమ్మగఁలేచెఁగాని మఱి మామ్రొక్కుల్ కటాక్షించుమీ...

8

దేవాంశ ప్రముఖైక రత్న విలసద్దేదీప్య శుభ్రాంశు వి
ద్యా వారాన్నిధివంశ నిర్ఝరధరా! త్రైలోక్య వైశ్వానరా!
మావైదూర్యములెల్ల తావక కళా మాళిం మహాదేవశం
భో! వర్ధిల్లెడి చల్వ చిలుకుము కృపా మూర్ధాభిషేకమ్ముతో...

9

ఓ వ్యాఘ్రాంబరధారి! యో యురగ హారోత్సాహ పాకారి! నీ
యవ్యాజ ప్రియబంధు సింధు హృదయా హ్లాదమ్ముతోఁబాటు త
ద్దివ్యాలంకృతి కెంత వెఱ్ఱిపడితో! దిక్కుల్ మహాదేవశం
భో! వ్యాఖ్యానమొనర్పనేరక యిడెం మ్రొక్కుల్ కటాక్షించుమీ...

10

ప్రాలేయాచల గాంగసైకత కళావైడూర్య మాణిక్య వీ
ణా లాలిత్య తుషారహార వనితానంద స్వరూపా! కృపా
వ్యాలోలాత్మ సుధానులాప! భవదీయశ్రీ మహాదేవశం
భో! లోకమ్ముల కన్నపూర్ణయయి లేముల్ బాపు పోషించుమీ...

11

ఎపుడీ వ్యోమపథాన [illegible] స్వామీ! పైనమైనారలో
యిపుడీ నల్లని వ్యోమ కేశములలో నిమ్మాడికీ గాఁజికీ త
చ్చపలాక్షుల్ త్వచ్ఛివతాండవమ్మున గదా శంభోమహాదేవ! మ
ల్లెపువుల్, జాజిపువుల్ వలెం బ్రణయకేళిం గులికీరోదార్చుమీ...

12

శుభసౌందర్య రసాభిషేకరమణీ సుశ్లోక మాధుర్య సౌ
రభ సామ్రాజ్య మహేశ్వరా! కవన శౌర్యక్షోణి ధారాధరా!
స్వభువుల్ త్వచ్ఛివ తాండవ ప్రథలతో శంభోమహాదేవ! దో
ర్విభవంబుల్ గలవారలైరిగద సంప్రీతిం గటాక్షించుమీ...

13

ఆర్యామోద కథాప్రసూన కవితావ్యామోహ లోకైక సౌం
దర్యోపాసక! విశ్వగాన మహతీ నాద ప్రశంసాగ మా
చార్యోద్ధారక! అట్టునంచితిమయా శంభోమహాదేవ! మా
శౌర్యోద్రేకము బిట్టు దప్పెనదయా సంగతుకీ వేనయా...

14

రసగంగాధర! ధారుణీ నవరస ప్రాక్పశ్చిమాశాంకురా!
పసిమిం మీనకిశోరపంక్తి మిసిమిం బ్రహ్మాండ సామ్రాజ్య రా
జసముల్ పొంగులు పొంగుచుం వఱదలై శంభోమహాదేవ! తా
మసలోకమ్మున ముంచివైచినవి త్వన్మౌళిప్రభం దేల్చుమీ...

15

నాదబ్రహ్మనిరూపణా! త్రిభువ నానందోదయ శ్రీఘనా!
ఏ దిక్కుండని వేద వేద విదులై ఋష్యాదులెల్లం త్వదీ
యాదేశాలకు త్వద్వియజ్జలధి మత్స్యాలై మహాదేవశం
భో! దేశాలకు జీవనాలయిరి; తన్ముక్తిం బ్రసాదించుమీ...

16

చతురాస్య ప్రమథాది మౌనిజన త్రింశత్కోటి కోటీర ది
వ్య తురాషాడ్విభవైక సేవితపదా! బ్రహ్మాండ ముక్తిప్రదా!
చతురత్వంబులకెల్ల త్వత్కృపఁ గదా శంభోమహాదేవ! శౌ
ర్య తరంగమ్మయి దిక్కుమ్రొక్కయిన దయ్యా మా మొరల్ పట్టుమీ

17

ఊహాతీత కథావలంబన సుధాజ్యోత్స్నా కళారూఢ! హా
హాహూహూ నగరీ విలాసలహరీ హర్మ్యేంద్ర దేవేంద్ర స
న్నాహోత్సాహ నిరూఢ కోమలమృడా! నాడుల్ మహాదేవశం
భో! హెచ్చైన హాడావుడుల్ సలిపె; సద్బుద్ధుల్ ప్రసాదించుమీ...

18

నటరాజా! గిరి కన్యకా ప్రణయ గాన శ్రీ బిడౌజా! కళా
నటియై నీ హిమబిందుసుందరి మహానంద ప్రఫుల్లాంశులి
చ్చుట బృందావనమెల్ల దింపినటులం శంభోమహాదేవ! మా
వటవృక్షాగ్ర శకుంతకోటికిక నీ పాటల్ కటాక్షించుమీ...

19

రుద్రాక్షప్రియలోక నాయక! భువర్లోకాపదోద్ధారకా!
ముద్రల్వడ్డ త్వదీయ దివ్య చరణమ్ముల్ మాదు హృత్సీమపై
నిద్రల్వట్టని మేలి యక్షరములై నీకుం మహాదేవ శం
భో! ద్రాక్షాఫల గుచ్ఛగుచ్ఛములఁ గాపుల్వట్టె గాపాడుమీ...

20

త్రిపురారీ! యరిలోక భీకర మహా తీవ్రప్రతాపాగ్ని గో
ళ పరీతాప లలాటవహ్ని లయకాల జ్వాల నిర్వైరి! మా
చపలత్వంబు సదా చెలామణిదియై శంభోమహాదేవ! నీ
విపులంబైన ప్రచండ రౌద్రరస మూర్వింలేపనల్లేలుమీ...

21

నవోత్సాహ కురంగపాణి! గిరికన్యా హస్తవిన్యాస కే
ళీ వ్యామోహ కళామృణాళ మృదు నాళీకతుమాజాని! మా
శ్రావ్యంబైన వినూత్న కావ్య సరసిం శంభోమహాదేవ! త్వ
ద్భావ్యంబైన మరాళదంపతి మహోపన్యాస మెక్కించుమీ...

22

గిరిజా ప్రేమరసైక మోహన కళాకేళీ జగత్కీర్తి సుం
దర! కేయూర మయూర నాట్యరమణీ దాక్షిణ్య ధారాధరా!
సరవిం నీ మెఱుపుల్ పగిల్చి యుఱుముల్ శంభోమహాదేవ! భీ
కర భీభత్స రసాలులేప జగముల్ కంపించు కాపాడుమీ...

23

ఓ కోటీశ్వర! యో కుబేర ఘన శౌర్యోద్దండ వేదండ ధా
టీ కోటీర జటా పటీర వనవాటీ రాజరాజేశ్వరా!
మాకై నీవలె త్యాగరాజయిన సంపన్నుల్ మహాదేవశం
భో! కన్పించరు త్వద్వినం త్రిభువనంబుల్ నేడు కాపాడుమీ...

24

విలసత్కీర్తి సహస్రకోటి భువనప్రీతి ప్రఫుల్లేందు మా
ళి! లసద్వజ్ర సరోవర ప్రణయకేళీహంసరాట్పూలి త
జ్జలజాతాసన ముఖ్యదైవములకుం శంభోమహాదేవ! కే
వల మన్నోదకముల్ భవత్పద సమీపంబందునే బ్రోచుమీ...

25

ఓ బాలేందుకళా కుతూహల జటా! యోనీల విద్యుద్గళా!
మా బాసల్ పలికించుచుండెడి పసల్ మా దిక్కు మ్రొక్కుల్ నోసల్
నీ బంగారు వరాలచేతి చలువల్ నిచ్చల్ మహాదేవ శం
భో! బస్తాలకుఁగొల్చు భక్తి కిరణమ్ముల్ మొల్చెకాపాడుమీ...

26

వృషభేంద్ర ప్రభుకేంద్ర సంస్తవ కవీడ్వేలా విలాసైక పౌ
రుషహేలా వృషవాహనా! ఫణఫణీ రుఙ్మండనా! మాకథా
ఛషకంబుల్ మశకంబులైన కతనం శంభోమహాదేవ! ఆ
శిషముల్ కోసము మోరలెత్తితిమి త్వత్సేవాసుధల్ నింపుమీ...

27

ఓ విశ్వేశ్వర! యీ మహాద్భుత కథా వ్యూహావళీ బ్రహ్మ వి
ద్యా వైదుష్య కళా త్రినేత్ర నవరత్న శ్రీతటిద్వీతి హో
త్రా! వైతాళికులైన యీ కవులనేత్రంబుల్ మహాదేవశం
భో! వైశాల్యములేక గాఢతిమిరంబుల్ సూపె కాపాడుమీ...

28

నీలగ్రీవ సునామధేయ! గిరిజా నీరాజనాహ్లాద గీ
తాలాంగూల విలాస గాంగ తటినీ ధౌరేయ! నీవింకమా
కోలాటంబులు నిచ్చు ముచ్చటలు గైకొన్నన్ మహాదేవశం
భో! లక్ష్వాడి మాదు ముచ్చెమట లా పూటారు నోదార్చుమీ...

29

తుహినాద్రి ప్రభుపుత్రికా నవమణీ తూణీర దోర్వీర ధూ
ర్వహ దుర్వారకళా మనోహరా! శరద్రాకేందు ధాత్రీశ్వరా!
సహనంబే దహనంబు కాఁబడుటచే శంభోమహాదేవ! మా
గ్రహచారంబులు పెన్విచారములుగా కాల్వట్టె కాపాడుమీ...

30

ఓ భిక్షాటనచక్రవర్తి! వినుమో యుద్రేక రౌద్రేభ సం
క్షోభాఖండల ఖాండవానల మహా క్షుద్రైక భీభత్సమూ
ర్తీ! భూఖండముపై దరిద్రులయి లేరే శ్రీమహాదేవశం
భో! భస్మాసుర సార్వభౌములును కల్మాల్లేక? పోషించుమీ...

31

ఓ తారుణ్య కథా సుధా శశిధరా! ఓ శాకినీ ఢాకినీ
భూతప్రేత పిశాచ భీకర ధరా భోగీంద్ర సంస్థాన ఖ
ద్యోతాఖండల కీర్తిమండల హరా! దుష్టుల్ మహాదేవశం
భో! తల్లత్యము లేక ప్రేలుదు రవేమో మాచి కాపాడుమీ...

32

ఓ త్రైలోక్య దరిద్రపీడిత వికారోన్మాద బాధా కథా
క్షేత్రాలోకన ఫాలనేత్ర శుచిరాశీ! యో శ్మశానస్థలీ
చిత్రప్రాభవ దివ్యదర్శి! మము పోషించం మహాదేవశం
భో! త్రాణమ్మికలేక ప్రేలె తలలెన్నో పీకడన్: చూడుమీ...

33

రజతగ్రావ సువర్ణరత్న ఖచిత ప్రాకార సింహాసనా!
గజరాట్ ప్రేమసుఖైక సుందరకళా కల్లోలినీ మోహనా!
స్వజనుల్ జ్ఞానధనుల్ వలెం పెరుగుచో శంభోమహాదేవ! ది
గ్విజయ ప్రాప్తిగ రాజు భేరినిల మ్రోగించుంజుమీ సాకుమీ...

34

త్రిజగన్మోహన కాంతి కోమల కళా దేదీప్య దివ్య స్వరూ
వ! జటాజూట మహాటవీ ఘనఝరీ బ్రహ్మాండ సౌందర్య ఘో
ష జయధ్యాన శిరీష మంజుల కృపా! శంభోమహాదేవ! పం
కజనేత్రుండు రమావిభుండయిన త్వత్ఖ్యాతిం కనంజాలుమీ...

35

ఓ నాగేశ్వర ! ఓ మహాభువన కావ్యోద్యాన సంతాన భా
షా నవ్యోదయ సుందరీ మధుకరీ సంగీత రత్నాకరా !
యేనాఁడైనను నీశ్వరేశ్వరుఁడ వీవేగా ! మహాదేవశం
భో ! నీకన్నను కన్నతండ్రి యెవరబ్ధుల్ దాటినం; గావుమీ...

36

ఓ కారుణ్య మహా గభీర జలధీ ! ఓదివ్య చారిత్ర్య గం
గా కల్లోల సహస్రకోమల తరంగ క్షీరవారాన్నిధీ !
యీ కౌటిల్య మనోవికార ఖలు లేమేమో మహాదేవశం
భో! కాఱుల్ తెగఁ బ్రేలి దూకెదరు: దుర్బుద్ధుల్ నివారించుమీ...

37

ఓ దుర్గా కమనీయ దివ్యనిలయా! ఓ విశ్వ కాదంబినీ
వేదోద్యాన తటిన్నటీ సుమపటీ ప్రేమామృతాస్వాద దీ
క్షా దాక్షాయణి పూజనీయ! విను మా స్వామీ! మహాదేవశం
భో! దాక్షిణ్యమునీకు నాణ్యము యబ్ధుల్ పొంగ మమ్మేలుమీ...

38

అవనీఖండ నిశీథినీ గరళకంఠా! సర్వసర్వంసహా
స్తవనీయామృత భావ శోభిత శిరోధార్య ప్రశంసామణీ
చ్యవనాచార్య జిగీషు ఘంట! భువిపై శంభోమహాదేవ! మా
భవముల్ తావక మాధురీ చరణ సేవల్ సేయ పండించుమీ...

39

నిఖిలైశ్వర్య కళానికేతన మహానిర్లిప్త నిర్మోహ చి
త్త! ఖరాఖండల ఖడ్గకోటి నిశితాస్త్ర శ్రీధరా శస్త్రహ
స్త! ఖలుల్, ఘోర రుజారిపుల్ యమభటుల్ శంభోమహాదేవ! త్వ
న్నఖ సంస్పర్శకు తున్గితుత్తునియ లైనా రొప్పు; మమ్మేలుమీ...

40

ఓ దాక్షిణ్య సుధాబ్ధి! ఓ నిగమ కార్యోల్లాస యోగీంద్ర భా
వోదారైక వివేక లబ్ధి! ధరలెన్నో యేమిటో నీ దయా
వైదుష్యమ్ము ఖరీదుకట్టి పెను లాభంబుల్ మహాదేవశం
భో! దోచం పరవళ్ళుపెట్టెదవి; లుబ్ధుల్ బుద్ధులీక్షించుమీ...

41

ఓ శ్రీశైల కళామహోజ్జ్వల పరంజ్యోతి ప్రభాఖండల
శ్రీ శ్రేయోఽమృతమూర్తి ! ఓ భువన కాశీదక్షిణామూర్తి ! నీ
వే శ్రోత్రమ్ములునున్న దేవుఁడవు మాకింకం మహాదేవశం
భో ! శ్రోతల్ మఱియేరి నీ పగిది మామొఱ్ఱల్ వినం? బ్రోచుమీ...

42

ఓ సుశ్లోక శిరీషపేశల కళాన్యోన్య ప్రసన్నాత్మ ! యో
వ్యాసారాధ్య సుహృద్య పద్య సుమ రమ్యాలోక సాన్నిధ్య వి
ద్యా సౌధాంతర సౌఖ్యమందిర మహాత్మా ! శ్రీ మహాదేవశం
భో ! సంతుష్టిగ విన్నటుల్లనిపి మా మ్రొక్కుల్ నివేదింతుమే !...

43

ఓ గౌరీపతి ! ఓ మహాపశుపతీ ! ఓ రాగ భోగీంద్ర గం
గా గీర్వాణ తరంగ సంయుత మృదంగధ్వాన సంధాన భా
షా గంభీర శుభాకృతీ ! శరణు మాస్వామీ ! మహాదేవశం
భో ! గర్వించి మదించి చించుకొని గొంతుల్ పోదు మోవార్చుమీ !

44

ఓ కాళేశ్వర ! ఓ మహావిజయకార్యోత్సాహ సన్నాహ శౌ
ర్యా కర్ణాంత ధనుర్బలైక ఘన శస్త్రాచార్య లోకేశ్వరా !
మా కీవేగద నాయకుండవు మహాత్మా ! శ్రీమహాదేవశం
భో! కవ్వించెడి వైరులం దునిమి మా మ్రొక్కుల్ కటాక్షింపుమీ...

45

పరమాహ్లాద త్రిలోకకీర్తి నికషాభ్ర స్రోతసీ పద్మ స
ద్మ రసావేశ కథా సుధాకర కళా మౌళీశ్వరా! మాధురీ
స్వర పాథోధి మహేశ్వరా! నిరతముం శంభోమహాదేవ! త్వ
చ్చరణాంభోజము లీవు మచ్ఛిరముపై జాచం గటాక్షించుమీ...

46

గురుమూర్తీ! భువనైక మోహన కళా కోటీర మాణిక్య సుం
దర బృందావన కల్పవృక్ష సుమకన్యా దక్షిణామూర్తి! త్వ
చ్చరణమ్ముల్ తలదాల్చు కింకరుఁడనై శంభోమహాదేవ! మా
దౌర! మోతుం, నిను గారి శంకరుని జేతుం మమ్ము కాపాడుమీ...

47

కమనీయాచల కార్ముకాంచల కళా కాత్యాయనీ కౌశలా!
రమణీయాంకుర భావరమ్య రమణీ రాకామణీ మేఖలా!
సమశీతోష్ణ దయాపయోధివి మముం శంభోమహాదేవ! కా
వుము, దీర్ఘాయువులెల్ల పోయుము రణవ్యూహమ్ము లందీయుమీ...

48

వనజాతాసన వజ్రసౌధ మహిళా వ్యాఖ్యాన సౌఖ్యా ధునా
తన మంజూషిక! మూషికాది వృష సౌందర్యాను రాగైక భూ
[illegible]న లంబోదర సత్కృపాజనక! శ్రీ శంభో మహాదేవ! నం
దనులన్ నీవలెఁ గాచువాఁడెవఁడు మాతండ్రీ! కటాక్షించుమీ...

49

ఓ లింగేశ్వర ! ఓ కళాత్రిభువ నార్యోత్సాహ భృంగీశ్వరా !
ఓ శేఖర్షభ సార్వభౌమ నగరీ యోషామణీ ధ్యానకే
ళీ లీలాపరమేశ్వరా ! వరము లేలీలం మహాదేవశం
భో ! లక్షల్ కొలిపించుచున్నను జయంబుల్ మాకు దక్కించుమీ...

50

జయభేరీ విజయధ్వని ప్రణవ భాస్వద్రూప రేఖా మహో
దయ! తారుణ్య కృపాభిషేక ఘన సంస్థానైక దాక్షిణ్య ని
శ్చయ! నీ యట్టిడు తండ్రియుండిన కవిం శంభో మహాదేవ! యె
మ్మెయినైనం గెలువంగలే రెవరు స్వామీ! మమ్ము కాపాడుమీ...

51

త్రిదశారాధ్య! మహామహీ మసృణ గౌరీ దివ్య సమ్మోహ నా
స్త్ర దశాఖండల శాస్త్రవేద్య! నవనీత శ్రేయసీ విశ్వ భా
వ్య దిగంతైక విశాలహృద్య! వినుమీ శంభోమహాదేవ! పెన్
రొదతో వీనులెడంద రాపిడులు మార్మ్రోగించె మమ్మేలుమీ...

52

మృదుమాధుర్య రసాలసాల ఫలరాశీ! దివ్య చాతుర్య ధీ
విదుషీమండల శేముషీ! భువన తన్వీకోటి మాణిక్య స
స్య దశానంత సదస్య సంతత శశీ! శంభోమహాదేవ! మా
పదవుల్, మా చదువుల్ మటట్టికొదవల్ పాల్సేయ కోదార్చుమీ...

53

శర్వాణీ నవకోమలామృత మన సౌందర్య కావ్యేందిరా
గర్వోత్సాహ గభీర నిర్ఝరబలా! కాత్యాయనీ మాధురీ
సర్వైశ్వర్య విపంచికా స్వరగళా! శంభోమహాదేవ! మా
గీర్వాణంబులవేవి సాగవు కళా కేళిం కటాక్షించుమీ

54

ఓ సర్వేశ్వర ఓ శుభైక ధరణీ యోధాగ్రణీ స్వర్ణకై
లాసగ్రావ గణేశ్వరా! త్రిభువ నోల్లాసంబు లెన్నెన్నియో
నీ సాన్నిధ్యమునందు పొంగులయి పొంగెం శ్రీమహాదేవశం
భో! సిగ్గేమియులేని యీ పరమ లుబ్ధుల్ పంచ మేమొల్లమే...

55

గౌరీశంకర రమ్య హార్మ్య శిఖరాగ్ర ప్రేమ సుస్నిగ్ధ శృం
గారోద్యాన కళామణీ నవఘృణీ కాత్యాయనీ మండనా!
నీరాగ్రేసర కోటి సూర్య నయనా! ప్రీతిం మహాదేవశం
భో! రేయింపవ లీవు, నీ సతియు మా క్రొమ్మొక్కుల్ కటాక్షించుమీ...

56

ఓ మాణిక్య కిరీటధారణ ధవా! ఓ భావ సౌదామినీ
ప్రేమాంభోధి కళా మహాలయ శివా! విన్నాణమై విశ్వ వీ
ణా మాధుర్య కథా సుధారస తరంగమ్మై మహాదేవశ
భో! మా రాగకిశోరి తావకపదమ్ముల్ పట్టిం గాపాడుమీ...

57

ఓ భీమేశ్వర ! ఓ కళాంబుధి తరంగోత్సాహ సంభార భా
షా భాండార ప్రబంధ బంధుర కథా సౌధాంతరాశీన వి
ద్యా భాగ్యాంక రుమామహేశ్వరా! శ్రవణ సౌఖ్యంబుల్ మహాదేవశం
భో! భాస్వద్భవదీయ దివ్యచరితంబుల్ మాకు బోధించుమీ...

58

ఓ రాజేశ్వర! ఓ విశాల విలసద్వ్యోమాపగా కోటి శృం
గారాంభోరుహనేత్ర శ్రోత్ర నవరత్నచ్ఛాయ కోటీశ్వరా!
యేరీ నీవలె చక్కనయ్యలు? మరే యింటం మహాదేవశం
భో! రేచిక్క మొగాలుదక్క కనమే; పోషించి మమ్మేలుమీ...

59

ఓ కామేశ్వర! ఓ సుఖైక శుభ కార్యోత్సాహ రామేశ్వరా!
ఓ కళ్యాణ శతావధాన కవితా ఘోషా మనీషా కథా
లోకారాధ్య ఋషీశ్వరా! పసిఁడి కల్మల్ మహాదేవశం
భో! కాల్పించెడి నీ షరాబుల ఖరాబుల్సేయకోదార్చుమీ...

60

ఓ త్రైలోక్య మహేశ! ఓ త్రిపుర దైత్యోన్మత్త గ్రావాంకుశా!
ఓ త్రైవిష్టప వజ్రనిర్ఘర గభీరోగ్ర ప్రభావైక స
త్త్రాతానీక నిరంకుశా! శరణు మాస్వామీ! మహాదేవశం
భో! త్రేతాయుగ చక్రవర్తియు నినుం పూజించె మమ్మేలుమీ...

61

ఓ శ్రీకంఠ కళాప్రసన్న మృదు శబ్దోచ్చైశ్రవోచ్చారణా!
ఓ శ్రేయోన్నత వజ్రశైల శిఖరారోద్యద్వేగ విద్వద్ఘనా!
అశ్రాంతంబిక నీవు మా హృదయ శయ్యం మహాదేవశం
భో! శ్రీచుంచుగ విశ్రమించుచు శుభంబుల్ మాకు దక్కించుమీ...

62

ఓ కల్యాణ త్రిశూలపాణి ధరణీ యోధాగ్రణీ! ఓ మహా
లోకైక ప్రతిభా విశేష శుచిరా లోకానన శ్రీ జయ
శ్రీ కోలాహల పావనీ! శరణు కాశీ శ్రీమహాదేవశం
భో! కారుణ్య పయోధివీవు విజయంబుల్ మాకు దక్కించుమీ...

63

ఓ కాశీపతి! ఓ కృపారస ధునీ వ్యూహైక వాచస్పతీ!
ఓ కోదండ భుజా ప్రజా ప్రభృతి యుద్ధోద్రేక భద్రేభ యూ
థా కీర్ణార్ణవ చక్రవర్తి! భవదర్థంబుల్ మహాదేవశం
భో! కీర్త్యాయువులై, మహాధనములై పోషించె మమ్మేలుమీ...

64

ఓ జ్ఞానేశ్వర! యో ప్రజావిజయ శౌర్యోర్వీశ్వరా! యోమహా
ప్రజ్ఞాచార్య శిరీషకోమల కళా రాజీవ సౌదామినీ
జిజ్ఞాసైక మహాకవీశ్వర! జయ శ్రీలన్ మహాదేవశం
భో! జ్ఞానామృత బిక్ష మా కిడుచు మా ప్రొక్కుల్ కటాక్షించుమీ

65

ఆనందోదయ భాగ్యవైభవ జగద్వ్యాప్త స్వరూపాయ వి
ద్యా నైపుణ్య నమశ్శివాయ గిరిజా తారుణ్య దాక్షిణ్య ల
క్ష్మీ నిర్నిద్రకళా సముద్ర ఘన వాగ్గేయా! మహాదేవశం
భో! నీకంటె నెవండు సద్రసికుఁ డంభోజాప్తుఁ డగ్గింపగాన్...

66

సుబ్రహ్మణ్యకుమార శౌర్యరస సుశ్లోక స్వరూపాయ ల
క్ష్మీబ్రాహ్మీగిరిజా ప్రసన్నమురళీ గీతాంజలి స్నిగ్ధగే
యా! బ్రహ్మాదులునైత మెల్లపుడు నీ యండం మహాదేవశం
భో! బ్రహ్మాండముగా ప్రశంస కలశాంభోరాశి పొంగించరే!...

67

గంగా నిర్ఝరణీ ప్రఫుల్లసుమ శృంగారేందు చూడామణీ!
రంగత్కీర్తి కిరీట వజ్ర విలస ద్రాజీవ భాస్వద్ఘృణీ!
సాంగోపాంగముగా భవత్స్మృతి శృతుల్ శంభోమహాదేవ! సా
రంగమ్ముల్వలె చెంగుచెంగున యశోరాశుల్ వెలింగించవే!

68

ఓంకారామృత నాదబిందు కవితా ఘోషా మనీషా! జిగీ
షాంకచ్ఛాయ చికీర్ష కోటి రణ విద్యాంభోధి ధాటీ ధను
ష్టంకార ప్రతిశబ్ద దుందుభి వృషా! శంభోమహాదేవ! ని
శ్శంకన్ నీ పద పంకజమ్ములయి విశ్వాలన్ని రాజిల్లవే! ...

69

తేజోరాశి ఖరాసి భీషణ మహా దీవ్య త్రిశూలాయుధా!
రాజోత్తంస విరాజహంస వన శర్వాణీ మనోజ్ఞాభిదా!
మా జోహారులు, మా ప్రసూన లతికా మాలల్ మహాదేవశం
భో! జంటీగలు మాడ్కి నీ మధు కథాంభోజాలలో రేగవే!

70

శ్రీగౌరీ శివ సార్వభౌమ ! శుభ రాశి శ్రీ భుజస్కంధమా !
త్యాగావిర్భవ మోక్షరాజ్య రమణీ దాక్షాయణీ బంధమా !
నీ గానామృత పాన మత్త మధు వాణిం శ్రీ మహాదేవశం
భో ! గో బ్రాహ్మణ విశ్వనందన వనంబుల్ మధ్య పాడించమే ! ...

71

నాదోపాసక ! శైలరాజతనయా నైర్మల్య సౌశీల్య సు
శ్రీదివ్యామృత జాహ్నవీ కవన లక్ష్మీభంగిమోద్ధారకా !
నీ దాక్షిణ్యముఁజేసి మోళ్లు చిగిరించెం శ్రీమహాదేవ శం
భో! దిక్కేమియులేని తాళ్లు నిలువేల్పుల్ కొల్వులార్జించవే!...

72

గౌరీ పల్లవపాణి భాగ్య సుమ శృంగారోత్సవ శ్రీకళా
ధారేయా! శతకోటి దివ్య ధరణీ ధర్మ స్వరూపాయ వి
ద్యా రాకేందు యశోవిశాల నిలయా! ధాతల్ మహాదేవశం
భో! రాజిల్లెడి నీదు పాద నవ సంఫుల్లాబ్జముల్ మ్రొక్కరే!...

73

ఆశీర్వాద జగద్ధితైక ఘన దుగ్ధాంభోధి శుంభన్మణీ
రాశీభూత లసద్ఘృణీ నవ నవ ప్రాచీతటి ద్వారగా
సీ శృంగార దివాకరా! స్మర హారా! జీవుల్ మహాదేవశం
భో! శైరీషకళా ప్రఫుల్ల కుసుమంబుల్ నిన్ను మోహించవే!

74

మార్కండేయ మహా తపోవన నభోమార్తాండ! మాణిక్య సో
మార్కప్రౌఢ కళాలలాట విలసద్ధర్యక్ష కోదండ! మా
సరుకల్, మా ఘన సభ్యతా మకుటముల్ శంభోమహాదేవ! పెన్
తరకంబుల్ ఘటియించి నిన్ను గడియింపంజూపెసంపరకముల్ ...

75

నీహారాద్రి సువర్ణ రత్నతనయా నీలోత్పల శ్రీకళా
మోహావేశ విపంచికాస్వర సుఖామోద ప్రసూనాలయా!
సౌహార్ద్రైక రసావతార సుమణిచ్ఛాయా! మహాదేవశం
భో! హేమాద్రి ధనుర్విజృంభణఘనాంభోధుల్ వినుంగొల్వవే!

76

భావాంభోధి మహాగభీర ఘన శబ్దగ్రీవ హాలాహలా!
దేవేంద్రాది సుపర్వకోటి నవ కీర్తి స్తోత్రి కోలాహలా!
నీవే దిక్కులకెల్ల దిక్కయితి తండ్రీ! శ్రీమహాదేవశం
భో! విశ్రాంతికి నిను మా హృదయ సంఫుల్లాబ్జముల్ విచ్చవే!

77

భువనైశ్వర్య మహో సుఖైక కలశాంభోరాశి! త్రైలోక్య న
వ్య వివేకోదయ భాంతీ మధు మధు వ్యాసంగ సంగీత భా
ష్య వచో వైభవ రాగభోగ సగసీ! శంభోమహాదేవ! నీ
ధవళచ్ఛాయకు మా నిరంకుశ నిశీథంబుల్ పటాపంచలౌ...

78

అమృతాంశు ప్రణయైక మోహన కళావ్యామోహా! శృంగారభం
గిమ విద్యా రమణీ మయూర జననీ కేయూర మాణిక్య పిం
ఛ మరీచి ప్రతిభా ఘృతాచి నివహా! శంభోమహాదేవ! సౌ
ఖ్యము నీకంటె మఱే మహామహుఁడు విఖ్యాతిం ప్రసాదించునే...

79

సకలోర్వీ మద గర్వ ధూర్త జన శిక్షాదక్షకేళీ భయా
నక రౌద్రాంబుధి వీరభద్ర తనయానందస్వరూపా! సమ
స్తకళాత్మా తరుణీమణీ మృదు కృపా! శంభోమహాదేవ! తా
వక దేవాపగ లేపి మా కలుషముల్ ప్రక్షాళనల్ సేయవే...

80

ఇభరాట్ శ్రీ శుభరాట్కథా నగధిరాట్ హేలాతురాషాట్ కవి
ద్విభురాట్ సంస్తవ సర్వమంగళ కళా వేదాంతవేద్యా! విశే
ష భుజంగాభరణైక సాధ్య! నను శ్రీ శంభోమహాదేవ! కో
రి భజింతుం మఱి మాకు స్వామివని గర్వింతుం కటాక్షించుమీ...

81

నవమాణిక్య గిరీంద్రసంస్తవ రవీంద్రస్వామి! మందారప
ల్లవ బృందార రసాల సాల మధుశాల శ్రీ పికస్వామి! వా
స్తవ భక్తిం భవదీయ దివ్య పదముల్ శంభోమహాదేవ! శ
బ్ద విధాతృండయి గొల్చినం శతశతాబ్దంబుల్ కళల్ చాలవే...

82

సుకుమార ప్రభువీర ధీర శుభ సుశ్లోక ప్రసన్నాత్మ! శ్రీ
శుక యోగీంద్ర మహా తపోధన కళాసుస్నిగ్ధ శుభ్రాంశు వ
్రజ కథా కల్పలతా మహాత్మ! వినవా శంభోమహాదేవ! మా
కకుబంతంబులు మారుమ్రోగెడి జగద్గాథల్ వినోదార్థముల్...

83

ధనగంధర్వ పురీ పురందర సఖా! దాక్షిణ్యా తాత్పర్య ది
వ్యనదీ కావ్య కథా సుధారస తరంగాంభోధి గంభీర ని
స్వన దంభోళి శరధ్వని ప్రముఖ! శ్రీ శంభో మహాదేవ! న
వ్వినచో ఘనుడన నీవు వేయి పడగల్ విప్పున్ కళావిశ్వముల్...

84

జన కోలాహల దివ్యభవ్య కవితా సంగీతలీనా! జగ
జ్జననీ మంజులపాణి పల్లవ కళా సౌందర్య మాధుర్య సూ
చన! మందార ఫలైక సౌఖ్యరసనా! శంభో మహాదేవ! ని
న్ననయంబుం మెడఁగట్టుకొంటిమిఁక కుయ్యాలించి మమ్మేలుమీ...

85

అమృతానంద విభూ! దిగంత శుభకార్య శ్రీ భవానీ ప్రభూ!
సుమకన్యా కమనీయ గేయముగళీ సుస్నిగ్ధ శృంగార వి
శ్వమరీచి స్వభు! సర్వమంగళవిభూ! శంభో మహాదేవ! మా
శ్రమజీవుల్ మొఱవిన్మ నీ మధుర సాక్షాత్కార భాగ్యమ్ముతోన్...

86

అసమాన ప్రతిభా ప్రభావ! లసమానానందలక్ష్మీ కళా
కుసుమాశీర్వచనాక్షరాక్షయ శివా! గోబ్రాహ్మణాచార వి
శ్వ సమాచార సుఖ ప్రదైక భవ! శ్రీ శంభో మహాదేవ! మా
యసువుల్ మా కసవుల్ త్వదీయ శుభ విద్యాంభోజముల్ పట్టవే...

87

విజయశ్రీ తరుణీలలామ ధరణీ వేలా విలాసైక సా
ఖ్య జిగీషాలయ చంద్రమౌళి! యుదయశ్రీ కళారామ వి
శ్వ జయధ్యాన కథావిధాన పటలీ! శంభోమహాదేవ! నీ
భుజశక్తిం కడు నమ్మిచేసితిమి స్వాముల్ పై భుజాస్ఫాలనల్...

88

జయ సంధాన కథా ప్రధాన విజయా! శౌర్యేందిరా దివ్య భ
వ్య యుగైశ్వర్య మహా ప్రకాశనిలయా! బ్రహ్మాండ కర్తృత్వ ని
శ్చయ వక్తృత్వ సుధా ప్రవాహ హృదయా! శంభోమహాదేవ! వి
శ్వ యశశ్చంద్రిక ముద్రణాలయము నీ శైలమ్ము మమ్మేలుమీ...

89

ఫల సుస్నిగ్ధ రసాలసాల మృదు కావ్య శ్రీ రసాస్థాన మం
జుల బృందారక చక్రవర్తి! విలస జ్జ్యోత్స్నా లసత్స్రోతసీ
జల మాణిక్య తుషార హార నృపతీ! శంభోమహాదేవ! మా
తలపుల్, మా పిలుపుల్ త్వదీయ శ్రవణద్వారమ్ములో దూరనీ...

90

అఘమాలిన్య సహస్ర పంకిల జగద్వ్యామోహ ప్రక్షాళనా!
రఘువంశార్ణవ చక్రవర్తి నవ సామ్రాజ్యోత్సవ శ్రీ విలా
స ఘుటాశ్వాస తురంగ రంగ చరణా! శంభోమహాదేవ! మా
లఘు జన్మంబు లవేమి లెక్క యిక నీ లక్ష్యంబులో బ్రోచుమీ...

91

నవ సౌందర్య కథా కలాప విభవా! నానా ప్రసూనాత్మ ప
ల్లవ సంగీత సుధారసైక ప్రభవా! లావణ్య సౌజన్య సం
స్తవశృంగార కళా ప్రఫుల్ల సుభవా! శంభోమహాదేవ! మా
కవనంబుల్ భువనంబులన్నిట వివేకశ్రీలకై విప్పుమీ...

92

క్రమసౌందర్య శరన్నిశీవన కళా కాంతారవాస ప్రియా!
సమరోత్సాహధరశౌర్య ధైర్య ఘన విశ్వాస ప్రతాపోదయా!
శ్రమతో మీ సములింతద్రిప్పెడి దొరల్ శంభోమహాదేవ! మీ
సములౌచుం మెలివెట్టగా నలుగుచుం సంక్షోభముల్వెట్టరే...

93

చతురంభోధి పరీత విశ్రుత ధరా శౌర్యోత్సవ ప్రౌఢ ది
వ్య తుషారాద్రి రసప్రవాహ రమణీ ప్రాణేశ్వరా! కోటి వి
శ్వ తురాషాడ్వన దేవతా మధుకరా! శంభోమహాదేవ! మా
ప్రతిభా కౌశలమెంత పెద్ద గలభా పడ్డన్ దిగడొచ్చెడుం...

94

మదనోద్ధత్య మహా ప్రతాప ఘన సామర్థ్య ప్రజాభీల దు
ర్మద జాడ్య ప్రభవేంద్ర మౌఢ్య హరణా! ప్రాలేయ రుఙ్మండలీ
సదనానంద కళా ప్రభాత కిరణా! శంభోమహాదేవ! మా
రొద నీకెక్కెడిదాక మేము కవితా రోలంబముల్ రేపమే...

95

కవితాకల్ప మహీరుహ ప్రసవ భాగ్యశ్రీ కళామోద సౌ
ఖ్యవసంతా! మృదుశారికా శుకపిక ధ్యానామృతానంద వి
శ్వ విలాసైక జయంత! మా పొడి నుడుల్ శంభోమహాదేవ! నీ
చెవి కెక్కించెడిలెక్క తాళపు చెవుల్ చేఁ జిక్కునట్లేలుమీ...

96

సంగీతామృత మేఘనందన కళా సౌదామిని శ్రీలతా
శృంగారోత్సవ పుష్పవృష్టి లహరీ! హేమంతగౌరీ పరి
ష్వంగ ప్రౌఢ సుఖ ప్రభూత నృహరీ! శంభోమహాదేవ! సా
ష్టాంగమ్ముల్వడి నికొసంగినవి వేసంగుల్ నమస్కారముల్...

97

శాంతాకార శుభావతార త్రిజగ చ్ఛౌర్యాబ్ధి ధిక్కార దు
ర్దాంతశ్రేణి దిగంత దంతి ధరణీ ప్రాకారా! గౌరీమణీ
సంతోషాంతర కోటి సాగర ధరా! శంభోమహాదేవ! మా
గొంతుల్ బొంగురువోయి నీకప శ్రుతుల్ కొల్పించ నట్లేలుమీ...

98

పాకారి ప్రముఖైక దివ్య జన కావ్యస్తోత్ర సత్పాత్ర! శ్రీ
రాకేందు ప్రతిభా ప్రసన్నముఖ సర్వజ్ఞాభి వైచిత్ర! పై
సాకై స్తోత్రముగాదు; నీ వొకఁడవే శంభోమహాదేవ! స్త్రీ
లోకమ్ముం దలఁదాల్చి చూపితివి మాలో స్త్రీ స్వతంత్ర ప్రథల్...

99

అవనీఖండ సమస్తసౌఖ్య శుభకల్యాణ క్రియాశూర! సం
స్తవనీయార్ణవ కోటి సూర్య ప్రకరా! శంభోమహాదేవ! మా
కెవఁడున్నాఁడిఁక నిన్నుమించుటకు తండ్రీ! అర్ధనారీశ్వరుం
డవటంచుం దిశ కెక్కితీ వొకఁడవే నవ్య ప్రపంచైక్యతన్...

100

నవరత్నచ్ఛాయ విశాల విశ్వనిలయా! సర్వోదయ శ్రీ విలా
స వికాస ప్రసవ ప్రశాంత హృదయా! శంభోమహాదేవ! వే
యి విధాలం దలిదండ్రివీవె యనువళ్లే యర్ధనారీశ్వరుం
డవు, నీకంటె మహాత్ములుండిరిక? బిడ్డల్వడ్డ పాళ్లేలుమీ...

101

సౌందర్యంబులు, సర్వసంపదలు నీ సంస్థానమందెంతయో
విందుల్సేయఁగ నాదుకావ్యము సమర్పింపం గటాక్షించుమీ
సందర్భంబు సమస్తమీవుఁ గొని శ్రీ శంభోమహాదేవ! ని
ష్యంద ప్రేమ కథా సుధారస కళా చాతుర్య సంపత్తితోన్...

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

విశ్వాసం

శ్రీ పాదపద్మాలు పాపాలను ఖలుండు
తిరుపతి వేంకటేశ్వరుని గనునె
ఆదిభట్టు గళమ్ము చేదన్న తలకట్టు
బాలబ్రహ్మ పదమ్ము పట్టుకొనునె
ద్వారం ఫిడేలు సైపని వెజ్జి తోడేలు
మా మహావాది కమ్మదనమనునె
చినపీరు సన్నాయి వినలేని గన్నాయి
ఆదం ప్రసాదించు హాయిగొనునె

నగరి "ఇమిటేషనాచారి" నవ్వుల వర
హేలతోట చూడని మా మహామహులకు
ధరను వేదాంతకవి కవితాలతాంగి
మెచ్చుకొన్న కల్యాణిగా నచ్చగలదె.

"ఆంధ్ర బెర్నార్డ్‌షా"
వేదాంతకవి